# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, మార్చి 15, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- IV నంబరు -- 1

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 24

**TUESDAY, THE 15th MARCH, 2005**

**12 L.A. III S. VOL-- IV No. - 1**

**24 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. జి. కుతూహలమ్మ |
| | | శ్రీ డి. శ్రీధర్ బాబు |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మూడవ సమావేశపు : పంతొమ్మిదవ రోజు )

మంగళవారము, మార్చి 15, 2005

సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**15-3-2005**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానములగురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. ప్రకటన
   శాసన సభ్యులు శ్రీ ఎం.నర్సింహ అరెస్ట్ మరియు విడుదల గురించి

5. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. XXXI | (31) | - | పంచాయతీరాజ్ |
| అభ్యర్థన నెం. XVII | (17) | - | పురపాలక మరియు అభివృద్ధి |
| అభ్యర్థన నెం. XXXII | (32) | - | గ్రామీణాభివృద్ధి |

(ప్రతిపాదించబడినవి)

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

7. జీరో అవర్

8. ప్రత్యేక ప్రస్తావన

రోడ్డు రవాణా సంస్థ పరిరక్షణ గురించి

9. లఘుచర్చ

రాష్ట్రంలో కరవు పరిస్థితి మరియు వ్యవసాయ కూలీల వలస గురించి

10. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. XXX | (30) | - | సహకారం |
| అభ్యర్థన నెం. XXVII | (27) | - | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. XXVIII | (28) | - | పశుసంవర్థక మరియు మత్స్య పరిశ్రమ |
| అభ్యర్థన నెం. XXXVIII | (38) | - | పౌరసరఫరాల నిర్వహణ |

(కొనసాగింపు)

-----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri Ch.Rajeshwara Rao Garu and others regarding suicide and starvation deaths of farmers and relief activities by the Government is disallowed.

2. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah and others regarding neglect of Government hospitals forcing the poor people to go to private hospitals incurring unbearable expenditure is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy Garu and others regarding the inconvenience likely to be caused to the students and general public due to the proposed indefinite strike by RTC workers and staff is also disallowed.

4. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding agitation among temporary and contract labour due to Government's indifference to fill up the vacancies in Government vacancies in Government Officers and the lack of funds in B.C., S.T. and S.C. Corporations to provide employment is disallowed and

5. The final Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding the need to renovate and repair school buildings in Metpalli Constituency is also disallowed.

మిష్టర్ స్పీకర్: ఈ రోజు కరువుపైన చర్చ వున్నది, రాజేశ్వరరావుగారు ఇచ్చిన సబ్జెక్టు కెన్ బి టేకెన్. Couple of other notices can also be taken up.

( ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రభుత్వం పాలకులు శీతకన్ను వీడాలని సిపిఐ (ఎం) పార్టీ వారు ప్ల కార్డ్సు ప్రదర్శించారు.)

(ఆర్‌టిసి సంస్థచే చెల్లింప బడుతున్న రాయితీలను ప్రభుత్వమే చెల్లించాలని సిపిఐ పార్టీ వారు ప్ల కార్డ్సు ప్రదర్శించారు)
( కాంగ్రేస్ 9 నెలలు పాలనలో పెరుగుతున్న ఆత్మహత్యలు, ఆకలి చావులు అని తెలుగు దేశం పార్టీ వారు ప్లే కార్డ్సు ప్రదర్శిరారు)

(రక్షించాలి, రక్షించాలి ఆర్‌టిసిని రక్షించాలి అని సిపిఐ పార్టీ వారు నినాదాలు చేశారు.)

మిష్టర్ స్పీకర్: ఏమిటి అంత తొందర ఎందుకు? వాళ్లను చూసి ఇంకొక వాళ్లు ఇట్లా రావడం ఏమిటి ఇది. You advice your Members. మీరు కూర్చొండి, ఏమి రియాక్షన్ కాలే, ఏమి కాకముందే ఇక్కడ దాకా రావడం ఏమిటిది. I am sorry. వెంకటరెడ్డిగారు ఒక్క నిముషం ఆగండి . You advice your Members. This is not proper. I have received 5 notices of Adjournment Motions. I am just trying to find a solution to it. ఈ ఈజు కరువు చర్చ వుంది కాబట్టి, you can discuss. ఆర్‌టిసిది మీరు అడిగారు. మీరు ఊహించారు రేపటి నుంచి స్ట్రైక్ వుంది దానివలన ప్రజలకు ఇబ్బంది అవుతుందని. దాని పైన we will find a way out. You leave it to me. మనం చర్చిద్దాము. మనం కూర్చొని చర్చిద్దాము మార్గం చూద్దాము, చర్చ లేకుండా ఇంకా వేరే రూల్సు పొజిషన్ ఏమి ఉన్నాయి దానిని ఎట్లా చేద్దాము. But everyday, this is not proper. Venkat Reddy Garu, this is not allowed. What is this? You advice your Members. This is not done.

(అంతరాయం)

నరసింహయ్యగారు as far as Government hospitals are concerned, ఈ రోజు మీ 304 ఉన్నది, మీరు కావాలంటే నేను మీకు అవకాశం ఇస్తున్నాను వినండి. ఈ రోజు మీకు ఆసుపత్రులపైన చర్చ కావాలంటే, I will convert this into 304 and postpone that. మీ 304 కన్‌వర్టు చేస్తాను. మీకు ఇది ప్రాధాన్యత అనుకుంటే దానిని పోస్టుపోను చేసి దీనిని టేకప్ చేస్తాను 304లో, మీరు నాకు నోటీసు ఇవ్వండి. I will give you the option. నేను కూడా మీకు ఆపర్చ్యునిటి చూపిస్తున్నాను కదా?

(అంతరాయం)

వెంకటరెడ్డిగారు మీరు ఆర్‌టిసి గురించి అడుగుతున్నారు. ఎడ్జెర్నమెంటు మోషన్ డిస్‌ఎలౌ చేశాను, మీరు నాకు నోటీస్ ఇవ్వండి, ఎడ్జెర్నమెంటు మోషన్ డిస్‌ఎలౌ అయిన తరువాత , under a different rule, you give me a notice. I will take it up. ఇంకా నేను టోటల్‌గా బ్యాంకెట్ బ్యాన్ అనేది లేదు కదా? ఇక్కడ చర్చకు కూడా ప్రొవిజన్ వున్నది. డిస్ ఎలౌ అయినది you use the other options. దానిని ఎవైల్ చేయండి. సభలో చర్చించుకోడానికి వస్తాము కదా, అందుకు మీరు నోటీస్ ఇవ్వండి చర్చకు తీసుకొద్దాము. నిన్న మీరు, ఈ రోజు మేము, రోజు ఈ విధంగా చేస్తే ప్రశ్నోత్తారాలు పోతుంది. You use the other options. వెంకటరెడ్డిగారు మీరు వినండి, ఆర్‌టిసి ఇష్యూ you come and meet me in my Chambers. దీనిని ఏ విధంగా చర్చిద్దాము, నేను మీతో మాట్లాడి చెబుతాను. Yes, it is important. I am not disputing. అందుకే సమస్య

ప్రాధాన్యత బట్టి మిమ్ములను పిలుస్తున్నాను. You meet me in my Chambers. ఏ విధంగ చర్చించాలి. We will find a way out. అపునండి ప్రభుత్వం స్పందిచాలి అంటే దానికి ఒకరూలు పద్దతి వుంటుంది. I have to close the question hour by 10.30 a.m. I will not go beyond that.

(అంతరాయం)

మీరు మాట్లాడే ఇస్యూస్ అన్నీ చర్చకు వచ్చిన తరువాత ఇవి అన్ని చెప్పండి, చర్చలు ఏ పద్దతిలో తీసుకురావాలో మీరు నా చాంబర్సులో కలవండి. I will find a way out. Yes, whatever you want to discuss, you can take it up. The matter is before the Chair, not before the Government. అందుకొరకే నేను చెప్పాను దీనిని ఏ ఫార్మలో టేకప్ చేయాలని,

మిష్టర్ స్పీకర్: కొశ్చన్ నెం .2762

(అంతరాయం)

నేను ఇవి అన్నీ సొల్యూషన్సు చెప్పాను. ఒక్క గ్రూప్ అన్న సంతృప్తిపొంది కూర్చోండి మీరు, వారు నిల్చుంటే మేము కూడా నిల్చుంటాము ' అనేది వద్దు. Venkat Reddy Garu, you please meet me in my Chambers. We will find a way out. Now , please take your seat. Let us take up the question hour.

ఉ.8.40 (అంతరాయం)

మిష్టర్ స్పీకర్: టీ బ్రేక్ సమయంలో వచ్చి కలవండి, we will find a way out.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, మేము మాట్లాడేవి వాస్తవాలు.

MR. SPEAKER: I am not getting into the subject. Subject is definitely important. ఈ సబ్జక్టను ఏవిధంగా చర్చించాలనేది we have to regulate. ఏ పద్ధతిలో రెగ్యులేట్ చేయాలనేదానికి we will find a way out. Nothing more than this.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అర్ధరాత్రినుండి వారు సమ్మెలో పోతున్నారు. కాబట్టి దీనిపై ప్రభుత్వ వైఖరి స్పష్టంచేయాలి.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: ఎజెండాలో ఉన్నప్పటికీ మరల ఆనేదన ఎందుకు? We will take it up immediately after the Question Hour. This is listed in the agenda. This is not proper. Everyday, you are losing half-an-hour.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. సభ్యులు “రక్షించండి, రక్షించండి, ఆర్.టి.సి.ని రక్షించండి” అని నినాదాలు చేశారు.)

మిష్టర్ స్పీకర్: రూల్స్ ప్రకారం చర్చకు వస్తే సమస్యకు న్యాయం జరుగుతుంది. I am sorry.

శ్రీ చాడా వెంకటరెడ్డి: 1,25,000 మందికి సంబంధించిన సమస్య ఇది.

మిస్టర్ స్పీకర్: ఇస్యూ ఇంపార్టెన్స్‌ను మీరు తెలియచేశారు. ప్లేకార్డ్స్ తీసుకురావద్దని చెప్పినప్పటికీ తీసుకువచ్చి దీని ఇంపార్టెన్స్‌ను తెలియచేశారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: దీనిపై ప్రభుత్వ స్పందనకావాలి.

మిస్టర్ స్పీకర్: మీ ఆవేదనను ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌లో చదివి విన్పించాను. చర్చిద్దాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి: ఎప్పుడు చర్చిద్దాము?

మిస్టర్ స్పీకర్: మీరు ఫ్లోర్ లీడర్, సీనియర్ మెంబర్. మీకు రూల్స్ తెలుసు. మీకు నేను చెప్పాలా?

శ్రీ చాడా వెంకటరెడ్డి: ఇప్పుడు సమస్యలు ఎక్కడ చర్చింబడుతున్నాయి? సభా సమయం వృథా అవుతోంది?

మిస్టర్ స్పీకర్: రోజు ఇక్కడకు వచ్చి పట్టుపడతామంటే మన సమయమే కోల్పోతాము. నేను ఒక పరిష్కారమార్గం చూపించకపోతే మీరు ఆవేదన చెందవచ్చు. I have already given you an option. You come to my Chambers. I will call the concerned minister and we will sort out the issue.

శ్రీ చాడా వెంకటరెడ్డి: దీనిపై ముఖ్యమంత్రిగారు జోక్యంచేసుకోవాలి. రేపటినుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ఆర్.టి.సి. సమ్మెవలన విద్యార్థులకు ఇబ్బందవుతుంది. ఆర్.టి.సి. కార్మికులు తీర్చమనేది వారి సొంత కోరికలు కాదు.

(అంతరాయం)

MR.SPEAKER: This is not something people will appreciate. I have given you an option. I have told you to come and meet me in my Chambers. We will find a solution. మీరు నా ఛాంబర్‌కు వచ్చి కలవండి. అప్పుడు కూడా మీరు ప్రస్తావిస్తున్న సమస్య పరిష్కారం కాకపోతే House is always there for you. You can come back to the House. 15 నిమిషాలు వృథా అయినది. You made your point. I will call for the meeting అని చెప్పాను. నా ఛాంబర్‌లో మాట్లాడి దానిని ఏ పద్ధతిలో చర్చించాలో చర్చిద్దాము. ఒకవేళ మీకు అక్కడ సంతృప్తి కలగకపోతే మరలా హౌస్‌కు రావచ్చు. You please advice your Members. దయచేసి మీరందరూ కూర్చోండి. మీరు ఆర్.టి.సి. సమస్యలు ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌క్రింద రెయిజ్ చేశారు. దానిని నేను చదివి విన్పించాను. We are losing Question Hour. I have told you. I have found a way out. గౌరవసభ్యులను వారి సీట్లలో కూర్చోమని చెప్పండి.

(అంతరాయం)

శ్రీ చాడా వెంకటరెడ్డి: దానిపై స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంటా, చర్చా అనే విషయంలో we will find a way out. ఈ పద్ధతిలో ఆర్గ్యూచేస్తే సమస్య పరిష్కారం కాదు. ఈ అంశం ఆవిధంగానే చర్చించాలని you don't get into argument with the Chair. దయచేసి నా ఛాంబర్‌లో కలవండి. We will find a way out. We have to go to Question Hour. టీ బ్రేక్‌లో

మిమ్మల్ని పిలుస్తాను. మిమ్మల్ని పిలిపించి మాట్లాడతానని చెబుతున్నాను. You have to understand the Ruling from the Chair. Please advice your members.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. సభ్యులు "రక్షించండి, రక్షించండి, ఆర్.టి.సి.ని రక్షించండి" అని నినాదాలు చేశారు.)

(అంతరాయం)

శ్రీ చాడా వెంకటరెడ్డి: క్వశ్చన్ అవర్ తరువాత స్పెషల్ మెన్షన్‌కు అయినా అవకాశం ఇప్పించండి.

MR. SPEAKER: Yes, you send me a letter. మీరు కూర్చోండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, .... .... (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: స్పెషల్ మెన్షన్ కావాలంటూ మీరు లెటర్ వ్రాయాలి కదా? లెటర్ వస్తే I will allow you. లెటర్ పంపించండి. Now Question No.2762, Minister for Higher Education.

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు "రైతుల ఆత్మహత్యలు ఆపండి" అంటూ నినాదించారు.)

MR. SPEAKER: It is not proper. There should be some seriousness. మీరు ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌లో ఏమి ఇచ్చారు, regarding suicide and starvation deaths of farmers and the relief activities taken by the Government. దీనిని చర్చించాలని అంటున్నారు. ఈరోజు ఎజెండా చూడండి. ఆ ఎజెండాలో ఏముంది? కరువుపైన చర్చ అనేది ఉంది. ఎజెండాలో ఉన్నది కదా? అదిలేకుంటే yes, you can come to me. It is listed in the agenda. Today we are taking it up today.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట): అధ్యక్షా, కరువుపై చర్చ ఉన్నది. రైతుల ఆత్మహత్యలగురించి చర్చిద్దామని చెప్పండి. కరువు వేరు, ఆత్మహత్యలు వేరు.

మిస్టర్ స్పీకర్: షార్ట్ డిస్కషన్‌లో కరువుపైన మాట్లాడేప్పుడు రైతుల ఆత్మహత్యలగురించి కూడా మాట్లాడవచ్చు. You can raise it in the Short Discussion.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: ప్రభుత్వం దీనిపై సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: ఏది మాట్లాడాలో ప్రభుత్వానికి చెప్పాలా? మీరెట్లా చెబుతారు?

శ్రీ ఇ. దయాకరరావు: వారు సమాధానం ఇవ్వటానికి తయారుగా ఉంటే మాకు అభ్యంతరం లేదు.

MR. SPEAKER: You are entitled to raise the issues related to drought. Whatever issues are there, you can raise it. Now, please take your seats. I am sorry. This is not proper.

శ్రీ ఇ. దయాకరరావు: వారికి డైరెక్షన్స్ ఇవ్వండి.

మిష్టర్ స్పీకర్: వారికి ఏమని డైరెక్షన్స్ ఇవ్వాలి? ఈవిధంగా చెప్పమని వారికి డైరెక్షన్స్ ఇవ్వాలా? మీరు చర్చలో లేవనెత్తితే They will react with whatever information is available with them. ఇవన్నీ hypothetical. Now Question NO.2762, Minister for Higher Education.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కార్పొరేట్ విద్యారంగంలో సంస్కరణలు

ప్రశ్న నెం. 141(2762)

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) కార్పొరేట్ విద్యలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఆ) అయితే, దురదృష్టకర సంఘటనలను నివారించటానికి వీలుగా విద్యార్థులపై ఒత్తిడి, భారం తగ్గించటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఉన్నత విద్యాశాఖామంత్రి (శ్రీ పి. వెంకటేశ్వరరావు):**

అ) అవునండీ.

ఆ) విద్యార్థులపై ఒత్తిడి, భారం తగ్గించడానికి ఈక్రింద పేర్కొన్న సంస్కరణలను చేపట్టడమయినది;

1. అన్ని జూనియర్ కళాశాలలు విద్యాసంబంధ క్యాలెండర్‌ను అనుసరించేటట్లు చూడడమయినది. ఈ చర్య కార్పొరేట్ కాళాశాలలు సంవత్సరం అంతటా సంస్థను నడపడాన్ని నిరోధిస్తుంది.
2. మంజూరైన సీట్ల సంఖ్య మేరకు అడ్మిషన్లను పరిమితంచేయడమైనది. ఇంటర్మీడియెట్ విద్యామండలి నిర్దిష్టపరచిన తేదీనుండి అడ్మిషన్లను ప్రారంభించాలి. ఈ విషయాలను తనిఖీచేయడానికి ఆకస్మిక సందర్శనలు/తనిఖీలను చేయడమవుతున్నది.
3. అనధీకృత అడ్మిషన్లను అడ్డుకోవటానికి ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం విద్యార్థులందరికీ అడ్మిషన్‌కార్డులను జారీచేయడమవుతున్నది.
4. ప్రభుత్వ శెలవురోజుల్లో, శెలవుకాలంలో తరగతులను నిర్వహించవద్దని సంస్థలను ఆదేశించడమైనది.
5. సంబంధిత అధికారులు జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా కళాశాలల పనిగంటలు ఉండాలి.
6. మంజూరైన సీట్ల సంఖ్యకు మించి విద్యార్థులను చేర్చుకోవద్దని ఆ సంస్థలను ఆదేశించడమైనది.
7. విద్యార్థులను ర్యాగింగ్‌చేయడాన్ని నిరోధించవలసినదిగా వారిని ఆదేశించడమైనది.
8. విద్యార్థులకు కౌన్సిలింగ్ సెషన్లు నిర్వహించాలని వారిని ఆదేశించడమైనది.
9. తల్లిదండ్రులతో నెలవారీ సమావేశాలను జరపాలని ఆదేశించడమయినది.
10. సాయంకాలం ఆటలు, క్రీడలను జరపడం తప్పనిసరిచేయాలి.
11. కో–కరికులర్ కార్యకలాపాలను తప్పనిసరిచేయాలి.
12. దినసరి షెడ్యూల్‌లో మెడిటేషన్, ఉపశమన అభ్యాసాలను ప్రవేశపెట్టాలి.

ఉ.8.50

శ్రీ ఎస్. ఉదయ భాను: అధ్యక్షా, నేడు రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లాగా వెలిశాయి. ఒక్క మాటలో చెప్పాలంటే విద్యా వ్యాపార సంస్థలుగా ఇవి తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. ఈ సంస్థల్లో చదువుకునే పిల్లలకు మాన, ప్రాణాలకు కూడా రక్షణ కరవైంది. కేవలం విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలను సంపాదించాలనే ఆలోచనతోటే ముఖ్యంగా రాష్ట్రంలోని నలందా, శ్రీ చైతన్య, నారాయణ, సిద్ధార్థ, గీతాంజలి, భాష్యం వంటి కళాశాలలు ఎంసెట్ ర్యాంకుల పేరుతో ఒక ర్యాంకు వస్తే రాష్ట్రం మొత్తంలో మాకే ఇన్ని ర్యాంకులొచ్చాయని వార్తాపత్రికల్లో దినపత్రికల్లో తప్పుడు ప్రకటనల పేరుతో విద్యార్థులను, తలిదండ్రులను మోసం చేయడం ద్వారా ఆకర్శించి సమాజంలోని అనేక మంది విద్యార్థులను వారికి ఎలాంటి ఆట పాటలు లాంటివి కూడా లేకుండా చేసి రోజుకు 18 గంటల పాటు నిర్బంధ విద్య కొనసాగించడం ద్వారా వాళ్లను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు. కనీసం ఆడుకోవడానికి కూడా విద్యార్థులకు ప్లేగ్రౌండ్ వసతి లేకుండా హైవేల పక్కన కమర్షియల్‌కాంప్లెక్స్‌లలో ఇటువంటి కళాశాలలను నిర్వహించడమనేది చట్ట విరుద్ధమని 2001లో నీరదా రెడ్డి కమీషన్‌ను వేయడం జరిగింది. ఆ రిపోర్టు పైన ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. రేపు జూన్‌లో మొదలయ్యే విద్యా సంవత్సరంలోనైనానిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇలాంటి కళాశాలల విషయంలో చర్యలు తీసుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఒక పేరు మీద ఒక చోట స్థాపించి రాష్ట్రంలోని పెద్ద పట్టణాలు, నగరాలైనహైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు తో పాటు చిన్న చిన్న పట్టణాల్లో కూడా అపార్టుమెంటు టైప్ బిల్డింగ్స్‌లో వీటిని నెలకొల్పుతున్నారు. వెయ్యి, 1500 మంది కంటే ఎక్కువ విద్యార్థులున్నచోట విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం కోసం ఒక ఎం బి బి ఎస్ డాక్టర్‌ను నియమించాలన్న నిబంధన వున్నప్పటికీ కనీసం ఫస్ట్ ఎయిడ్ సౌకర్యం కూడా లేకుండా వున్న ఇలాంటి కళాశాలలు విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేయడం ద్వారా వారు ఆత్మహత్యలకు కూడా గురయ్యే సందర్భాలలో తలిదండ్రులకు కనీసం సరియైన సమాచారం అందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఇలాంటి కళాశాలల మధ్య వున్న అనారోగ్యకరమైన పోటీని తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలపై గతంలో నియమించిన నీరదా రెడ్డి కమీషన్ రిపోర్టు అమలు విషయంలో ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఆ రిపోర్టు అమలు విషయమై ప్రభుత్వం గతంలో కాని ఈ మధ్య కాని ఏమైనా చర్యతీసుకున్నదా, తీసుకోకపోతే ఎప్పటి లోపల తీకుంటారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ (తాడేపల్లిగూడెం): అధ్యక్షా, రాష్ట్రంలోని ఈ కార్పొరేట్ కళాశాలలను స్టార్ట్ చేసిన వెంటనే వాళ్లకు ఫైనాన్షియల్ గ్రిప్ వచ్చిన తరువాత లక్షలాది రూపాయలను పేపర్ పబ్లిసిటీకి ఖర్చు పెడుతూ విద్యార్థులను, తలిదండ్రులను మోసం చేస్తూండడం వల్ల వీటి మధ్య అన్ హెల్తీ కాంపిటీషన్ పెరిగిపోయింది. వీటి వల్ల ఆ సంస్థల యాజమాన్యాలే లాభపడుతున్నాయి కాని విద్యార్థులకు ఎటువంటి లాభం కలగడం లేదు.దీనిని దృష్టిలో పెట్టుకొని ఒక చోట నెలకొల్పబడిన కళాశాల ఒకే చోటనే పని చేయాలన్న నియమానికే తప్పనిసరిగా పరిమితం చేయాలి. నిబంధనను అతిక్రమించిన వాటిపై చర్య తీసుకున్నట్లయితే ఉత్సాహవంతులైన కళాశాల నిర్వాహకుల మధ్య హెల్తీ కాంపిటీషన్ ఏర్పడి ఇలాంటి కళాశాలలు సక్రమంగా పని చేయడానికి అవకాశముంటుంది కాబట్టి దానిపై ఏమైనా చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఈ సందర్భంగా నేను మంత్రి గారిని మూడు విషయాల గురించి అడగదలచుకున్నాను. జి ఒ ఎం ఎస్ నెం 29 ప్రకారం ప్రతి కాలేజీకి ఐదెకరాల స్థలం వుండాలన్న నిబంధన ఖచ్చితంగా అమలు చేస్తున్నారా? క్వాలిఫైడ్ టీచర్లను అపాయింట్ చేసిన తరువాత ప్రభుత్వానికి తెలియజేయాలన్న ఆంక్షలున్నప్పటికీ దానిని ఎంతమంది అమలు చేస్తున్నారు? సొసైటీల ద్వారా ఏర్పాటైన కళాశాలలు సర్వీస్ ఓరియంటెడ్‌గానే వుంటామని చెప్పిన తరువాతకూడా లక్షలాది రూపాయలను కొల్లగొడుతున్న మాట వాస్తవమేనా? వాస్తవం

అయితే దానిపై తీసుకున్న చర్యలేమిటి? అదేవిధంగా ఈ కళాశాలలను ఒకచోట స్థాపించి తరువాతరాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో పుంఖానుపుంఖాలుగా 10, 20 చోట్ల బ్రాంచీలను ఓపెన్ చేయడం వల్ల నిరుద్యోగ యువకులకు లక్షలాది రూపాయల చొప్పున జీతాలు చెల్లించి నడుపుకుంటున్న కళాశాలు మూతపడిపోయే పరిస్థితి వచ్చిందనిఆందోళన చెంది వారు నడుపుకుంటున్న కళాశాలలు దెబ్బతినిపోయి వాటి మనుగడకే సవాలుగా పరిణమించిన నేపథ్యంలోతెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలోని ఆయా కళాశాలల వారు వీటిని అరికట్టాలని ఉద్యమాలు నిర్విహించిన మాట వాస్తవమేనా? అలాంటి వాటిపై తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు)ః నమస్కారం అధ్యక్షా. అధ్యక్షా, ఈ కార్పోరేట్ కళాశాలలు వైకుంఠపాళి ఆటలాగా తయారయ్యాయి. అందులో నిచ్చెన ఎక్కిన వాళ్లు సంతోషపడతారు. పాము నోట్లో పడ్డవారు బాధపడతారు. అదేవిధంగా ఈ కాలేజీలలో చదువుకున్న వారు కూడా కొంతమంది నిచ్చెనలు ఎక్కితే కొంతమంది పాము నోట్లో పడుతున్నారు. విద్యా సంస్కరణల గురించి దాదాపు పది సంవత్సరాల నుంచి రెగ్యులర్గా అనుకుంటున్నప్పటికీ అవి ఒక్క చోట కూడా అమలులోకి రాని మాట వాస్తవమేనా? అదేవిదంగా ఈ కార్పోరేట్ కళాశాలల విషయం చెప్పాలంటే గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలను ఏరివేసుకోడానికి బాధ పడినట్లుంటుంది. ఈ ఒక కన్స్యూమర్ ప్రాడక్ట్ను అమ్మడానికి ఏవిధంగా మార్కెటింగ్ ఏజంట్స్ను నియమిస్తారో అదే విధంగా ఈ కార్పోరేట్ ళాశాలలలో అడ్మిషన్ల కోసం కూడా మార్కెటింగ్ ఏజంట్స్ను పెట్టి టాలెంట్ టెస్ట్స్ పెట్టి విద్యార్థులను ప్రలోభాలకు లోను చేయడం ద్వారా విద్యార్థులను చేర్చుకుంటున్నారు. అదేవిధంగా క్లాస్ రూమ్స్ కాని, లెక్చరర్స్ కాని, స్టూడెంట్స్ కాని ఇవన్నీ నిర్దేశించిన నిష్పత్తిలో అమలు జరగడం లేదు. అదేవిధంగా ల్యాబ్, ప్లేగ్రౌండ్ లాంటి కనీస సౌకర్యాలు కూడా లేని కళాశాలల మీద ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.
ఉ.9.00

అధ్యక్షా, ప్రభుత్వపరంగా ఇన్స్పెక్షన్ చేసే కాలేజీలు కొన్ని ఉన్నాయి. మన దగ్గర ఆ మెకానిజమ్ ఉందా? రాష్ట్రంలో ఉన్నటువంటి కాలేజీలను ఇన్స్పెక్షన్ చేసే అవకాశం .....

మిస్టర్ స్పీకర్ : కంప్లీట్ చెయ్యండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: ఈ విధంగా కార్పొరేట్ కళాశాలలనేవి మనం డిక్లేర్ చేశాము. దాని ద్వారా బావి భారత పౌరులు కాకుండా భావి భారత వ్యాపారస్తులు బయటకి వస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. కాబట్టి వాటిని ఇన్స్పెక్ట్ చేసే మెకానిజం లోకల్గా క్రియేట్ చెయ్యవలసిన అవసరం ఉంది. దానికి మంత్రి గారు ఏమి చెబుతారు?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, భాను గారు చెప్పినట్లుగా నీరజారెడ్డి కమీషన్ వేయడం జరిగింది. ఆ రిపోర్ట్కి అనుగుణంగా సంస్కరణలు చేపట్టడం జరిగింది. దాంట్లో మెయిన్ పాయింట్స్ తీసుకొని ఈ అకెడమిక్ క్యాలెండర్ ప్రకారం స్టూడెంట్స్ మీద స్ట్రెస్ తగ్గించడం కోసం, పని గంటలు తగ్గించడం కోసం ఇవన్నీ చేయడం జరుగుతోంది. ఎక్కువ మంది సభ్యులు ప్లే గ్రౌండ్ లేకుండా రన్ చేస్తున్నారు. ఇంతకు ముందు చాలా కాలేజీలకు ప్లేగ్రౌండ్ ఫిక్స్ చేయకుండా పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడిచ్చే కాలేజీలకు ప్లేగ్రౌండ్స్ ఫిక్స్ చేసి నార్మ్స్ ప్రకారం అన్ని రకాలుగా ఉంటేనే కాలేజీలు శాంక్షన్ చేయడం జరుగుతోంది. ఈ సంవత్సరం కొత్తగా ఓపెన్ నోటిఫికేషన్ ఇచ్చి, కాలేజీలు ఎక్కడైతే అవసరం ఉంటాయో అక్కడ నోటిఫికేషన్ ఇచ్చి దాని ద్వారా కాలేజీలు ఫిక్స్ చేయమని చెబుతున్నాము. అదే విధంగా అఫ్లియేషన్కి సంబంధించి ఒక కాలేజి నడపడానికి పర్మిషన్ ఇస్తున్నాము. క్యాంపస్లో ఒక్క కాలేజి తప్ప రెండవ కాలేజీ ఉండడానికి వీలు లేదు. ఒకే పేరు మీద ఎక్కువ కాలేజీ బ్రాంచులు ఇంతకు ముందు ఓపెన్ చెయ్యడం జరిగింది. ఇప్పుడు అవి క్యాన్సిల్ చేసే అవకాశం లేదు. ఒకొక్క కాలేజీకి రెండు ఆర్ట్స్ సెక్షన్లు,

ఏడు సైన్సు సెక్షన్లు ఇవ్వవచ్చు. మొత్తం 9 సెక్షన్లు మాత్రమే ఇవ్వవచ్చు. ఒకొక్క సెక్షన్‌లో 80 + or - పది శాతం కాడికి మ్యాక్సిమమ్ 80 స్టూడెంట్స్ మాత్రమే క్లాసెస్‌లో ఉండడానికి పర్మిషన్ ఇస్తున్నాము. కొత్త కాలేజెస్ అనేవి షిఫ్టింగ్, మేనేజ్‌మెంట్ ఇవన్నీ నెక్ట్స్ అకడమిక్ ఇయర్ నుండి ఇంప్లిమెంట్ చేసే విధంగా బోర్డ్‌లో డెసిషన్ తీసుకోవడం జరిగింది. ఫీ స్ట్రక్చర్ కూడా పరిమితం ఎంత చెయ్యాలనేది మేము డిసైడ్ చేస్తున్నాము.

శ్రీ బి. కృష్ణార్జున చౌదరి (ఆలమూరు): అధ్యక్షా, ఇంటర్మీడియేట్ జాయిన్ అయ్యే విద్యార్థులు చాలా స్ట్రెస్ ఫీలవుతున్నారు. చాలా anxietyతో ఉంటున్నారు. వారు ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్, స్ట్రెస్‌కి లోబడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కార్పొరేట్ కాలేజీలలో సైకియాట్రిక్ కన్సల్‌టేషన్ చాలా అవసరం. ఎవరైతే డిప్రెషన్, యాంగ్జైటీలో ఉంటారో వాళ్ల మీద స్ట్రెస్ పెట్టకుండా let them undergo a counselling by a psychiatrist. That will be useful for their future.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, విద్యార్థుల జీవితంతో చెలగాటం ఆడే కార్యక్రమం జరుగుతుంది. దీని మీద మీరు కొంచెం సమయం ఎక్కువ కేటాయించాలి. దురదృష్టకరమైనటువంటి సంఘటనలు జరగడానికి చాలా లొసుగులున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇవన్నీ జరగుతున్నాయి. మీకు ఒక ఉదాహరణ చెబుతున్నాను. జి.ఒ.యం.ఎస్. నెం. 145, డేటెడ్ 28.5.1998 ప్రకారం, ప్రభుత్వం రాష్ట్ర ర్యాంకుల ప్రకటనను నిషేధించింది. మరికొన్ని విద్యాసంస్థలు పత్రికా ప్రకటనల ద్వారా, ఓటింగ్ ద్వారా తల్లిదండ్రులను ఆకర్షించి ఒకే పేరుతో పది, పదిహేను బ్రాంచీలను పెట్టి ఏదో ఒక రాష్ట్ర స్థాయి ర్యాంకు వస్తే ప్రకటనలు ఇచ్చుకొని పిల్లల తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్నటువంటి మాట వాస్తవమా కాదా అని మంత్రి గారిని అడుగుతున్నాను. అంతేకాకుండా ప్రభుత్వ గుర్తింపు లేకుండానే కొన్ని చోట్ల విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తునాసరు. ఏర్పాటు చేసి చివరికి ఎగ్జామ్స్ వచ్చే నాటికల్లా ఆ యొక్క కళాశాలలు, పాఠశాలలు ప్రైవేట్‌గా ఎగ్జామ్స్ రాయవలసిందే అంటున్నారు. ముందుగా పర్మిషన్ లేకుండానే కళాశాలలు కాని పాఠశాలలు కాని ఏర్పాటుచేసుకోకూడదు. పర్మిషన్ లేకుండా ఏర్పాటుచేసుకుంటున్నారు, అడ్మిషన్స్ తీసుకుంటున్నారు. ఈ విధంగా చెయ్యడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్ల పక్కన అపార్ట్‌మెంట్స్‌లో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి, పిల్లలు చదువుకోలేనటువంటి పరిస్థితులలో ఈ కళాశాలలు పెడుతున్నప్పుడు సౌండ్ ద్వారా వాళ్లు చదువుకోడానికి అవకాశం ఉండడం లేదు. అది కూడా మంత్రి గారు చెప్పాలి. ఇవన్నీ చూడకుండానే నిబంధనలు ఉన్నాయి. ఏ ఒక్క నిబంధన కూడా అధికారులు పాటించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. దానిని అరికట్టవలసిన అవసరం ఉంది.

డా. సి.హెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు): స్పీకర్ సార్, గౌరవ మంత్రి గారు చెప్పిన విషయాలు చాలా బాగున్నాయి. కాకపోతే ఈరోజు అన్నీ మార్క్స్ ఓరియెంటెడ్, మగ్గింగ్ ఓరియెంటెడ్ ఎగ్జామినేషన్స్ అయిపోయాయి. ఆ విధంగా కాకుండా నాలెడ్జ్ , ఎనలెటికల్ ఓరియెంటెడ్ అయితే చాలా బాగుంటుంది. దానికి paper setting ని మార్చమని, దాంట్లో గేమ్స్‌కి, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కి కూడా కొన్ని మార్క్స్ పెట్టమని ఈ విధంగా చేస్తే టోటల్ సబ్జెక్ట్స్ అన్నీ మారుతాయని ఆ పరిధిలో ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, కృష్ణార్జున చౌదిరి గారు డాక్టరు. ఆయన చెప్పినట్లుగా కౌన్సిలింగ్ చేయమని ఆల్‌రెడీ కాలేజీలకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. తప్పకుండా వచ్చే సంవత్సరం నుండి దానిని స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేసేలా చేస్తున్నాము. అదే విధంగా ర్యాంకింగ్ సిస్టమ్ అనేది చాలా సంవత్సరాల క్రితం రద్దు చేయడం జరిగింది. ప్రత్యేకంగా పోటీతత్వం పెరిగిందని చెప్పి ఇటువంటి ప్రకటనలు ఈరోజుకీ వస్తున్నాయి. ఈ సంవత్సరం ఫలానా ర్యాంకు మా కాలేజీకి వచ్చిందని ఎవరైనా ప్రకటన చేస్తే వాళ్ల అఫ్లియేషన్ రద్దు చేయడానికి రానున్న కాలంలో చర్యలు తీసుకుంటామని ఈ సంధర్భంగా మనవి

చేస్తున్నాను. పోతే, నిబంధనల ప్రకారం కాలేజీలకి పర్మిషన్ ఇస్తున్నాము. ఆర్ఐఒలు, డిఇఒలు కాలేజీలకు వెళ్లి ఇన్స్పెక్షన్ చేస్తున్నారు. కాని ఈ ఇన్స్పెక్షన్లు నామమాత్రంగా ఉన్నాయన్న మాట వాస్తవం. ఎందుకంటే, కాలేజీలు ఎక్కువయ్యేసరికి వాళ్లు సరిగ్గా ఇన్స్పెక్షన్ చెయ్యలేకపోతున్నారు. ఈ సంవత్సరం నుండి సక్రమంగా ఇంప్లిమెంట్ చేసే విధంగా చర్యలు తీసుకుంటాము. తల్లిదండ్రులు కూడా వాళ్ల పిల్లల మీద ఒత్తిడి తగ్గించాలని, ప్రభుత్వం ఎన్ని రకాల చర్యలు తీసుకున్నా, కార్పొరేట్ కాలేజీలలో ఎక్కువ సమయం వారు చదివిస్తారని అనుకుంటున్నారు. కాబట్టి వాళ్లు పిల్లల మీద ఒత్తిడి చేసే ఆ పద్ధతిని మానుకోవాలని తల్లిదండ్రులను కోరుతున్నాను. ఈ విధంగా మేనేజ్మెంట్ మీద కూడా ఒత్తిడి పెరుగుతుంది. రానున్న కాలంలో అన్ని రకాలుగా పటిష్టంగా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.
ఉ.9.10

శ్రీ మల్రెడ్డి రంగారెడ్డిగారు చెప్పినట్లుగా ఎక్కువ కాలేజీలకు రికగ్నిషన్ లేదు. రికగ్నిషన్ లేని వాటిని ఆల్రెడీ రద్దు చేయడం జరిగింది. అటువంటి కాలేజీలు ఉంటే సభ్యుల ద్వారా కాని, ప్రజల ద్వారా కాని, ఏ సంస్థల ద్వారా తెలియపరిస్తే , ఆ కాలేజీల యొక్క రికగ్నిషన్ రద్దు చేస్తుందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎస్. ఉదయభానుః మంత్రిగారు సమాధానంలో కొన్ని కళాశాలలకు ఆటస్థలాలు లేవని ఒప్పుకున్నారు. ఆటస్థలాలు లేని కార్పోరేట్ కళాశాలలో పర్మిషన్సు రద్దు చేసి అవుట్స్కట్సులో గ్రౌండ్ ఉన్న చోట నెక్స్ట్ అకడమిక్ ఇయర్లో ప్రారంభించాలని కోరుతున్నాను. మెంటల్ స్ట్రెస్ మూలంగా చాలామంది ఆడపిల్లలు చనిపోయారు. దాని మీద కమీషన్ వేయాలని కోరారు. కొత్తగా కమీషన్ వేసి ప్రజాప్రతినిధులను దానిలో ఇన్వాల్వ్ చేసి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కమీషన్ను ఏర్పాటు చేస్తే తల్లిదండ్రులకు మనశ్శాంతి , శాటిస్ఫాక్షన్ అయినా ఉంటుంది. కమీషన్ వేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

ఉదయభానుగారు చెప్పిన ప్రకారం ఆత్మహత్యలు జరుగుతున్నాయి. అక్కడ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్సు ఇవ్వడం జరుగుతుంది. వారు సబ్మిట్ చేసే రిపోర్టును బట్టి యాక్షన్ తీసుకుంటాము. విజయవాడ సంఘటనకు సంబంధించి, రిపోర్ట్స్ తెప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎంక్వైరీ రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః మీరు మాట్లాడితేనే మాట్లాడినట్టా? Please take your seat.

## గిరిజన ప్రాంతాలలో తాగునీటి సదుపాయాలు

ప్రశ్న నెం.**142(2534)**

Sri L.Raja Rao (Paderu) and Sri Komireddi Ramulu (Metpally) - Will the Minister for Rural Development be pleased to state:

a) Whether it is a fact that the Government have allocated Rs.102 crores of budget for providing drinking water facilities in Girijan areas of the State
b) Whether the said amount has been released; and
c) If so, the details thereof.

**MINISTER FOR RURAL DEVELOPMENT (SRI D.SRINIVAS):**

a) No sir.
b) Does not arise.

c) Does not arise.

శ్రీ ఎల్.రాజారావుః అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. 2004-05 కు సంబంధించి బడ్జెట్ సమావేశాలలో ఈ త్రాగునీటి సమస్యను ప్రభుత్వం దృష్టికి తేవడం జరిగింది. త్రాగునీటి అవసరాలు తీర్చడానికి బడ్జెట్‌లో రు.102 కోట్లు కేటాయిస్తున్నట్లు సభా ముఖంగా గౌరవ ఆర్థికశాఖా మంత్రిగారు ప్రకటించడం జరిగింది. బడ్జెట్ ఎలకేషన్‌లో చూపించారు. కాని ఈ రోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. మంత్రిగారు ఎ ప్రశ్నకు సమాధానంగా లేదని సమాధానం ఇచ్చారు. చాలా సంతోషము. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఎందుకు విడుదల చేయలేదు? త్రాగునీటి సదుపాయం లేకపోవడం వల్ల గిరిజన ప్రాంతాలలో ఆరోగ్య భద్రత లేకుండా పోయింది. టిబి, మలేరియా, డయేరియా, సెరబ్రల్ మలేరియా వంటి వ్యాధులతో ప్రజలు చనిపోతున్నారు. త్రాగునీటి పరిష్కారం కోసం నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను. నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమైంది. ఈ రకంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం మంచిది కాదు. గిరిజన ప్రాంతాలలో త్రాగునీటి అవసరాల కోసం నిధులు విడుదల చేసి, ఆ ప్రాంతాలలో ఆరోగ్య భద్రత కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ విషయము. అంతకంటే సీరియస్ సమస్య. This accrues importance because of the working of the House. రాత్రి ఒక టివి ఛానెల్ చూస్తున్నాను. దానిలో తమిళనాడు లెజిస్లేటివ్ అసెంబ్లీ ప్రొసీడింగ్సు చూశాను. అందులో అక్కడ ఒక ప్రక్కకు జయలలిత గారు, ఒక ప్రక్క లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ ఉన్నారు. జయలలిత , కరుణానిధిని జైలుకు పంపింది, కరుణానిధి, జయలలితను జైలుకు పంపారు........

/అంతరాయం/

ప్రతి రోజు ఎవరో ఒకరు ప్లకార్డులు పట్టుకోవడం తప్ప పని నడవడం లేదు. ఈ రోజు ఆర్‌టిసి అని, అదని, ఇదని టైమ్ వేస్ట్ చేస్తున్నారు. పొద్దున లేచినప్పటి నుండి టైమ్ వేస్ట్ చేయడం తప్ప ఇంకొకటి లేదు. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు ప్లకార్డులు చూపించడానికి ప్రతి ఒక్క పార్టీకి పావు నిమిషం చొప్పున అలా చేయండి. వారు ఇక్కడి నుండి వెళ్లి ప్రెస్‌లో, టివిలలో చెప్పడం సరైంది కాదు........

/అంతరాయం/

త్రాగునీటి సమస్య గిరిజన ప్రాంతాలలో ఎక్కువగా ఉందని అనేక సార్లు చర్చ జరిగింది. గిరిజన ప్రాంతాలలో త్రాగునీరు లేక ప్రజలు సతమతమవుతున్నారు. కష్టాలు పడుతున్నారు. మంత్రిగారు శ్రీనివాస్‌గారు, వారి సతీమణి మా ప్రాంతం కోడూరు నుండి వస్తారు. గిరిజన ప్రాంతాలలో ప్రతి ఊరిలో కావాలని 150 బోర్లు ఇవ్వమని కోరాము. ఒకసారి వంద బోర్లు ఇవ్వమని వ్రాశాము. లంబాడీ తండాలకు త్రాగునీరు లేక కష్టమవుతుంది. ఛాయా రతన్‌గారు, ప్రిన్సిపల్ సెక్రటరీగారు వచ్చినప్పుడు కూడా చెప్పడం జరిగింది. త్రాగునీటి సమస్యకు సంబంధించి నిర్థిష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ బాబు రమేష్ (ఎల్లవరం )ః మంత్రిగారు ఎ ప్రశ్నకు సమాధానంగా లేదని చెప్పారు. గిరిజన ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల క్రిందకు వస్తాయా? వాటిని ప్రత్యేక ప్రాంతంగా గుర్తించారా? రూరల్ వాటర్ స్కీమ్‌కు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఏజన్సీ ప్రాంతంలో ఉంది. ఆ ప్రాంతాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడం చాలా దురదృష్టకరం . ప్రజలు మంచినీరు లేక చలమ నీరు త్రాగి మలేరియా, డయేరియా, కామెర్లు రకరకాల వ్యాధుల భారిన పడుతున్నారు. గిరిజన ప్రాంతాలలోని గ్రామీణులకు ఈ బడ్జెట్ ద్వారా నిధులు కేటాయించి అన్ని ప్రాంతాలకు, తాండాలకు ప్రత్యేకమైన నిధులు కేటాయించి, మంచినీటి సరఫరా ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): ఈ రోజు రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. నా నియోజక వర్గంలో ఇప్పూరు  అనేకొండరెడ్డి గ్రామం బాగా రిమోట్ ఏరియా.  రెండు కిలోమీటర్లు  వెళ్లి కావెళ్లతో నీళ్లు తెచ్చుకొనే పరిస్థితి ఉంది.  ఇసుకలో నడిచి, ఒడ్డుకు వచ్చి నీళ్లు తెచ్చుకోవలసి వస్తుంది.  ముఖ్యమంత్రిగారు  మా నియోజక వర్గానికి వచ్చినప్పుడు  మంచినీటి ఎద్దడి తీర్చమని ప్రభుత్వ దృష్టికి తెచ్చాము.  నేను  నా నియోజక వర్గంలో నిన్న , మొన్న తిరిగాను.  వాజేడు మండలంలో టేకులగూడెం  అటవీ మారుమూల గ్రామం .   త్రాగడానికి నీళ్లు లేని పరిస్థితి ఉంది. చలములలో, గుంటలలో మురికి నీరు త్రాగుతున్నారు.  చెరుకూరు అనే విలేజికి రక్షిత మంచినీటి సరఫరా  లేదు.  జిల్లా అధికారులు వారి  ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.  రెస్పాన్స్ లేదు.  ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చెబుతున్నా  నిధులు ఇచ్చే పరిస్థితి లేదు.

ఉ.9.20

గిరిజన ప్రాంతాలలోని ఒక్కొక్క నియోజక వర్గానికి వంద మంచి నీటి బోర్లను ఏర్పాటుచేసి, నీటి సదుపాయం లేని చోట డ్రింకింగ్ వాటర్‌ను సరఫరా చేయాలని మీద్వారా డిమాండ్ చేస్తున్నాను.

MR.SPEAKER: One minute. Let him reply. Let the Minister reply.

శ్రీ సున్నం రాజయ్య :  అధ్యక్షా, తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేది ఏమిటంటే గత శాసన సభలో కూడా గిరిజనులు ఎందుకు చచ్చిపోతున్నారు అనే దాని పైన, మంచినీటి సమస్య పైన లేవనెత్తడం జరిగింది.  మరి లేస్తే మనుషులం కాదు, తెల్లారే చేస్తాము అనే విధంగా ఎస్యూరెన్స్ ఇచ్చారు.  తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో నీరు లేక చనిపోతుంటే, మాకు నీరు వుండి కూడా చనిపోతున్నారు.  మాకు బోలెడు నీరు కుంటల్లో, కాలువలలో వుంది కాని కలుషితమై వున్నందు వలన, ఆ నీటిని త్రాగి చనిపోతున్నారు.  ఏమండీ, నీరు ఇస్తారా? అని అడిగాము.  నీటి ఊటలు వున్నాయి. ఫిల్టర్స్ పెట్టి నీరు ఇస్తారా అని అడిగితే, నీరు ఇస్తామని అన్నారు. కాని ఇప్పటి వరకూ ఒక్క బోరు కూడా వేయలేదు.  అసలు రోడ్లు లేనిదే బోర్లు ఎలా వేస్తారు? వేసిన బోర్లు అన్నీ పాడై పోయి వుంటే, ఒక్క బోరును కూడా రిపేరు చేయలేదు.  ఒక్క కొత్త బోరు కూడా కట్టలేదు.  ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయినప్పటికీ కూడా ఒక్క బోరు కూడా ఏజెన్సీ ప్రాంతములో వేయలేదు.  ఇన్-ఛార్జ్ మంత్రి గారు వున్నారు.  గత నెల పందొమ్మిదవ తారీఖున జరిగిన మీటింగ్‌లో చెప్పాము. అధికారులను అడిగితే చేయలేదని చెప్పారు.  కలుషితమైన నీరు త్రాగి గిరిజనులు చనిపోతున్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసు.  అయినప్పటికీ కూడా ఇంతవరకూ ఎందుకు గ్రావిటీ మీద నీరు ఇవ్వలేదు.  ఇంతవరకూ ఎందుకు ఒక్క బోరు కూడా వేయలేదు.  ఉన్న బోర్లను మరమ్మత్తులు చేయలేదు.  కాబట్టి దీనికి ప్రత్యేకమైన గ్రాంట్‌ను ఇప్పుడు విడుదల చేస్తారా? సమస్యను ఏ విధంగా పరిష్కారం చేస్తారు? ఈ గ్రావిటీ మీద నీరు ఇస్తారా, లేదా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :  అధ్యక్షా, సాధారణంగా ట్రైబల్ ప్రాంతాలలోని మంచి నీటి సమస్యకు సంబంధించిన చర్యలను ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఇంజనీరింగ్ విభాగం వారు ఇంప్లిమెంట్ చేస్తారు.  డబ్బులు కేటాయించేటప్పుడు ఎలొకేషన్స్‌లో పది శాతం గ్రాంట్‌ను హరిజన ఏరియాలకు, ఆరు శాతం టియస్‌పి., క్రింద అంటే  ట్రైబల్ సప్లయ్ ప్లాన్ క్రింద, నాలుగు శాతం నాన్-ట్రైబల్ సప్లయ్ క్రింద అంటే ప్లెయిన్ ఏరియాలలో వున్న ట్రైబల్ ఏరియాలలో ఖర్చు చేయడం జరుగుతుంది.  2004-05వ సంవత్సరములో పది కోట్ల, పదహారు లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది.  దీనిలో ఆరు కోట్ల రూపాయలను ఇంతవరకూ రిలీజ్ చేయడం జరిగింది.  ప్రధానంగా ఈ ప్రాంతాలలోని మంచినీటి ఎద్దడిని ఆదుకోవలసిన అవసరం వుంది. దానిలో ఏ మాత్రం సందేహం లేదు.  సభ్యులు కొన్ని విషయాలను నా దృష్టికి తీసుకువచ్చారు, ప్రత్యేకంగా రాజయ్య గారు

తీసుకువచ్చారు. ట్రైబల్ విలేజస్‌కి, ఏజెన్సీ ఏరియాలకు సంబంధించిన వాటన్నింటినీ అధికారులకు తెలియజేసి, వాటన్నింటినీ పరిశీలించవలసిందిగా వారికి ఆదేశాలు ఇవ్వడమే కాకుండా యన్‌టిపిసి., ఏరియాలలో ఏవైతే వున్నాయో, వీటన్నింటికీ కూడా ప్రత్యేకంగా ఈ సమ్మర్‌లో ఎటువంటి ఇబ్బంది లేకుండా వుండడానికి సరైన రీతిలో ట్రాన్స్‌పోర్టేషన్ లేదా పైప్ లైన్ స్టేషన్ మొదలైనవి ఏవి వున్నప్పటికీ కూడా వాటికి సంబంధించి తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కలెక్టర్స్‌కి డ్రౌట్ క్రింద అవసరం వున్నంత డబ్బును విడుదల చేస్తున్నాము.

## కృష్ణానదిపై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం

ప్రశ్న నెం.143 (1939)

శ్రీ సి. వంశీకృష్ణ (అచ్చంపేట), శ్రీ ఆర్. సూర్యప్రకాశ్‌రావు (రాజమండ్రి) –గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) కృష్ణానదిపై మద్దిమడుగు–మాచెర్ల మధ్య ఒక ఓవర్ బ్రిడ్జ్ నిర్మించేందుకు ఏదైనా ప్రతిపాదన వుందా?

(ఆ) అయితే, ఎప్పటిలోగా చేపడతారు?

**రోడ్లు, భవనాలు శాఖ మంత్రి ( శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు )ః**

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సి. వంశీకృష్ణ ః అధ్యక్షా, మీద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసేది ఏమిటంటే ఇటు మద్దిమడుగు అటు మాచెర్ల మధ్య వున్న కృష్ణా నది పైన దాదాపు ఒకటి నుండి ఒకటిన్నర కిలో మీటర్ల డిస్టెన్స్‌లో ఓవర్ బ్రిడ్జ్‌ను నిర్మించినట్లయితే ఇప్పుడు వున్న గుంటూరు, ప్రకాశం నుండి బెంగుళూరు వెళ్లే ట్రాన్స్‌పోర్టేషన్ ఏదైతే వుందో, అది మల్లేపలి, జడ్చెర్ల, అనంతపురం మీదుగా హైదరాబాద్ వెళుతుంది. ఈ బ్రిడ్జ్‌ను ఏర్పాటుచేసినట్లయితే దీనికి దాదాపుగా 150 కిలో మీటర్లు తగ్గే అవకాశం వుంది. ఆ బ్రిడ్జ్ మీదుగా అమ్రాబాద్, అచ్చంపేట, నాగర్ కర్నూలు, వనపర్తి, పెబ్బేరు వరకు వచ్చి అక్కడ పెబ్బేరులో నేషనల్ హైవే 7 కలిసే అవకాశం వుంది కాబట్టి ఈ రకంగా చూస్తే దాదాపు 150 కిలో మీటర్లు తగ్గే అవకాశం వుంది. మహబూబ్ నగర్ జిల్లాలోని పెబ్బర్తి ఆంజనేయస్వామి గుడి మద్ది మడుగు గ్రామంలో వుంది. అది ఎంతో ప్రాముఖ్యత వున్న దేవాలయం. చాలా మంది భక్తులు, రోజూ వేలమంది భక్తులు వస్తూ వుంటారు. ముఖ్యంగా గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి ఎక్కువ మంది భక్తులు వస్తూ వుంటారు. ఇప్పుడు ఆ భక్తులు మల్లేపల్లి, దేవరకొండ, దిండి, అచ్చంపేట, అమ్రాబాద్ నుండి మరలా బ్యాక్‌కు రావడం వలన దాదాపు 150 కిలో మీటర్ల ప్రయాణం చేయవలసి వస్తుంది. కాబట్టి ఈ బ్రిడ్జ్‌ను ఏర్పాటు చేసినట్లయితే ఆ భక్తులకు కూడా దాదాపుగా 150 కిలో మీటర్ల డిస్టెన్స్ తగ్గుతుంది. అదే విధంగా ఈ బ్రిడ్జ్‌ను ఏర్పాటు చేసినట్లయితే గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి శ్రీశైలం వెళ్లే భక్తులకు కూడా చాలా వరకు దూరం తగ్గుతుంది. ఇంకొక విషయం ఏమిటంటే ప్రతి సంవత్సరమూ డిశెంబరు మాసములో దాదాపుగా ఇరవై అయిదు వేల మంది ఆంజనేయస్వాములు, ఒక లక్ష మందికి పైగా భక్తులు అక్కడకు వస్తారు. అక్కడ దాదాపు నాలుగు రోజుల పాటు పెద్ద జాతర జరుగుతుంది. ఈ సందర్భములో దూరం పెరగడం వలన ఎన్నో ఇబ్బందులు పడుతూ, రకరకాల ఇబ్బందులకు గురవుతూ ఆ ప్రాంతానికి రావడం జరుగుతుంది. ఓవర్ బ్రిడ్జ్‌ను ఏర్పాటు చేసినట్లయితే ఇటు వ్యాపార పరంగా గాని, విద్యాపరంగా గాని అభివృద్ధి చెందిన జిల్లాల నుండి అభివృద్ధి చెందని జిల్లాలకు కమ్యూనికేషన్ వుండడం వలన అన్ని రకాలుగా అభివృద్ధి జరిగే అవకాశం వుంది. అమ్రాబాద్ మండలములో పత్తి, మిర్చి బాగా పండిస్తున్నారు. మాచెర్ల, పెందుర్తి, గానుగులపెంట, మోర్చతండ, కండ్లకుంట అనేటటువంటి చాలా గ్రామాలలో ఈ మద్ది

మడుగు, ఇప్పరపల్లి, మారడుగు, నుడిమెళ్ల లాంటి పది గ్రామాలు వున్నాయి. ఈ పది గ్రామాల వారికి అక్కడి వారితో ఎక్కువ బాంధవ్యాలు వున్నాయి. వారు ప్రయాణం చేయాలంటే దాదాపు మూడు, నాలుగు వూర్లు వెళుతూ వుంటారు. దీని వలన దాదాపు 150 కిలో మీటర్లు ఎక్కువగా ప్రయాణం చేయవలసి వుంటుంది. తమ ద్వారా ప్రభుత్వానికి విన్నవించేది ఏమిటంటే ఈ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేసినట్లయితే ఈ డిస్టెన్స్ తగ్గడమే కాకుండా ఈ ప్రాంతము అభివృద్ధి చెందుతుంది. అదే విధంగా దేవాలయం కూడా అభివృద్ధి జరిగే అవకాశాలు వున్నాయి. ఈ ప్రాంతములోని ప్రజలు చాలావరకు, విద్యాపరంగా మా ప్రాంతములో వున్న వారందరూ కూడా గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ఎక్కువగా రావడానికి అవకాశం వుంది. ఓవర్ బ్రిడ్జ్ వేసినందు వలన డిస్టెన్స్ తగ్గడమే కాకుండా ఈ ప్రాంతము అభివృద్ధి అయ్యే అవకాశం ఎక్కువగా వుంది. తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేది ఏమిటంటే మంచి మనసుతో, పెద్ద మనసుతో కనికరించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సూర్యప్రకాశ్ రావు : అధ్యక్షా, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా రోడ్లు చాలా కీలక పాత్ర పోషిస్తాయి అనే విషయం చాలా మందికి తెలుసు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రధానంగా వెనుకబడిన ప్రాంతాలైన మహబూబ్ నగర్, నల్గొండ ప్రాంతాలకు సంబంధించి వాణిజ్యపరంగా అభివృద్ధి చెందినటువంటి గుంటూరు, ప్రకాశం జిల్లాలు వున్నాయి. కనెక్టెడ్‌గా కూడా ఉపయోగపడే ప్రధానమైన బ్రిడ్జ్. అలాగే డిస్టెన్స్ పరంగా కూడా బాగా ఉపయోగపడుతుంది. బాగా అభివృద్ధి చెందిన బెంగుళూరు పట్టణానికి 150 కిలోమీటర్ల దగ్గరి దారిగా ఏర్పడేటటువంటి ఆవశ్యకత ఈ బ్రిడ్జ్ ద్వారా వుంది. అలాగే భక్తి పరంగా కూడా అక్కడ వున్న లక్షలాది మంది భక్తులు ఈ యొక్క రహదారిని ఉపయోగించుకొనే ఆవశ్యకత వుంది. కనుక తమ ద్వారా మంత్రివర్యులను కోరేదేమిటంటే ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ బ్రిడ్జ్‌ని తప్పనిసరిగా దృష్టిలో పెట్టుకొని ఇటు వెనుకబడిన ప్రాంతాల దృష్ట్యా, డిస్టెన్స్ దృష్ట్యా, వాణిజ్యపరంగా, భక్తి పరంగా అనేక విధాలుగా ఈ బ్రిడ్జ్‌కి సంబంధించి ఎంతో ఆవశ్యకత వుంది. కాబట్టి తప్పనిసరిగా మంత్రివర్యులు దీనిని దృష్టిలో పెట్టుకొనవలసిన అవసరమున్నది. రోడ్ల వలన ఎన్నో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం వుంది. కాబట్టి తప్పనిసరిగా ప్రభుత్వం దీనిని టేకప్ చేయవలసినదిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (నందిగామ) : అధ్యక్షా, గుంటూరు, అమరావతి, కృష్ణా జిల్లా కంచిచెర్ల మండలము, చెవిటికల్లు రెండు గ్రామాలు నేషనల్ హైవే నెంబరు 5కి, 9కి మూడున్నర కిలోమీటర్ల దూరంలో వుంటాయి. కృష్ణా డెల్టాకు మున్నేరు, వైరా ద్వారా దగ్గర, దగ్గర ప్రతి సంవత్సరమూ ముప్పయి అయిదు నుండి నలభై టియంసి.,ల నీరు వస్తుంది. ఈ సంవత్సరము కృష్ణా డెల్టాకు ఇరవై టియంసి.,ల నీరు రావడమే కాకుండా పదహారు టియంసి.,ల నీళ్లు సముద్రంలోకి వెళ్లాయి. ఈ బ్యారేజీ కమ్ బ్రిడ్జ్ వచ్చినట్లయితే ప్రకాశం బ్యారేజీ స్థాయిలో, తరహాలో ప్రకాశం బ్యారేజీ మధ్యలో యన్.హెచ్.5 అమరావతి, యన్.హెచ్.9 కృష్ణా జిల్లా చెవిటిగల్లు మధ్యలో ఈ బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మాణం చేసినట్లయితే నేషనల్ హైవే ఫ్రీ ట్రాఫిక్ జోన్ కావడమే కాకుండా విజయవాడకు డిస్టెన్స్ కూడా ముప్పయి కిలోమీటర్లు తగ్గుతుంది.

ఉ.9.30

మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. నేషనల్ హైవే డిపార్టుమెంటు వారు కూడా ముందుకు వచ్చే అవకాశం వుంది . మేము తెలుగుదేశం ప్రభుత్వం హయాములో ఇరిగేషన్ డిపార్టుమెంటు ద్వారా సర్వే కూడా చేయించాం . నేషనల్ హై డిపార్టుమెంటు ద్వారా పులిచింతల-ప్రకాశం బ్యారేజీ మధ్యలో అమరావతి-చెవిటిచర్ల బ్యారేజీ కమ్ బ్రిడ్జి నిర్మాణం చేస్తే ఐదు నుంచి పది టిఎంసి ల నీరు ఆదా అవడమేగాకుండా గుంటూరు, కృష్ణా, ఖమ్మం ఈ మూడు జిల్లాలను అనుసంధానం చేయడానికి ఇది

ఉపయోగపడుతుంది. నేషనల్ హైవే డిపార్టుమెంటు వాళ్లను కలుపుకుని ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి ముందుకు రావాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ) : సార్, మట్టపల్లి పుణ్యక్షేత్రం . కృష్ణానది ప్రక్కన పది, పదిహేను సిమెంటు ఫ్యాక్టరీలు న్నాయి. 50 కిలోమీటర్ల దూరంలో వాడపల్లి దగ్గర ఒక బ్రిడ్జి వుంది. ఆ బ్రిడ్జి తర్వాత ఆ ప్రాంతంలో ఇంకొక బ్రిడ్జీ అన్నది లేదు. వేలాది మంది అక్కడికి వస్తుంటారు. సిమెంటు పరిశ్రమలు ఉండడం వల్ల, రైసు మిల్లులు వుండడం వల్ల నల్గొండ, గుంటూరు, కృష్ణా జిల్లాల ప్రజలకు ఇక్కడ బ్రిడ్జి లేకపోవడం వల్ల చాలా ఇబ్బందిగా వుంది. మట్టపల్లి పుణ్యక్షేత్రం దగ్గర కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం చేస్తే ప్రకాశం, గుంటూరు, కృష్ణా, నల్గొండ ఈ నాలుగు జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. కావున ఈ విషయాన్ని కూడా పరిశీలించి బ్రిడ్జి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు : సార్, ఈ వంతెన నిర్మాణం మహబూబ్‌నగర్ మరియు గుంటూరు జిల్లాలను కలుపుతుంది. ఇప్పలపల్లి – మద్దిమడుగు రోడ్డుపై పది కిలోమీటర్ల దగ్గర వుంది. ప్రస్తుతం కృష్ణానదిపై ఎడమ వైపున వున్న మద్దిమడుగు గ్రామం నుంచి కృష్ణానది వరకు ఎటువంటి రహదారి సౌకర్యం లేదు. ఈ ప్రాంతం రిజర్వ్ ఫారెస్ట్ ఆధీనంలో వుంది. అక్కడ రోడ్డు నిర్మాణానికి వీలుగా కనీసం ఖాళీ బాట కూడా లేదు. రోడ్డు నిర్మాణానికి అనువైన వాతావరణం లేదు . కనీసం పదిహేను కిలోమీటర్ల వరకు ఇబ్బంది వుండే పరిస్థితి వుంది. ఆల్టర్‌నేటివ్ రోడ్స్ వున్నాయి, అందుకుని అటువంటి ప్రతి పాదన ఇప్పట్లో లేదు. గౌరవ సభ్యులు ఉమామహేశ్వరరావు మరియు రంగారెడ్డి తదితరులు మాట్లాడిన విషయాలను నోట్ చేసు కున్నాను, వాటికి సంబంధించి పూర్తి సమాచారం ప్రస్తుతం నా దగ్గర లేదు , వాటిని పరిశీలించి వారికి సమాధానం తెలియజేస్తాను.

## నెహ్రూ జంతు ప్రదర్శన శాలలో నిథుల దుర్వినియోగం

ప్రశ్న నెం.144(2696)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ (చంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకత్‌పురా), మహబూబ్ ముఖ్తదా ఖాన్ (కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రీ (చార్మినార్) , మహమ్మద్ మొజమ్‌ఖాన్ (ఆసిఫ్‌నగర్)– గౌరవనీయులైన అటవీ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నెహ్రూ జూలాజికల్ పార్కు కోసం కేటాయించిన నిధులు దుర్వినియోగమైన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, దుర్వినియోగం అయిన మొత్తం ఎంత? ఇందుకు బాధ్యులైన వ్యక్తులెవరు?

ఇ) ఆ మొత్తాన్ని తిరిగి రాబట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి,

**అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖా మంత్రి ( శ్రీ శత్రుచర్ల విజయరామరాజు):**

అ) ప్రభుత్వం కేటాయించిన నిధులు దుర్వినియోగం కాలేదు. కానీ, టికెట్ల విక్రయంపై వచ్చిన గేటు పైకం దుర్వినియోగం అయింది.

ఆ) రూ. 32, 36, 603 /- ల మొత్తం దుర్వినియోగమైనట్లు కనుగొనడం జరిగింది. ఇప్పటివరకు, క్రింద పేర్కొన్న జూ సిబ్బంది బాధ్యులని కనుగొనడమైంది.

1) శ్రీ ఖాజా నజాముద్దీన్ అహ్మద్ (సీనియర్ అసిస్టెంటు/అకౌంటెంటు)

2) శ్రీ మోహన్ పిల్లై (కార్యాలయ సూపరింటెండెంటు)

3) శ్రీ ఎంహెచ్. ముజాహిద్(అకౌంట్స్ అధికారి)

ఇ) అకౌంటెంటు శ్రీ ఖాజా నజాముద్దీన్ అహ్మద్ పై ఎఫ్ఐఆర్ ను దాఖలు చేయడమైంది. ఈ విషయంలో పోలీసు అధికారులు విచారణ జరుపుచున్నారు. ఒక ప్రత్యేక బృందం రికార్డులను, అకౌంట్లను తనిఖీ చేసి నిధులు దుర్వినియోగమయ్యాయని అభిప్రాయపడింది. బాధ్యులైన వారిపై శాఖీయపరంగా చర్య తీసుకోవడమవుతున్నది. అంతేగాక, దుర్వినియోగమైన మొత్తాన్ని తిరిగి రాబట్టడానికి కృషి చేయడం జరుగుతున్నది. ఈ కేసు ప్రభుత్వ పైకం దుర్వినియోగమవడానికి సంబంధించిన తీవ్ర విషయం అయినందున, సిబిసిఐడి కి అప్పగించేందుకు ఈ విషయాన్ని ప్రభుత్వానికి నిర్దేశించడం జరిగింది. ఈ విషయం పరిశీలనలో వుంది.

Syed Ahmed Pasha Quadri.........

جناب سید احمد پاشاہ قادری ۔ 40 سال پہلے شہر حیدرآباد میں نہرو زوالوجیکل پارک قائم کیا گیا تھا ۔ یہ پارک حیدرآباد ہی میں نہیں بلکہ ایشیاء میں سب سے بڑا پارک ہے ۔ یہ پارک اب تباہی کے راستہ پر جارہاہے ۔ اب یہ پارک بدترین نظارہ پیش کررہا ہے ۔ منسٹر صاحب نے کہا کہ روپیوں کا جو خورد برد ہوا ہے اسمیں تین ملازمین شامل ہیں ۔ اُن کے نام دیئے گئے ہیں ۔ میں منسٹر صاحب سے سوال کرتا ہوں کہ اِن تینوں عہدیداروں کے علاوہ کیا اور بھی عہدیدار ملوث ہیں۔ محکمہ جاتی انکوائری کے بعد اِن ملازمین کے خلاف کاروائی کرنے کا تیقن دیا گیا ۔ اسمیں جو انچارج عہدیدار ہے یعنی کیوریٹر بھی شامل ہے' کیوں اسکے خلاف قانونی کاروائی نہیں کی جارہی ہے ؟ آندھراپردیش میں اور کئی پارکس ہیں وہاں پر کیوریٹر I.F.S. آفیسر ہوتا ہے ۔ نہرو زوالوجیکل پارک میں I.F.S. آفیسر ہی کو کیوں کیوریٹر نہیں رکھا جارہا ہے ۔ یہ پہلی مرتبہ ہے کہ ایک Non-I.F.S. آفیسر تین سال سے کیوریٹر کی حیثیت سے کام کررہا ہے۔ اس نا تجربہ کار کیوریٹر کی وجہہ سے نہرو زوالوجیکل پارک تباہ و برباد ہورہا ہے ۔ اور اس عہدیدار کی نا اہلی کی وجہہ سے پارک کے کئی جانور مر جارہے ہیں ۔ یہاں پر دو چیتے بھی مرگئے ہیں ۔ جوبلی ہلز میں جو چیتے جو پکڑ کر اس پارک میں رکھا گیا تھا وہ بیمار ہوگیا تھا اُس کا آپریشن حیوانات کے ڈاکٹر سے کروانے کے بجائے انسانوں کا علاج کرنے والےڈاکٹر سے کروایا گیا جس کی وجہہ سے وہ چیتا مرگیا ۔ 5 مہینوں میں 36 لاکھ رپیوں کا خورد برد ہوا ہے ۔ کیوں کیوریٹر ہر ہفتہ تنقیح حسابات نہیں کرتا تھا۔ اس خورد برد میں وہ بھی شامل ہے ۔ میں منسٹر صاحب سے گزارش کرتاہوں کہ محکمہ جاتی انکوائری کے ختم ہوتے ہی اس کیس کو C.B. C.I.D. کے حوالے کیا جائے اور خاطی عہدیداروں کے خلاف کاروائی کی جائے ۔

---

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, నెహ్రూ జూలాజికల్ పార్కు కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు దుర్వినియోగం అయిన విషయం వాస్తవమేనా అని అడిగితే మంత్రిగారు కాలేదని చెప్పారు. అసలు గవర్నమెంటు ఎన్ని నిధులు కేటాయించింది, అందులో ఎంత ఖర్చు పెట్టారు? సుమారు రూ. 32,36,603/- లు టిక్కెట్ల మీద వచ్చాయని చెప్పడం జరిగింది. ఇన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం అయిన తర్వాత, మిస్‌మేనేజ్ మెంటు జరిగిన తర్వాత ప్రభుత్వం ఎలా ఊర్కోవడం జరిగింది? ఇక్కడ రోజూ టిక్కెట్లను అమ్మగా వచ్చిన డబ్బును ఏరోజుకారోజు బ్యాంకులో డిపాజిట్ చేయాలా? లేక ఆఫీసులోనే పెట్టుకుంటు న్నారా? ఇక్కడ అనుసరిస్తున్న పద్ధతేమిటి? తోటి శాసనసభ్యులు చెప్పినట్లు ఈ జూకు సంబంధించి ఇన్‌ఛార్జ్‌గా ఇంతకు ముందు ఐఎఫ్ఎస్ ఆఫీసర్ వుండేవారు. ఇప్పుడు ఆవిధంగా లేకపోవడం వల్ల మొత్తం గోల్‌మాల్ జరుగుతోంది. ఖాజా నిజాముద్దీన్ అహ్మద్, మోహన్ పిల్లై, ఎంహెచ్. ముజాహిద్ ఈ ముగ్గురి మీద డిపార్టుమెంటల్ ఎంక్వైరీ జరిపిస్తామని చెప్పడం జరిగింది. దీని మీద ఏమి చర్యలు తీసుకున్నారు? ఇంత పెద్ద మొత్తంలో డబ్బు దుర్వినియోగం చేసిన తర్వాత వీరిని సస్పెండ్ చేశారా లేదా? కేవలం ఖాజా నజాముద్దీన్ అహ్మద్ అనే ఒక వ్యక్తి పైనే ఎఫ్ఐఆర్ దాఖలు చేయడమైందని చెబుతున్నారు. మిగతా వారి మీద ఎందుకు ఎఫ్ఐఆర్ దాఖలు చేయలేదు? మీరు ముగ్గురిని గుర్తించారు. ఈ రూ. 32,36,000 లు ఎన్ని రోజుల్లో కలెక్ట్ అయింది? ఈవిధంగా కలెక్ట్ అయిన డబ్బును ఎప్పటికపుడు బ్యాంకులో డిపాజిట్ చేస్తున్నారా, లేక ఆఫీసులోనే పెట్టుకుంటున్నారా? రెగ్యులర్‌గా ఈ విషయాన్ని ఎవరైనా సూపర్‌వైజ్ చేస్తున్నారా? ఇన్ని రోజుల వరకు చేయనట్లే కనబడుతోంది, పై అధికారులున్నారు వారు సూపర్‌వైజ్ చేయనందుకు వారి మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారు? ఇమ్మీడియేట్‌గా వీళ్లను సస్పెండ్ చేయాలి. ఇంతకు ముందు జూలో పులిని చంపి దాని చర్మాన్ని తీసుకెళ్లారు. జూబ్లీహిల్స్‌లో ఒక చిరుత పులి పట్టుబడింది, అది అనారోగ్యానికి గురై చనిపోవడం జరిగింది, దానికి సరైన ట్రీట్‌మెంటు ఇవ్వలేదు. కావున నోరు లేని ఈ జంతువులకు సంబంధించి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.9.40

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పాను, అకౌటెంట్‌ను,ఆఫీసు సూపరింటెండెంట్‌ను, అకౌంట్స్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయడం అయింది. అలాగే గౌ.సభ్యులు క్యూరేటర్ మీద ఎందుకు చర్య తీసుకోలేదని అడిగారు. వారిని కూడా మేము ఎక్స్‌ప్లనేషన్ అడిగాము. అది వచ్చిన తరువాత, పరిశీలించి, క్యూరేటర్ తప్పు ఉన్నట్లయితే వారి మీద కూడా సివిల్ యాక్షన్ ఇనీషియేట్ చేస్తాము. తరువాత గౌ.సభ్యులు జనార్ధన రెడ్డిగారు డబ్బు దుర్వినియోగ విషయమై అడిగారు. డిసెంబరు 2002 నుండి జూన్ 2004 వరకు రూ. 32,36,603 /-లు దుర్వినియోగమయింది. అయితే ఇదంతా గవర్నమెంట్ డబ్బు కాదు. ఎంట్రన్స్ టిక్కెట్ల ద్వారా వచ్చిన సొమ్ము. గవర్నమెంట్ నాన్ ప్లాన్ కింద రూ.2.5 కోట్లు, ప్లాన్ కింద 20 లక్షల రూ.లు ఇవ్వడం జరుగుతుంది. ఇదే కాకుండా ప్రతి సంవత్సరం ఎంట్రన్స్ టిక్కెట్ల ద్వారా రూ. 1.9 కోట్లు వస్తుంది. ఇందులో నుండే డబ్బు దుర్వినియోగం అయింది. వెంటనే నిందితులను పట్టుకుని, సస్పెండ్ చేయడమయింది. ఈ ముగ్గురినే కాకుండా, ఇంకా ఏ అధికారి అయినా ఇందులో ఇన్‌వాల్వ్ అయినట్లయితే, సిబిసిఐడి ఎంక్వయిరీ జరిపిస్తాము.

మిస్టర్ స్పీకర్ : గేటు ద్వారా వచ్చే డబ్బును ఏ విధంగా అకౌటింగ్ చేస్తారు అని సభ్యులు అడిగారు.

SRI S VIJAYARAMA RAJU : Sir, that I will give later.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, 2002-2004 సంవత్సరాల మధ్య డబ్బు దుర్వినియోగం అయిందని చెపుతున్నారు. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఇది గవర్నమెంట్ డిపార్టుమెంట్, మార్వాడి డిపార్టుమెంట్ కాదు. 2002 సంవత్సరం అంటే తెలుగుదేశం హయాంలో జరిగింది. దానిని మీరు ఎందుకు భుజాన వేసుకుంటారు? నేను మనవి చేసేదేమిటంటే, గేటు ద్వారా కలెక్టు అయిన డబ్బుని బ్యాంకులో డిపాజిట్ చేయాలి. కాని ఆ విధంగా చేయకుండా, దుర్వినియోగం చేశారు. ఆ విధంగా

చేసిన వారి మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు. అకౌంటెంట్‌ను, సూపరింటెండెంట్‌లను మాత్రమే సస్పెండ్ చేస్తే ఎట్లా? అక్కడ ఎవరయితే ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారో, వారి ఇన్‌వాల్వ్‌మెంట్ కూడా ఇందులో ఉంటుంది. కాబట్టి వారిని కూడా సస్పెండ్ చేయాలి. వచ్చిన డబ్బుల్ని సిస్టమ్యాటిక్‌గా అకౌంటింగ్ చేయకపోతే ఎట్లా? ఎందుకు చెకప్ చేయలేదు? ఇంత పెద్ద డిపార్టుమెంట్‌కు చెందిన లెక్కలు సరిగా ఉండకపోతే ఎట్లా?

جناب سید احمد پاشاہ قادری - حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ نہرو زوالوجیکل پارک میں کیوریٹر کی حیثیت سے ایک I.F.S. آفیسر کو مقرر کرنے میں کیا رکاوٹ ہے -

SRI S VIJAYARAMA RAJU : తరువాత అమౌంట్‌ను ఎక్కడ జమ చేస్తున్నారు అని జనార్ధనరెడ్డిగారు అడిగారు. గేటు ద్వారా వచ్చే డబ్బు ట్రెజరీలో కట్టబడుతుంది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : ట్రెజరీలో కడితే, వారు చెక్ చేయలేదా?

SRI S VIJAYARAMA RAJU : That matter is under inquiry...అని చెప్పారు కదా! Let the inquiry report come. Then the Government will look into that.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : పరిశీలనలో ఉందని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : ఎంక్వయిరీలో ఉందని చెప్పారు.

శ్రీ ఎస్. విజయరామరాజు : మా డిపార్టుమెంట్ హోమ్ డిపార్టుమెంట్‌కు వ్రాసింది సిబిసిఐడి ఎంక్వయిరీ కొరకు. అయితే దానికి కొన్ని ప్రొసీజర్స్ ఉంటాయి. దాని ప్రకారం టేకప్ చేస్తాము.

## రైతులకు ఆరోగ్య భీమా పథకం

ప్రశ్న నెం. 145 (1981)

శ్రీ సిహెచ్.జగ్గిరెడ్డి (కొత్తపేట)– గౌ.ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)రాష్ట్రంలో రైతులకు ఆరోగ్య బీమా పథకం సమకూర్చాలన్న ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఆ)అయితే, ఆ వివరాలేమిటి?

(ఇ) పైలెట్ ప్రాజెక్టుగా సదరు పథకం రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనయినా అమలుపరచడం జరుగుతుందా?

**ఆర్థిక వ్యవహారాల శాఖ మంత్రి (ముఖ్యమంత్రి తరఫున)(శ్రీ కె.రోశయ్య):**

(అ)అవునండీ.

(ఆ)ఆ పథకం వివరాలు రూపొందించడం జరుగుతున్నది.

(ఇ)లేదండీ.

శ్రీ సిహెచ్.జగ్గిరెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో రైతులకు ఆరోగ్య బీమా పథకాన్ని అందించాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా అని అడిగిన ప్రశ్నకు అవునండీ అని సమాధానం ఇచ్చిన మంత్రివర్యులకు ముందుగా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. రైతులకు కేవలం సాగునీటిని అందించడమే కాకుండా రైతుల ఆరోగ్యం పట్ల కూడా బాధ్యతాయుతంగా ఉంటామనే విధంగా ఆలోచన చేస్తూ, రైతులకు బీమా ఆరోగ్య పథకాన్ని అమలు చేసేందుకు పథకాన్ని రూపొందిస్తున్నందుకు ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారికి కూడా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అయితే ఈ స్కీమ్ యొక్క స్వరూప స్వభావాలేమిటి? ఈరోజున మన దేశంలో చూసుకుంటే, ప్రతి 140 మంది రైతుల్లో ఒకరు హృద్రోగ సంబంధిత జబ్బులతో బాధపడుతున్నారు. అయితే చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమతు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఇటువంటి వారిని ఆదుకొనేందుకు ఏ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతున్నది? ఇటువంటి స్కీమ్‌ను కర్ణాటక రాష్ట్రంలో ప్రారంభించి, రైతుల్ని ఆదుకోవడం జరుగుతున్నది. అక్కడ స్వచ్ఛంద సంస్థలు ఈ స్కీమ్‌ను అమలు చేస్తున్నాయి. ఆ రాష్ట్రం నుండి అటువంటి సమాచారాన్ని ఈ ప్రభుత్వం సేకరించడం జరిగిందా అని మీ ద్వారా అడుగుతున్నాను. అదే విధంగా ఆరోగ్య బీమా పథకం యొక్క వివరాలను రూపొందించడం జరుగుతున్నదని గౌ.మంత్రిగారు తెలియచేశారు. అయితే ఆ పద్ధతులు ఏ విధంగా ఉండబోతున్నాయి? ఈ పథకాన్ని కేవలం రైతులకే పరిమితం చేస్తారా లేక రైతు కూలీలకు కూడా వర్తింప చేస్తారా? ఆఖరుగా, ఈ పథకం కింద ప్రీమియం ఎంత కట్టవలసి ఉంటుంది? ఒకవేళ ప్రీమియం కట్టవలసి వస్తే, అది రైతులే భరించవలసి ఉంటుందా? లేకపోతే రైతుల తరపున రైతుబంధు పథకం కింద ప్రభుత్వమే కట్టేందుకు నిర్ణయం తీసుకుంటుందా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, కర్ణాటక రాష్ట్రంలో ఎస్.ఎస్.ఎల్. కోఆపరేటివ్ ఫార్మర్స్ హెల్త్ స్కీమ్ పేరుతో ఒక స్కీమ్ అమల్లో ఉంది. అది కూడా 2003 సం.జూన్ నెలలో ప్రారంభమయింది. ఇది ఒక ట్రస్టు ద్వారా నిర్వహించబడుతున్నది. ఈ ట్రస్టులోని సభ్యులందరికీ కొన్ని పరిమితమైన సర్జరీ కేసుల విషయంలో సహాయం చేసే దానికి పనిచేస్తున్నది. అధ్యక్షా, వన్ టైమ్‌గా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కొంత ప్రీమియంను మొదటి సంవత్సరం భరిస్తుంది. మిగతా ప్రీమియంను సభ్యులే భరించాలి. కోఆపరేటివ్ సొసైటీలో సభ్యులైన వారికి మాత్రమే ఈ స్కీమ్ పరిమితమై ఉంది. అయితే ఈ స్కీమ్‌ను గురించి కర్ణాటకలో ఈ స్కీమ్‌ను నడుపుతున్న నిర్వాహకులతోనూ, మన రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులందరితోనూ ముఖ్యమంత్రిగారు ఒకటి, రెండు సమావేశాలు నిర్వహించారు. 8--6--2004న ఒక సందర్భంలో అధికారులందరూ కూడా కూర్చొని కర్ణాటకలో అమలుపరచబడుతున్న ఈ స్కీమ్ గురించి కొంత చర్చించారు. అయితే అధ్యక్షా, తమరికి కూడా తెలుసు మన కోఆపరేటివ్ సెక్టార్ ఇటీవల కాలంలో కొంత బలహీనపడింది. కోఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్నవారికే పరిమితం కాకుండా, ఇంకా వైడర్‌గా దీనిని సమాజంలో ఉన్నటువంటి ఇతర బలహీన వర్గాల వారందరికీ , కేవలం రైతులే కాకుండా, ఇతర వర్గాల వారుఅనేక మంది ఉన్నారు పేదలు, వారిని కూడా కలిపేటట్లుగా ప్రభుత్వం మార్గం ఆలోచిస్తున్నది. దీని గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెందిన Department of Economic Affairs under the Ministry of Finance వారు పోయిన అక్టోబరులో ఒక సమావేశం జరిపి, ఆ సమావేశంలో Health Insurance Scheme for the poor అని ఒక ప్రపోజల్ గురించి ప్రస్తావించారు. వారితో కూడా మేము మాట్లాడుతున్నాము. ఆ స్కీమ్ అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వరలో, కేవలం రైతులకే కాకుండా, సమాజంలో ఉన్న ఇతర బలహీనవర్గాల వారికి కూడా వైద్య సదుపాయాలు కల్పించే దానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దానిని కూడా పర్‌ష్యూ చేసి, మనం కూడా దాని నుండి ప్రయోజనం పొందే దానికి ఆలోచన చేస్తున్నాము. ఇప్పటి వరకు స్థిరమైన నిర్ణయం కాని, ఏ పద్ధతిలో స్కీమ్‌ను అమలు చేయాలని కాని నిర్ణయించలేదు. కాని ప్రభుత్వం మాత్రం ఏదో రకంగా రైతులను కాని, చేనేత వర్గాల వారిని కాని, ఇతర బలహీన వర్గాల వారిని కాని, వ్యవసాయ కూలీలను కాని, నిరుద్యోగులైన వారిని కాని, సమాజంలో ప్రభుత్వ తోడ్పాటు కొరకు ఎదురు చూసే ప్రతి ఒక్కరికి ఈ స్కీమ్ ఉపయోగపడే దానికి ఏ మేరకు చేయగల్గుతాము, అది ఎలా ఉండాలి, ప్రీమియం కలెక్షన్ ఎట్లా ఉండాలి అన్నీ ఆలోచించడం జరుగుతున్నది. కోఆపరేటివ్ సొసైటీల ద్వారా అయితే ఇప్పుడు ఇందిరా క్రాంతి పథకంలో ఉన్న సొసైటీ సభ్యులకు సరాసరి సొసైటీల ద్వారా చేయించవచ్చు కాని ఇండివిడ్యుయల్ మెంబర్స్‌కు

వర్తింపచేయాలంటే, ప్రీమియం ఏ విధంగా కలెక్టు చేయాలి? కాబట్టి వీటన్నింటిని చూడవలసి ఉంది. వీటన్నింటి గురించి వివరంగా తెలుసుకుని ఒక స్థిరమైన ఆలోచనకు రావడానికి కొంత సమయం పడుతుంది.

ఉ. 9.50

## వృద్ధాప్య పింఛనులు

ప్రశ్న నెం. 146(2810)

Sri P. Ranganayakulu (Hindupur) and Sri G. Sayanna (Secunderabad-Cantonment)- Will the Minister for Rural Development, Rural Water Supply and Employment Generation be pleased to state:-

(a) Whether the State Government have decided to enhance the amount of Old Age Pension and Widow Pension to Rs.225/- in the State; and

(b) The details of the pensions disbursed to Old Age people, Widows and Disabled persons and the Drought Pensions during the financial year 2004-05?

**HON'BLE MINISTER FOR RURAL DEVELOPMENT ( SRI D. SRINIVAS ):**

(a) The Government have decided to enhance the amount of Old Age Pension and Widow Pension to Rs.100/- with effect from 1-4-2005.

(b) 15,19,400 Old Age pensioners, 2,27,616 Widow pensioners, 1,50,000 disabled pensioners and 9,15,000 under drought pension have been benefited during 2004-05. Drought pensions have been distributed at the rate of 10 Kgs. rice per month per beneficiary and other pensioners have received Rs.75/- per month per beneficiary.

శ్రీ పి. రంగనాయకులు: అధ్యక్షా, వృద్ధాప్యపు పెన్షన్స్‌ను మంత్రిగారు రు. 225 కు పెంచుతారా అంటే సమధానం సూటిగా చెప్పలేదు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించడమే కాకుండా, రాజశేఖరరెడ్డి గారు ప్రతి గ్రామంలోను చెప్పడం జరిగింది. " తెలుగుదేశం పార్టీవారు రు. 75 మాత్రమే నెలకు పెన్షన్ యిస్తున్నారు. మేము అధికారంలోకి వస్తే రు. 225 చొప్పున నెలకు యిస్తాము " అని వారు చెప్పారు. రాజశేఖరరెడ్డి గారి వాగ్దానాలు, మేనిఫెస్టోలోని రాతలు చూసి వృద్ధులు, వితంతువులు చాలా సంబరపడిపోయారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే తమ కష్టాలు తీరతాయని, రు. 225 చొప్పున పెన్షన్ లభిస్తుందని సంబరపడ్డారు. వారి పరిస్థితి అటువంటిది. వారంతా కాటికి కాలుచాపి, సంఘంలో అనాదరణకు గురికాబడిన వృద్ధులు. ఒక్కసారిగా రు. 225 యిస్తామంటే సంబరపడి పోయి అందరు కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారు. అయితే వారందరి ఆశలు అడియాసలైనాయి. వారు సునాయాసంగా పరిపాలనకు వచ్చిన మొదటిలోనే వాగ్దానభంగం చేశారు. వారు మొదటి శాసనసభలోనే గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పారు. రు. 75 నుండి రు. 100 కు పెంచుతున్నట్లుగా చెప్పారు. అది చాలా దారుణం అధ్యక్షా. వారంతా అభాగ్యులు, కేవలం పెన్షన్ మీదనే ఆధారపడి జీవించేవారు.

మిస్టర్ స్పీకర్: కేవలం ప్రశ్నలు మాత్రమే అడగండి, స్పీచెస్ వద్దు .

శ్రీ పి. రంగనాయకులు: అధ్యక్షా, యిది యింపార్టెంట్ యిస్యూ. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు వృద్ధాప్యపు పెన్షన్స్ 15 లక్షల 19 వేలు యిచ్చాము. వితంతు పెన్షన్స్ 1 లక్షా 27 వెల 600 యిచ్చాము. వికలాంగుల పెన్షన్స్ 50 వేలు యిచ్చాము. కరువు పెన్షన్స్ 4 లక్షలు యిచ్చాము. అంతే కాకుండా అన్నపూర్ణ యోజన క్రింద ఉచితంగా 10 కిలోల చొప్పున బియ్యం 93 వేలమందికి యిచ్చాము. కరువు బియ్యం నెలకు 10 కిలోల చొప్పున 16 లక్షల మందికి యిచ్చాము. మొత్తం 47 లక్షలమందికి ఆ నాడు తెలుగుదేశం పార్టీ యిచ్చింది. కాంగ్రెస్ నేతలు రు. 75 బదులుగా రు. 225 యిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి , ఆ రకంగా యివ్వకుండా కేవలం రు. 100 కి పరిమితం చేశారు.

మిస్టర్ స్పీకర్: ఇది క్వశ్చన్ అవర్. కేవలం ప్రశ్నలు అడగండి.

శ్రీ పి. రంగనాయకులు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు స్వయంగా రు. 225 యిస్తామని చెప్పారు. కాని యింతవరకు యివ్వలేదు . వారు రు. 75 నుండి 100 కు పెంచిన పెన్షన్ యింకా రాలేదు. నేను తమ ద్వారా మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. వారు రు. 75 నుండి రు. 100 కి పెంచిన పెన్షన్ ఎంతమందికి యిచ్చారు? ఎన్ని పెన్షన్స్ పంపిణీ చేశారు? దానికి ఎంత మొత్తం ఖర్చవుతుంది? ఇచ్చిన హామీ ప్రకారం రు. 75 నుండి రు. 225కి పెంచలేకపోయినందుకు వారు వితంతువులకు, వికలాంగులకు, వృద్ధులకు ' మేము మాట తప్పినాము ' అని క్షమాపణ చెప్పమలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, రంగనాయకులు గారు చాలా ఆందోళనతో మాట్లాడారు. మేము రు. 225 యిస్తామన్న మాట వాస్తవం . అందులో ఏమాత్రం అబద్ధం లేదు. రు. 225 చొప్పున యివ్వలేకపోయినందుకు మేము చాలా బాధపడుతున్నాము. ఈ రాష్ట్రంలో చాలా కార్యక్రమాలు చేపట్టాలనే వుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకదృఢ సంకల్పంతో ముందుకుపోవడం కోసం ప్రజలకు హామీ యిచ్చిన మాట వాస్తవం . మేము అన్నీ నెరవేరుస్తూ వస్తున్నాము. మా దురదృష్టం ఏమంటే ఆ నాటి పాలన అంత దరిద్రంగా వుంటుందని అనుకోలేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఈ రోజు ఒక్కొక్క హామీ నెరవేర్చాలంటే ఎన్నో రకాలుగా ఆలోచన చేసి , ఎన్నో రకాలుగా డబ్బు సమకూర్చుకొని చేయవలసి వస్తోంది. మేము ఫస్ట్ ఫేజ్‌లో రు. 75 నుండి రు. 100 చేశాము. రు. 100 చేయడమే కాకుండా రెండున్నర లక్షల పెన్షన్స్ పెంచాము. ఇది మామూలు విషయం కాదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

పెన్షన్స్ పెంచడమే కాకుండా , యింకా పెంచుతూ పోయే దశలో వున్నాము. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ 4.66 లక్షలు సెంట్రల్ స్కీమ్ క్రింద రు. 45.94 కోట్లతో యివ్వబడితే, స్టేట్ ప్లాన్ క్రింద 15.194 లక్షల బెనిఫిషరీస్‌కు రు. 136.75 కోట్లతో యివ్వబడితే, యిప్పుడు మేము రు. 100 చేయడం వల్ల టోటల్ రిక్వయిర్‌మెంట్ రు. 182.32 కోట్లు అధ్యక్షా. The additional resources from the state budget due to increase is Rs.45.57 crores. అంతే కాకుండా ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ లోనే లక్షన్నర పెన్షన్స్ పెంచడం జరిగింది. డ్రౌట్ పెన్షన్స్‌కు సంబంధించి కూడా ఫస్ట్ అక్టోబర్ 04 నాటికి 6.5 లక్షల బెనిఫిషరీస్‌కు యిస్తే డిసెంబర్ 04 నాటికి అదనంగా లక్ష బెనిఫిషరీస్‌ను యాడ్ చేసి టోటల్‌గా రాష్ట్రంలో యివ్వడం జరుగుతోంది 10 కిలోల బియ్యం చొప్పున. విడో పెన్షన్స్ 2.276 లక్షలమందికి మేము ఫస్ట్ ఏప్రిల్ నుండి రు. 100 చొప్పున యిస్తూ అదనంగా 50వేలమందికి అదనంగా యివ్వడం జరుగుతోంది. దానికి రు. 6 కోట్లు అదనపు భారంపడుతుంది. డిజేబుల్డ్ పెన్షన్స్ 1.5 లక్షలు యింతవరకు వుంటే మేము 50 వేల పెన్షన్స్ పెంచుతూ రు. 25 అదనంగా యివ్వడం వల్ల అదనపు భారం రు. 6 కోట్లు పడుతోంది. అన్నిటికంటే ప్రధానాంశం గతంలో పెన్షన్స్ అన్నీ నాలుగు మాసాలకో, ఆరు మాసాలకో జన్మభూమి జరిగినప్పుడు మాత్రమే పంపిణీ చేసేవారు. ఆరకంగా కాకుండా మేము ప్రతి నెల 5 వ తేదీ నాటికి గ్రామసభ కండక్ట్ చేసి ఆగ్రామ సభకు ' పెన్షన్స్ గ్రామ సభ' అని పేరు పెట్టి ప్రతి నెల ఈ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నాము.

ఉ 10.00

వృద్ధులకు కానీ, వికలాంగులకు కానీ వితంతువులకు కానీ ఎటువంటి ఇబ్బందీ కలగకుండా ప్రతి నెల 5వ తేదీ లోపల గ్రామ సభ ద్వారా పెన్షన్ అంద చేయడం మామూలు విషయం కాదు. ఇప్పటికి కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. రానున్న సంవత్సరాలలో రు.100 ల నుంచీ కూడా తప్పకుండా ఇన్‌క్రీజ్ చేయాలనే ఆలోచన ఉంది. తప్పకుండా ఇన్‌క్రీజ్ చేస్తాము.

శ్రీ పి. రంగనాయకులు:- అధ్యక్షా, మంత్రి గారు నేను అడిగిన దానికి సరైన సమాధానం చెప్పలేదు. ఎందుకంటే మ్యానిఫెస్టోలో వారు వాగ్దానం చేశారు. ఊరూరు తిరిగి ప్రచారం చేశారు. రు.75 నుంచి 225 లు మేము తప్పకుండా పెంచుతామని వారి మ్యానిఫెస్టోలో చెప్పారు. వారు మ్యానిఫెస్టోలో ఎన్నో వాగ్దానాలు చేశారు. అన్నీ గాలికి పోయాయి. ఇది చాలా చిన్న వాగ్దానం. కనీసం ఈ చిన్న వాగ్దానం అయినా నెరవేర్చ లేదు అని చెప్పి మంత్రి గారిని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ ఉన్నారు. వారు కూడా సమాధానం వింటున్నారు. ముఖ్యమంత్రి గారు మంత్రి గారి సమాధానంతో ఏకీభవిస్తున్నారా? ఎందుకంటే వారు నిరాదరణకు గురవుతున్నారు. కాటికి కాళ్లు చాచుకుని ఉన్నారు. వారు మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రు.225 లు వస్తాయని ఎదురు చూస్తున్నారు. మీరు పోస్ట్ ఆఫీసు ద్వారా డబ్బు పంపిస్తామని అన్నారు.

మిస్టర్ స్పీకర్:- రంగనాయకులు గారూ మీరు కూర్చోండి. చెప్పిందే చెబుతున్నారు. మినిస్టర్ గారూ anything more to add on that.

శ్రీ డి. శ్రీనివాస్:- మా చిత్తశుద్ధిని శంకించవలసిన పని లేదు. వీరికి ఇంత ప్రేమ కలిగినందుకు ---

(అంతరాయం)

MR. SPEAKER: You are well versed with the Rules. This is question hour. రంగనాయకులు గారూ మీరు మొదటి సారి ప్రశ్న అడిగినప్పుడు మంత్రి గారు సమాధానం ఇచ్చారు. ఇంకా అదనంగా ఏమైనా ఉంటే అడగండి.

శ్రీ పి. రంగనాయకులు:- మేము స్ట్రెయిట్ క్వశ్చన్ అడిగాము. మీరు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో --

మిస్టర్ స్పీకర్:- అది చెప్పారు కదా.

శ్రీ పి. రంగనాయకులు:- వాగ్దాన భంగం అయింది. వితంతువులకు, వికలాంగులకు, అనాధలకు, వృద్ధులకు ఇచ్చిన మాట తప్పారు. ఇది చిన్న వాగ్దానం. ముఖ్యమంత్రి గారు ఈ చిన్న వాగ్దానం అయినా నిలుపుకోలేరా అని అడుగుతున్నాను. ఒకవేళ అది కూడా నిలుపుకోలేము అంటే మేము చేసిన వాగ్దానం తప్పాము అని చెబితే బాగుంటుంది.

శ్రీ డి. శ్రీనివాస్:- మేము చాలా క్లియర్‌గా చెప్పాము. ఆబ్సొల్యూట్లీ మాకు చిత్తశుద్ధి ఉంది. మా ముఖ్యమంత్రి గారు ఎన్నికల కంటే ముందుగానే లేక పార్టీలో మా మ్యానిఫెస్టోలో కానీ ఉచిత విద్యుత్ ఇస్తాము అని ఫస్ట్ సంతకం చేస్తాము అని చెప్పారు. చేశారు. రు.225 లు చేస్తాము అని ఇప్పటికి కూడా కమిట్‌మెంట్ ఉంది. కానీ మీ నిర్వాకం వల్ల అన్ని చోట్లా ఫైనాన్షియల్ ప్రాబ్లమ్ వచ్చింది. వెయిట్ చేయండి. తప్పనిసరిగా ప్రజలకు మా మీద విశ్వాసం ఉంది. తప్పని సరిగా చిత్తశుద్ధితో ఈ కార్యక్రమం చేపడతాము. అయితే మా మ్యానిఫెస్టోను గౌరవించవలసిన బాధ్యత మాకు ఉంది. మీరు మాకు చెప్పవలసిన అవసరం లేదు. ప్రజలకు మాకు మధ్య ఉన్న అవగాహన, అర్థం చేసుకునే కెపాసిటీ వారికిఉంది. తప్పకుండా మమ్ములను అర్థం చేసుకుంటారు. Our commitment still holds good. In a phased manner we will increase it.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, ఒక విషయాన్ని ఒప్పుకున్నందుకు respected Member from Hindupur వారిని అభినందిస్తున్నాను. ఆయన అన్నది గడచిన 9 సంవత్సరాలుగా చాలా ఇబ్బంది పడ్డ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వారికి ఉన్న ఇబ్బందులు అన్నీ తొలగిపోతాయని భావించారు. ఆశించారు అన్నారు. వాస్తవం. నిజాన్ని ఒప్పుకున్నందుకు గౌరవ సభ్యులను బాగా అభినందిస్తున్నాను.

( ఆ సభ్యుడు అలా అనలేదని సభను ముఖ్యమంత్రి గారు మిస్‌లీడ్ చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

నిజంగా 9 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలు చాలా రకాలుగా, చాలా విధాలుగా ఇబ్బందులు పడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 75 రూపాయలు కూడా ముసలి వారికి ఇచ్చే పెన్షన్స్, వితంతువులకు ఇచ్చే పెన్షన్స్ సక్రమంగా ఇవ్వకుండా నెలా నెలా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఆరు నెలలకు ఒకసారి మరొకరు జన్మభూమికి రావడం లేదని జన్మ భూమి కార్యక్రమంలో వీరిని ప్రేక్షకులుగా పెట్టుకుని వీరిని ప్రేక్షకులుగా అనుకుని జన్మభూమిని పూర్తి చేసే కార్యక్రమం చేశారు. ఏగ్రామంలో అయినా ఒక్క ముదసలి లేకపోతే ఒక్క వితంతువు మాకు ఏదైనా మరో పెన్షన్ ఇవ్వమని అడిగితే జన్మభూమికి సంబంధించిన అధికారులు వారితో చెప్పేవారు. మీ గ్రామంలో 12 మందికో, 16 మందికో ఇస్తున్నాము. మీ గ్రామంలో ఎవరైనా చచ్చిపోతే మళ్లీ మీకు ఇచ్చేదానికి అవకాశం ఉంటుంది అని చెప్పేవారు. పాపం ఆ ముసలి వారికి ఎవరికైతే పెన్షన్ ఇచ్చేవారో ఆ 16 మంది ఇంటికి ప్రతి రోజు ఎవరైనా చచ్చిపోతారేమో మాకు ఏమైనా పెన్షన్ వచ్చే అవకాశం ఉంటుందేమోనని తిరిగేవారు.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

మేము చెప్పాము. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి నెల ఈ పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమం చేస్తాము, ప్రతి నెల ప్రస్తుతం ఇచ్చే 75 రూపాయలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి డబ్బు. 75 రూపాయలకు అదనంగా మరో 150 రూపాయలు జోడించి రు.225 లు చేస్తాము అని చెప్పాము. అదనంగా కూడా పెన్షన్స్ ఇస్తాము అని చెప్పాము. ఆ మేరకు అందులో భాగంగానే అదనంగా పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమం ఈ సంవత్సరమే ఇంతకు ముందు ఇచ్చే పెన్షన్స్ కంటే 2.50 లక్షల మందికి అదనంగా పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. రు.75 లు ఉన్నదానిని రు.225 లు చేస్తామని మా ఎన్నికల వాగ్ధానం. కాదనడం లేదు. కానీ ఇంతకు ముందు శ్రీనివాస్ గారు చెప్పినట్లు రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితి మరీ కుక్కలు చింపిన విస్తరిలాగా ఉంది. ఒక్కటేసారి రు.75 లు నుంచి రు.225 లు చేయడానికి చాలా ఇబ్బంది ఉంది. కాబట్టి ఫేజ్డ్ మ్యానర్‌లో చేస్తున్నాము. ఈ 5 సంవత్సరాల కాలంలో తప్పనిసరిగా రు.225 లు చేస్తాము.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

మళ్లీ 5 సంవత్సరాల తరువాత ఎన్నికలకు పోయే లోపు తప్పనిసరిగా రు.225 లు చేస్తాము. ఇవ్వాళ రు.75 లను రు.100 చేశాము. ఎన్నికలకు పోయే లోపల తప్పని సరిగా రు.225 లు చేస్తాము. ఇవ్వాళ 2.50 లక్షల కంటే అదనంగా ఇచ్చే పెన్షన్స్ కాకుండా మరింత పెన్షన్స్ పెంచుతాము. కాబట్టి ఎన్నికల వాగ్ధానం పక్కన పెట్టే సమస్య లేనే లేదు.

ఉచిత పవర్ గురించి మాట్లాడారు. నిన్న అంతసేపు చెప్పిన తరువాత వందలో కేవలం ఏడు శాతానికి మట్టుకు ఉచితంగా కరెంటు ఇచ్చే కార్యక్రమం మాకు అవసరం లేదు అంటున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టేవారు మాకు ఇచ్చినా లేకపోయినా తేడా లేదు అంటున్నారు. అటువంటి వారిని తీసివేసినా కానీ మీకు ఎందుకు బాధ?

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

మీరు వారి కొమ్ము కాస్తున్నారు. మీరు పెద్ద పెద్ద వారిని, ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టే రైతుల కొమ్ము కాస్తున్నారు. మూడు శాతం కంటే ఎక్కువ ఇస్తున్నటువంటి వారి కొమ్ము కాస్తున్నారు.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

అటువంటి వారికి ఉచిత కరెంటు ఇచ్చినా, లేకపోయినా ఏమీ తేడా రాదు. ఈ రాష్ట్రంలో పేద వారి కోసం పేద వర్గాలకు వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు ఈ పని చేస్తున్నాము. రాష్ట్రంలో 100 కి 93 శాతానికి సంబంధించి అర్హులైన పేద రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇస్తున్నాము. అంతకంటే ఏమి కావాలి?

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు తమ తమ సీట్లు వదికి ముందుకు వచ్చి అంతరాయం కలిగించ సాగారు)

మేము చెప్పిన ప్రతి ఎన్నికల వాగ్ధానాన్ని నెరవేర్చుకోవడానికి పూర్తి స్థాయిలో నిలబడ్డాము. మేము వాగ్ధాన భంగం చేసేవారం కాదు. మేము వాగ్ధానం నిలబెట్టుకునే వారం అని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 10.10

(తెలుగుదేశం పక్షానికి చెందిన గౌ. సభ్యులు తమ సీట్ల నుంచి ముందుకు వచ్చి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అంతరాయం)

MR. SPEAKER: Do you want to protest? What is your protest?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ప్రొటెస్టు చేయకూడదాండీ?

MR. SPEAKER: The Hon'ble Member raised the issue on whether they are implementing their Manifesto. Minister replied to it. Subsequent to that, the Chief Minister responded further on that. There is nothing wrong in it. దానిలో తప్పేముందండీ? ముఖ్యమంత్రి గారు ఒక ప్రశ్న వచ్చినపుడు దానికి ఫరదర్‌గా ఇన్‌ఫర్మేషను పాసాన్ చేస్తూ, he has reacted. I am not denying you to register your protest. But I have to set the records straigt. Chief Minister can intervene at any time.

శ్రీ దేవేందర్ గౌడ్ (మేడ్చల్): స్పీకర్ సర్, We know the position. గౌరవ ముఖ్యమంత్రి గారు సభా నాయకుడిగా ఇంటర్‌ఫియర్ కావచ్చు. ఏదైనా విషయంలో వారికి ఉన్న సమాచారాన్ని హౌసుకి చెప్పడంలో ఏ సమయంలో నైనా వారికి హక్కు ఉంది. దానిని మేము గౌరవిస్తాము, అభ్యంతర పెట్టం. దానికి కాదు మేము ప్రొటెస్టు చేసేది. మేము క్వశ్చన్ వేశాము. ఎన్నికల సమయంలో ఇస్తున్న పెన్షన్సు సరిపోవడం లేదని, ముఖ్యమంత్రి గారు, వారి పార్టీ పెద్దలు ప్రతి చోట 'అయ్యో, ఎంత అన్యాయం జరుగుతోంది, ముసలి వాళ్లకు కూడా యాభయ్ రూపాయలూ డెబ్బయి రూపాయలిస్తున్నారా, మేము అధికారంలోకి వస్తే రూ.225 ఎట్టి పరిస్థితులలోనూ ఇస్తామని, పోస్టులో ఇంటి వద్దకే పంపిస్తామని ఎన్నికలలో చెప్పారు. అట్లా చెప్పి ఓట్లు వేయించుకున్నారు. రకరకాల ప్రామిస్‌లు చేశారు. దీనిని ముఖ్యమైన ప్రామిస్‌గా తీసుకున్నారు. మేము అడిగేది, మీరు చెప్పిన ప్రామిస్‌ను ఇంప్లిమెంటు చేయడం లేదు అని. బడ్జెటులో ఎందుకు పెట్టలేదన్న అంశం లేవనెత్తాం. దానికి మళ్లీ ఎన్నికలు వచ్చేలోగా చేస్తాము, ఉచిత విద్యుత్‌ను ఇచ్చాము అన్నారు. ఏ ప్రామిస్‌ను నిలబెట్టుకున్నారు ఈ 9 నెలల్లో? ప్రజలను మోసం చేస్తున్నారు. విద్యుత్ ఫైలు మీద మొదటి సంతకం చేస్తామని చెప్పిన మీరు 6 నెలలు గడిచిపోయినా దాన్ని వెనక్కు తీసుకుని, ప్రజల్ని మోసం, దగా చేస్తున్న మీరు, పెన్షన్సు విషయంలో కూడా మీరు చెప్పిన ప్రామిస్‌ను నిలబెట్టుకోకుండా పై పెచ్చు మా మీద ఎదురుదాడి చేస్తున్నారు. కాబట్టి దానిని ఖచ్చితంగా పెంచాల్సిందే. ఒకవైపు రాష్ట్రంలో తిండి లేకుండా కరువుతో లక్షలాది మంది ప్రజలు, ముసలి వాళ్లు, ఇంటి వద్దనే ఉండి కనీస తిండి లేక, ఆకలి చావులు చస్తున్నారు. ఈ సందర్భంలో మీరు పెన్షన్సును పెంచాలి.

కరువు పెన్షన్ను, వృద్ధాప్య పెన్షన్ను మీరు ఇస్తామన్నట్లు రూ.225 ఇవ్వాలి. ఆ విధంగా ఇవ్వకపోవడానికి నిరస నగా మా తెలుగుదేశం పార్టీ వాకవుట్ చేస్తున్నాం.

( తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు అందరూ సభ నుంచి వాకవుట్ చేశారు.)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమరు సభాపతిగా సభలో జరుగుతున్న వాద ప్రతివాదాలు, చర్చలకు మీరు ప్రత్యక్ష సాక్షి. వృద్ధాప్య పింఛనులకు సంబంధించిన ప్రశ్న అయినప్పటికీ గౌరవ తెలుగుదేశం సభ్యులు రంగనాయకులు గారు మాట్లాడుతూ ' మీరు ఎన్నికల హామీలను విస్మరించారు, అది ఒక్కటే కాదు, ఉచిత విద్యుత్ కూడ ' అంటూ వారు ప్రస్తావిస్తే దానికి ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకుని జవాబు చెప్పారు. అదేం తప్పు? వారు ఏది పడితే అది, ఎప్పుడు పడితే అప్పుడు క్వశ్చన్ అవర్ అని లేదు, వారేదైనా ప్రస్తావించ వచ్చా? మేము జవాబు చెప్పకూడదా?

రెండవది, దేవేందర్ గౌడు గారు అభ్యంతరం చెప్పారు. ముఖ్యమంత్రి గారు రూ.225 గురించి మాత్రమే చెప్పాలి, ఒక్కమాట వేరేది చెప్పకూడదు అంటే? బహశా అట్లానే అవుతుందనుకున్నా. కాని వారు ఇంకో మాట కూడా అన్నారు. ఉచిత విద్యుత్తు విషయంలో ఎన్నికల వాగ్దానం విషయంలో మోసం చేశారన్నారు. అధ్యక్షా, నాకర్థం కావడం లేదు. సభలో ఏదైనా ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలి. వారు ఒక విషయం ప్రస్తావించినపుడు ప్రశ్నలో భాగంగా అది లేకపోయినా సభలో లేవనెత్తిన దానికి జవాబు చెప్పాలని ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకుని చెప్పారు. వాళ్లు రోజూ ఇన్ని నిరశనలు, ఇన్ని పోడియం వద్దకు వెళ్లడాలు వంటివి లెక్కలు రాసుకుని వస్తారు. ఆ లెక్క తప్పకుండా వెళ్లాలనుకుంటే వెళ్లమనండి, ఎవరు వద్దన్నారు?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నిరసన చెప్పారు, వాకవుట్ చేశారు. కాని వాళ్లు ఒకటే మరిచిపోతున్నారు మాటి మాటికీ, ప్రతిసారీ. మేము రాష్ట్ర ప్రజలకు మా మీద విశ్వాసం ఉండి, మేనిఫెస్టోలో ఉన్న దానిని విశ్వసించి మమ్మల్ని 5 సంవత్సరాల కోసం అధికారంలో పెట్టారు. వారిచ్చిన తీర్పు మేరకు వాగ్దానాలను నెరవేర్చుకోడానికి పూర్తిగా 5 సంవత్సరాల టైము ఉంది. ఉదాహరణకు సేద్యపు నీటి రంగంలో ప్రాధాన్యత బాగా ఇచ్చి, ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నాము. మీరు వచ్చి 9-10 మాసాలైంది పూర్తి చేయలేదనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. ఈ టైములో ప్రాజెక్టులు పూర్తిగా కట్టలేదంటే ఎట్లా కడతాం అధ్యక్షా? మేము అధికారంలోకి వచ్చింది 5 సంవత్సరాల కోసం. ఈ 5 సంవత్సరాలలో సేద్యపు నీటి ప్రాజక్టులు కడతాం. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం రెండున్నర లక్షల ఎకరాలకు సేద్యపు నీటి రంగంలో నీటిని ఇస్తామని, అధికారంలోకి వచ్చేక అనుకున్న దాని కంటే ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలని ప్రయత్నం చేస్తున్నాం. 65 లక్షల ఎకరాలకు కొత్తగా ఈ 5 సంవత్సరాలలో నీళ్లు ఇవ్వాలని అనుకుంటున్నాం. మేనిఫెస్టోలో చెప్పిన దాని కంటే కూడా ఎక్కువ అంటే ప్రతి సంవత్సరం రెండున్నర లక్షల ఎకరాల కంటే ఎక్కువగా ఈ 5 సంవత్సరాలలో పన్నెండున్నర లక్షల ఎకరాల కంటే చాలా ఎక్కువగా ఐదింతలు టార్గెట్ పెట్టుకుని, ఆ మేరకు పూర్తి చేయాలని అనుకుంటున్నాము. మొన్న చంద్రబాబు నాయుడు గారు కూడా అన్నారు, ప్రతి సంవత్సరం రెండున్నర లక్షల ఎకరాలకు నీరిస్తామన్నారు, ఈ సంవత్సరం ఎంతిచ్చారు అని. సంవత్సరం పూర్తి కాలేదే. అయినప్పటికీ చెప్పాము, ఈ సంవత్సరం కొత్తగా రెండున్నర లక్షల ఎకరాలకు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ ఇచ్చే కార్యక్రమం చేస్తామని చెప్పేం. ఒక్క మాట గుర్తుంచుకోవాలి ప్రతిపక్షం వారు. మేము ఎన్నికల ముందు ఏమి చెప్పి వచ్చామో వాటిని ఈ 5 సంవత్సరాలలో పూర్తి చేస్తాము. 40 లక్షల ఇళ్లు అన్నాము. మొదటి సంవత్సరం 6 లక్షల ఇళ్లు పూర్తి చేసే కార్యక్రమం ఈ మార్చికి కాకపోయినా ఏప్రిల్ ఆఖరుకు పూర్తి చేస్తాం. తప్పనిసరిగా ఈ 6 లక్షల ఇళ్లకు పైగా పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. ఈ 5 సంవత్సరాలలో తప్పనిసరిగా 40 లక్షల ఇళ్లను పూర్తి చేస్తాము. మేము మళ్లీ ప్రజల వద్దకు వెళ్లి ఎన్నికల వాగ్దానాలలో ఒకటి, రెండు, మూడు అంటూ ప్రాధాన్య క్రమంలో చేసిన వాటిని పూర్తి చేశామని చెప్పగలిగే పరిస్థితిలో ప్రజల వద్దకు మళ్లీ వెడతాము. ఆ విశ్వాసం నమ్మకం మాకుంది. సేద్యపు నీటి రంగంలో గాని, ఉచిత విద్యుత్తు విషయంలో గాని, ఇళ్ల విషయంలో గాని, వృద్ధాప్య, వితంత, వికలాంగ పింఛనుల విషయంలో గాని, డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకి రుణాలు గాని ఈ ఐదారు ప్రధానమైన ఎన్నికల

వాగ్దానాలను ఆచితూచి వ్యవహారం చేసి, చెప్పిన గడువులో ఈ 5 సంవత్సరాల కాలంలో పూర్తి చేసి, చిత్తశుద్ధితో చేస్తామని, పవిత్రమైన కర్తవ్యంగా భావిస్తామని మనవి చేస్తున్నాను.

ఉ 10 . 20

## కొత్త వసతి గృహాల మంజూరు

ప్రశ్న నెం . 147 (2664)

శ్రీ ఎస్ శైలజానాథ్ (శింగనమల) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ రాష్ట్రంలో దరఖాస్తు చేసుకున్నట్టి బిసి, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులందరినీ హాస్టళ్లలో చేర్చుకున్న విషయం వాస్తవమేనా ?

ఆ హాస్టళ్ల సంఖ్యను పెంచనందున హాస్టళ్లలో విద్యార్థులు వసతికి మించి క్రిక్కిరిసి ఉన్న విషయం కూడా వాస్తవమేనా ?

ఇ అయితే కొత్త హాస్టళ్లను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ?

**సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్)ః**

అ అవునండీ .

ఆ అవునండీ, కొన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్లలో మంజూరుచేసిన సంఖ్య కన్నా బోర్డర్లు ఎక్కువగా ఉన్నారు .

ఇ అవునండీ . 2004–05 సంవత్సరానికి గాను 46 కొత్త సాంఘిక సంక్షేమ కళాశాల హాస్టళ్లను ప్రభుత్వం 28 .1 . 2005 తేదీగల సాంఘిక సంక్షేమ ( విద్య – 1 ) శాఖ, ఎంఎస్ నెం . 11 జివోలో మంజూరు చేసింది . అదేవిధంగా, 2005–06 సంవత్సరానికి గాను 44 కొత్త సాంఘిక సంక్షేమ బాలికల హాస్టళ్లను మంజూరు చేస్తున్నది . ఎస్‌టిల కోసం 50 ఆశ్రమ పాఠశాలలను ప్రారంభించే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి . ప్రస్తుత 2004–05 సంవత్సరానికి మహబూబ్ నగర్ జిల్లాలోని ధర్మపూర్ వద్ద, మెదక్ జిల్లాలోని నర్సాపూర్ వద్ద ఒక్కొక్కటి చొప్పున రెండు కొత్త బిసి సంక్షేమ బాలికల హాస్టళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది .

డా ఎస్ శైలజానాథ్ ః అధ్యక్షా, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పరిస్థితుల ప్రాధాన్యత అనే విషయం గురించి ప్రశ్న వచ్చింది . గత ప్రభుత్వ హయాములో సాంఘిక సంక్షేమం మర్చిపోయారు . మాటలు తప్ప చేతలలో మాత్రం బడుగు బలహీన వర్గాలను నాశనం చేశారు . ప్రస్తుతం హాస్టల్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా అప్లయి చేసిన ప్రతి విద్యార్థికి సీటు ఇచ్చినందుకు రాష్ట్రప్రభుత్వానికి, ప్రత్యేకించి మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ, అక్కడ వారు చదువుకోడానికి కావలసిన పరిస్థితులను గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను . రాష్ట్రం మొత్తం పరిస్థితి నాకు తెలియదు గానీ మా అనంతపూర్ జిల్లా, ప్రత్యేకించి నా నియోజకవర్గంలో వున్న హాస్టల్స్ చూస్తే పిల్లలు పడుకోడానికి గానీ, కూర్చోడానికి గానీ ఆడపిల్లల హాస్టల్‌లో బాత్‌రూములు గానీ, ఏ మాత్రం సరిగా లేదనే విషయం వాస్తవం . బహుశా ఈ విషయం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారికి కూడా బాగా తెలుసు . ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఈ సమాజంలో బాగా వెనుకబడిన వాళ్లు . అంతేకాకుండా దేశ సంపదను పెంచడంలో ఎక్కువగా కృషిచేసేవారు . వారి పిల్లలు చదువుకోడానికి, ఆరోగ్యకరమైన వాతావరణంలో తిరగడం ఈ దేశానికి ఎంతో అవసరం . ఒకసారి మన పిల్లలు చదువుకునే పరిస్థితులు గుర్తు చేసుకుంటే, హాస్టల్స్‌లో పిల్లలు చదువుకోడానికి ఏ మాత్రం అవకాశం లేదు . ట్యూబ్‌లైట్లు కూడా లేని హాస్టల్స్ వున్నాయి .

రెండు రూములలో రెండుమూడు వందల మంది ఉన్న పరిస్థితి ఉంది కాబట్టి రాష్ట్రప్రభుత్వాన్ని ప్రత్యేకించి వినయంగా అభ్యర్థిస్తున్నాను . సాంఘిక సంక్షేమ హాస్టల్స్ భవనాలను నిర్ణీత ప్రమాణాల మేరకు నిర్మించాలి . రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైన మాకు నమ్మకం ఉంది . బడుగు బలహీన వర్గాలకు చేయూత అందించడం కోసం ఆ పిల్లలను ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచడం కోసం ముఖ్యంగా కరువు జిల్లా అనంతపూర్ నా నియోజకవర్గంలో కుల విచక్షణ లేకుండా చివరకు అగ్రకులాల విద్యార్థులు కూడా ఎస్‌సి హాస్టల్లో సీటుకోసం ప్రయత్నం చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి . వారు ఆరోగ్యకరంగా పెరగడం కోసం, దేశ సంపదను పెంచడం కోసం నిర్ణీత ప్రమాణాలతో హాస్టల్స్ కట్టించుతామనీ, అది కాక 40, 50 హాస్టల్స్ పెంచుతామని చెప్పారు . ఈ విధంగా 40, 50 ప్రతి జిల్లాకు పెంచితే తప్ప ఈ సమస్య తీరదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారిని కోరుతూ, చిన్న సమస్య ఉంది . మామూలుగా తల్లులు తమ పిల్లలను అన్నంకోసం ఎవరి దగ్గరకు పంపరు . అయితే లోకల్ విద్యార్థులు అనే పేరుమీద సాంఘిక సంక్షేమ అధికారులు ఆ విద్యార్థులను ఇంటికి పంపుతున్న విషయం బహుశా మంత్రిగారికి తెలిసే ఉంటుంది . గతిలేని పరిస్థితిలోనే పిల్లలను చదువుకోడానికి హాస్టల్స్‌కు పంపుతుంటారు కాబట్టి లోకల్, నాన్ లోకల్ అనే నిబంధన లేకుండా అందరికీ అవకాశం కలిగించి, బడుగు బలహీన వర్గాలను కాపాడాలని కోరుతున్నాను .

శ్రీ డిఎస్ రెడ్యానాయక్ ః అధ్యక్షా, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పరిస్థితి గౌరవసభ్యులు చెప్పినవిధంగా చాలా అధ్వాన్నంగా ఉన్నమాట వాస్తవం . అందులో ఎటువంటి అనుమానం లేదు . అది వాస్తవం .

( అంతరాయం )

గౌరవసభ్యులకు కూడా తెలుసు . కావాలని మాట్లాడుతున్నారు గానీ చాలా చాలా అధ్వానంగా ఉన్న విషయం వాస్తవం . ఈ పరిస్థితి సరిదిద్దడానికి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అక్కడ వున్న పిల్లలను హాస్టల్లో, చేరుకున్నపుడు, ఎకామడేషన్, మిగతా అన్ని పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని మాత్రమే వారి ని చేర్చుకోవాలి, ఎక్కువగా హాస్టల్స్‌లో చేర్చుకుని వారిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ఆదేశించాము . అదే విధంగా ప్రతి హాస్టల్ వార్డెను తప్పనిసరిగా ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వంకు విధిగా హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలి ఉదయ, సాయంత్రం పిల్లలకు అటెండెన్స్ తీసుకోవాలి . బోర్డర్లు భోజనానికి వెళ్లేముందు కూడా అటెండెన్స్ తీసుకోవాలి . ఉదయం పిల్లలతో ప్రార్థన చేయించాలి, హోంవర్క్ చేయించాలి, స్కూలుకు వెళుతున్నారా లేదా, దారిలో ఎక్కడయినా ఆడుకుంటున్నారా అనే విషయం చూచి వారు స్కూలుకు వెళ్లేవిధంగా చూడాలి. కార్యంకమం సక్రమంగా జరుగుతుందా లేదా అనేది అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు కూడా స్వయంగా ప్రతి నెల తనిఖీ చేయాలి . సర్‌ప్రైజ్ విజిట్లు ప్రతి ఎఎస్‌డబ్ల్యు వో రెండుసార్లు నెలకు చేయాలని ఆదేశించాము . ఇకపోతే వార్డెను, ఎఎస్‌డబ్ల్యువో, ఎటిడబ్ల్యువో, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ కానీ పనిచేస్తున్నారా లేదా అని డిప్యూటీ డైరెక్టర్ , డి ఎస్ డబ్ల్యు వో, ఎస్‌టి వెల్ఫేర్ ఆఫీసర్ నెలకు 15 నుండి 20 హాస్టల్స్ చూచి, రిపోర్టు కమీషనర్‌కు పంపాలని ఆదేశించాము . ఈ అధికారులు సక్రమంగా పనిచేయకపోతే వెంటనే చర్య తీసుకోవడం, ఆ విధంగా ఎంతోమందిని సస్పెండ్ చేయడం జరిగింది . వారికి విధినిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించాము . వివిధ జిల్లాల్లో పర్యటించి చేసిన కార్యక్రమాలు కాంగ్రెస్‌పార్టీ సభ్యులకు తెలుసు, తెలుగుదేశం పార్టీ సభ్యులకు కూడా తెలుసు . బాలికల హాస్టల్స్‌కు టాయిలెట్ల నిర్మాణం గురించి వివిధ జల్లా కలెక్టర్లను ఆదేశించాము . వెంటనే రిపేర్ చేయించే కార్యక్రమం చేయిస్తున్నాము . ఎకామడేషన్ విషయంలో రాష్ట్రంలో 2005 –06 లో కూడా రు 10 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము . దానికి మ్యాచింగ్ గ్రాంట్ కేంద్రప్రభుత్వం ఇచ్చే అవకాశం ఉంది . ఇది కాకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు మా శాఖను రెవ్యూ చేసినపుడు హాస్టల్స్ రిపేర్‌కు రు 8 కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు . డబ్బు

కూడా నిన్ననే రు . 2 1/2 కోట్లు రిలీజ్ చేశాము . ఈ విధంగా అన్ని కార్యక్రమాలు తీసుకుంటున్నాము . ఉ.10.30

ఈ విధంగా ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్నాము. పాఠశాలలు సక్రమంగా నడవాలి, ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులు సక్రమంగా హాస్టళ్లలో వుండి చదువు నేర్చుకోవాలి, వారిలో అక్షరాస్యతా శాతాన్ని పెంపొందింప జేసే విధమైన ఆలోచనలతో ఈ ప్రభుత్వం పనిచేస్తోందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్.శైలజానాథ్ : అధ్యక్షా, నేను మంత్రి గారిని లోకల్, నాన్ లోకల్ విద్యార్థుల సమస్య గురించి అడిగాను. కరువు జిల్లాలకు ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించాలి. సింగనమల చాలా వెనుకబడిన ప్రాంతం. 2 ఎస్.సి. హాస్టల్స్, 2 బి.సి. హాస్టల్స్ వున్నాయి. అయితే చాలా డ్రాప్ అవుట్స్ వున్నాయి. ఎస్.సి. పాప్యులేషన్ చాలా ఎక్కువగా వుంది. ఇందాక మంత్రిగారు చెబుతూ కొత్త హాస్టల్స్ ఇస్తున్నామని అన్నారు. మాకు 2 గరల్స్ హాస్టల్స్ కొత్తగా మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : అధ్యక్షా, లోకల్ విద్యార్థులకు హాస్టల్స్‌లో అడ్మిషన్ ఇవ్వమని వారు అడుగుతున్నారు. లోకల్ విద్యార్థులను కూడా తీసుకోమని బాలికల హాస్టల్స్‌కు ఇంతకు ముందే ఆదేశాలు వున్నాయి. ఆ విధంగానే అడ్మిషన్స్ ఇస్తున్నాము. బాలుర హాస్టల్స్ గురించి కూడా వారు అడుగుతున్నారు. అయితే అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లా కాబట్టి అక్కడ ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించాల్సిందిగా వారు కోరారు, అది కూడా పరిశీలిస్తాను. కొత్త హాస్టల్స్ కావాలని వారు అడుగుతున్నారు. జిల్లాకు 2 చొప్పున 44 బాలికల హాస్టల్స్‌ను మంజూరు చేస్తున్నాము, అనంతపురం జిల్లాను దృష్టిలో పెట్టుకుంటాము.

ఇంకొక విషయమేమిటంటే అనంతపురం జిల్లాలో 50 మంది కంటే తక్కువ విద్యార్థులున్న హాస్టల్స్ 20 వున్నాయి. మొత్తం మీద రాష్ట్రంలో ఆ విధంగా 142 హాస్టల్స్ వున్నాయి. ఆ జిల్లాలో ఎక్కడైనా హాస్టల్ అవసరముంటే ఇటువంటి హాస్టల్స్‌ను అక్కడకు మార్చుకునేలా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. గౌరవ సభ్యులు తమ జిల్లా కలెక్టర్‌కు రిప్రజెంట్ చేసుకుని, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రపోజల్స్ పంపిస్తే మేము తప్పకుండా మంజూరు చేసి పంపిస్తాము.

## దేవాదాయ భూముల దురాక్రమణ

ప్రశ్న నెం.148(2680)

Sri Ch.Ayyannapatrudu (Narsipatnam), Sri Ch.Rajeshwar Rao (Siricilla), Smt.A.Uma Madhava Reddy (Bhongir), Sri D. Narendra Kumar (Ponnur), Sri T.Jaya Prakash (Therlam), Sri G.S.S.Sivaji (Sompeta) and Sri D.Manikya Varaprasada Rao (Thadikonda) - Will the Minister for Endowments be pleased to state:

a) Whether the Government is aware that lands belonging to Endowments are being encroached and;
b) If so, the steps being taken by the Government to take back possession of the lands from encroachers?

**MINISTER FOR ENDOWMENTS, (SRI M.SATHYANARAYANA RAO):**

a) Yes Sir.

b) The encroachers are being dealt with relevant Sections of 83, 84, & 85 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act No.30/1987 under the due process of law.

శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, రాష్ట్రంలోని అనేక దేవాలయాలకు కోట్లాది రూపాయల విలువ చేసే ఆస్తులు వున్నాయి. సాగు భూములు వున్నాయి. ఇంత విలువైన భూములు వున్నప్పటికీ కూడా దేవాలయాలలో దీపం పెట్టే పరిస్థితి లేకుండా పోయింది. అధ్యక్షా, మంత్రిగారు మంచి ఆన్సరే ఇచ్చారు, కాదని అనడం లేదు. వారికీ చేయాలనే తపన వుంది. వారి గురించి నాకు బాగా తెలుసు. ఉన్న మంత్రులలో చాలా ప్లెయిన్‌గా మాట్లాడే మంత్రి ఎం.ఎస్.ఆర్. గారే. వారికి చేయాలనే తపన వుంది. వారు బాగా చేస్తారనే నమ్మకం కూడా మాకుంది.

రాష్ట్రంలో 3.70 లక్షల ఎకరాల భూమి దేవాలయాల ఆధీనంలో వుంది. అందులో 50,000 ఎకరాల భూమి ఎక్కడ వుందో డిపార్ట్‌మెంట్ వారికి కూడా తెలియదు. అటువంటి పరిస్థితులలో డిపార్ట్‌మెంట్ వుంది. అంతే కాకుండా ఈవాళ కొంత మంది రైతులు 30, 40 సంవత్సరాల నుంచి దేవాలయ భూములను సాగు చేసుకుంటూ నామ మాత్రపు లీజు ఇస్తునారు. మా నర్సీపట్నం దగ్గర అమ్మ వారికి చెందిన 10 ఎకరాల భూమి వుంటే సంవత్సరానికి రు.3000 మాత్రమే లీజుగా ఇస్తున్నారు. అటువంటి పరిస్థితులలో భూములు వున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన భూములు కాని, విజయవాడలోని దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి చెందిన భూములు కాని, ఇంకా అనేక పెద్ద దేవాలయాలకు చెందిన భూములు కాని ఆక్రమణలో వున్నాయి. విశాఖపట్నం జిల్లాలో సింహాచలం దేవస్థానం భూములు కొన్ని వందల ఎకరాలు ఆక్రమణలో వున్నాయి. గోదావరి జిల్లాలో చూసుకుంటే సుమారు 30,000 ఎకరాల భూములు ఆక్రమణలో వున్నాయి. అటువంటి పరిస్థితులలో ఆ భూములను కాపాడుకోవలసిన అవసరం వుంది.

అంతే కాకుండా పట్టణ ప్రాంతాలలో దేవాలయాలకు చెందిన సుమారు 8000 ఎకరాల ఖరీదైన భూమి అన్యాక్రాంతంలో వున్నది. వీటినన్నిటినీ కాపాడుకోవలసిన అవసరం వుంది. ఈ సందర్భంగా నేను మంత్రి గారిని అడిగేది, దేవాలయ భూముల ఆక్రమణకు పాల్పడ్డ వ్యక్తులపై ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయి ? అసిస్టెంట్ కమీషనర్ స్థాయిలో ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయి, ఎండోమెంట్ కమీషనర్ స్థాయిలో ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయి, ఎన్ని సంవత్సరాల నుంచి కేసులు పెండింగ్‌లో వున్నాయి ?

అదే విధంగా చాలా దేవాలయ భూములకు కొంతమంది వ్యక్తులు నామమాత్రపు లీజు ఇస్తునారు. అట్లా కాకుండా పబ్లిక్ ఆక్షన్ ద్వారా ఇచ్చినట్లయితే ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం వుంది. గతంలో చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో అప్పటి ప్రభుత్వం ఆక్షన్ వేయడం ద్వారా రు.50 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చుకున్నది. అందువల్ల దేవాలయాల భూములను పబ్లిక్ ఆక్షన్ వేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా ? అట్లాగే 50,000 ఎకరాల దేవాలయ భూములు ఎక్కడున్నాయనే విషయాన్ని నిర్ధారించేందుకు అవసరమైన రికార్డులు ప్రభుత్వం వద్ద లేవనే మాట వాస్తవమా ? మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.సత్యనారాయణ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. చాలా భూములు ఆక్రమణలో వున్నాయి. మాకు దాదాపు 3.76 లక్షల ఎకరాల భూమి వున్న సంగతి తెలుసు. అందులో 1,58,482 ఎకరాల భూమి దురాక్రమణలో వుందని చెబుతున్నారు. ఈ ఆన్సర్ మావాళ్లు ఇచ్చినా నాకు తృప్తి లేదు. వారు వ్రాసి ఇచ్చారు కాబట్టి నేను చదువుతున్నాను కాని నాకైతే తృప్తి లేదు. అందువల్లే నేను ముఖ్యమంత్రి గారిని ఇంతకు ముందు రిక్వస్ట్ చేసాను. మా అధికారులు సరియైన ఇన్ఫర్మేషన్ ఇచ్చేటట్లు కనిపించడం లేదు, ఎందుకంటే వారి యొక్క నాలెడ్జ్ లేకుండా ఇవన్నీ జరగలేదు

కాబట్టి దీనికి ఒక కమిటీని వేసినట్లయితే, ఆ కమిటీ మొత్తం అన్ని ప్రాంతాలనూ సందర్శించి, ఎన్ని ఎకరాల భూములు ఆక్రమణలో వున్నాయనేది ఒక రిపోర్ట్ ఇచ్చే విధంగా నేను ఒక సజెషన్ ఇస్తే ముఖ్యమంత్రి గారు అందుకు ఒప్పుకున్నారు.

తప్పకుండా కమిటీ వేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. నేను కొంత మంది పర్సన్స్‌ను సజెస్ట్ చేసాను, తప్పకుండా యాక్షన్ తీసుకుంటానని అన్నారు. కాబట్టి ఆ కమిటీని నియమిస్తే కానీ మనకు వాస్తవాలు బయటకు రావు. కాబట్టి కమిటీని వేసి మొత్తం వాస్తవాలను బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, మంత్రిగారిని నేను అడిగిన అసలు ప్రశ్నకు సమాధానమివ్వలేదు. దేవాలయ భూముల ఆక్రమణకు సంబంధించి అసలు ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయి, ఏ స్థాయిలో పెండింగ్‌లో వున్నాయనే వివరాలను చెప్పమని మంత్రిగారిని అడిగాను. మంత్రి గారి మీద మాకు నమ్మకం వుంది. ఈ డిపార్ట్‌మెంట్‌లో వున్న దొంగలు ఏ డిపార్ట్‌మెంట్‌లోనూ లేరు. మనమందరం దేవుడికి భయపడతాము కాని దేవాదాయ శాఖ వారు దేవుడికి కూడా భయపడరు. ఆ విషయం మీకూ తెలుసు, మాకూ తెలుసు. కొన్ని కోట్ల రూపాయల విలువైన భూములు దురాక్రమణలో వున్నాయి కాబట్టి ఈ మొత్తం అంశాన్ని విచారించేందుకు ఒక హౌజ్ కమిటీని వేయమనండి.

శ్రీ ఎం.సత్యనారాయణ రావు : అధ్యక్షా, వారు చాలా వివరాలు అడిగారు. ఎంత భూమి ఆక్రమణలో వుంది, ఎవరెవరి దగ్గర వుందని, ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయని అడిగారు. ఇప్పుడు నా దగ్గర వున్న వివరాలను కావాలంటే చదువుతాను. నాకే తృప్తి లేదని చెప్పిన తరువాత ఆ వివరాలు మీకెందుకు ? నేనిక్కడ చెప్పి ఏమి లాభం ? నేను వాస్తవంగా వున్న పరిస్థితిని చెబుతున్నాను. ఒక కమిటీ వేస్తున్నాము, ఆ కమిటీ దర్యాప్తు చేసి నివేదిక ఇచ్చిన తరువాత మీకు సరియైన ఫిగర్స్ ఇస్తాను, లేకపోతే అన్యాయం చేసిన వాడినవుతాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: They have already appointed a Committee.

ఉ.10.40

మిస్టర్ స్పీకర్: గౌరవ మంత్రిగారు చెప్పారు. జవాబుతో వారు సాటిస్ఫైలేరని చెప్పారు. దానిని సెట్‌రైట్ చేయడానికి కమిటి ఏర్పాటు చేశారని అన్నారు.

## చట్ట విరుద్ధంగా అటవీ సంపద రవాణా

ప్రశ్న నెం149(2582)

Sri Challa Ramakrishna Reddy (Koilakuntla) - Will the Minister for Forests and Environment be pleased to state:

a) Whether it is a fact that forest wealth is being transported illegally from Srisailam - Nagarjuna Sagar (forest) Sanctuary;

b) Whether it is a fact that soil and stones worth crores of rupees are being transported out of Srisailam forest areas without the permission of the Forest Department; and

c) If so, the measures to be taken by the Government to protect the said valuable wealth?

**MINISTER FOR FORESTS (SRI S.VIJAYA RAMA RAJU):**

a) No Sir.
b) No Sir.
c) Does not arise.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః గౌరవ మంత్రిగారు నా మొదటి ప్రశ్నకు శ్రీశైలం నాగార్జునసాగర్ (అడవులు) అభయారణ్యాల నుండి అటవీ సంపద అక్రమంగా రవాణా అవుతున్న విషయం వాస్తవమేనా అని అడిగితే, దానికి లేదని అన్నారు. రెండవ ప్రశ్న అటవీ శాఖ అనుమతి లేకుండా శ్రీశైలం అటవీ ప్రాంతాల వెలుపల కోట్లాది రూపాయలు విలువగల మట్టి, రాళ్లు, రవాణా చేస్తున్న విషయం వాస్తవమేనా అంటే, లేదన్నారు. మూడవ ప్రశ్నకు ఉత్పన్నం కాదన్నారు. చల్లారామకృష్ణారెడ్డి, కోయలకుంట్ల శాసనసభ్యుడు, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ హాలులో స్పీకర్ ఎదురుగా మాట్లాడుతున్నది ఎంత నిజమో, ఇదీ అంత నిజమే. ఇది కూడా ఓపెన్ ఫ్యాక్టర్. లేదంటే, నేను ఏమీ చేయాలి? నేను దీని మీద ఏమి మాట్లాడాలి. ఇలా అయితే ఎలా? కలర్ ఫోటోస్‌తోసహా ఉంది. ఇల్లీగల్ క్వారీస్ ఉన్నాయి. అలాంటివి 50 వరకూ ఉన్నాయి. శ్రీశైలం అటవీ ప్రాంతంలో దాదాపు 50 ఇల్లీగల్ క్వారీస్ ఉన్నట్లు ఖచ్చితమైన సమాచారం ఉంది. ముఖ్యంగా పాలిటెక్నిక్ కాలేజ్, డీజిల్ పవర్‌హౌజ్, మామిడిసెర, శ్రీశైలం పరిధిలో రామయ్య టర్నింగ్ ప్రాంతంలో మొదలైన చోట్ల నేను చెప్పిన స్థలాలో ఉన్నాయి. ఊరికే శాసనసభలో నిలబడి ఉన్నాయి, లేదని చెప్పడం కాదు. ఖచ్చితంగా లేదంటే బాగుంటుంది. నూటికి నూరుపాళ్లూ ఉన్నదానిని లేదంటే, సూర్యుడు పగలు ఉదయించడు అన్నట్లు ఉంది. ఇటువంటి జవాబులు ఎంత కాలం వినాలో దయచేసి చెప్పమనండి. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాంతం అభాయారణ్యం. ఫారెస్ట్ రిజర్వ్ ఏరియా. అదేకాకుండా రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఏదీ కూడా తీయకూడదు. ఇంకొక ముఖ్యమైన పాయింట్. ఈ ప్రాంతం అంతా నేషనల్ పార్క్ క్రిందకు వస్తుందా, లేదా? ఇన్ నేషనల్ పార్క్......
ఇది నిజమా, కాదా, దాని క్రింద నేషనల్ పార్క్‌లో ఈవెన్ గడ్డి కూడా కోయ రాదు. ఎండు పుల్లలు ఏరరాదు. ఎంత స్ట్రిక్ట్ రూల్స్ అంటే, ఇది నిజమా , కాదా వారిని చెప్పమనండి. అది నేషనల్ పార్క్.. అవునా, కాదా? నిజంగా రంగురాళ్లను తొలగిస్తున్నారు, గ్రనైట్ రాళ్లను, ఎర్ర మట్టిని తొలగిస్తున్నారు. ఎక్కడికి తొలగిస్తున్నారో కూడా చెబుతాను. అనేక వందల కోట్ల కట్టడాలు జరుగుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్ట్, పవర్‌హౌజ్, శ్రీశైలం ప్రాజెక్ట్ కాలనీలలోకి పోతున్నాయి. వందల కోట్ల విలువయినవి పోతున్నాయి. లేదంటే, ఎలా?

శ్రీ ఎస్. విజయరామరాజుః వారు చెప్పేవి రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా కాదు. It is a forest reserve area. సభ్యులు గమనించవలసిందిగా కోరుతున్నాను. వారు చెప్పింది అప్పుడప్పుడు జరుగుతున్నాయి. సమాచారం ప్రకారంగా, ఈ 2004-05లో దాదాపు టింబర్ 80,245 ఘనపు మీటర్లు, వంట చెరుకు 1,000.40 ఘనపు మీటర్లు, ఇసుక 2,250 ఘనపు మీటర్లు, మన్ను 6,000 ఘనపు మీటర్లు, రాళ్లు 23 ఘనపు మీటర్లు సీజ్ చేయడం జరిగింది. వీటి విలువ రు.51,93,481 అపరాధ రుసుముగా వసూలు చేశారు. రెగ్యులర్‌గా ఎక్కడ జరగలేదు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః అర్ధ నిజాన్ని ఒప్పుకున్నారు. ఈ ప్రాంతం నుండి తొలగించలేదు, నిషిద్ధ ప్రాంతం నుండి తొలగించలేదన్నారు. కరెక్ట్‌గా చెప్పమనండి. శ్రీశైలం నాగార్జునసాగర్ ఈ నేషనల్ పార్క్స్ Abhayaranyam is quite different and National Park is quite different. సిటీలో కూడా కాసు బ్రహ్మానందరెడ్డి నేషనల్ పార్క్ ఉంది. తమరికీ తెలుసు. ఈ రాష్ట్రంలో నాలుగు నేషనల్ పార్క్స్ ఉన్నాయి. వనస్థలీపురంలో ఒక నేషనల్ పార్క్ ఉంది. ఇప్పుడు నేను చెప్పింది 3,500 స్క్వేర్ కిలోమీటర్స్ ఉంది. అక్కడి నుండి కాకుండా ఇంకా ఎక్కడి నుండి తెస్తున్నారు. ఆ ప్రాంతాలలోనే జరిగింది. లొకేట్ చేసి నిండు సభలో చెప్పాను. అది నేషనల్ పార్క్ ఏరియాలో లేదా? నేను చెప్పింది ఆ లొకేషన్‌లో ఉంది. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రూలింగ్‌కి వచ్చింది. ప్రజలకు ఎన్నో ఖచ్చితమైన హామీలు ఇచ్చాము. అక్రమాలను అరికట్టడంలో ఇతర ప్రభుత్వాలకన్నా ఈ ప్రభుత్వం ముందుండాలని ఒప్పుకుంటారా లేకపోతే, this is a great grand chori episode. అటవీ శాఖాధికారులు చూసీచూడనట్లు, తెలిసీ తెలియనట్లు చేయడం నిజమా, కాదా, it is an open fact.

శ్రీ ఎస్. విజయరామరాజుః గౌరవ సభ్యులు చాలా ఉద్రేకంగా మాట్లాడారు. వారు ప్రశ్నలోనే సమాధానం చెప్పారు. 3,500 చ.కి.మీ. కరెక్టే. Srisailam is a Tiger Reserve Sanctuary. Not a National Park. It is a Tiger Reserve Sanctuary. ఇక్కడ పులులు అభివృద్ధి చెందాయి. వారు చెప్పినట్లు మా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు చూస్తున్నారు. పెద్ద పులులు అక్కడ ఉండడం వల్ల లోపల సాదాసీదా మనుషులు ఎవరూ వెళ్లరు. ఇబ్బంది, ఈ విషయం అందరికీ తెలిసిందే.

## సంప్రదాయ మత్స్యకారుల ప్రయోజనాల పరిరక్షణ

ప్రశ్న నెంః 2181(150)

శ్రీ టి. పద్మారావు (సికింద్రాబాద్) – గౌ.న మైనార్టీల సంక్షేమం, మత్స్య పరిశ్రమ శాఖ, మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారాః

అ) డబ్ల్యు.టి.ఓ. ఒప్పందాలను అమలులోకి తీసుకొస్తున్న దృష్ట్యా రాష్ట్రంలో సాంప్రదాయక మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడడానికి ప్రభుత్వం ఎమైనా సమగ్ర ప్రణాళికలను రూపొందించిందా?

ఆ) అయితే వాటి వివరాలు ఏమిటి?

**మైనార్టీల సంక్షేమ, మత్స్య పరిశ్రమల శాఖా మంత్రి (మహమ్మద్ ఫరీదుద్దీన్)ః**

అ) అవునండి

ఆ) మత్స్య పరిశ్రమ రంగంతోపాటు వ్యవసాయ రంగంపై డబ్ల్యు.టి.ఓ. ప్రభావాలను అధ్యయనం చేయడానికి 8.3.2001 తేదీన డబ్ల్యు.టి.ఓ.,(ప్రపంచ వాణిజ్య సంస్థ) పై ఒక ప్రత్యేక కమిటిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటి ప్రభుత్వానికి 2002, డిసెంబరులో నివేదికను సమర్పించింది. రొయ్యల ఎగుమతులు మున్నగు వాటిపై సుంకాలను విధించడానికి విరుద్ధంగా కోస్తా చేపల పెంపకందార్లు, సాంప్రదాయక మత్స్యకారులపైన ప్రభావాన్ని చూపే నిర్ధిష్ట అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారాలను పొందడమయింది.

శ్రీ టి. పద్మారావుః మంత్రిగారు ఇచ్చిన సమాచారం, వ్యవసాయ రంగం, మత్స్య పరిశ్రమ రంగంపై డబ్ల్యు.టి.ఓ., ప్రభావాలను అధ్యయనం చేయడానికి 8.3.2001న కమిటి నియమించినట్లు చెప్పారు. ఈ కమిటి ప్రభుత్వానికి 2002లో డిసెంబరులో నివేదిక సమర్పించిందని చెప్పారు. రొయ్యల ఎగుమతులు మున్నగు వాటిపై సుంకాలను విధించడానికి విరుద్ధంగా కోస్తా చేపల పెంపకందార్లు, సాంప్రదాయక మత్స్యకారులను ప్రభుత్వం కాపాడడానికి సమగ్రమైన ప్రణాళిక రూపొందించారాఅని ఆ వివరాలు అడిగాను. దీనికి సంబంధించి ఆ కమిటి సూచనలు, సలహాలు చెబితే వాటి వివరాలు సభా సమక్షంలో పెట్టమనండి. ఈ డబ్ల్యు.టి.ఓ ఒప్పందానికి ముందు ఒకసారి రాష్ట్ర ప్రభుత్వాలు మన సముద్ర జలాల్లో చేపలు వేటాడడానికి విదేశీ జాలర్లకు విచ్చలవిడిగా యదేచ్ఛగా అనుమతి ఇవ్వడం జరిగింది. అందువల్ల మన సముద్ర జలాల్లో అరుదైన మత్స్య సంపద అంతరించిపోవడమేకాకుండా కొన్ని వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం కోల్పోయాము. ఈ విషయాన్ని 1996లో మురారి కమీషన్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. కమిటి సిఫారసుమేరకు 1997లో విదేశీ జాలర్లను నిరోదిస్తూ, వీరి లైసెన్సులు రద్దు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది, అయినా ఫలితం లేదు.

ఉ.10.50

విదేశాలు, మన సముద్ర జలాలలోని అరుదైన మత్స్య సంపదను కొల్లగొట్టడం ప్రారంభించారు. డబ్ల్యు.టి.ఓ. ఒప్పందాలు అమలులులోకి వచ్చిన నేపధ్యంలో మరిన్ని విదేశీ ట్రాలర్లకు మరింత సులువుగా విచ్చల విడిగా, ఉదారంగా లైసెన్సులు ఇచ్చే అవకాశ ఏర్పడింది. ఆ కారణంగా ఇప్పటికే జీవనోపాధిని కోల్పోయి పొట్టగడవటం కష్టమై, చాలా దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్న సాంప్రదాయ మత్స్యకారుల జీవన స్థితిగతులు మరింత దయనీయంగా మారే పరిస్థితులు ఏర్పడతాయి. ఈ సాంప్రదాయ మత్స్యకారులు సమాజంలో చాలా అట్టడుగు వర్గాలకు చెందిన వారు. వీరికి చదువు సంధ్యలు అంతగా లేవు. వీరు నివసించే ప్రాంతాలలో సరైన ఇళ్లు, రోడ్లు, త్రాగునీటి సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. 1995లోఆంధ్రప్రదేశ్ సముద్రజల మత్స్య వాణిజ్య చట్టం చేశారు. దీని ద్వారా సంప్రదాయ మత్స్యకారులకు అనేక సదుపాయాలు కల్పించారు. ఇటువంటి చట్టం ఒకటి ఉన్నదనే విషయం కూడా ఈ సంప్రదాయ మత్స్యకారులకు తెలియదు. 1995 ఆంధ్ర ప్రదేశ్ సముద్ర జల మత్స్య వాణిజ్య చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయటానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల గురించి చెప్పాలి.

కేంద్ర ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్ మినిస్ట్రీ 1991వ సంవత్సరంలో కోస్టల్ రెగ్యులేషన్ నార్మ్స్‌ను జారీ చేయడం జరిగింది. వీటిని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితంగా అమలు చేయాలి. ఈ నార్మ్స్ సముద్ర తీరాలకే కాక, బేస్, ఇస్టురీస్, క్రీక్స్ రివర్స్, బ్యాక్ వాటర్స్ కి కూడా వర్తిస్తాయి. ఈ ప్రదేశాల్లో సామాజిక అడవులు, 'మడ' అడవులను మాత్రమే పెంచాలి. అయితే ఈ చట్టాన్ని మన రాష్ట్రంలో అసలు అమలు పర్చడం లేదు. దేశీయ దొరలు ఈ సామాజిక అడవులను, మడ అడవులను నాశనం చేసి రొయ్యలు చెరువులు త్రవ్వి పర్యావరణ సమతుల్యాన్ని తీవ్రంగా నాశనం చేయటమే కాక సంప్రదాయ మత్స్యకారుల నోట్లో మట్టి కొట్టారు. ఇటీవల కాలంలో టూరిజం మోజుతో సముద్ర తీరాలలో పర్యావరణ రక్షణకై రూపొందించిన పై రెండు చట్టాలను ఉల్లంఘిస్తు రిసార్టులను నిర్మిస్తున్నారు. ఇది పర్యావరణ సమతుల్యానికి గొడ్డలి పెట్టు. సునామి వంటి ప్రకృతి వైపరీత్యాలకు ఇది కారణభూతమౌతోందని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. నేను మంత్రిగార్ని కోరేదేమంటే, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటమే కాక సంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధిని పరిరక్షించడానికి 1995 ఆంధ్ర ప్రదేశ్ సముద్ర జల మత్స్య వాణిజ్య చట్టాన్ని, 1991 కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సి.ఆర్.జడ్) నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తారా? లేదా? చెప్పాలి.

సముద్రం, నదులు, చెరువులు, గుంటల్లో ఉన్న మత్స్య సంపదపై అన్ని హక్కులు మత్స్య సహకార సంఘాలకే దక్కే విధంగా చట్టాల్ని చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జనవరి 2005 నుండి WTO ఒప్పందాలు అమలులోకి వచ్చిన నేపథ్యంలో సాంప్రదాయ మత్స్యకారులకు ఆయా చట్టాల క్రింద కల్పించిన రక్షణలను ఖచ్చితంగా అమలు చేయటం సంక్షేమ రాజ్యం యొక్క ప్రాథమిక విధి అని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు సంక్షేమ రాజ్యం ఏర్పాటు చేస్తామని చెపుతున్నారు. మన రాష్ట్రానికి ఆదాయం సమకూర్చే అతి ముఖ్య శాఖల్లో అబ్కారీ శాఖ తరువాత స్థానాన్ని మత్స్యశాఖ ఆక్రమిస్తుంది. వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని సమకూర్చే మత్స్య పరిశ్రమ, ఆ పరిశ్రమపై ఆధారపడిన సంప్రదాయ మత్సకారులు మన రాష్ట్రంలో నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురౌతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలేమిటో తెలియజేయాల్సిందిగా మంత్రి గార్ని కోరుతున్నాను. తెలంగాణా మత్స్య కారులకు ఇవ్వాల్సిన గృహాలు, వలలు, ఇతర సామాగ్రిని, సునామి కారణంగా ఆంధ్రా ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. తెలంగాణా మత్స్యకారులకు రావాల్సిన ఇళ్లు, వలలు, నిధులు ఇప్పించాల్సిందిగా మీ ద్వారా మంత్రిగార్ని కోరుతున్నాము.

శ్రీ ఎం.డి. ఫరీదుద్దీన్ :- అధ్యక్షా, వారు కమిటి సిఫార్సుల గురించి అడిగారు. అగ్రికల్చర్‌తో సమానంగా అక్వాకల్చర్‌కు అన్ని నీటి వనరులతో ప్రాధాన్యత యివ్వవలెను. 2. అగ్రికల్చర్‌తో సమానముగా అక్వాకల్చర్‌ను పరిగణించి నీటి సరఫరా, పవర్ సరఫరా ఇతోధికంగా ఆర్థిక సహాయం కలుగజేయవలెను. 3. డిసీజ్ మరియు డయాగ్నసిస్ ల్యాబ్స్‌ను విశ్వవిద్యాలయాల్లో మరియు ప్రైవేటు సెక్టర్‌లో నెలకొల్పాలి. 4. అక్వాకల్చర్‌ను అక్వకల్చర్ అథారిటి ద్వారా రెగ్యులేట్ చేయ వలెను. 5. వాల్యూ యాడెడ్ ప్రొడక్టులను ప్రోత్సహించాలి. 6. మంచినీటి రొయ్యలు, క్రాబ్స్, ముల్లెటు మరియు పండు గొప్ప చేపల పెంపకమును

ప్రోత్సహించ వలెను. 7. ఫిష్‌ల్యాండింగ్ సెంటర్లను మరియు వాటికి రోడ్ల నిర్మాణము చేయుట. 8. ప్రత్యేకమైన కమిటిని WTO ఇంప్లికేషన్‌ను అధ్యయనము చేయుటకు నియమించుట ఇవి కమిటి సిఫార్సులు. డబ్ల్యు.టి.ఓ. ప్రభావము వలన వ్యవసాయ మరియు మత్స్య రంగములపై కలిగే ఒత్తిడులను అధ్యయనం చేయుటకు ఒక ప్రత్యేక కమిటీ సిఫార్సుల విషయాన్ని ఇంతకు ముందే చెప్పాను. మన రాష్ట్రం నుండి ఎగుమతి అవుతున్న సముద్ర ఉత్పత్తులకు అమెరిక వారు 14.37శాతం యాంటి డంపింగ్ సుంకమును విధించారు. 2.8.2004 నాడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు భారత ప్రధాన మంత్రి గారి ద్వారా ఈ యాంటి డంపింగ్ సంకమును తగ్గించేందుకు అమెరికా ప్రభుత్వంపై ఒత్తిడి చేయడమైనది. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ మరియు భారతదేశ సముద్ర ఆహార ఎగుమతుల సంస్థ వారు కూడా ఇట్టి విషయల్లో లీగల్ కౌన్సిలుతో అమెరికా కోర్టులో కేసు వేయడం జరిగింది. పర్యవసానంగా అమెరిగా ప్రభుత్వం యాంటి డంపింగ్ సుంకమును 19.37% నుండి 9.45%కి తగ్గించడమైంది. తేది 21.12.2004 నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు తిరిగి మన ఎగుమతులపై పూర్తిగా ఇట్టి సుంకమును తొలగించేందుకు గౌరవ భారత ప్రధాన మంత్రి అమెరికా ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగింది. ఇది అమెరికా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. మన సముద్ర మత్స్య కారుల ఉత్పత్తులను యురోపియన్ ఇంపోర్టింగ్ కంట్రీ స్వీకరించాలంటే 'టెడ్' (Turtle excluder device) అనబడే పరికరమును తాబేళ్ల సంరక్షణ కొరకు తప్పనిసరిగా వలలకు మత్స్యకారులచే ఉపయెగించాల్సి ఉంటుంది. అందుకుగాను రాష్ట్రంలో సముద్రంలో పడవలతో వేటాడే మత్స్యకారులకు 715 టెడ్ పరికరములను ఒక్కొక్కటి రూ.2500 విలువగలవి పూర్తి రాయితీపై సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ ద్వారా సరఫరా చేయడమైనది. ఒక వేళ మత్సకారులు ఇట్టి టెడ్ పరికరములను ఉపయోగించకుండా సముద్ర ఉత్పత్తులను పట్టడం జరిగిన యెడల, వారికి రూ.2500 జరిమానా విధించుటకు అనుకూలంగాపభుత్వం మెరైన్ ఫిషింగ్ రెగ్యులేషన్ యాక్టుని సవరించడమైంది.

శ్రీ టి. పద్మారావు :-అధ్యక్షా, తెలంగాణా జిల్లాల మత్స్య కారులకు ఇవ్వాల్సిన గృహాలు, వలలను సునామి కారణంగా ఆంధ్రా ప్రాంతానికి తరలించారు. అవి ఇక్కడ ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎమ్.డి. ఫరీదుద్దీన్ :- అధ్యక్షా, ఇది హౌసింగ్‌కి సంబంధించిన ప్రశ్న కాదు. సమస్యకు సంబంధించిన వివరాలు తెలుసుకొని తరువాత ఆయనకు చెపుతాను.

MR.SPEAKER : S.N.Q.No. 2733 (150-a) has been postponed at the request of the Member. S.N.Q.NO. 2729.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## విశాఖ పట్టణం జిల్లాలో చమ్మచింత, చోడ్యం వంతెనల నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 150-బి(2729-జడ్)

శ్రీ జి.దేముడు(చింతపల్లి), చాడ వెంకటరెడి్డ (ఇందుర్తి), పి. వెంకటరెడ్డి (మునుగోడు), పి. వెంకటేశ్వర్లు(బూర్గంపహాడ్) - గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. చింతపల్లి నెయోజకవర్గంలో చమ్మచింత, బోడ్యం వంతెనలను నిర్మించనందు వలన వర్షాకాలంలో గిరిజన గ్రామాలు, మైదాన ప్రాంతాల మధ్య సంబంధాలు తెగిపోయిన విషయం వాస్తవమేనా ?
ఆ. అయితే, సదరు వంతెనలను నిర్మించి గిరిజనుల ఇబ్బందులను తొలగించడానికి తీసుకున్న చర్యలు ఎమిటి ?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ జె. రామమోహనరావు):**

అ. అవునండి.

ఆ. రూ.250.00 లక్షల మొత్తంలో చమ్మచింత వద్ద తాండవా నదిపై వంతెనను నిర్మించే విషయాన్ని ప్రాధాన్యతా ప్రాతిపదికపై ఏదో ఒక పథకంలో 2005-06 సంవత్సరంలో ప్రతిపాదించడమవుతుంది. గిరిజన గ్రామాల ఇబ్బందిని తొలగించడానికి పంచాయతీరాజ్ శాఖ 2005-06 నాబార్డు, ఆర్.ఐ.డి.ఎఫ్. కార్యక్రమం క్రింద రూ. 150.00 లక్షల అంచనా వ్యయంతో చోడ్యం (చోడ్యం గడ్డ ) పై వంతెనను నిర్మించే విషయాన్ని ప్రతిపాదిస్తుంది.

శ్రీ జి. దేముడు :- అధ్యక్షా, ఇప్పటికైనా ఈ ప్రాజెక్టులకు మోక్షం వస్తున్నందుకు సంతోషిస్తున్నాను. గత ప్రభుత్వం రెండు పర్యాయాలు ఇదే సభలో హామీ ఇచ్చింది. శంకుస్థాపనలు చేసి వదిలివేశారు. ఇది తాండవా రిజర్వాయర్‌పై చమ్మచింత, చిక్కుడుపాడు వంటి నాలుగు ప్రధానమైన వంతెనలు ఉన్నాయి.

ఉ.11.00

అందులో ప్రాధాన్యమైన విషయం . ప్రభుత్వం ఒక్కసారిగా ప్రాజెక్టులు అన్నిటినీ కట్టలేదు. ఈ రెండింటికి సంబంధించిన చూసినట్లయితే వర్షాకాలం వచ్చిందంటే ఏజెన్సీ ఏరియాలనుండి మైదానానికి పోవడం, మైదానం నుండి ఏజెన్సీ ఏరియాలకు పోవడం చాలా కష్టంగా ఉంది . ఏజెన్సీ ఏరియాల నుంచి మైదాన ప్రాంతాలకు రాకపోకలు కట్ అయిపోయే పరిస్థితి ఉంటుంది. అంతేకాదు, ఆ ఏరియాలో మలేరియా, డయేరియా వంటి వ్యాధులు వస్తాయి. అప్పుడు రోగులను మైదాన ప్రాంతాలకు తీసుకు పోవడం గానీ, డాక్టర్లును ఏజెన్సీ ఏరియాకు తీసుకు పోవడం గానీ కుదరదు. ఇది చాలా ప్రధానమైన సమస్య కాబట్టి దీనిని స్పెసిఫిక్‌గా ఎప్పటిలోపు పూర్తి చేస్తారో తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ మోహన రావు : అధ్యక్షా, సుమారు ఒక సంవత్సరం లోపు ఈ ప్రతిపాదనలను నబార్డ్ వారికి పంపించి వారినుండి ఆమోదం పొందిన తర్వాత ప్రాజెక్టులను ప్రారంభించడం జరుగుతుందని తెలియ జేస్తున్నాను.

## ప్రకటన

## శాసన సభ్యులు శ్రీ ఎం.నర్సింహ అరెస్ట్ మరియు విడుదల

re: Regarding the arrest of Sri M. Narsimha, MLA, Ibrahimpatnam.

MR. SPEAKER: I am to announce to the House that Sri M. Narsimha, MLA, Ibrahimpatnam Assembly Constituency was arrested at 12.30 PM on 14th March, 2005 by the Chikkadapalli Police Under Section 151 of Cr. P.C while the Member along with others was proceeding towards Assembly without permission pushing the police party after meeting at Indira Park in support of demands of Kula Vivaksha Vyatireka Porata Sangham. Later he was released on bail on the same day after the Assembly was adjourned.

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం. XXXI (31) - పంచాయతీరాజ్**

**అభ్యర్థన నెం. XVII (17) - పురపాలక మరియు అభివృద్ధి**

**అభ్యర్థన నెం. XXXII (32) - గ్రామీణాభివృద్ధి**

(ప్రతిపాదించబడినవి)

SRI J. C. DIWAKARA REDDY: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1715,69,40,000/- under Demand No. XXXI (31) - Panchayat Raj."

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1415,75,80,000/- under Demand No. XVII (17) - Municipal Administration and Development."

SRI J.C. DIWAKARA REDDY: (ON BEHALF OF SRI D. SRINIVAS) Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 809,57,71,000/- under Demand No. XXXII (32) - Rural Development."

MR. SPEAKER: Demands moved. Cut-Motions from Sl.No. 664 to 1015 are deemed to have been moved.

All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. 27th Annual Report of A.P. Industrial Infrastructure Corpn. Ltd., for 1999-2000:

"A copy of the 27th Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 1999-2000 in compliance with Section 619-A (3) of the Companies Act, 1956."

2. Annual Accounts and Audit Report of APSRTC for 2002-03:

"A copy of the Annual Accounts and the Audit Report thereon of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2002-03 as required under Section 33 (4) of Road Transport Corporation Act, 1950."

## జీరో అవర్

శ్రీ జి. శ్రీనివాస రావు (చోడవరం) : అధ్యక్షా, జీరో అవర్‌లో నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా నా ధన్యవాదాలు . ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో వైజాగ్ జిల్లాలో గంగవరం పోర్టుకు సంబంధించిన ఇష్యూ గురించి మాట్లాడుతున్నాను. ఈ విషయం అందరికీ తెలుసు. వైజాగ్ జిల్లా ఇండస్ట్రీస్ వల్ల ఎంతో డెవలెప్ అవుతున్నది. ఆంధ్ర ప్రదేశ్ లో ఫైనాన్స్ కార్పొరేషన్ వారు చెబుతున్నారు. అటువంటి వైజాగ్ చుట్టుపక్కల చాలా ఇండస్ట్రీస్ వచ్చాయి. ఏదైనా ఒక ఇండస్ట్రీ వచ్చినపుడు ప్రభుత్వం అక్కడ కొంత ల్యాండును ఎక్వైర్ చేయడం జరుగుతుంది. అలా అక్వైర్ చేసినప్పుడు ఆ ప్రాంతాలలో వున్నటువంటి రెసిడెన్సును ఖాళీ చేయిస్తాము. ఆ విధంగా భూమిని కోల్పోయిన వారికి మళ్లీ వేరే ప్రాంతంలో భూమిని ఇవ్వడమో, కాంపెన్‌జేషన్ పే చేయడమో చేస్తాము. ఇప్పటికే అక్కడ స్టీల్ ప్లాంట్‌గానీ, ఎన్‌టిపిసి గానీ , వేరే ఇండస్ట్రీస్ గానీ అక్కడ ల్యాండును ఎక్వైర్ చేసిన తర్వాత కూడా , వారికి రిహెబిలిటేషన్ కల్పించడం చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. దాని మూలంగా రాబోయే కాలంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతాయి. బ్యాక్ గ్రౌండ్‌గా వచ్చే ఇబ్బందులను మనం గమనించాలి. గంగవరం పోర్టు గురించి తమకు తెలుసు. ఈ రోజు ఇది ఈ దేశం మొత్తంలో మోడ్రన్ పోర్టుగా తీర్చి దిద్దబడుతున్న పోర్టు. న్యాచురల్‌గా డెప్త్ కలిగిన పోర్టు

ఇది . అందుమూలంగా ఆటోమేటిక్‌గా ఆక్కడకు పెద్దపెద్ద షిప్స్ రావడానికి ప్రత్యేకమైన ఏరియా, ఏర్పాట్లు ఇక్కడ ఉన్నాయి. ఎన్నో వేల కోట్ల రూపాయలను ఈ పోర్టు నిమిత్తం వెచ్చించడం జరుగుతోంది. ఈ గంగవరం పోర్టుకొరకు అక్కడ గల ఇప్పపాలెం, గంగవరం గ్రామాల తాలూకు నివాసితుల భూములను తీసుకునేందుకు, వారిని అక్కడ నుంచి ఖాళీ చేయించడం జరిగింది. అయితే వాళ్లకు ఇచ్చే నష్టపరిహారం విషయంలో ఒక వివాదం ఏర్పడింది. ఈ విషయాన్ని ఆల్‌రెడీ శాసన సభ్యులు ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. ఈ విధంగా భూములను సేకరించిన అనంతరం ఆ ప్రాంతీయ వాసులకు భూములను ఎలకేట్ చేసి , నష్టపహారం ఇవ్వాల్సి ఉంది. రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ఒక చిన్న ఉద్యోగి ఈ విషయంలో రాత్రికి రాత్రి ఒక ఫేక్ కాలనీ బినామీ పేరిట డెవలెప్ చేయడం జరిగింది. అక్కడ 530 ఇళ్లను నిర్మించడం జరిగింది. తర్వాత వాటిని బినామీల పేరిట అలాట్ చేసి వారి నుండి రూ. లక్షా, 50 వేలు కలెక్టు చేశాడు. అతను ఎంప్లాయ్‌మెంట్ ఇప్పిస్తాననో, నవష్టపరిహారం ఇస్తున్నామనో, హౌస్‌లను ఇస్తామనో చెప్పి , ఈ 530 హౌస్‌లకు అమౌంటును తీసుకున్నాడు. నిజానికి ఆ ఇళ్లను ఇవ్వడం కూడా నిజంగా చెందవలసిన లబ్ధిదారులకు ఇవ్వ లేదు. పోర్టు ద్వారా తమ భూములను కోల్పోయిన వారికి, జీవనాధారమైన వృత్తి కూడా వారు ( మత్స్యకారులు)కోల్పోతున్నారు. ఈ రెవెన్యూ చిరు ఉద్యోగికి అధికార పార్టీకి చెందిన శాసన సభ్యుని మద్దతు ఉంది. అందుచేత అతను ఈ విధంగా ఒక ఫేక్ కాలనీని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుమూలంగా స్థానికంగా ఉన్న ప్రజలు తిరగబడి పెద్ద గొడవ చేయడం జరిగింది. నిజంగా అక్కడ స్థానికంగా ఉన్న వారికి ఫలితాలు అందడం లేదు. అందుచేత అక్కడ దాని మీద పెద్ద ఇష్యూ డెవలెప్ అయింది. ఈ విషయాన్ని వరుసగా నాలుగు రోజుల పాటు వైజాగ్ జిల్లాకు చెందిన లోకల్ పేపర్స్ అన్నీ కూడా హెడ్ లైన్స్‌తో ఈ ఇష్యూను గురించి ప్రచురించాయి. ఆల్ మోస్ట్ మెయిన్ హెడ్డింగ్స్‌తో వార్తలు వచ్చాయి. ఈ పేపర్స్‌ను తమకు పంపిస్తున్నాను. ( స్పీకరు గారికి పేపర్స్ అందచేశారు. ) ఈ అధికారి చేసిన పని మూలంగా రావలసిన లబ్ధిదారులకు ఫలితాలు అందటం లేదు. ఇది కోట్ల రూపాయలకు సంబంధించిన ర్యాకెట్. దాని మూలంగా అక్కడ గొడవ చెలరేగింది. ఈ ఇష్యూ జరిగిన రెండు మూడు రోజుల తర్వాత ముఖ్యమంత్రి గారు రాజీవ్ పల్లెబాట కోసం శ్రీకాకుళం జిల్లాకు రావడం జరిగింది. వారికి ఈ ఇష్యూకు సంబంధించిన ఎలిగేషన్స్ చెప్పడం జరిగింది. సమగ్ర విచారణ జరిపించ వలసిందిగా కోరడం జరిగింది. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు.

(అంతరాయం )

మీ ఎమ్ఎల్ఏ గారి జోక్యం లేదని ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ చేయడం జరిగింది. నేను అడిగేది ఇది కొన్ని కోట్ల రూపాయలకు సంబంధించిన ర్యాకెట్. దీని లో ముఖ్యంగా ఫిషర్స్ బాగా నష్టపోతున్నారు. తమ ల్యాండును కూడా నష్టపోతున్నారు. ఈ హౌస్‌లో అడిగిన దానికల్లా హౌస్ కమిటీలు చాలా చాలా హౌస్ కమిటీలు వేశారు. ఈ విషయంలో కూడా ఎంక్వయిరీ చేసి, వాళ్లకు ఇవ్వవలసిన నష్టపరిహారం ఇప్పించవలసిన అవసరం ఉంది. దయచేసి దీని మీద ఒక హౌస్ కమిటీని వేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అలాగే ఈ ఇష్యూలో అక్రమ కేసులు కూడా పెట్టారు. అలా కేసులు పెట్టిన వారినందరినీ రిలీజ్ చేయాలని కోరుతున్నాను. కొత్తగా నేను ఎమ్ఎల్ఏగా వచ్చాను. జీరో అవర్‌లో సభ్యులు అడిగిన దానికి మంత్రులు వినకుండానే రొటీన్‌గా సమాధానం చెబుతారు. పరిశీలిస్తామని, చర్యలు తీసుకుంటామని అంటారు. అలా కాకుండా దీనిపై ఖచ్చితంగా చర్యలు తీసుకునేందుకు గాను హౌస్ కమిటీని వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకునేందుకు గాను డిపార్టుమెంటుకు చెప్పడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, నా నియోజక వర్గానికి సంబంధించినటువంటి విషయం అండీ . వంగపట్నం గ్రామానికి సంబంధించిన సమస్య . ఇది చాలా బాధాకరమైన అంశం. నాకు రెండు నిమిషాలు ఎక్కువ సమయం ఇవ్వాలి. సభలో పెద్దలు ముఖ్యమంత్రి గారు, హోం మంత్రి గారు ఇద్దరూ ఉన్నారు. ఎక్సైజ్‌కు సంబంధించిన అధికారుల నిర్లక్ష్యం , పోలీసుల గొప్పతనం రెండూ కలిపి 26 వ తారీకున మల్ల రవీందర్ రెడ్డి మరి ముగ్గురు విషం కల్లు తాగారు. దానికి

సంబంధించి నేను ఎస్ఐతోను , సిఐతోను మాట్లాడాను. వారు త్రాగిన కల్లు గురించి అడిగాను. వారు అసలు ఆ కల్లును టెస్టింగ్‌కు పంపించారా లేదా అని అడిగాను. పోలీసులు పంపామని చెప్పారు. పోలీసులు మాట్లాడే ధోరణి ఎలా ఉందంటే, నేను వారిని ఈ కల్లుకు సంబంధించి అడిగితే వారు మాకు కల్లు దొరకలేదు, చెట్టుమీద కల్లు పంపాము అంటున్నారు. ఇక్కడ పత్రికలలో వచ్చిన వార్త రవీంద్ర రెడ్డి, అమృతా రెడ్డి, యాదగిరి రెడ్డి సేవించిన కల్లును కూడా ఎక్సైజ్ అధికారులు పరీక్షకోసం నల్గొండ పంపించారని ఎక్సైజ్ సిఐ తెలిపారు. ఎఎస్ఐ కల్లు దొరక లేదు చెట్టు పైనుంచి పంపించాము అని నిర్లజ్జగా, నిర్లక్ష్యంగా ఒప్పుకుంటున్నారు. విషం కలిపిన కల్లు త్రాగారు అంటున్నారు . ఆ విషం కల్లు త్రాగిన వారిలో ఒకడు కామినేని హాస్పటల్‌లో రేపో మాపో చచ్చిపోయేలా ఉన్నాడు. ట్రీట్‌మెంట్‌కు రూ. లక్షల దాటింది. ఇల్లు అమ్మినా అతను పూడ్చుకోలేని విధంగా పరిస్థితి ఉంది. మరి ఇద్దరు ప్రయివేట్ హాస్పటల్స్‌లో చికిత్స చెందుతున్నారు. నేను ఈ విషయాన్ని హోం మంత్రి గారికి చెప్పడం జరిగింది. వారు డిఎస్‌పి ని ఆ ఊరు వెళ్లి అక్కడ ఏమి జరిగిందో చూడమని చెప్పడం జరిగింది. అతను రేపు వెళ్లి చూస్తానని చెప్పి చిలుక పలుకులు పలికాడు. ఇప్పటి వరకూ ఆ ఊరికి వెళ్ల లేదు. నేరం రాజ్యమేలే పరిస్థితి వస్తే మేము ఎక్కడ ఉండాలి?
ఉ.11.10

వాళ్ల ఆఫీస్‌కు అడ్డంగా కూర్చొనే పరిస్థితి వారు తెస్తున్నారు. వారు రంగులు వేసుకుంటున్నారు. ఇప్పుడు తెలుగుదేశం నుంచి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారట. అట మాకు ఏమి అభ్యంతరం లేదు. ఈ ఇస్యూకి సంబంధించిన వాస్తవాలు బయటకు తీయమనండి, వీళ్లను చట్ట ప్రకారంగా శిక్షిస్తారా లేదా? ఈ అంశానికి సంబంధించి డిఎస్‌పి , సి.ఐ. దీనిని సప్రెస్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ సప్రెస్ చేసే కార్యక్రమం ఎంత కాలం నిర్వహిస్తారు. ఇప్పటికే అధికారులు నిర్లక్ష్యంగా, నిర్వీర్యంగా ఎంత జీవచ్ఛవాలులాగా తయారు అయినారు. తిరుపతిలో బాంబులు పెట్టారు ఆ పరిస్థితికి వస్తుంది అధికారులలో షార్పునెస్ లేకపోతే నేరం ఎవరైనా చేయనీయండి. కల్లు త్రాగి ముగ్గురు చచ్చిపోతే వాడే మందు త్రాగినాడేమో దీని వాస్తవాలు ఏమిటి? అవునా? కాదా? తేల్చి చెప్పమనండి. రెండు రోజులు అయినది దరఖాస్తు ఇవ్వడానికి వాళ్లకి అనుమానం వచ్చి చెప్పలేదు. విషం కల్పిన కల్లు అని డాక్టరు చెప్పినాడు. ఆ కల్లు వాళ్ల దగ్గర వున్నది .ఎక్సైజ్‌వాళ్లు ఒక వైపు సప్రెస్ చేయాలని చూస్తున్నారు. పోలీసులు ఏమో ఊళ్లోకి వెళ్లరు. 354 కేస్, సుప్రీం కోర్టు డైరక్షన్ వున్నది . దానిని కూడా క్లోజ్ చేసినటువంటి గొప్ప పోలీసులకు ఉన్నది. దీని వెనుకాల ఎవరు ఉన్నారు. ఎవరు పెద్దలు లేరా? ఈ పరిస్థితికి ఇట్లా అవుతుంది. నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమంటే లా అండ్ ఆర్డర్ చేతిలో లేకుండా పోతుంది. వీళ్లు విష ప్రయోగంతో ఆసుపత్రిపాలై ఉన్నారు. వాళ్లకు మందులు ఖర్చులు కూడా లేవు. ఒక వైపు నుంచి చూడమంటే వాళ్లే త్రాగినారేమో చెప్పినట్టు, ప్రభుత్వం చెప్పినాకా, మేము అసెంబ్లీకి వచ్చేది ప్రజల కోసం కాదా సర్, ప్రభుత్వం దీని మీద తక్షణం వివరణ ఇవ్వవలసిన అవసరం వున్నది. దీని మీద తగిన విధంగా వ్యవహరించకపోతే ఈ అసెంబ్లీ సమయం వృధా చేయకుండా డిఎస్‌పి ఆఫీస్ ఎదురుగా కూర్చొంటాము.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, వివరణ ఇవ్వవలసిన సమయం కాదు కాబట్టి విషయం సభ్యులు తెలియచేసినారు, అంతకుముందు నాకు తెలియచేసినారు. చట్ట ప్రకారంగా శాస్త్రీయంగా పరిక్ష చేయించి తప్పకుండా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ షేక్ నాసర్ వలి (విజయవాడ పశ్చిమ): అధ్యక్షా, రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో సంవత్సరాల తరబడి కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారికి 700,900 రూపాయలు వేతనాలు ఇస్తున్నారు. అలాగే 8 సంవత్సరాలుగా విజయవాడ సిద్దార్ధ వైద్య కళాశాలలో శాశ్వత స్వభావం కల్గిన స్వీపర్సు, క్లీనింగ్, డస్టింగ్ మరియు వివిధ తరగతులలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సుమారు 30 మంది పనిచేస్తున్నారు. లెటరు నెం .524, తేదీ 26.11.2002 నాడు 2,220 రూపాయలు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చిన పరిస్థితి కూడా ఉన్నది. అలాగే లెటరు నెం .40, తేదీ 27.1.2005 నాడు 2,386 రూపాయలకు పెంచాలని ఉత్తర్వులకు జారీ చేయడం జరిగింది. దీని మీద ప్రిన్సిపాల్‌గారు అనేక సందర్భాలలో,ఈ యొక్క వేతనాలు పెంచాలని దాని మీద

ప్రిన్సిపాల్‌గారు చర్య తీసుకోలేదు. కార్మికులు లేబర్ కమీషనర్ దగ్గరకు వెళ్లడం జరిగింది. 8.9.2004 లో జాయింట్ మీటింగ్ లేబర్ కమీషనర్ ఏర్పాటు చేయడం జరిగింది. లేబర్ కమీషనర్ దగ్గరకు వెళ్లారన్న ఆక్రోశంతో తాత్కాలిక ప్రిన్సిపాల్ జి.ఈశ్వర్‌కుమార్‌గారు కాంట్రాక్టు లేబర్‌ను రద్దు చేసి వీధిన పడవేయడం జరిగింది. ఇప్పటికి 5 మాసాలు అయినది వారిని కాంట్రాక్టు లేబర్‌గా తీసుకోవడం లేదు. మళ్లీ కొత్త కాంట్రాక్టర్లను నియమించి వేరే ఉద్యోగులను తీసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యగా ఈ ప్రిన్సిపాల్‌గారు వ్యవహరిస్తున్నారు. వెంటనే యాక్షన్ తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత డిపార్టుమెంటుకు పంపించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

جناب محمد مقتدء خان - شہر حیدرآباد و سکندرآباد میں 5 مسالخ برسہا برس سے کام کررہے تھے ۔ اِن 5 مسالخ کو عصری بنانے کے لئے محکمہ بلدیہ نے اجازت دے دی تھی لیکن اِن پانچ مسالخ میں 2 مسالخ کو پولیوشن بورڈ نے اجازت نہیں دی جن میں ضیاء کوڑہ اور رئمست پورہ مسالخ شامل ہیں ۔ پولیوشن کنٹرول بورڈ یہ وجہہ بتلاتے ہوئے کہ یہ مسالخ تالابوں کے دس کیلو میٹر کے دائرہ کے اندر ہیں اسلئے اِن کو عصری بنانے کیلئے سرٹیفکیٹ جاری نہیں کررہا ہے ۔ میں حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ وزیر بلدیہ نے پولیوشن کنٹرول بورڈ کے عہدیداروں کے ساتھ ایک میٹنگ طلب کی تھی اس میں میٹنگ میں 5 مسالخ کو عصری بنانے کا اعلان کیا گیا ۔ لیکن اب ان دو مسالخ کو پولیوشن کنٹرول بورڈ کی جانب سے سرٹیفکیٹ نہ دیئے جانے کی وجہہ سے عصری نہیں بنایا جارہا ہے ' بلکہ بند کردیا گیا ہے ۔ جبکہ یہ مسالخ تالابوں سے 10 کیلو میٹر کے دائرہ سے دور ہیں ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ضیاء کوڑہ اور رئمست پورہ مسالخ کو فوری عصری بنایا جائے ۔ اگر یہ دو مسالخ بند کر دیئے جائیں گے تو ہزاروں افراد بے روزگار ہوجائیں گے ۔ میری وزیر بلدیہ سے گذارش ہیکہ فوری اِن دونوں مسالخ کو عصری بنانے کی اجازت دے دی جائے۔ پرانے شہر کے ساتھ یہ ناانصافی کیوں ہو رہی ہے ؟ کیونکہ یہ دونوں مسالخ پرانے شہر ہی میں ہیں اسلئے اِن کے ساتھ ناانصافی کی جا رہی ہے ۔ تلگو دیشم کے زمانے میں اِن پانچ مسالخ کو بند کردیا گیا تھا ۔ ہم لوگ حکومت سے اُن کی کشادگی کیلئے پُر زور نمائندگی کی تھی۔ اُس وقت وزیر بلدیہ نے اُن پانچ مسالخ کو عصری بنانے کا اعلان کیا تھا ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کے اِن دونوں مسالخ کو عصری بنانے کے لئے عاجلانہ کاروائی کرے ۔

శ్రీ కె. రంగారావు: అధ్యక్షా, ఈ సమస్య పరిశీలనలో వున్నది. తొందరగా దీని మీద నిర్ణయం తీసుకుంటాము.

جناب سید احمد پاشاہ قادری ۔ گزشتہ سیشن میں اس مسئلہ کو اٹھائے تھے ۔

جناب اسپیکر ۔ زیرو اوور میں اس سے زیادہ جواب نہیں آتا ۔ منسٹر صاحب اس سے زیادہ نہیں بول سکتے ۔

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలకు వర్తించే 25 శాతం ఎలవెన్సుకు సంబంధించిన సమస్య. మారుమూల ప్రాంతాలలో ఆసుపత్రులకు సంబంధించిన భవనాలు, పాఠశాలలకు సంబంధించిన భవనాలు మారు మూల ప్రాంతాలలో నిర్మిస్తారు. అందుకు సంబంధించిన హెడ్‌లోడ్సు సంబంధించి ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు. గతంలో 25 శాతం ఏజెన్సీ ఎలవెన్సు ఉండేది. ఉండేటప్పుడు ఈ భవనాలు నిర్మించడానికి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే వారు.
ఉ.11.20

అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం హాస్పటల్స్ మంజూరుచేసింది. విశాఖపట్నం ఏజన్సీలో మంజూరుకాబడిన ఈ హాస్పటల్ భవనాలు నిర్మించడానికిగాను ప్రభుత్వం టెండర్స్ పిలిచినప్పటికీ టెండర్స్‌లో పాల్గొనటానికి కాంట్రాక్టర్స్ ఎవరూ ముందుకురావటంలేదు. వారు ముందుకురావాలి, భవనాలు నిర్మించాలని అనుకున్నట్లయితే ఒకటి చేయాలి. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 25% ఏజన్సీ ఎలవెన్స్‌ను ఎందుకు రద్దుచేశారు? మైదాన ప్రాంతాల్లో మాత్రమే ఎందుకు కొనసాగిస్తున్నారు? పట్టణ ప్రాంతాల్లో, నగరాల్లో కూడా ఎలవెన్స్‌లు ఉన్నాయి. రద్దుచేసిన ఎలవెన్స్‌లను ప్రస్తుత ప్రభుత్వం పునరుద్దరిస్తారా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను, తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి (రామాయంపేట): ఇది మండలపరిషత్ అధీనంలో నిర్వహించబడుతోన్న ప్రాథమిక పాఠశాలలో గత 25, 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న నాల్గవతరగతి పార్ట్‌టైమ్ కాంటింజెంట్ ఎంప్లాయీస్‌కు సంబంధించిన సమస్య. పాఠశాల ఉదయం ప్రారంభమైనప్పటినుండి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సహకరిస్తూ, ఊడుస్తూ, శుభ్రంచేస్తూ సాయంత్రం వరకు పాఠశాలలోనే ఉంటున్న వీరిని కీలకమైన వ్యక్తులుగా గుర్తించవచ్చును. ఈ పార్ట్‌టైమ్ కాంటింజెంట్ ఎంప్లాయీస్ గత 25 సంవత్సరాలనుండి పనిచేస్తున్నప్పటికీ వారి సర్వీసెస్ ఈరోజువరకు రెగ్యులరైజ్ చేయలేదు. తెలంగాణాలోని 9 జిల్లాల్లో వారి సంఖ్య దాదాపు 3,000 వరకు ఉంటుంది. వీరందరూ ఒక సంఘంగా ఏర్పడి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డిగారు వీరి సమస్యలు పరిష్కరించటంకోసం 1993లో ఒక హైపవర్ కమిటి వేశారు. వీరికి న్యాయంచేయాలనే ఉద్దేశ్యంతో ప్రిన్సిపల్ సెక్రటరి, ఎ.వి.ఎస్. రెడ్డి, ఐ.ఎ.ఎస్.గారి ఆధ్వర్యంలో ఒక హైపవర్ కమిటి వేశారు. వీరి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం 1995లో వారు ఒక రిపోర్ట్ సమర్పించారు. వీరి సర్వీసెస్‌ను రెగ్యులరైజ్ చేయమంటూ కమిటి రికమండ్ చేసినప్పటికీ ఈరోజువరకు ఆవిధంగా రెగ్యులరైజ్‌చేయకపోవటం దురదృష్టకరం. తరవాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకపోవటం దురదృష్టకరం. గత ప్రభుత్వం

తెలంగాణాపట్ల వివక్షత చూపిందనటానికి ఇది ఒక నిదర్శనం. ఆంధ్ర, రాయలసీమలలో దినసరి వేతనంపై ఎన్.ఎమ్.ఆర్.లను తీసుకున్నారు. తరువాత జి.ఓ.112 మరియు జి.ఓ.212ల ప్రకారం వేలమందిని రెగ్యులరైజ్ చేయటం జరిగింది. కాని తెలంగాణా ప్రాంతంలో అది జరగలేదు. పార్ట్‌టైమ్ కాంటింజెంట్ ఉద్యోగులు దినమంతా పాఠశాలల్లోనే గడుపుతున్నప్పటికీ వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయలేదు. వీరు చేసిన నేరం ఏమిటో అర్థంకావటంలేదు. తెలంగాణా ప్రాంతవాసులుగా పుట్టటం నేరమా? గతంలో, 1995లో సమర్పించిన నివేదికను గత ప్రభుత్వం తొక్కిపెట్టింది. సుమారు 3,000 మందివరకు పార్ట్‌టైమ్ కాంటింజెంట్ ఎంప్లాయీస్ ఉన్నారు. రెగ్యులరైజేషన్‌కు రికమండ్ చేసిన జి.ఓ.లు కూడా మావద్దన ఉన్నాయి. దాని ప్రకారం రెగ్యులరైజ్ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: పరిశీలించి త్వరలో తగు నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ పి. దొరబాబు (పిఠాపురం): అధ్యక్షా, పిఠాపురం నియోజకవర్గంలో కిర్లంపూడి షుగర్స్ ఉండేది. దానిని జనవరి 2002లో లాకౌట్‌చేశారు. అప్పటినుండి ఈరోజువరకు దాని పునరుద్ధరణ జరగలేదు. సెట్విన్ గ్రూప్‌కు అధినేత రఘురాం అనేవారు దానిని కొనుగోలుచేశారు. హైదరాబాద్ లేబర్ కమిషనర్‌గారిముందు దీనిమీద 1947 ఐ.డి. యాక్ట్ సెక్షన్ 12(3) ప్రకారం ఒక ఒప్పందం కూడా చేసుకున్నారు. ఈ ఒప్పందంలో ఆనాడు ఉన్న పాతయంత్రాల స్థానంలో క్రొత్త యంత్రాలను పెట్టే విషయం, ఈ మిల్లును పునరుద్దరించే విషయం అంగీకరించారు. కాని ఈరోజువరకు అది జరగలేదు. ఇప్పటికే సుమారు 5 సంవత్సరాలు అవుతోంది. దీనిని తప్పనిసరిగా రీఓపెన్ చేయాలని మంత్రిగారిని కోరుతు శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను, తగుచర్యలు తీసుకుంటాము.

శ్రీమతి బి. సత్యవతి (ఆముదాలవలస): అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయితీలలో వేలమంది ఎన్.ఎమ్.ఆర్.లుగా పనిచేస్తున్నారు. వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ అవ్వక ఇబ్బందులుపడుతున్నారు. మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. 1992 నాటికి మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎంతమంది వర్క్‌ఛార్జ్‌డ్, కాంటింజెంట్ మరియు ఎన్.ఎమ్.ఆర్.లు ఉన్నారు. మునిసిపాలిటీలవారీగా ఎంతమంది ఎన్.ఎమ్.ఆర్.లను జి.ఓ.212 ప్రకారం క్రమబద్ధీకరణ చేశారు? మిగిలిన ఎన్.ఎమ్.ఆర్.ల క్రమబద్ధీకరణ విషయంలో చర్యలు ఏమిటి? 1992 తరువాత క్రొత్తగా ఎవరినైనా ఎన్.ఎమ్.ఆర్.లుగా నియమించారా? మునిసిపాలిటీలలో కంప్యూటర్ వ్యవస్థ ప్రవేశపెట్టిన తరువాత అందుకు అనుగుణంగా అవసరమయ్యే సాంకేతిక సిబ్బంది పోస్ట్‌లను మునిసిపాలిటీలకు మంజూరు చేశారా, లేదా? ఈ ఎన్.ఎమ్.ఆర్.లు సంవత్సరాల తరబడి మునిసిపాలిటీలలో పనిచేస్తున్నప్పటికీ వారి సర్వీస్‌లు క్రమబద్ధీకరణకాని కారణంగా వారి జీవితాలలో నిరాశానిస్పృహలు ఉన్నాయి. ప్రభుత్వం పరిశీలించి వారిని రెగ్యులరైజ్‌చేయాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: నోట్ చేసుకున్నాను, పరిశీలన చేస్తాను.

శ్రీ ఎమ్. హనుమంతరావు (మంగళగిరి): అధ్యక్షా, ఇది మోసపోయిన రైతులకు సంబంధించిన ఇష్యూ. ఎ.సి.సి. సిమెంట్ కంపెనివారు 8-10-1937 సంవత్సరంలో 375.94 ఎకరాల భూమికి ఒక అగ్రిమెంట్ చేసుకున్నారు. అప్పుడు ఎకరం 400, 450, 500, 600 రూపాయలకు మించి లేదు. మైనింగ్ చేసుకోవటంకోసం ఆనాడు రైతులతో ఒక అగ్రిమెంట్ చేసుకున్నారు. దాని ప్రకారం 1985లో వారు వదులుకుని వెళ్లవలసిన పరిస్థితి ఉన్నది. అయితే ఈలోపు సిమెంట్ ఫ్యాక్టరీని ఎత్తివేశారు. ఈ మొత్తం 375.94 ఎకరాల భూముల అమ్మకం జరిగినట్లు మాకు తెలుస్తుంది. ఈ రైతులందరూ కాజా అభివృద్ధి కమిటి అనే ఒక కమిటి ఏర్పాటుచేసుకున్నారు. మమ్మల్ని మోసం చేశారు, భూములు అమ్ముకున్నారు, ఎకరానికి ఒక రూపాయి

చొప్పున వారు మైనింగ్ చేసుకునే సమయంలో కౌలుగా మాకు చెల్లించవలసి ఉన్నందున మాక్రిందే ఆ భూములు ఉన్నాయని చెబుతున్నారు. నిబంధనలను ఉల్లంఘించి అమ్ముకోవటం న్యాయం కాదు. ఎ.సి.సి. కంపెనీవారు ఈ రైతులందరినీ మోసగించారు. వారందరు సన్న, చిన్నకారు రైతులు. సుమారు 120 మంది రైతులు ఉన్నారు. వారందరు నిడమర్రు, కంతేరు, మంగళగిరి, చినకాకాని, కాజా గ్రామాలకు సంబంధించిన రైతులు. వారందరికీ న్యాయం చేయవలసిన బాధ్యత మన ప్రభుత్వంపైన ఉన్నది. కనుక దీనిని ఎంక్వైరీ చేయించి ఈ భూములన్నీ ఆ సన్న, చిన్నకారు రైతులకు అప్పగించాలని కోరుతున్నాను. ప్రభుత్వం దీనిని ఎంక్వైరీ చేయించి చిన్న, సన్నకారు రైతులను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగిన చర్య నిమిత్తమై సంబంధిత మంత్రిగారికి పంపిస్తాను.

## ప్రత్యేక ప్రస్తావన

### రోడ్డు రవాణా సంస్థ పరిరక్షణ గురించి

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఆర్.టి.సి. సంస్థను పరిరక్షించాలని కోరుతూ 16వ తేదీనుండి ప్రారంభంకానున్న ఆర్.టి.సి. సమ్మెగురించి కొన్ని విషయాలు ప్రస్తావించదలచాను. ఆర్.టి.సి. అప్పులు, నష్టాలు రూ.1200 కోట్లకు చేరాయి. మోటారు వాహనాలపన్ను ఆర్.టి.సి. వాహనాలపై జిల్లాల్లో 12.5%, నగరాల్లో 10%గా విధించటంద్వారా ఈ సంవత్సరం దాదాపు రూ.350 కోట్ల భారం ఆర్.టి.సి.పై పడింది. ప్రైవేటు వాహనాలపై విధిస్తున్నట్లు విధిగా మూడు నెలలకు వాహనాలు తిరుగుతున్న రోజువారీ దూరం ప్రాతిపదికపై పన్ను విధిస్తే ఇంత పన్ను భారం ఉండదు. మన రాష్ట్రంలో మోటారు వాహనాల పన్నులు పొరుగు రాష్ట్రాలకంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. మోటారు వాహనాల పన్ను కిలోమీటర్‌కు యాభై పైసలుగాను, బస్సుపై సంవత్సరానికి రూ.60,000కు మించకుండా విధించాలి అని ఉంది. రైల్వేలను డిపార్ట్‌మెంట్‌గా పరిగణించి డీజిల్ కొనుగోలుపై 4% అమ్మకంపన్ను వసూలుచేస్తున్న రాష్ట్రం తన సొంత సంస్థ ఆర్.టి.సి.పై 19.3% పన్ను వసూలుచేయటం అన్యాయం. ఆర్.టి.సి. డీజిల్ కొనుగోలుపై కూడా 4% పన్ను మాత్రమే విధించాలి. వివిధ వర్గాలవారికి ఇస్తున్న రాయితీల భారం రూ.350 కోట్లకు చేరుకుంది. ఇందులో సగం మాత్రం రాష్ట్రప్రభుత్వం భరాయిస్తే మిగిలిన భారాన్ని మోయగలిగే స్థితిలో ఆర్.టి.సి. లేదు. అందుచేత మొత్తం రాయితీల భారాన్ని ప్రభుత్వమే భరాయించి ఆర్.టి.సి.ని నష్టాలనుండి బయటపడేయాలి.

ఉ.11.30

అధ్యక్షా, గత పది సంవత్సరాలుగా ఆర్ టి సి పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా పన్నెండు వందల కోట్ల రూపాయల అప్పు పెరిగి ప్రతి ఏడాది ఇంకా ఐదు కోట్ల రూపాయల అప్పు అదనంగా చెల్లించవలసి వస్తున్నది. ఈ పన్నెండు వందల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి. గత కొద్ది సంవత్సరాల నుండి ఆర్ టి సి బస్సుల సంఖ్య పెరగని కారణంగా ప్రైవేటు వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగి రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నది. ఈ ప్రైవేటు వాహనాలను ఆర్ టి సి రూట్లలో గట్టిగా నియంత్రించి ఆర్‌టిసి బస్సుల సంఖ్యను పెంచడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పేద, మధ్య తరగతి ప్రజల ప్రయాణ సౌకర్యాలను మెరుగు పరచవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుందని మీ ద్వారా నేను ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి: అధ్యక్షా, నేను అనేక సందర్భాలలో ఆర్ టి సి పరిరక్షణ గురించి చెప్పడం జరిగింది. రేపటి నుండి సమ్మె చేస్తామంటూ సమ్మె నోటీసు ఇచ్చిన మాట కూడా వాస్తవమే. ఈ రోజే మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కార్మిక

సంఘాలతో చర్చలను నా ఛేంబర్స్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. గౌ.సభ్యులు సి హెచ్ వెంకట రెడ్డి గారు కూడా వస్తే సంతోషంగా వుంటుంది. తప్పనిసరిగా న్యాయ సమ్మతమైన కోర్కెలన్నిటినీ పరిష్కారం చేస్తాము.

MR. SPEAKER: Tea break for Ten minutes.

(The House then adjourned for tea at 10.31 AM. )

**( టీ విరామం అనంతరం సభ ఉదయం 11.47 గంటలకు పునఃప్రారంభమైనది .)**
**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

MR. SPEAKER :  Now, Short Discussion on  drought situation and migration of agricultural labour  in the state. కేశవ్ గారూ, మీరు మాట్లాడండి .  మీరు త్వరగా మాట్లాడితే అన్ని పార్టీల సభ్యులకు అవకాశం   వస్తుంది.

## లఘుచర్చ

## రాష్ట్రంలో కరవు పరిస్థితి మరియు వ్యవసాయ కూలీల వలస గురించి

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : స్పీకర్ సార్,  ఈరోజు రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల పైన, కొనసాగుతున్న వలసల పైన  కనీసం ఈరోజుకైనా సభలో చర్చకు రావడం, దాని ద్వారా కొంత లబ్ధి చేకూరుతుందని ఆశిస్తూ ఈ విషయంపై డిస్కషన్ మొదలు   పెడుతున్నాను.   ఈరోజు ప్రజాస్వామ్యంలో Fourth Estate గా పేర్కొనబడే పత్రికలు పతాక శీర్షికన కరువు గురించి,   వలసల గురించి వార్తలు పెద్ద ఎత్తున ప్రచురిస్తున్నాయి.  రెండు, మూడు రోజుల నుంచి పత్రికలలో వస్తున్నటు వంటి   హెడ్ లైన్స్‌ను మాత్రమే నేను రెఫర్ చేస్తున్నాను. వలసలు పోతున్న దృశ్యం – కష్ట జీవులను ఊళ్ల నుండి తరుముతున్న కరువు కాలం, పని పథకం అమలులో తాత్సారం,  జాతీయ పని పథకం తీరు ఇదేనా – అన్నది ప్రధానంగా ఈరోజు వచ్చింది. సార్, సభలో సభ్యులు తక్కువ మంది వున్నారు కాబట్టి ఎ.సి. ఎక్కువగా వున్నట్లు అనిపిస్తోంది.  సభ్యులు తక్కువగా వున్న దాన్ని బట్టి ప్రభుత్వానికి ఈ విషయంపై ఎంత సీరియస్‌నెస్ వుందో అర్థం అవుతోంది.

శ్రీ కె. రోశయ్య :  అధ్యక్షా, ప్రభుత్వం సీరియస్‌గా వుంది కాబట్టే ఈ అంశం చర్చకు రావాలని మొదటి నుంచీ చెబుతున్నాం .   ప్రభుత్వానికి ఆసక్తి లేదని వారంటున్నారు, కేశవ్ గారూ, మీముందున్న బెంచీలో ఎంతమంది వున్నారు, అలాగే మీ వెనక బెంచీలో ఎంతమంది వున్నారో ఒకసారి చూసుకోండి .

ఉ..11.50

శ్రీ పి. కేశవ్: సర్ గవర్నమెంట్‌కు సీరియస్ నెస్ అంటే  నా ఉద్దేశ్యం ఏమంటే ముందు బెంచీలలో కూర్చున్న మంత్రులు ఎంతమంది ఉన్నారు?  ఆర్థిక శాఖా మాత్యులు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ అని అనుకుంటున్నాము,  అసెంబ్లీ వ్యవహారాల శాఖా మంత్రి అని అనుకోవడం లేదు. వారూ, రెవిన్యూ మంత్రిగారు తప్ప ఇంకెవరూ లేరు.  మాకు రోశయ్యగారితో ఒక ఇబ్బంది ఉంది.  రూరల్ డెవలప్‌మెంట్ గురించి కూడా ప్రస్తావిస్తాను.

శ్రీ డి. శ్రీనివాస్: మామూలు మంత్రి అయితే వేరు కాని ఇంత పెద్ద సైజుతో కూర్చుంటే లేరంటే ఎలా? అన్యాయం కదా.

శ్రీ పి.కేశవ్: అంత పెద్ద మనిషికి సరిపడా శాఖ లేదు.  దానిని రెండు భాగాలు చేశారని మా బాధ .  రోశయ్యగారిని అడిగితే చిరాకు, అడగక పోతే పరాకు.  అడిగితే ఇంతేనా, ఇలాగేనా, ఇట్లానా అడిగేది  అని అంటారు.  అడగక పోతే, కనీసం ఈ విషయాన్ని కూడా  అడగలేదని అంటారు.  వారితో మాట్లాడాలంటే చాలా కేర్‌ఫుల్‌గా మాట్లాడాలి.  కరువు అనేది చాలా ప్రధానమైన అంశం .  పల్లెతల్లి  గొంతు ఎండుతుంది బిందెడు నీళ్లు ఇవ్వరూ,  బస్తీలకు బస్తీలు త్రాగునీటి కుస్తీలు – త్రాగునీటి సమస్య అనే వార్తలతో ప్రధానంగా అన్ని పత్రికలలో దానిమీద ప్రధానమైన శీర్షికలతో పెట్టారు.  ఏ శాసనసభ్యులు చెప్పినా దానిని వ్యక్తీకరించక తప్పదు.  ఎందుకంటే గ్రామాలలో పరిస్థితి ఆ విధంగా ఉంది.  వలస పోతున్న కూలీల గురించి, త్రాగునీరు లేని పరిస్థితి గురించి ప్రధానంగా ఛిన్నాభిన్నం అవుతున్న కుటుంబ వ్యవస్థ గురించి  చర్చించవలసిన సమయం .  ఎటువంటి భేషజాలకు పోకుండా ప్రతిపక్షాలను కాన్ఫిడెన్సులోకి తీసుకొని ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా  రైతాంగానికి ఒక మెసేజ్  పంపాలని కోరుతున్నాను.  వారి దారిద్ర్యాన్ని  కాన్ఫిడెన్సులోకి తీసుకొని , ఇన్‌స్టాల్ చేసే విధంగా పోవాలని కోరుతున్నాను.  ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి కాని కరువులు శాశ్వతంగా  ఉంటున్నాయి.  అవి నిత్యకృత్యం అవుతున్నాయి.  కరువు అనేది

సైలెంట్ సునామీలాంటిది. కరువు అనేది క్షణం క్షణం బ్రతుకును ఛిద్రం చేసే పరిస్థితిలో ఉంది. ఈ పరిస్థితులలో రైతులకు, రైతు కూలీలకు, చేతి వృత్తులను నమ్ముకున్న వారికి భవిష్యత్తు మీద ఒక ఆశాజనకమైన పరిస్థితిని చూపించాలి. వారి భవిష్యత్తు పైన దృఢ విశ్వాసాన్ని క్రియేట్ చేయాలి. రేపు అనేది నాకు లేదు అనుకుంటూ ఈ రోజు ముగించుకునే ఆలోచనలను మనం చూస్తున్నాము. ప్రభుత్వంలో ఉండి పని చేశాము. ఈ రోజు ప్రతిపక్షంలో కూర్చుని సలహాలు ఇవ్వాలని అనుకుంటున్నాము. మేము ఇచ్చే సలహాలను తిరస్కరించే ధోరణి కాకుండా వాటిని పరిశీలించి కష్టాలను, కన్నీళ్లను తుడవగలమా అని ప్రభుత్వం ఆలోచించాలి. గతంలో మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు కరువులో సామాన్యులకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఎన్‌టి .రామారావుగారు ఉన్నప్పుడు గ్రామీణ క్రాంతి, జన్మభూమి, పనికి ఆహార పథకం, నీరు మీరు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశాము. బహుశా మీకు పేర్లు నచ్చకపోవచ్చు. పేర్లు మార్చుకుంటే ఫరవాలేదు. వాటికి కూడా రాజీవ్, ఇందిరా అని పెట్టండి. మాకు అభ్యంతరం లేదు. పనులు చేపట్టాలని కోరుతున్నాము. రైతు పంట చేతికి వచ్చే పరిస్థితిలో, అతని ఇంటికి అప్పుల వాళ్లు వచ్చి కూర్చునే పరిస్థితి ఉంది. విత్తనాలతో కష్టాలు ప్రారంభం అవుతున్నాయి. అతని కష్టాలకు అప్పుడే విత్తనం పడుతుందని అనిపిస్తుంది. అతను విత్తనం వేసి సకాలంలో వర్షాలు పడి, పంట పెరిగి, చేతికి వచ్చి, ఏ అకాల వర్షాలు , ఏ వడగండ్లు పడకుండా ఉంటే అంతో ఇంతో పంట చేతికి వచ్చే పరిస్థితి ఉంది. పంట చేతికి వచ్చిన తరువాత సరైన గిట్టుబాటు ధర లేని పరిస్థితి రాష్ట్రంలో చూస్తున్నాము. వ్యవసాయ శాఖామంత్రిగారు ఉంటే చాలా బాగుంటుంది. ఎందుకంటే ఇది చాలా ప్రధానమైన అంశం . కరువు అనేది వ్యవసాయ శాఖతో ముడిపడిన అంశం . కాబట్టి తమరి ద్వారా కోరుతున్నాను. మా జిల్లా మంత్రిగారు చాలా బిజీ. ఆయనకు వ్యవసాయ శాఖ తప్ప ఇతర అన్ని శాఖలలో కాళ్లు, వేళ్లు పెడుతున్నారు. కోర్టుకు వెళ్లిన మద్యం కేసులో ఆయనే కనిపిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్న ఆరోగ్య శాఖ గురించి ఆయనే మాట్లాడుతున్నారు. ఆయనకు ఇష్టం ఉందో లేదో తెలియదు. వ్యవసాయ శాఖతోబాటు అన్ని శాఖలు ఆయన పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే కేంద్రంలో మొన్నటి వరకు పోర్ట్‌ఫోలియో లేని మంత్రి పదవి ఇచ్చి అన్ని పనులు చేయిస్తే, ఈ కరువుకు ముఖ్యంగా అనంతపూర్‌కు రిలీఫ్ వస్తుందని ఆలోచిస్తున్నాము.

/అంతరాయం/

ఆయన నాకు మంచి మిత్రుడు. అన్‌ఫారిటబుల్ కామెంట్స్ చేయలేదు. వారికి ఎప్పుడూ చెప్పేదే సభలో చెబుతున్నాను. వ్యవసాయ శాఖ పట్ల ఇష్టం లేకపోతే శాఖను మార్చుకోమని, వ్యవసాయానికి విముక్తి లభిస్తుందని చెబుతూ ఉంటాము. ఎందుకంటే వ్యవసాయ శాఖలో ఆత్మహత్యలున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండి చేయవలసిన అవసరం ఉంది. కరువు గురించి మాట్లాడేటప్పుడు వ్యవసాయ శాఖ ప్రధానమైన అంశం . అధికారంలో ఉన్న పాలకులు ముఖ్యంగా రైతులకు, రైతు కూలీలకు, ఈ రైతాంగానికి కల్పించిన భ్రమలు, ఆశలు మూలంగా ఈ రోజు వారు అధికారంలోకి వచ్చారనేది స్పష్టం . ఏరు దాటిన తరువాత తెప్ప తగల వేసిన చందాన ఉంది. ప్రకృతి పరంగా వచ్చే సమస్యలు కొన్ని, ప్రభుత్వాల ఉదాసీన వైఖరి వల్ల పెరుగుతున్న కష్టాలు మరికొన్ని. ఇటువంటి తరుణంలో ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవలసిన సమయంలో ప్రభుత్వం సరిగా ముందుకు రావడం లేదని సమాజంలో నెలకొన్న అభిప్రాయం . ఇది రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ముందుకు పోవలసిన అంశం . ప్రభుత్వ వైఖరి పట్ల ప్రజలలో ప్రగాఢమైన నమ్మకం ఉంది. ఏ సమస్యను చెప్పినా పరిశీలిస్తున్నాము, సమీక్షిస్తున్నాము, సమాలోచిస్తున్నాము, ఢిల్లీకి వెళతాము కేంద్రాన్ని సాయం కోరతాము, సాయం వస్తే అతి త్వరలో పరిష్కరిస్తామని అంటున్నారు. ఆలోచిస్తామంటే ఆరు నెలలు, పరిశీలిస్తామంటే పది నెలలుగా ఉంది ఈ ప్రభుత్వం పని తీరు. ఇప్పుడు అలా కాకుండా వెంటనే స్పందించాలని కోరుతున్నాను. వాళ్లను తప్పు పట్టడం కాదు. వారి పరిస్థితులలో ప్రధానంగా ఈ రోజు అధికారంలో ఉన్న వారికి ఒకటి అలవాటు అయిపోయింది. పరిస్థితి చెప్పిన తరువాత సలహాలు ఎలాగు చెబుతాము. కొంత ఓపిక పట్టండి.

/అంతరాయం/

రోశయ్యగారు చాలా ఓపికగా వింటున్నారు. మీరు వినకపోతే ఎలా? ఆయనకు ఓపిక ఉంది, లేనిదల్లా మీకే. అధికార పక్షం వారికి ఒక కొత్త జబ్బు వచ్చింది. ఈ రోజు నేను తప్పులు చెప్పడం లేదు. ఏది చేసినా గతంలో ఉన్న వారు అని చెప్పడం . బ్లేమింగ్

అదర్స్ డిసీజ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉంది. దీని మీద ప్రపంచ వ్యాప్తంగా ఒక రీసెర్చ్ జరుగుతుంది. దాని మీద పేపర్సున్నాయి. అది ఈ ప్రభుత్వానికి పాలక పక్షంనకు అన్నిటికి మమ్ములను తిట్టే పరిస్థితి ఉంది.

/అంతరాయం/

మాకు వర్తించినా, లేకపోయినా చేయగలిగేది ఏమి లేదు. మమ్ములను తిడుతుంటే కష్టాలు తీరవు. మమ్ములను గంట సేపు తిట్టి, ప్రజల కోసం పది నిమిషాలు పనిచేయమని కోరుతున్నాను.

మ.12.00

అధ్యక్షా, దేశవ్యాప్తంగా కరువు నెలకొన్న పరిస్థితులలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేశారండి? ఈ కరువుకు కష్టాలకు కన్నీళ్లకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా ప్రవర్తించారు. రైతాంగానికి ఎన్నో మాయమాటలు చెప్పారు. ఆకాశాన్ని దించుతాము, మేఘాన్ని మధించి మీ ముందు పెడతాము, మీ ఇళ్లముందు నీళ్లు కురిపిస్తామన్నారు. ఇవన్నీ కరువుకు సంబంధించిన అంశాలు. వాస్తవంగా కరువు వలన వలసలకు పోయే ముందు బ్యాక్ డ్రాప్ తీసుకోవలసిన పరిస్థితి ఉంది. దేశం మొత్తంగా కూడా గత నలభై సంవత్సరాలలో ఎన్న డూ లేని విధంగా గత నాలుగైదు సంవత్సరాలతో చూస్తే ఒక వింత పరిస్థితి ఉంది. కొంత వరకూ వర్షాలు పడ్డాయి, పంట చేతికి అందింది. అయితే, త్రాగు నీటి అవసరాలను తీర్చడానికి సరిపోని వర్షం అధ్యక్షా. ఉపాధి లేనటువంటి పరిస్థితి. దేశ వ్యాప్తంగా గతంలో కరవు వస్తే ఎన్ని విస్తృత ప్రచారాలు చేశారు? ఢిల్లీ నుండి గల్లీ దాకా మా మీద ప్రచారాలు పెట్టారు. దానికంతా మేమే కారణం అన్నట్లుగా మాట్లాడారు. ఢిల్లీ నుండి సోనియా గాంధిని అనంతపురానికి తీసుకొచ్చారు. ప్రక్కన ఉన్న రాష్ట్రాలలో కూడా ఆత్మహత్యలు జరిగాయి. అక్కడికి ఏదో విమానాలు పోనట్లు , హెలికాప్టర్లు అక్కడ దిగనట్లు కేవలం అనంతపురంలోనే తీసుకొచ్చి దించారు. ఆ రోజు చనిపోయిన ఒకొక్క రైతు కుటుంబానికి 22,222/ రూపాయలు సోనియా గాంధి చేత ఇప్పించారు. కేవలం 90 కుటుంబాలకు ఇప్పించారు. ఈరోజున ఆ 90 కుటుంబాలలో అనర్హులున్నారని వాళ్లు చెబుతున్నారు. ఈరోజున ఆ 90 మందికి ఇచ్చి ఎంత ప్రచారం తీసుకున్నారు? ఇక్కడ నుండి ఢిల్లీ దాకా ఆంధ్ర రాష్ట్రంలో ఏదో జరగబోతుంది అనే భ్రమను క్రియేట్ చెయ్యగలిగారు. రాష్ట్రంలో గత 9 నెలల కాలంలో దాదాపు 2,700 మంది అంటే రోజుకు సగటున 9 మంది చనిపోతుంటే మీ సోనియా గాంధి గారికి టైం దొరకడం లేదా? రైతుల కష్టాలు కన్నీళ్లు తుడవడానికి బహుశ రేపు వస్తున్నారనుకుంట. అయితే, ఆమె విజయోత్సవ సభలో పాల్గొనడానికి వస్తున్నారేమో గాని ఈ రైతుల కష్టాలు, కన్నీళ్లు తుడవ డానికి కాదు. ఈ విషయం ఇప్పటికే ఆమె ప్రోగ్రామ్ చూసిన వారికి ఎవరికైనా అర్థం అవుతుంది. ఇంకొక్కటి జీట వారిసేదో తప్పు పట్టాలని నా ఉద్దేశ్యం కాదు. ఆ రోజు వైఖరికి, ఈ రోజున వారి చూపిస్తున్న వైఖరిలో తేడాను స్పష్టంగా ఎత్తి చూపాలనే ఆలోచన తప్ప ఇందులో ఏమి లేదు. వారి నిజస్వరూపం ఏమిటి అనేది ఈరోజున రైతాంగం తెలుసుకోవలసిన పరిస్థితి ఉంది. భారత దేశ ప్రాధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారు జూలై ఫస్టన మొట్టమొదటి ప్రోగ్రామ్‌గా ఆంధ్ర రాష్ట్రానికి వచ్చారు. మేము చాలా సంతోష పడ్డాము. ఎందుకంటే, రాజకీయాలలో జంఘాటం లేనటువంటి వ్యక్తి. రాజకీయం ప్రయారిటీ కాదు. ఓపెన్ హార్ట్‌తో, ఓపెన్ మైండ్‌తో ఉన్నటువంటి వ్యక్తి. ఈ రాష్ట్రానికి మొట్టమొదటి సారిగా వస్తున్నాడు. రైతాంగానికి అండగా నిలబడుతాడని అనుకున్నాము. బహుశా ఆయన వచ్చింది కూడా పనికి ఆహార పథకాన్ని లాంచ్ చెయ్యడానికి. అయితే వారు వచ్చిన తరువాత ఇక్కడేమైనా హామిలు కురిపిస్తారని అనుకున్నాము. కాని, ఈ రాష్ట్రం అటువంటి అదృష్టానికి నోచుకోలేదు. వారు వెళ్లిన తరువాతైనా ఈ రాష్ట్రానికి ఏమైనా మంచి జరుగుతుందేమోనని అటువంటి పరిస్థితులు వస్తాయేమోనని వేచి చూసాము. ఈరోజు వరకు కూడా రాష్ట్రానికి ఎటువంటి లాభం చేకూరలేదు. ప్రధాన మంత్రి లాంటి వ్యక్తి వచ్చిన తరువాత కష్టాలు పడుతున్నటువంటి ఈ సమాజంలో ఏ వర్గాలైతే ఉన్నాయో వారందరికి కొంచెం రిలీఫ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. కనీసం ఆ రోజున ప్రధాన మంత్రి గారు కొంచెం కాన్ఫిడెన్స్‌గా ఇన్స్‌పైర్ చేయగలుగుతారు, రైతులలో కాని రైతు కూలీలలో ధైర్యాన్ని, స్థైర్యాన్ని ఇచ్చి నమ్మకాన్ని పెంచగలుగుతారు అని ఆశిస్తే అటువంటిది ఏమి జరగలేదు. ఆయన పర్యటనకు వచ్చిన తరువాత ఏ రకంగానూ రైతులలో కాని రైతు కూలీలలో గాని నమ్మకాన్ని పెంచిన సందర్భం కనిపించడం లేదు. ముఖ్యంగా దానికి

నిదర్శనం కొనసాగుతున్న వలసలే అనేటువంటిది తెలియజేస్తుంది. అదే విధంగా ఈరోజ కేంద్రం నుండి కూడా పెద్ద ఎత్తున నిధులు రాబట్టవలసిన అవసరం ఉంది. ఎందుకంటే మీకు చాలా క్లౌట్ ఉందని మీరు ప్రచారం చేసుకున్నారు. ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చాలా క్లౌట్ ఉంది. మరి గల్లీ నుండి ఢిల్లీ దాకా మీ ప్రభుత్వాలే ఉన్నాయి. ఈరోజు వాళ్లని ఒకటి అడుగుతున్నాను. బీహార్ లాంటి రాష్ట్రానికి తీసుకుపోయిన ప్యాకేజీలు కూడా మన రాష్ట్రానికి రావడం లేదు. అంటే, ఇది మీ అసమర్థత అనుకోవాలో, దౌర్భాగ్యం అనుకోవాలో, దురదృష్టం అనుకోవాలో అర్థం కావడం లేదు. ఇక్కడ నుండి ఇంత మంది ఎం.పీలు వెళ్లారు. ఇంత పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినటువంటి ప్రజానీకం మీద ఢిల్లీలో చూపిస్తున్న ప్రేమ ఇదేనా? లేక ఏమైనా అడగడానికి మీరు మొహమాటపడుతున్నారా అనేది మేము అడుగుతున్నాము. ఈరోజున మేత వేయకుండా పాలు పిండేటువంటి ధోరణి కేంద్రం అవలంభిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మెతక వైఖరితో పోతుందని నేను అడుగుతున్నాను. మీకు ఏమైనా ఇబ్బందులున్నాయా? మీకు ఏమైన మొహమాటమా? లేక చేత గాని తనమా? అనేటువంటిది ఈరోజున తెలుసుకోవాలి. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందించి తద్వారా ప్రజలు పడే కష్టాలకు, కన్నీళ్లకు మనం ఊరట కలిగించవలసిన అవసరం వుంది. నేను ఒక్కటే కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ మనీ లెండర్ల ధోరణి ఏదైతే వుందో, దానిని ఈ రాష్ట్ర ప్రభుత్వం నిరశించవలసిన అవసరం వుంది. ఇప్పటికే వస్తున్న నిధులు చాలా తక్కువగా వున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే చేస్తున్న ఎఫర్ట్స్ అన్నిటినీ కూడా పెంచవలసిన అవసరం వుంది. వస్తున్న నిధులు చాలా తక్కువగా వున్నాయి. ఇంకా ముందు, ముందు దాని గురించి చెబుతాను. మనం 1500,1700 కోట్ల రూపాయలు అడిగితే 17 కోట్ల రూపాయలను ఇచ్చినటువంటి సందర్భము వుంది. ఇది ఈ రాష్ట్రంలో నెలకొనివున్న సమస్యను తీర్చడానికి ఏ రకంగా సరిపోతుంది, లేక మీరు వేసినటువంటి అంచనాల ప్రకారం 1200 కోట్ల రూపాయలలో ఇతర నిధులను ఏ రకంగా తీసుకుబోతున్నారు, ప్రజలకు ఏ రకంగా ఖర్చు పెడుతున్నారు? ఏ రకంగా ఉపాధి కల్పించబోతున్నారు అని అడుగుతున్నాను. ఈ రోజున ప్రధానంగా రాజకీయ నేపథ్యం ఇట్లా వుంటే, ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిని సంక్షిప్తముగా వివరిస్తాను. మీరు అన్నట్లుగా నేను గంటసేపు తీసుకోవడం లేదు. ఈ రోజున రాష్ట్రంలో ఏ జిల్లాలో చూసినా కరువు తాకిడితో ప్రజలు అల్లాడిపోతున్నారు. రైతులకు గాని, రైతు కూలీలకు గాని, చిన్నాచితకా పనులు చేసుకునే వారికి గాని, చేతి వృత్తుల మీద ఆధారపడిన వారికి గాని ఏ రకమైనటువంటి అవకాశం వారికి కనిపించడం లేదు. దాని మీద చూస్తే మొన్న పత్రికలలో ఒక స్టోరీ వచ్చింది. ఎర్రమన్నే పరమాన్నం అనేటటువంటిది. బహుశా ఇది కరీంనగర్ నుండి వచ్చింది అనుకుంటాను అధ్యక్షా. ఆ పత్రికలో ఏమని వున్నదంటే అతనికి ఉపాధి దొరికిన రోజున అన్నం తింటున్నాడు, ఉపాధి దొరకని రోజున పస్తులు వుంటున్నాడు. ఇట్లా పదిహేను రోజులు గడిపిన తరువాత మూడు, నాలుగు రోజుల పాటు ఊరిలో అతనికి ఉపాధి దొరకక, అప్పు పుట్టనటువంటి పరిస్థితులలో అతను ఎర్రమట్టినే తిన్నాడు. మన్ను తిన్న ప్రభావంగా అతను చనిపోయాడు. ఇది డాక్టర్లు ఇచ్చినటువంటి, కన్ఫర్మ్ చేసినటువంటిది. ఇంత దౌర్భాగ్యమైన స్థితిలో ఈ రోజున ప్రజానీకం వుంటే మనం స్పందించవలసిన అవసరం వుంది. ఉదాసీనత అవలంబించవద్దని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మొండి వైఖరితో ఈ రోజున ప్రభుత్వం ముందుకు పోతుంది. ఏ సమస్య గురించి చెప్పినా మీ వైఖరిలో మీరు వెళతారు తప్ప, స్పందించడం లేదు. రాజకీయాలకు అతీతంగా మనమందరమూ కూడా మానవతా దృక్పథంతో మనం ఈ రోజున, ఈ సభలో కూర్చొని ఆలోచించాలి. కొంచెము సెన్సిటివ్‌గా మీరు బిహేవ్ చేయవలసిన అవసరం వుంది. ప్రజల సమస్యలను పూర్తిగా తీర్చలేకపోయినా, కొంచెమైనా పరిష్కారం సాగించగలిగాము అనే నమ్మకముతో ఈ శాసనసభ చివరి రోజున ఇక్కడి నుండి వెళ్లగలిగితే శాసన సభ్యులుగా ఎన్నికైనందుకు మాకు, పట్టం కట్టినందుకు మీకు కొంతైనా సంతృప్తి వుంటుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో వడ్డీలు పెరిగిపోయిన పరిస్థితులలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోఆపరేటివ్ మినిస్టరు గారు ఇక్కడ లేరు. రోజూ మేము ఏమి మాట్లాడినా ఆయన స్పందిస్తారు. సరిగ్గా ఆయన స్పందించవలసిన టైం వచ్చేసరికి ఆయన ఇక్కడ లేరు. ఈ రోజున రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి ఒకసారి చెబుతాను. రాష్ట్రంలో వున్నటువంటి క్రెడిట్ ఫెసిలిటీస్ గురించి చూసినప్పుడు దాదాపు మన రాష్ట్ర ప్రభుత్వం నుండి లేక కోఆపరేటివ్ సెక్టార్ నుండి కేవలం ఏడు వేల కోట్ల రూపాయల మేరకు మాత్రమే మనం సహాయం అందించగలిగాము. నేను అడుగుతున్నదేమిటంటే కోఆపరేటివ్ సెక్టార్ నుండి క్రెడిట్ ప్లాన్‌కి అందించినది ఎంత? మారటోరియం పెట్టడం మూలాన, ఈ చట్టాన్ని తేవడం వలన ఈ

రోజున రైతుకు అప్పు పుట్టలేని పరిస్థితి వుంది. కనీసం పక్కింటి వారు కూడా పలకరించకుండా పోయారు. ఈ మారటోరియం ఎఫెక్ట్ వలన ఎవ్వరూ కూడా వారికి అప్పు ఇవ్వనటువంటి పరిస్థితులు వచ్చిన తరువాత వారు తాళిబొట్లు కూడా అమ్ముకున్న పరిస్థితి ఈ రోజున వుంది. చెవి కమ్మలు అమ్ముకున్న పరిస్థితి వుంది. వీటన్నింటికీ కూడా కారణం ఈ రోజున ప్రభుత్వం అనాలోచితంగా చేసినటువంటి మారటోరియం చట్టము. దాని నుండి ఏమి లాభం జరిగిందని అడుగుతున్నాను. మీరు నిజంగా మారటోరియం పెట్టాలని అనుకుంటే మీ కోఆపరేటివ్ సెక్టార్ బ్యాంకుల మీద ఎందుకు పెట్టలేకపోయారు? కోఆపరేటివ్ సెక్టార్‌లో మీరు మారటోరియం పెట్టి వుంటే ప్రజలకు ఎంతో మేలు జరిగేది. ఈ రోజున కోఆపరేటివ్ సెక్టార్ బ్యాంకుల గురించి మాట్లాడుతూ బలవంతపు వసూళ్లను కరువు పరిస్థితులలో చేస్తున్నారు.

మ.12.10

అధ్యక్షా, ఇక్కడ కూర్చున్నప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా మీరు ఆనాడున్నప్పుడు ..... రాష్ట్ర వ్యాప్తంగా వసూళ్లు చేస్తున్నారనేటువంటిది కాంగ్రెస్ పార్టీ నాయకులకి నేను ఈరోజు విజ్ఞప్తి చేస్తున్నాను. అనంతపురం జిల్లాలో ఫ్రంట్ పేజ్‌లో ఒక న్యూస్ ఐటమ్ వచ్చింది. 20 మంది రైతులకు సంబంధించి భూమిని కోపరేటీవ్ బ్యాంకులు వేలం వేయబోతున్నారనేటువంటిది. ఈ కరువు పరిస్థితులలో అతనికి ఊరటనివ్వాలి, చేయూతనివ్వాలి, అండగా ఉండాలి. ఆదుకోవాలన్సిన ప్రయత్నం చేస్తూ ఒక వైపు రెండవ వైపు అతని నడ్డి విరగొట్టే ప్రయత్నం చేస్తే రైతు ఏ విధంగా నిలదొక్కుకుంటాడు? ఆలోచనా ధోరణి సరిగ్గా ఉందో లేదో మీరు ఆలోచించుకోవాలి. మీ ఆలోచన సరిగ్గా ఉంటే అమలు చేసే యంత్రాంగం ఏమైనా పొరపాట్లు చేస్తుందా? వాటిని సరిచేయవలసిన పరిస్థితి ఉందా అని ప్రభుత్వం ఆలోచించుకోవాలి. కోపరేటీవ్ సెక్టార్‌లో వన్ టైం సెటిల్‌మెంట్ తీసుకొచ్చారు. ఎంతో కాలంగా రాష్ట్రంలో రైతాంగం మొత్తం ఎదురుచూస్తున్నారు. వాళ్లు కూడా ఇక్కడ ఉన్నప్పుడు వన్ టైం సెటిల్‌మెంట్‌ని ఇవ్వండని డిమాండ్ చేశారు. ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు వన్ టైం సెటిల్‌మెంట్ తీసుకొచ్చారు. ఇంట్రస్ట్, టు ప్లస్ ఫైవ్ ఇయర్స్‌కి చేశారు. రాష్ట్రప్రభుత్వాన్ని నేను ఒకటి అడుగుతున్నాను. 150 కోట్లున్నటువంటి కోపరేటీవ్ సెక్టార్‌ని తెలుగు దేశం ప్రభుత్వంలో 6 వేల కోట్ల టర్నోవర్ వరకు తీసుకుపోయింది. పెరిగినటువంటి ఈ లెండింగ్‌ను నష్టాలలో కూరుకుపోయిన పరిస్థితులలో కోపరేటీవ్ సెక్టార్‌ను కూడా స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, ఈ రెండు ఇంటర్ లింక్‌డ్ , ఇంటర్ డిపెండెంట్. కోపరేటీవ్ సెక్టార్ స్ట్రెంగ్తెన్ అయితే తప్ప అగ్రికల్చర్ సెక్టార్ స్ట్రెంగ్తెన్ కాదు. అగ్రికల్చర్‌లో రైతుకు ఉన్నటువంటిది, సపోర్ట్ అతనికి వచ్చేటువంటిది ప్రైమరీ సెక్టార్ నుండే. ఎందుకంటే ఈరోజు కోపరేటీవ్ సెక్టార్ లెండింగ్ ఎక్కువ ఉంది, కమర్షియల్ బ్యాంక్స్ లెండింగ్ తక్కువ ఉంది. నిన్న ఒక రిపోర్ట్ చూసినట్లయితే కమర్షియల్ బ్యాంక్సులో 18 శాతం లోన్స్ అగ్రికల్చర్‌కి ఇవ్వవలసి ఉండగా, దేశ వ్యాప్తంగా కేవలం 12 శాతం లోన్స్ ఇచ్చారంటే, వారు చూపిస్తున్న నిర్లక్ష్య దోరణి ఏ రకంగా ఉందో అర్థం అవుతుంది. దేశంలో కేవలం బడా పారిశ్రామిక వేత్తలు తీసుకున్నటువంటిది ఎంత అయితే అప్పు ఉందో అది కడితే ఆరు రాష్ట్రాలకు సంబంధించిన రైతుల బకాయిలు పోతాయనేటువంటి పరిస్థితి ఈరోజు సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, చిదంబరం గారు మొన్న బడ్జెట్ స్పీచ్‌లో స్పష్టంగా చెప్పారు. స్వామినాథన్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారంగా నేను ఈరోజు కేపరేటీవ్ సెక్టార్‌ని స్ట్రెంగ్తెన్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నానని. ఏ రాష్ట్ర ప్రభుత్వం అయితే ముందుకు వచ్చి కేంద్రంతో MOU చేసుకుంటుంతో ఆ కోపరేటీవ్ సెక్టార్‌లో ఉన్నటువంటి నష్టాలని కూడా మేము భరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కోపరేటీవ్ సెక్టార్‌లో ఉన్నటువంటి నష్టాలను కేంద్రప్రభుత్వం తన భుజాన వేసుకోడానికి సిద్ధంగా ఉంటే రాష్ట్రప్రభుత్వం ఎందుకు ముందుకు పోవడం లేదని అడుగుతున్నాను. కేవలం వాళ్లు ఒకే ఒక కండిషన్ అడుగుతున్నారు. భవిష్యత్తులో పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్ కోపరేటీవ్ సెక్టార్‌లో ఉండకూడదని అడుగుతున్నారు. దాంట్లో తప్పు ఏముంది? ఈనాడు ఎక్కడ చూసినా మనం మాట్లాడేది స్టేక్ హోల్డర్స్ ఉండాలని మనం మాట్లాడుతున్నాము. ఆ స్టేక్ హోల్డర్స్ అనేటువంటి రైతులకే వదిలేస్తే .. ఈరోజు వరకు నష్టాలలో కూరుకుపోయినటువంటి కోపరేటీవ్ సెక్టార్‌ను మేము బయటకు తీసుకొస్తామనే పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం తమ అధికార ప్రాబల్యం ఎక్కడ కోల్పోతామోనని లేక మాకు నమ్ముకున్న వారికి ఎక్కడ పోస్టులు క్రియేట్ చేయలేకపోతామనే

ఉద్దేశ్యంతో కొత్తగా బిల్లు తెచ్చారు. అది కూడా సభ ముందు కన్సిడరేషన్‌లో ఉంది. గవర్నమెంట్ నామినీస్, ఇతర నామినీస్‌ని ఏ రకంగా కోపరేటీవ్ సెక్టార్‌లో ప్రవేశపెట్టాలని అనుకుంటున్నాము? Yes, Government has got every right to do. But, కేంద్రప్రభుత్వం అంత ఉదారంగా నష్టాలలో కూరుకుపోయినటువంటి సహకార వ్యవస్థను మేము ఈరోజు నిలబెడతామని, కేవలం మీరు పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్ లేకుండా చూడండి అంటే దానికి ఎందుకు హామి ఇవ్వడం లేదు? మీకు ఒకవేళ పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్ కావాలనుకుంటే తరువాత చూడొచ్చు. ముందు కోపరేటీవ్ సెక్టార్‌ను పరిపుష్టంగా చూసే విధంగా ప్రయత్నం చెయ్యాలని అడుగుతున్నాను.

(బెల్)

అధ్యక్షా, కరువు గురించి వలసలు గురించి నేను ఎందుకు ఎక్కువగా పోవడం లేదంటే the House is well informed of the situation. ఇక్కడున్నటువంటి వాళ్లందరూ కూడా దాదాపు అదే గ్రామీణ వ్యవస్థ నుండి వస్తున్నారు. రాష్ట్రంలో ఈస్ట్ గోదావరి లాంటి జిల్లాల్లో కూడా వలసలు మొదలైన నేపథ్యంలో గ్రామాలలో ఎంత భయంకరమైన పరిస్థితి ఉందనేది ఇక్కడ ప్రతి ఒక్కరికి తెలుసు కాబట్టి రాష్ట్రప్రభుత్వం లాంగ్‌టర్మ్‌లో చేయవలసిన సమస్యలు, షార్ట్ టర్మ్‌లో చేయవలసిన సమస్యలు ఏమిటనేవి ఈ అవకాశం ద్వారా వారికి తెలియజేస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులు చూస్తే ముఖ్యమంత్రి గారు పల్లె బాటకు పోతే, ప్రజలు వలస బాటలోనూ, నగర బాటలోను ఉంటున్నారు. వారికి అక్కడ ఉపాధి లేదు. పనులు లేక పట్టణాలకు మైగ్రేట్ అయ్యే పరిస్థితి నెలకొంది. అప్పో, సొప్పో చేసి రైలు ఎక్కి పోయే పరిస్థితి ఉంది. ఈనాడు ఆకలి యాత్ర స్పెషన్ అని ఒక దినపత్రిక ఫ్రంట్ పేజ్ స్టోరి క్యాచ్ చేసింది. ఒక ఆర్డినరీ ఎర్ర బస్సులో అది మహబూబ్ నగర్ నుండి బాంబే వరకు, పాలమూరు లేబర్ పోతున్నారు. నిన్న గవర్నర్ గారిని ఏదో సంధర్భంలో తెలుగు దేశం ప్రతినిధులు కలవడానికి వెళ్తే, గవర్నర్ గారు కూడా చెప్పారు. మహబూబ్ నగర్ వాళ్లు నాకు చాలా చిర పరిచితులు ఎందుకంటే, వాళ్లందరూ కూడా ఎప్పుడూ మా దగ్గరకు మైగ్రేషన్ వస్తారు. పాలమూరు లేబర్ మైగ్రేషన్ కొంత ప్రారంభమైనా ఈరోజు పరిస్థితి చాలా భయంకరంగా ఉంది. ఒకసారి ఈనాటి పరిస్థితులు చూసుకుంటే, జిల్లాల వారీగా పోతే రంగారెడ్డి జిల్లాలో పరిగి నుండి దాదాపు everyday నాలుగు బస్సులున్నాయని, నల్గొండ జిల్లాలో ఇప్పటి కే 45 వేల ఫ్యామిలీస్ మైగ్రేట్ అయ్యాయని వచ్చింది. ఇవన్నీ కూడా మనందరం చదువుతూనే ఉన్నాము. అయితే, ఒక్కసారి మనందరం వాటిని రెవ్యూ చేసుకోవలసిన అవసరం ఉంది. కరీంనగర్ నుండి చేనేత కార్మికులు, ముంబాయికి, బివాండికి, సూరత్‌కి, లాతూర్ లాంటి ప్రాంతాలకు పోతున్నారు. ముఖ్యమంత్రి గారి స్వంత జిల్లాలో సంబేపల్లి గ్రామంలో కేవలం పది కుటుంబాలు మాత్రమే మిగిలిపోయాయి. గడప గడపలు ఖాళీ అనేటువంటిది మనం పతాక శీర్షికలో చూసాము. మహబూబ్ నగర్ లో 5 వేల జనాభా ఉన్న ఊరికి పోతే ఈరోజు కేవలం 15 కుటుంబాలు మాత్రమే వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. నేను ఇక్కడ ఎవ్వరినీ బ్లేమ్ చెయ్యడం లేదు. రైతులు పరిస్థితిని మరొక్కసారి గుర్తుచేస్తున్నాను. ఇంత కష్టాలలో ఉన్న రైతు పరిస్థితిని ఏ రకంగా ఆదుకుంటాము? రైతు అన్నటువంటి వాడు ఈ రోజు రైతు కూలీగా మారిపోయిన పరిస్థితిలో పెద్ద ఎత్తున ఉపాధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఈరోజు ఉపాధి కల్పించలేకపోతుంది. దీని వల్ల ఆకలి చావులకు కారణమయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నాను.

అధ్యక్షా, ఈనాడు అదిలాబాద్ నుండి అనంతపురం వరకు ఏ జిల్లా చరిత్ర చూసినా అట్లాగే ఉంది. ఒక వైపు రైతుల ఆత్మహత్యల గురించిన ప్రస్తావన తీసుకొస్తున్నాను. దళిత కుటుంబాలు ఈనాడు బాగా ఎఫెక్ట్ అయ్యారు. వాళ్లు బిలో పావర్టీ లైన్‌లో ఉన్నారు. రెక్క ఆడితే గాని డొక్క ఆడని పరిస్థితులలో ఉన్నటువంటి వాళ్లకు ..... పూర్తిగా దళిత వాడలలో ఆకలి కేకలు అని పత్రికలు కూడా హైలైట్ చేసాయి. వాస్తవంగా రాష్ట్రంలో చాలా ఏరియాలలో నెలకొన్న పరిస్థితి అది. మేము కోరేది ఒక్కటే, మీరు ఉదాసీన వైఖరి అవలంభించొద్దు, నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవద్దండి, ఈ సమస్యలు ఏవైనా జరిగినప్పుడు వెంటనే స్పందించండి. మీరు ఇతరత్రా జరిగినటువంటి చర్చలలో స్పందించినా, స్పందించకపోయినా కొంత ఆలస్యమైనా జరిగేటువంటి నష్టం తక్కువ గాని, ఇక్కడ మీరు మీనమేషాలు లెక్కిస్తూ కూర్చుంటే ప్రజల కష్టాలు పెరిగిపోతాయనే విషయం నేను గుర్తు

చేస్తున్నాను. అధ్యక్షా, ఒకటి నాకు అర్థం కావడం లేదు. ఇంత తీవ్రంగా ఉంటే, రెవెన్యూ మినిస్టర్ గారు ఎక్కడా కూడా రెవ్యూ పెట్టినట్లు బయటకు రాలేదు. మేము పత్రికల మీద ఆధారపడతాము తప్ప, వాళ్లు రూంలో రెవ్యూ పెట్టుకుంటే మాకు అర్థం కాదు. ముఖ్యమంత్రి గారు కూడా రెవ్యూ చేశారనే విషయం ఎక్కడా రాలేదు. అదే విధంగా పార్లమెంట్ మెంబర్స్ ఉన్నారు. చాలా ఎక్కువ సంఖ్యలో ఢిల్లీకి పార్లమెంట్ మెంబర్స్ వెళ్లారు. వాళ్లు కూడా కనీసం ఈరోజు కరువు గురించిన ప్రస్తావన ఢిల్లీలో తీసుకొచ్చారని ఎక్కడా రాలేదు. రాష్ట్రం పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే, ఈపాటికి రెవ్యూ చేసి , ఏమిటి పరిస్థితని ఎస్టాబ్లిష్ చేసి ...

అధ్యక్షా, ఈరోజు ఒక నోట్ పెట్టారు. గతంలో నోట్‌కి దీనికి తేడా లేదు. అంకెలు, సంఖ్యలు మారాయి తప్ప అదే ఫార్మాట్‌లో వచ్చింది. బహుశా అదే ఫ్లాపీలోనే అదే కంప్యూటర్ ప్రోగ్రామ్‌లోనే అప్ డేట్ చేసినట్లుగా ఉన్నారని నా ఆలోచన. ఎందుకంటే, ఆ చివరి నుండి ఈ చివరి వరకు తిరగేస్తే నాకు అనిపించింది. ఈరోజు వ్యవసాయంలో చూస్తే ఖరీఫ్‌లో దాదాపు 24 లక్షల ఎకరాలలో వరి సాగుచేసే వారు. 20 లక్షల ఎకరాలకు ఈరోజు పడిపోయింది. గవర్నమెంట్ ఇచ్చినటువంటి ఫిగర్స్ చూస్తే , మేము వేసుకున్న అంచనాలకి దీనికి పెద్ద తేడా లేదు. మార్జినల్‌గా ఉంది. రబీ పరిస్థితి చూస్తే ఇంకా దారుణంగా ఉంది. 50 శాతానికే ఈరోజు ప్యాడీ కల్టివేషన్ పడిపోయింది. ఎవరైతే వరి పంట వేసుకుంటారో వాళ్లకు ఉచిత విద్యుత్ ఇవ్వమని చెప్పి రోశయ్య గారు నిన్న ఫ్లోర్‌పై చేశారు. కుటుంబానికి రెండు మూడు అని చెప్పారు. లేనిపోని నిబంధనలు పెట్టారు. ఎట్టకేలకు ఏ రైతు కూడా బోర్‌లో నీళ్లు ఉంటే దానిని వాడుకోకూడదు, నీళ్లు లేని బోర్‌లో కరెంట్ ఎట్లాగో వాడుకోరు కాబట్టి మా ఉచిత కరెంట్ మాకు మిగిలిపోవాలనే ధోరణిలో ప్రభుత్వం ఆ స్కీమ్ పెట్టినట్లు మాకు అనిపిస్తుంది. ఎందుకంటే, నీళ్లున్నప్పుడు రైతు ఇంటి అవసరాల కోసం వరి వేసుకునే సందర్భాలుంటాయి. ఖరీఫ్‌లో నార్మల్‌గా ఉంటుంది. రబీలో కొద్దిగా అయినా వేసుకుంటారనుకుంటే ప్రభుత్వం ఈ పాలసీ పెట్టి నీళ్లు ఉన్నటువంటి దగ్గర వాటిని వాడుకోనివ్వకుండా, నీళ్లు లేని బోర్‌లకు ఎట్లాగో బిల్లు రాదనే ఉద్దేశ్యంతో ఆ పథకాన్ని పెట్టి నీరు కార్చే ప్రయత్నం చేశారు.

మ 12.20

ఈ రోజు వర్షాభావంతో ఆరుతడి పంటలు కూడా తగ్గిపోయాయి. చాలా అలార్మింగ్ సిట్యుయేషన్. ఒక్క తెలంగాణా ప్రాంతంలో 11.50 లక్షల ఎకరాలు సాగు కావలసిన దగ్గర 7,72,252 ఎకరాలు మాత్రమే లాస్ట్ ఖరీఫ్‌లో సాగు జరిగింది. అలాగే రాయలసీమ, కోస్తాలోకూడా చాలా తగ్గింది. ముఖ్యంగా రాయలసీమలో మరీ తగ్గిపోయింది. 7,61,900 ఎకరాలు నార్మల్ ప్రాక్టీస్ ఉంటే 2 లక్షలకు పడిపోయింది. దాదాపు 30 శాతం పడిపోయిన పరిస్థితి. కోస్తాలో కూడా అదే పరిస్థితి. 35 లక్షల ఎకరాలకు గాను 19 లక్షల ఎకరాలు మాత్రమే ఖరీఫ్‌లో వచ్చింది. ఇది మీరు ఇచ్చిన సర్వేలో కూడా ఎస్టాబ్లిష్ అయింది. ఓవరాల్ ఏరియా తగ్గింది. ఓవరాల్ ప్రొడక్షన్ తగ్గింది. ప్రొడక్టివిటీ తగ్గింది. ఈ రోజు ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ప్రొడక్టివిటీ ఎందుకు తగ్గింది? ఈ రోజు అంతో ఇంతో వర్షాలు వచ్చాయి. కేవలం ప్రభుత్వానికి నీటి యాజమాన్యం పై అవగాహన లేకపోవడం వల్ల తగ్గింది. భారీ నీటిపారుదల శాఖా మంత్రి గారు లేరు. ఈ రోజు ఈ చర్చ కేవలం రెవిన్యూ మంత్రి గారికి రిలీఫ్ సెక్టార్‌కు వదిలివేశారు. కో ఆపరేటివ్ మినిస్టర్ గారు ఇప్పుడు వస్తున్నారు. అదే విధంగా ఇరిగేషన్ శాఖామాత్యులు ఇక్కడ కనిపించడం లేదు.

(INTERRUPTIONS)

I am ready to yield to anybody except to the concerned Minister because any way they will get an opportunity to

శ్రీ ధర్మాన ప్రసాద రావు:- అధ్యక్షా, ప్రభుత్వం తరపునుంచి చేపట్టిన చర్యల గురించి కలక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. వేరు వేరు మంత్రులు సబ్ కమిటీ మీటింగ్‌లో ఉన్నారు. మీరు చెప్పే దానిలో గత విషయాలు చర్చించే కార్యక్రమం కూడా అధికారులతో చేస్తున్నారు. మీరు పదే పదే ఫలానా మంత్రి లేరు, ఫలానా మంత్రి లేరు అని చెబుతున్నారు. ఎప్పుడైనా సభలో అందరు మంత్రులూ ఉండరు. మీరు శాసన సభ నడిపారు. మంత్రులందరూ ఉండే సందర్భం ఉండదు. ఒక మంత్రి నోట్ చేసుకుంటే సంబంధిత వివరాలు రిప్లయ్‌లో ఇచ్చేప్పుడు సంపూర్ణంగా ఇవ్వడం జరుగుతుంది. ఒక్క మంత్రి అటెండ్ కాసంత

మాత్రాన ఆ ప్రభుత్వం వైఫల్యం చెందింది అని చెప్పడానికి ప్రయత్నం చేయకండి. ఇది ఇప్పుడు వచ్చిన సంప్రదాయం కాదు. ఇరిగేషన్ మినిస్టర్ గారు, కో ఆపరేటివ్ మినిస్టర్ గారు, అగ్రికల్చర్ మినిస్టర్ గారు ఇక్కడే ఉన్నారు. క్యాబినెట్ సబ్‌కమిటీ జరుగుతోంది. చాలా ఇంపార్టెంట్ ఇష్యూస్ డిస్కస్ చేస్తున్నారు. మీరు చెప్పవలసింది అంతా చెప్పండి. అందరు సభ్యులు చెప్పింది విందాము. అవసరమైన సూచనలు ఇవ్వండి. ఇంతకంటే మెరుగైన అవకాశాలు కూడా ప్రభుత్వానికి చెప్పండి. మేము తీసుకుంటాము. ఒక కాన్ఫిడెన్స్ అయితే ఈనాడు క్రియేట్ చేశాము. బీదలకు సంబంధించిన గింజలు పెద్దలు దోచుకుపోవడం లేదు అన్న కాన్ఫిడెన్స్ క్రియేట్ చేశాము. ఇది చాలదా? ఏమి చెబుతారో మీరు చెప్పండి. సూచనలు చేయండి. మంచివి ఉంటే ఆ వివరాలు అన్నీ ఇవ్వండి. మేము నోట్ చేసుకుంటాము. మళ్లీ మేము జవాబు చెప్పగలుగుతాము. వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించినవి సంబంధిత మంత్రులు వచ్చినప్పుడు మీకు సమాధానం చెబుతారు.

శ్రీ పి. కేశవ్:- అదే సర్ నేను చెప్పేది. ఇంతసేపూ నా బాధ అదే. అన్ని శాఖలలో, అన్ని చర్చలలో మీరు ఒకటే వైఖరి అవలంభిస్తున్నారు. మీరు చెప్పింది వినము అనే ధోరణిలో పోతున్నారు. మొండితనం వద్దు. ఇది ప్రజలు కష్టాలు పడుతున్న సమయం. కనీసం రాజకీయాలకు అతీతంగా కొంత సెన్సిటివిటీ బిల్డప్ చేసుకోండి అని అడుగుతున్నాను. ఆ యా శాఖలకు రాస్తాము, చెబుతాము అంటే ఈ రోజు స్పెసిఫిక్‌గా ఒక పాయింట్ వచ్చిందని అడగము. ఈ రోజు క్రాప్ ఏరియా తగ్గిపోయింది. ఒకవైపు వర్షాలు కొంతమేరకు పడ్డాయి. ఈవెన్ స్ప్రెడ్ ఉంది. పంటలు చేతికి వచ్చాయి అన్నారు. ఈ రోజు మెట్ట ప్రాంతంలో పంటలు చేతికి వచ్చాయి. ఇరిగేటెడ్ ఏరియాలో పంటలు తగ్గాయి. దీనికి ఇరిగేషన్ మినిస్టర్ గారు బాధ్యత కదా? దీనికి రెవిన్యూ శాఖ మంత్రి గారు చెబుతారా? నాగార్జునసాగర్‌లో ఎంత నీళ్లు ఉన్నాయో చెప్పమనండి. వాటర్ లెవల్ ఎంత ఉన్నదో చెప్పమనండి. మేము రాసుకుంటాము, పరిశీలిస్తాము అంటే 10 నెలలు మీరు ఆలోచిస్తారా? ఇంతకు ముందే చెప్పాను. ఎందుకు ఈ మాటలు చెబుతున్నారు అని అడుగుతున్నాను. ఒక పాత సామెత చెబుతాను. '' చంకలో పెద్ద పంచాంగం ఉంది, ముహూర్తం చెప్పలేవా అన్నట్లు'' ఇంత పెద్ద ఇన్‌ఫర్మేషన్ వారి దగ్గర ఉన్నంత మాత్రాన వారి దగ్గర నాలెడ్జ్ ఉండవలసిన అవసరం లేదు. సంబంధిత మంత్రి గారైతే డే టు డే రెవ్యూ జరుగుతుంది కాబట్టి నీటి మీద స్పందించే అవకాశం ఉంటుంది. ప్రధానంగా ఆరోపణలు చేసేటువంటి నేపథ్యంలో అడిగాను.

MR. SPEAKER: You are aware that this discussion is on Drought and the reply would be given by the Minister for Revenue.

శ్రీ పి. కేశవ్:- అధ్యక్షా, కేవలం ఆయనకు వదిలి వేశారు. రెవిన్యూ రిలీఫ్ శాఖ ఆయన దగ్గర ఉంది కాబట్టి ఆయనకు వదిలేశారు. బాధ్యతగా ఉండవలసిన వ్యవసాయశాఖ మంత్రి గారు కానీ ఇరిగేషన్ శాఖ మం(ంతి గారు కానీ లేరు. ఈ రోజు ప్రకృ తి చేసిన కారణాల వల్ల కొంత సఫర్ అవుతోంది. ఈ ప్రభుత్వం చేసినటువంటి అనాలోచిత నిర్ణయాల మూలంగా రైతుల కష్టాలు పెరిగాయని చెప్పదలచుకున్నాను. కృష్ణా డెల్టాలో కానీ, నాగార్జున సాగర్ క్రింద కానీ ఈరోజు రైతాంగం నష్టపోయింది. ఈ నీటి నిర్వహణ విధానం సరిగా లేనందున అని చెప్పదలచుకున్నాను. ఆ నేపథ్యంలో ఇరిగేషన్ మంత్రి గారు ఇక్కడ లేరు అని చెప్పాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు):- అగ్రికల్చర్ మినిస్టర్ గారు లేరు అని ఇప్పటికి మూడు సార్లు చెప్పారు. Implementation of Jayathi Ghosh Report పైన మినిస్టర్స్ సబ్ కమిటీ ఇక్కడ జరుగుతోంది. They will be here within the next 15 to 20 minutes. That is also an important issue for the House. సబ్ కమిటీ జరుగుతోంది. మినిస్టర్ గారు అక్కడ ఉన్నారు. They will be here within 15 to 20 minutes.

SRI P. KESHAV: I am trying to tell you. జయతీ ఘోష్ గారు ఎక్కడో విదేశాల నుంచి వచ్చిన వ్యక్తి కాదు. లేకపోతే ఇక్కడే దాని మీద ఎన్ని రెవ్యూలు ---

MR. SPEAKER: I will make the point.

శ్రీ పి. కేశవ్:- దీనికన్నా ఇంపార్టెంటా? కరవు మీద చర్చ కన్నా వ్యవసాయ శాఖమంత్రి గారికి జయతీఘోష్ గారి రెవ్యూ ఇంపార్టెంటా?

MR. SPEAKER: You have to understand. ..........

SRI P. KESHAV: Sir, the Sub Committee of Ministers ఉంది. జయతీఘోష్ గారి రిపోర్టు నడుస్తున్నది. ఎన్.జి. రంగా ఒకటి నడుస్తున్నది. రామచంద్రా రెడ్డి గారి కమిషన్. ఇన్ని కమిషన్స్ నివేదికలు తీసుకుని వారు ఇంప్లిమెంటేషన్ చేపట్టే టైమ్ ఉంది. దయచేసి నేను అడిగేది ఒక్కటే. కరవు సందర్భంలో ప్రజలకు సంబంధించిన సమస్యలు చర్చించవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

కన్సర్న్డ్ మినిస్టర్స్ లేస్తే ఎలా చేయవద్దు సర్. వారు సమాధానంలో చెబుతారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు అడిగారు. I have yielded. మినిస్టర్స్ అంటే వారు సమాధానంలో చెబుతారు. నేను ఒక్కటే చెబుతున్నాను. ఈ రోజు ప్రభుత్వం నీటి నిర్వహణ విధానంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల కోస్తా ప్రాంతంలో, కృష్ణా డెల్టాలో నాగార్జునసాగర్ క్రింద కానీ కుడి ఎడమ కాలువల క్రింద కానీ రైతులు పంటలు నష్టపోయిన పరిస్థితులు ఉన్నాయి. ఇదే హౌస్‌లో మనం చూశాము. సిపిఎమ్ మిత్రులు ఎప్పుడూ వెల్‌లోకి రావడానికి ఆలోచించేవారు. అలాంటిది ఎండిపోయిన వరి తీసుకువచ్చి వెల్‌లోకి వచ్చిన సందర్భాలు వున్నాయి. గతంలో 52 టియంసి నీరు యిచ్చారు. 72 టియంసి దాకా నీరు యిచ్చారు. ఈరోజు ఎందుకు నీరు యివ్వరు? మూడింతల నీరు వున్న పరిస్థితుల్లో నీరు యివ్వలేనందున రైతులు నష్టపోయారు. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని చెబుతున్నాను. ఆ నేపధ్యంతో యిరిగేషన్ శాఖ మంత్రిగారు యిక్కడ లేరనే విషయం సభ దృష్టికి తీసుకువచ్చాను. నీరు వుండి విడుదల చేయనందున రైతులు నష్టపోయారు. 20 లక్షల ఎకరాలలో వేరుశనగ పంట నష్టపోయిన పరిస్థితి. రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న , పత్తి కూడా నష్టపోయిన పరిస్థితి. ఈరోజు దాదాపు 85 లక్షలమంది రైతుకూలీలు, 16 లక్షలమంది మధ్య తరగతి రైతులు కూడా ఉపాధి లేక వలసలు పోయిన పరిస్థితులు వున్నాయి. ఈరోజు ఏ రకమైన సమస్యలు గ్రామాలలో వున్నాయనేది చివరగా చెబుతున్నాను. అయితే ప్రధానంగా నేను చెప్పదలచుకున్నది కేంద్రప్రభుత్వం కూడా మనపట్ల చిన్న చూపు చూస్తున్నదన్న భావన వుంది. ఇప్పటికే చాలామంది ప్రెస్ స్టేట్‌మెంట్స్ యిచ్చారు. ఇది నేను అంటున్నది కాదు, మీడియా ద్వారా యిండివిడ్యువల్ స్టోరీస్ వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన స్టేట్‌మెంట్‌లో కూడా దానికి భిన్నంగా లేదు. ఈరోజు 120 కోట్ల రూపాయల నగదు 20 లక్షల టన్నుల బియ్యం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరితే కేంద్ర ప్రభుత్వం యిచ్చింది రు. 141 కోట్ల నగదు, కేవలం 2 లక్షల టన్నుల బియ్యం మాత్రమే. 23 జిల్లాలలో కరువు అతి భయంకరంగా వుంది. మధ్య తరగతి రైతులు కూడా కూలి చేసుకునే పరిస్థితికి వచ్చారు. వారందరికి ఉపాధి కల్పించవలసిన అవసరం వుంది. కరవు యిప్పుడే మొదలయింది. ఇంకా నాలుగైదు నెలలపాటు వారందరిని యిక్కడ రిటెయిన్ చేసుకోవలసిన పరిస్థితులు వున్నాయి. 20 లక్షల టన్నుల బియ్యం అడుగుతే రెండు లక్షల టన్నులు మాత్రమే యిచ్చి ' ఇక పొండి' అని చెబితే, వెనక్కి వస్తే ఎలా?

మ.12.30

ఈ రాష్ట్రం అడిగిన దానిలో కేవలం 15 శాతం మాత్రమే యిచ్చారు. రేపు సోనియా గాంధీ గారు వస్తున్నారు. స్టేట్ గవర్నమెంట్‌ను రిప్రజంట్ చేయమనండి. పెద్ద సమావేశం ఏర్పాటు చేస్తున్నారు ఆమెను సంతోషపెట్టడానికి. మంచిదే.

( అధికార పార్టీసభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఏ కారణం చేత ఆమెను సంతోషపెట్టాలనుకున్నా , మంచి కార్యక్రమమే. మీ అధికారాన్ని పరిపుష్టం చేసుకోవడానికో, మరికొంతమందికి అధికారం లభించే విధంగా చేయడానికో గాక రైతు సమస్యలకు, రైతుకూలీల సమస్యలకు ఆమె పరిష్కారం చూపించే విధంగా మీరు అడగండి. డిమాండ్ చేయండి. నేను మరలా చెబుతున్నాను. కేవలం అనంతపురం జిల్లా రైతులు కష్టపడిపోతున్నారని ఆమె ఢిల్లీ నుండి వచ్చిన వ్యక్తి. రాష్ట్రంలోని మొత్తం రైతులు నష్టపోతున్నారంటే ఆమె వినే పరిస్థితి వుంటుంది. మీరు అడగలేకపోతున్నారా? గట్టిగా డిమాండ్ చేయలేకపోతున్నారా? డిమాండ్ చేయవలసిందిగా కోరుతున్నాను. నేచురల్ కెలామిటీస్ ఫండ్‌లో యింకా మిగిలింది రు. 17 కోట్లు మాత్రమే. పత్రికల్లో, యితరత్రా యిప్పటికే వార్తలు చూశాము ' సునామీ కోసం వచ్చింది కూడా డ్రౌట్‌కు వాడారు' అనేది. రోశయ్య గారేమో ' ఖజానా గలగలా నిండుగా వుంది. ఎంతయినా ఖర్చుచేస్తాము' అని అంటున్నారు. ఒకటి, రెండు పనులు వాయిదా వేసుకొని అయినా సరే తక్షణమే రైతులకు రిలీఫ్ యిప్పించి ఊరట కలిగే విధంగా చూడండి.

( బెల్ )

అధ్యక్షా, గ్రామాల్లో మంచినీరు దొరకని పరిస్థితి వుంది. ఇంత భయంకరమైన పరిస్థితిని మనం యింతకుముందు చూడలేదు. పంట కొంత చేతికి వచ్చింది కనుక బాగా వుంటుందనుకున్నాము. గడచిన పది సంవత్సరాల్లో మేము అధికారంలో వున్నాము. కానీ ఈ ఏడాది బోర్ వెల్స్ చాలా త్వరగా ఫెయిల్ అవుతున్నాయి. సామాన్యునికి మంచినీరు దొరకడం గగనం అయింది. నీటి కొరకు చిన్నపాటి యుద్ధం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. కొన్ని గ్రామాల వారు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం నుండి నీరు తెచ్చుకునే పరిస్థితి వుంది. రక్షిత మంచినీటి పథకాలు మూలబడి పోతున్నాయి. ఆర్‌డబ్ల్యుయస్‌కి సంబంధించి ప్రభుత్వ ఎస్టిమేట్స్ క్లియర్‌గా లేవు. 30 వేల నుండి 40 వేల బోర్ల దాకా ఎండిపోయే పరిస్థితి వుంది. అందువల్ల ప్రభుత్వం ఈ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించవలసిన పరిస్థితి వుంది. మనం రోడ్లు వేసినా, వేయకపోయినా, కొన్ని స్కూల్ బిల్డింగ్స్ కట్టడం ఆలశ్యం అయినా , ప్రప్రథమంగా గ్రామాలలో నెలకొని వున్న నీటి ఎద్దడిని తీర్చవలసిన అవసరం వుంది. ప్రజలు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లి మంచినీరు తెచ్చుకుంటున్నారు. పశువుల పరిస్థితి మరీ భయంకరంగా వుంది. రాష్ట్రంలో మనం క్యాటిల్ పాయింట్స్ పెట్టవలసిన పరిస్థితి వుంది. మంచినీటి పథకాల ద్వారా, బోర్ వెల్స్ ద్వారా ఆ క్యాటిల్ పాయింట్స్‌ను నింపే ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో ఈ తీవ్రత మరీ ఎక్కువగా వుంది. వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ యిమీడియేట్‌గా చేయవలసిన అవసరం వుంది. మా కాన్‌స్టిట్యుయెన్సీని ఎగ్జాంపుల్‌గా చెబుతున్నాను. మూడు తాండాలలో వేసిన బోర్స్ ఎండిపోయాయి. యంయన్‌పి తాండాలోని ప్రభుత్వ స్కీమ్ ఫెయిల్ అయింది. అందువల్ల అక్కడ వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్‌ను గత సంవత్సరం, ఈ సంవత్సరం ప్రైవేట్ వారు చేపడుతున్నారు. ప్రభుత్వాన్ని అడిగితే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు యిస్తామని అంటారు. జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు రావడంలేదు. ట్రాన్స్‌పోర్టేషన్‌కు సంబంధించి ఆచి తూచి అడుగు వేయవలసిన పరిస్థితి వుందని జిల్లా యంత్రాంగం చెబుతోంది. అధ్యక్షా, సభలో ఆర్‌డబ్ల్యుయస్ మినిష్టర్ కూడా లేరు.

( శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి నుండి యింటరప్షన్స్ )

మా సమస్యలు ఎవరు తీర్చుతారు? మేము వ్రాసి పంపుతే కరువు అయిపోయాక కూడా రిప్లయ్ రాదు. మంత్రులు సభలో లేకపోతే ఎవరు జవాబు చెబుతారు? ఆయన తన కాన్‌స్టిట్యుయెన్సీలో సమస్యలు లేవనుకుంటున్నారేమో. అక్కడ కూడా మంచినీటి సమస్య తీవ్రంగా వుంది. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. గత నెల వీడియో కాన్ఫరెన్స్‌లో చెప్పింది ప్రెస్ రిపోర్ట్ చూశాము.

( బెల్ )

మిష్టర్ స్పీకర్: త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, పది నిముషాల్లో ముగిస్తాను. డ్రింకింగ్ వాటర్ కొరకు ఈనాడు ఎలక్ట్రిసిటీ ఫీడర్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు యిచ్చారు. ఏ ఒక్క జిల్లాలో అయినా అమలయిందో లేదో తెలియదు గాని అనంతపురం జిల్లాలో మాత్రం యింతవరకు అమలుకాలేదు. కంప్లీషన్‌లో వున్నవాటికి వెంటనే అడిషనల్ డ్రైవ్ పెట్టి కంప్లీట్ చేయవలసిన అవసరం వుంది. కలెక్టర్స్‌ను యిన్‌వాల్వ్ చేసి , డ్రింకింగ్ వాట ర్‌కు సంబంధించి ప్రయారిటీ బేసిస్ మీద చేస్తే తప్ప సమస్య తీరే పరిస్థితి లేదు. విద్యుత్ సరఫరా 24 గంటలు చేయవలసిన అవసరం వుంది. మా జిల్లాలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్స్ వున్నాయి. వాటిని నింపడంలో వైఫల్యం చెందిన పరిస్థితి వుంది. రాష్ట్రంలో ఒక్క విలేజ్‌లో కూడా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిండే పరిస్థితి లేదు. ప్రభుత్వం యిప్పటివరకు రు. 20 కోట్లు కేటాయించినట్లు చెబుతోంది. మేము మా జిల్లాలో బోర్ వెల్స్ కావాలని అడిగితే జిల్లా లెవెల్‌లోని ఆర్‌డబ్ల్యుయస్ యంత్రాంగం బోర్ వెల్స్ డ్రిల్ చేయడానికి ప్రభుత్వం ఒప్పుకోనట్లుగా చెబుతున్నారు. ఇది నా ఒక్కడి సమస్య కాదు, అన్ని గ్రామాల సమస్య. ఇక్కడి నుండి స్పష్టమైన సంకేతాలు పోవలసిన అవసరం వుంది. డ్రింకింగ్ వాటర్‌కి సంబంధించి ఒక్క నియోజక వర్గంలోనే 90 బోర్‌వెల్స్ ఐడెంటిఫై చేసి యిచ్చాము. కానీ క్రింది స్థాయి యంత్రాంగం తీసుకోవడం లేదు. ఆ యంత్రాంగ వైఫల్యం గురించి చెబుతున్నాను. ఇక్కడి నుండి ఆదేశాలు యిస్తే అమలు కావడం లేదా? లేక మీరు ఆదేశాలు యివ్వలేదా? లేక మీరు ఆదేశాలు యిచ్చినా అమలుకావడం లేదా అని అడుగుతున్నాను. జిల్లాలవారీగా చూసినట్లయితే పెద్ద ఎత్తున వున్నాయి. మా మీద కూడా ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యత వుంది. చాలా జిల్లాలలో నీటి ఎద్దడి నెలకొని వుంది. వరంగల్ జిల్లాలో నీటి కోసం రెండు గ్రామాల మధ్య పొట్లాట జరిగిన విషయం నిన్న చూశాము. నీటికి నిలయమైన తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో అదే పరిస్థితి వుంది. అదిలాబాద్ జిల్లాలో తీవ్ర మంచి నీటి ఎద్దడి పరిస్థితులు చూశాము. నిజామాబాద్ జిల్లాలో బోర్‌వెల్స్ బాగున్నాయనుకుంటే 50 శాతం బోర్‌వెల్స్ డిఫంక్ట్ అయినాయి. దీనికి సంబంధించి తెలుగుదేశం పార్టీ డిటెయిల్డ్ సర్వే చేయించింది. ఎంతోమంది మధ్య తరగతి రైతులు వలసలు పోయారు. అధ్యక్షా, మీకు తెలుసు, మీరు ఆ జిల్లావారు కనుక చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ తరఫున గ్రామాలవారీ సర్వే చేయించాము. కేంద్ర మంత్రులు వున్న కరీంనగర్ జిల్లాలోను అదే పరిస్థితి. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య ఈనాడు రెట్టింపు అయింది. అనంతపురం సమస్య అనంత సమస్యగా తయారయింది. డ్రింకింగ్ వాటర్ సమస్య వల్ల గ్రామాలకు గ్రామాలు వలసలు పోతున్నాయి. అనంతపురం జిల్లా విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసినఅవసరం వుంది. క్రింది స్థాయి అధికారులు ప్రభుత్వం ఆదేశాలు యివ్వడం లేదని చెబుతున్నారు. నెల్లూరు పరిస్థితి భయంకరంగా వుంది. విద్యుత్ బకాయిలు చెల్లించలేదని 100 గ్రామాల్లో డ్రింకింగ్ వాటర్‌కు పవర్ సప్లయ్ కట్ చేశారు. ప్రెస్‌లో డిటెయిల్డ్‌గా వచ్చిన వార్తలు మీకు పంపుతున్నాను.

( శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి నుండి యింటరప్షన్స్ )

పవర్ సప్లయ్ లేదని చెబుతున్నాను. ప్రెస్ కటింగ్స్ మీకు పంపుతున్నాను. 100 గ్రామాలకు సంబంధించిన విషయం చెబుతున్నాను. మంత్రిపదవులు రావలసిన వారు ప్రభుత్వాన్ని డిఫెండ్ చేయడం సహజం .శ్రీకాకుళం, గుంటూరు జిల్లాలలో అదే పరిస్థితి వుంది. ప్రకాశం, విజయనగరం, కృష్ణా జిల్లాలలో అదే రకం పరిస్థితి నెలకొని వుంది. ప్రకాశం జిల్లాలో కూడా యిదే జరిగింది. పంచాయతీలు డబ్బు చెల్లించలేదనే వుద్దేశంతో రక్షిత మంచినీటికి కరెంట్ కట్ చేశారు. డబ్బు చెల్లించే బాధ్యత పంచాయతీలదే కావచ్చు. ప్రజలు యిబ్బందిపడుతున్నారు కాబట్టి ప్రభుత్వం ఉదారంగా ముందుకు వచ్చి బకాయిలను వాయిదా వేయడమో, మాఫీ చేయడమో చేసి డ్రింకింగ్ వాటర్ యివ్వాలని కోరుతున్నాను. డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్‌కు సంబంధించిన మోటర్స్ లోవోల్టేజ్ కారణంగా ఫెయిల్ అవుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

( బెల్ )

అధ్యక్షా, ఉపాధి కల్పన విషయం చెబుతాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, సభలో చాలామంది సభ్యులు నాతో ఏకీభవిస్తున్నారు సర్. ఒకరిద్దరు మంత్రిపదవులు రావలసిన వారు, వెయిటింగ్ లిస్టులో వున్న వారు డిఫెండ్ చేస్తున్నారు. ఉపాధి కల్పన గురించి చెబుతాను సర్. ఈనాడు పనికి ఆహార పథకాన్ని చేపట్టింది ప్రభుత్వం . కేవలం ఎనిమిది జిల్లాలలోనే చేపట్టారు సర్. ఈ రాష్ట్రం మొత్తం మీద కరువు వుందని స్టేట్‌మెంట్ యిచ్చింది ప్రభుత్వం . కానీ కేవలం ఎనిమిది జిల్లాలలోనే పనికి ఆహార పథకాన్ని చేపట్టారు.

మ.12.40

(శ్రీమతి ఎం.పద్మా దేవేందర్ రెడ్డి నుండి అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : సార్, పద్మగారు ఏదో చెపుతున్నారు. ఇక నేను చెప్పకూడదు సార్. కాళ్లు అడ్డు పెడితే నీళ్లు వస్తాయని చెప్పారు. ఎక్కడ కాళ్లు పెట్టాలి? నీళ్లు ఏ జిల్లాకు పారాయో ఇంతవరకు మాకు తెలియలేదు. తలపై నుండి నీళ్లు పోతున్నాయని చెపుతున్నారు. కాని వాళ్ల తలంపులన్నీ ఢిల్లీ మీదే ఉన్నట్లుగా కనపడుతున్నది. రెండు కాళ్లూ ఢిల్లీలో పెట్టిన నేతలు కూడా మాట్లాడితే ఎట్లా సార్? సార్, దయచేసి, నన్ను ప్రొవోక్ చేయవద్దని రిక్వెస్టు చేస్తున్నాను. వాస్తవాల్ని చెపుతున్నాను వినండి...........

(టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం )

నేను ఎవరి గురించీ చెప్పడం లేదు. కాళ్లు అడ్డు పెడితే తెలంగాణా మొత్తం నీళ్లు పారుతాయని చెప్పిన వారు, ఈనాడు తమ రెండు కాళ్లను ఢిల్లీలో పెట్టారని చెప్పాను సార్.....

మిస్టర్ స్పీకర్ : సబ్జెక్టులోకి రండి.

శ్రీ పి. కేశవ్ : వస్తున్నాను సార్. అధ్యక్షా, పనికి ఆహార పథకాన్ని ఈ రోజున రాష్ట్రంలో కేవలం ఎనిమిది జిల్లాల్లో మాత్రమే టేకప్ చేశారు. నిన్ననే చిదంబరంగారు బడ్జెట్ స్పీచ్ సందర్భంగా మాట్లాడుతూ, అదనంగా 100 జిల్లాలను చేరుస్తామని అన్నారు. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి, రేపు ఎటూ సోనియా గాంధీగారు వస్తున్నారు కాబట్టి, రాష్ట్రం మొత్తాన్ని చేర్చమని మేము డిమాండ్ చేస్తున్నాము. అది తప్పా సార్? దానిని కుడా వినడానికి ఓపిక లేకుండా మాట్లాడుతున్నారు.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

సార్, ఈ రోజు ప్రతి గ్రామంలో పనికి హామి పథకం మరీ దారుణంగా ఉంది. పేరుకు పనికి హామి. కాని డిక్లేర్ చేసిన మండలాలు ఎన్ని? సెలక్టు చేసిన గ్రామాలెన్ని? పనులు చేపట్టే గ్రామాలెన్ని? దాదాపు 700 మండలాలను డిక్లేర్ చేశారు. 97 మండలాలను మాత్రమే ఐడెంటిఫై చేశారు. మళ్లీ గ్రామాలు ....కొంచెం ఫిగర్స్‌లో తేడా ఉండవచ్చు, అయితే నేను చెప్పేదేమిటంటే..........

(శ్రీ ఎన్.దివాకర్‌రావు నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : దివాకర్‌రావుగారూ కూర్చోండి. అతన్ని కూర్చొండబెట్టండి. Keshavgaru, you please conclude.

శ్రీ పి. కేశవ్ : సార్ ఎట్లా సార్,అతన్ని కూర్చోమనండి.

Mr. Speaker : Please ask him to sit keep quiet. Keshav you, please conclude. త్వరగా పూర్తి చేయండి.

శ్రీ పి. కేశవ్ : సార్, కరవు నాయకులకు లేదని మాకు తెలుసు సార్. భయంకరమైన కరవులో ప్రజలు ఉన్నారంటే సార్......

(శ్రీ ఎన్. దివాకర్‌రావు నుండి అంతరాయం )

సార్, నోముల నర్సింహయ్యగారు కూడా నాతో ఏకీభవిస్తున్నారు.....కరవు గురించి ఇంత బాగా మాట్లాడుతుంటే, ఎందుకు ఆకలి కేకలు వేస్తున్నారని అంటున్నారు. నాయకులకు కరవు లేదు సార్, ప్రజలకు ఉంది.

Hon'ble Speaker : Keshav, will you please conclude?

శ్రీ పి. కేశవ్ : అయిదు నిమిషాల్లో కన్‌క్లూడ్ చేస్తున్నాను సార్. పనికి ఆహార పథకం కింద రాష్ట్రం మొత్తాన్ని చేర్చవలసిన అవసరం ఉంది. గతంలో ఏ రకంగా అయితే పెద్దఎత్తున బియ్యాన్ని తీసుకుని వచ్చి, ప్రతి గ్రామంలో కూడా పనులు చేశారో, అదే రకంగా ఈ రోజు పనులు చేసి రైతాంగాన్ని, రైతు కూలీలను, వలసపోతున్న కార్మికులను ఆదుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా మన్మోహన్‌సింగ్‌గారు ప్రారంభించిన పథకం కూడా చాలా తక్కువగా ఇంప్లిమెంట్ అయింది. గ్రామసభల్లో చేపట్టినటువంటి పనులకే ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. అధ్యక్షా, నేను కంట్రావర్సీ చేయడం లేదు. ఈ రోజు ప్రధానంగా ఆదిలాబాద్ జిల్లాలో మంత్రిగారే డైరక్టుగా లెటర్స్ వ్రాశారు. పలానా పనిని టేకప్ చేయండని వ్రాశారు. I am only quoting Press. వాస్తవాలు కాదనుకుంటే, వారు రెక్టిఫై చేసుకోవచ్చు. గ్రామసభల్లో నిర్ణయించవలసిన ప్రాధాన్యతలను పక్కన పెట్టి మంత్రిగారే డైరక్టుగా లిస్టు ఇచ్చి ఈ గ్రామంలో ఈ పనులు చేపట్టండని చెప్పినట్లుగా వచ్చింది. డి.సి.సి. ప్రెసిడెంట్ ఏకంగా ఒక కోటి అరవై ఏడు లక్షల రూ.ల విలువ చేసే పనుల లిస్టును జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగారికి పంపించి, దాని మీద సంతకం చేశాడు. దాని మీద ప్రొసీడింగ్స్ కూడా ఇష్యూ అయ్యాయి అన్నారు. ఇదేమి వైఖరి అని నేను అడుగుతున్నాను. దయచేసి గ్రామసభలకు ప్రాధాన్యత ఇవ్వండి......

(అంతరాయం )

సార్, నేను ముందే చెప్పాను blaming others అనే డిసీజ్ ఉంది, దానికి ట్రీట్‌మెంట్ ఇవ్వమని చెప్పాను.

అట్లాగే కరవు పెన్షన్లు ఈ రోజు కాగితాలకే పరిమితం అయిపోతున్నాయి. రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు 20 లక్షల మందికి కరవు పెన్షన్లు ఇచ్చారు. ఇక్కడ కూర్చొన్నవంటి ప్రతిపక్షనాయకులు ఆ రోజున 20 లక్షల సరిపోదు, 30 లక్షలు చేయండి అన్నారు. ఈ రోజు ఏమయింది సార్? కరవు లేదా? లేకపోతే వాళ్లకు పెన్షన్లు అక్కర్లేదా? ఈ రోజు కేవలం 6 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చేసి, లేకపోతే మరో రెండు, మూడు లక్షలకు పెంచుతామని చెప్పి, చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఈ విషయంలో ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాను మీరు ఎక్కడా అయినా కోత విధించండి కాని, కరవు పెన్షన్లో కోత పెట్టవద్దని .......

(అంతరాయం )

సార్, నేను ఎందుకు చెపుతున్నాను అంటే, గ్రామాల్లో రెక్క ఆడే వాళ్లు వలస వెళ్లిపోయారు. ఊర్లో మిగిలింది వృద్ధులు, చేత కాని వికలాంగులు, మరి వయస్సు రాని ఆడపిల్లలు ఉన్నారు. వారిని ఆదుకోవాలంటే కేవలం ఈ కరవు పెన్షన్లే మార్గం. ఈ విషయం కూడా చెప్పితే భరించలేని పరిస్థితిలో ఉంటే ఎట్లా సార్? కాబట్టి కనీసం ముసలి వాళ్ల మీద, వికలాంగుల మీద, నిస్సహాయుల మీద, గడప దాటలేనటువంటి ఆడపిల్లల మీద కనికరం చూపండి సార్. కనీసం ఈ రెండు, మూడు నెలలు అయినా సక్రమంగా కరవు పెన్షన్లు ఇప్పించవలసిందిగా ప్రత్యేకంగా రోశయ్యగారికి విజ్ఞప్తి చేస్తున్నాను........

Hon'ble Speaker : You please conclude.

శ్రీ పి. కేశవ్ : అయిదు నిమిషాల్లో కన్‌క్లూడ్ చేస్తాను సార్. సార్, నేను ఎక్కడా డీవియేట్ కాలేదు. సార్, ఈ రోజు గ్రామాల్లో లబ్ధిదారులను గుర్తించి బియ్యం ఇస్తున్నారు. దానిని రివ్యూ చేసే యంత్రాంగం లేదు. అవకతవకలు జరుగుతున్నాయని ప్రెస్ రిపోర్టులు వస్తున్నాయి. దానిని ఈ రోజు ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. బహిరంగ మార్కెట్‌కు బియ్యం తరలిపోతున్నాయనే వార్తలు వచ్చాయి అని స్పష్టంగా చెపుతున్నాను.

అధ్యక్షా, ఇంకా అదే విధంగా ఈ రోజు ఎస్.సి., ఎస్.టి. కాలనీల విద్యుదీకరణ విషయానికి వస్తే, ఈరోజే సభలో చర్చించుకోవడం జరిగింది. మళ్లీ ఒకసారి విన్నవిస్తున్నాను. ఈ కరవు నేపథ్యంలో ఎస్.సి., ఎస్.టి. కాలనీల్లో బిల్లులు చెల్లించలేని స్థితిలో ఎవరయితే ఉన్నారో, అటువంటి వాటిని మాఫీ చేయండని మరొక్కసారి రిక్వెస్టు చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ విషయానికి వస్తే, అది క్రాప్ ఇన్స్యూరెన్స్ కాదు. కేవలం లోన్ ఇన్స్యూరెన్స్ స్కీమ్. కేవలం లోన్లు తీసుకున్న వారికి మాత్రమే ఇన్స్యూరెన్సు వస్తుంది తప్ప క్రాప్ వేసిన ప్రతి ఒక్కరికి రాదు. దాని మీద ఈ రోజు ప్రభుత్వం దృష్టి పెట్టాలి. మొన్ననే శరద్ పవార్‌గారు చెప్పారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొంటామని చెపుతున్నారు. దాని మీద కనీసం స్టేట్ గవర్నమెంట్ స్పందించమని చెపుతున్నాము. ఇన్స్యూరెన్స్ స్కీమ్‌ను పూర్తిగా రీవ్యాంప్ చేయాలి. లోన్ ఇన్స్యూరెన్స్‌ను క్రాప్ ఇన్స్యూరెన్స్‌గా చేయాలి. ఇన్స్యూరెన్స్‌ను క్లెయిమ్ చేసే పద్ధతి మొత్తాన్ని స్వీప్ చేయాలి. ఈ సంవత్సరం ప్రీమియం కడితే, ఒకటిన్నర సంవత్సరం తరువాత వస్తుంది. వాస్తవానికి ఈపాటికి అంటే మార్చి చివరికల్లా రావాలి. ఇంతవరకు రాలేదు. అదే విధంగా క్రాప్ ఇన్స్యూరెన్స్‌తోపాటు, పంట నష్టపరిహారం. అనంతపురం జిల్లాలో అయితే తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మూడు సంవత్సరాలు వరుసగా కరవుతో బాధపడినప్పుడు, దాదాపు 60,70 కోట్ల రూ.ల ఇన్‌పుట్స్ సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వ వచ్చిన తరువాత మంత్రి రఘువీరారెడ్డిగారు ఒక ప్రకటన చేశారు. ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇస్తున్నాము, ఆదేశాలు జారీ అయ్యాయని అన్నారు. పల్లెబాట కింద ముఖ్యమంత్రిగారిని తీసుకుని వచ్చి, ముఖ్యమంత్రి చేత కూడా ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇస్తామని ప్రకటింపచేశారు. తరువాత ఆదేశాలు జారీ అయిపోయని చెప్పి, అయితే మా ఫైనాన్స్ శాఖలో కొన్ని నిబంధనలు అడ్డం వస్తున్నాయి అని రోశయ్యగారి మీద బ్లేమ్‌ను నెట్టేసి, ఈ రోజు రైతులకు 60 కోట్ల రూ.లు రాకుండా చేసిన ఘనత వారికే దక్కింది. దీనికి రోశయ్యగారు సమాధానం చెప్పుకోవాలి. ఎందుకంటే మా జిల్లాలో మాత్రం ఫైనాన్స్ మినిస్టర్ అడ్డుపుల్ల వేయడం వల్లనే ఇన్‌పుట్స్ సబ్సిడీ రాలేదని అనుకుంటున్నారు. నిజంగా మా రఘువీరారెడ్డిగారికి, ముఖ్యమంత్రిగారికి చిత్తశుద్ధి లేక ఇవ్వలేదా, లేక ఫైనాన్స్ డిపార్టుమెంట్ యొక్క నిబంధనలు అడ్డుకున్నాయా చెప్పుకోవాలి సార్.

ఇక పవర్ సప్లయ్ విషయానికి వస్తే చాలా bad గా ఉంది. .....

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మిత్రుడు కేశవ్ ఎంత యుక్తిగా మాట్లాడుతున్నాడో చూడండి. ఇందాక రఘువీరారెడ్డి లేనపుడు ఆయన మీద అన్నీ చెప్పాడు. ఇప్పుడు ఆయన వచ్చి కూర్చొన్న తరువాత ఆయన చాలా మంచోడండీ, రోశయ్యగారే చెడ్డాడండీ అంటున్నాడు. ఇదెట్లా? ఏమి న్యాయం ఇది?

శ్రీ పి. కేశవ్ : సార్ మీరు అనుమతి ఇస్తే, మా జిల్లా నుండి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి ఏమి చెప్పారో మళ్లీ రిపీట్‌చేస్తాను. I will not go back. నేను ఏమి చెప్పానంటే, వారు బిజీగా ఉన్నారు, అన్ని శాఖల్లో వేళ్లు, కాళ్లు పెడుతున్నారు,

ఆయన ఆయన శాఖ మీద దృష్టి పెట్టడం లేదు, ఇష్టం లేకనా, లేక వేరే పోర్టుఫోలియో మీద ఆసక్తి పెరిగిందా అనే విషయాన్ని ముఖ్యమంత్రిగారిని పరిశీలించుకోమన్నాను. పరిశీలించి వ్యవసాయ శాఖకు విముక్తి కల్గించమన్నాను.

నేను చెప్పింది ఏమిటంటే, జిల్లాలో చెప్పింది, ప్రెస్‌లో recordedగా వచ్చింది చెప్పాను. ఆర్థిక శాఖ యొక్క కొన్ని నిబంధనల మూలంగా ఈ ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇవ్వలేకపోతున్నామని ఎట్టకేలకు తేల్చింది. నేను అడిగింది ఏమిటంటే, మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి చిత్తశుద్ధి లేక ఇవ్వడం లేదా, లేకపోతే నిజంగానే ఆర్థికశాఖ మంత్రిగారు అడ్డం పెట్టారా అని అడుగుతున్నాను. ఎందుకంటే రేపొద్దున మీరు వచ్చాక రైతులు మిమ్మల్ని ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశ్యంతో చెప్పాను.......

Hon'ble Speaker : What Keshav? It is not proper. You should have some respect to what you have said.

శ్రీ పి. కేశవ్ : సార్, ఇష్యూస్ చెప్పి క్లోజ్ చేస్తాను. నేనూ చాలా ఓపికగా మాట్లాడుతున్నాను. సార్, పవర్ సప్లయ్ పొజిషన్ చాలా badగా ఉంది. దానిని రివైవ్ చేయవలసిన అవసరం ఉంది. నాలుగు మాసాలు కరవు పేరుతో పనులు జరగలేదు. వాటిని వెంటనే తీసుకోవాలి. మంచి నీటి పరిస్థితి చాలా భయంకరంగా ఉంది. దానికి నిధులు కేటాయించాలి. పశుగ్రాసం సరఫరా లేక వేలాది పశువులు కబేళాలకు తరలిపోతున్నాయి.

మ.12.50

వాటిని అట్లాగే కాపాడుకోడానికి పశుగ్రాసానికి నిధులు కేటాయించాలి. వాటర్ కన్సర్వేషన్ యాక్టివిటీ కోసం నిధులు కేటాయించాలి. నీరు-మీరు అనేది మీకు ఇబ్బందిగా ఉంటే దానికి ఏ రాజీవ్ గాంధీ పేరో, ఇందిరా గాంధీ పేరో పెట్టుకోవాలి. చెరువులలో పూడికలు తీయాలి. గట్లు పెంచాలి. వాంపాండ్స్ తవ్వించాలి. ఈ రోజు మా జిల్లాలో ఇంకో పరిస్థితి ఉంది. మంత్రి గారు ఎంత సేపూ డ్రిప్ ఇరిగేషన్ 75 శాతం అంటారు.

MR. SPEAKER : Please conclude. Kindly conclude. మీరు చెప్పిన టైము ప్రకారమే నేను గుర్తు చేస్తున్నాను. There are lot of other members**.**

శ్రీ పి. కేశవ్ : రైతులకు కొంతైనా రిలీఫ్ ఇస్తే నేను ఎమ్మెల్యే గా ఎన్నికైనందుకు కొంతైనా సంతోష పడతాను. కనీసం చెప్పుకోలేదంటే బాధ పడతాను. మా జిల్లాలో ఒక పరిస్థితి ఉంది. ఈ రోజు నీళ్లు ఉన్నాయని చెట్లు పెడితే ఐదేళ్ల తర్వాత నీళ్లు ఉంటాయో పోతాయో తెలియని పరిస్థితి. డ్రిప్ తీసుకునే పరిస్థితి లేదు. స్ప్రింక్లర్‌కు వెడితే ' వర్షానికి విత్తు, వర్షానికి ఎత్తు' అనుకుని వేరుసెనగ వేసుకుంటున్నాము. అదే వేరుసెనగ స్ప్రింక్లర్ కింద తీసుకుంటాము కాబట్టి మహబూబు నగరుకు కూడా పెద్ద ఎత్తున స్ప్రింక్లర్ పెట్టాలి.

అలాగే తెల్ల కార్డులు మీద అదనపు బియ్యం ఇవ్వాలి. పశువులకు డ్రింకింగ్ వాటరు కోసం తొట్లు కట్టాలి. దోభీఘాట్స్ పరిస్థితి చూస్తే, అధ్యక్షా, మనందరం ఇక్కడ తెల్ల బట్టలు, ఖద్దరు బట్టలు వేసుకోలేని పరిస్థితి వస్తుంది.

అట్లాగే మేము అడిగేది, రైతు చాలా స్ట్రెస్‌లో ఉన్నాడు. ఆ స్ట్రెస్ నుంచి కొంత మందికైనా రిలీఫ్ ఇవ్వగలిగితే ఎన్నిక అయినందుకు మనమందరం కూడా కొంత సంతోషపడే పరిస్థితి ఉంది. ఆ రైతు పరిస్థితి గురించి చెబుతున్నాను. ఈ రోజు

అతని స్ట్రెస్‌కి కారణం ప్రకృతి కొంతైతే ప్రభుత్వం చేపడుతున్న చర్యలు కొంత కారణం. అధ్యక్షా, డిమాండ్ అండ్ సప్లయి థియరీని ప్రభుత్వం మరిచిపోయింది. రైతుకు కూడా టెంప్టేషను ఉంటుంది. పక్క పొలంలో రైతుకు లాభం వస్తోందంటే వెయ్యి మంది సామూహికంగా అదే వేసుకుని, మునిగిపోయే పరిస్థితి ఉంటుంది. దయచేసి, ప్రభుత్వం నెక్స్ట్ టైం నుంచి డిమాండ్ అండ్ సప్లయి మీద రైతుకు అవగాహన తెచ్చే పరిస్థితి చేపట్టాలి. గ్రామాలలో పనులు కల్పిస్తే పట్టణాలలో వత్తిడి తగ్గుతుంది. కాబట్టి అక్కడ పనులు చేపట్టండి.

చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఇచ్చే పెన్షన్లు చాలా తక్కువ. వాటిని పెంచండి. యంత్రాలు వాడవద్దని చెబుతున్నాము. విద్యార్థులకు ఫీజులు మాఫీ చేయమని చెబుతున్నాము. చేతి వృత్తుల వారికి ఆప్కోకి నిధులు కేటాయించి, వారు చేపట్టిన వృత్తుల ఉత్పత్తులను కొనుగోలు చేస్తే చాలు.

గొర్రెల పెంపకం గురించి చాలాసార్లు చర్చకు వచ్చింది. రఘువీరారెడ్డి గారు చాలాసార్లు చెప్పారు. దాని మీద నోముల నరసింహయ్య గారు కూడా మాట్లాడేరు. నేను మంత్రి గారిని కోరేది, వారి కొరకు ఫెడరేషను ఏర్పాటు చేయాలనేది. ఫెడరేషను ఉంటే కరువులో వీరిని ఆదుకుంటుంది. అందువల్ల అది చేయాలి. అలాగే ఆర్‌డబ్ల్యుఎస్ స్కీములో మోటార్లు ఎక్కడ కాలిపోయాయో వాటిని గ్రామ పంచాయతీల మీద వేయకుండా ప్రభుత్వం రిప్లేస్ చేయాలి. వీకర్ సెక్షన్సు హౌస్ లోన్సు రీపేమెంటు అడుగుతున్నారు. దయచేసి, ఈ 5 నెలలు వాటిని వాయిదా వేయాలి.

మధ్యాహ్న భోజన పథకం బ్రహ్మాండంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ప్రారంభించబడింది. అది ఈ రోజు సక్రమంగానే సాగుతోంది. దానిని మరింత పకడ్బందీగా చేయమని కోరుతున్నాను. అట్లాగే గిరిజన తండాలలో పనులు కల్పించవలసిన పరిస్థితి ఉంది. ఈ రోజు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు కాగితాల మీదనే పరిమితం అవుతున్నాయి. క్రింది స్థాయిలో వర్క్సు టేకప్ చేయాలి. టేకప్ చేసిన వర్క్సుకి బిల్సు రిలీజు చేయాలి. సంబంధిత శాఖలతో రెవ్యూ మీటింగ్సు పెట్టుకోండి. ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖా మంత్రి శ్రద్ధ పెట్టాలి. అలాగే స్టూడెంట్సు బస్ పాస్ విషయంలో కన్సిడర్ చేయమని అడిగేను. ప్రత్తి, మిర్చి, పొగాకు రైతుల మీద వ్యవసాయ శాఖా మంత్రి ఏదో స్టేట్‌మెంట్ ఇస్తారని అనుకున్నాను. ఇంతవరకూ ఏం లేదు. ఢిల్లీకి వెళ్లి వచ్చి ఏదో సాధించారనుకుంటున్నాను. ఇంకా మిర్చి మంటలు మండుతూనే ఉన్నాయి. కోఆపరేటివ్ మినిస్టరు గారిని మళ్లీ రిక్వెస్టు చేస్తున్నాను. బలవంతంగా చేసే ఋణాల వసూలును ఆపివేయండి. ఓటిఎస్‌లు ఇవ్వమంటున్నాము. అనంతపురం జిల్లాకు 90 శాతం సబ్సిడీ ఇవ్వమని కోరుతున్నాను.

చివరిగా ఒకటి కోరుతున్నాను. వీటన్నిటి మీద స్పందించండి. బయట ఇప్పటికే మీకు నీరో చక్రవర్తిగా పేరు వచ్చింది. ప్రజా సమస్యల మీద స్పందించని వారుగా పేరు వచ్చింది. మీకు ఇటువంటి పేరు రావడం మంచిది కాదు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. గాలి ఉండగానే తూర్పార బట్టుకుందామని కాక, దీపం ఉండగానే మీ ఇల్లు చక్కబెట్టుకోవడం కాకుండా, రైతుల ఇళ్లల్లో దీపం ఆరిపోకుండా చూడమని కోరుతున్నాను. రైతుల కళ్లలో ఆశల నీరు ఇంకిపోయేముందు మీరు స్పందించండి. గ్రామాలలో పెద్ద ఎత్తున పనులు చేపట్టండని సవినయంగా మనవి చేసుకుంటూ వీటన్నిటి మీద స్పందించమని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. అరుణ : అధ్యక్షా, మన రాష్ట్రంలో కరువు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఎప్పుడూ లేనటువంటి కరువు వచ్చి, త్రాగునీటికి, సాగునీటికి కొరత ఏర్పడింది. రబీ సాగు విస్తీర్ణం సగానికి సగం తగ్గిపోయింది. 24 లక్షల ఎకరాల వేరుసెనగ, ప్రత్తి, ఇతర పంటలు దెబ్బ తిన్నాయి. భూగర్భ జలాలు ఇంకిపోయాయి. పంట భూములు బీడులుగా మారిపోయాయి. 85 లక్షల మంది రైతు కూలీలు, 16 లక్షల మంది రైతులు వలస పోతున్నారు. ప్రకృతి కరుణించక, పంటలు పండక తీసుకున్న రుణాలకు

పడ్డీలు పెరిగి, రైతులు అయోమయంలో పడ్డారు.  దీనితో రైతుల మీద ఆధారపడిన ఇతర వృత్తుల వాళ్లు వలస వెళ్లక తప్పడం లేదు.  కరువు గురించి ఆలోచిస్తే దీనికి అనేక కారణాలున్నాయి.  ఒకటి ప్రకృతి పరమైన కారణం అయితే, జీవ నదులు లేకపోవడం, వర్షాలు పడకపోవడం, దాని వల్ల సాగునీటికి త్రాగునీటికి కొరత రావడం ప్రకృతి పరమైనవి.  మానవ కల్పితమైన పెద్ద కారణాలున్నాయి.  మానవుని స్వార్థం వల్ల ఒక పద్ధతి, ప్రణాళిక, ఆలోచన లేకుండా బోర్సు వేయడం, నీటిని దుర్వినియోగపరచడం, ప్రాచీన కాలం నుంచి వస్తున్న సామాజిక స్పృహ కోల్పోవడం వంటి కారణాలున్నాయి.  సామాజిక స్పృహ అంటే రైతులు ఇది వరకు, పూర్వ కాలంలో చెరువులు, కాల్వలను తమ స్వంత ఆస్తులుగా భావించి, వాటిని రక్షించుకునేవారు. వర్షాలు ఎక్కువ వచ్చి, చెరువులకు గండ్లు పడితే, కాల్వలకు పూడికలు తీయవలసి వస్తే అందరూ కలిసి బాగు చేసుకునే వారు. చందాలు వేసుకుని కాల్వలు, చెరువులు స్ట్రెంగ్దెన్ చేసుకునే వారు.  కాని అటువంటివి లేకుండా ఏ చిన్న రిపేరు వచ్చినా గవర్నమెంటు కోసం చూడటం, ఎవరో వచ్చి ఏదో చేస్తారని అనుకోవడం వల్ల కాల్వలు, చెరువులు మన దేశంలో దెబ్బ తింటున్నాయి.  దెబ్బ తిన్న కాల్వలు, చెరువులు దురాక్రమణలకు గురవుతున్నాయి.

( ఛైర్మన్ శ్రీ ఎ. గోవింద నాయక్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఇకపోతే అడ్మినిస్ట్రేషను లోపం పెద్ద కారణం.  గత ప్రభుత్వం కరువు నివారణ గురించి శాశ్వత పథకాలకు ప్రయత్నించకుండా జనాకర్షణ  పథకాలు, ఓట్ల ఆకర్షణ పథకాలు పెట్టడం కోసం ఫలితాలు ఆలోచించకుండా నీరు–మీరు, జలయజ్ఞం వంటి గొప్ప గొప్ప పేర్లు పెట్టి, 30, 60 రోజులు అని ప్రోగ్రామ్సు ఎనౌన్సు చేసి, పరిగెత్తే నీటికి నడక నేర్పాలి, నడిచే నీటిని ఆపాలి, ఆగిన నీటిని పొలాలలో ఇంకేలా చేయాలి, భూగర్భ జలాలను పెంచాలి అంటూ గొప్ప గొప్ప నినాదాలిస్తూ వందల వేల కోట్ల రూపాయలను  వెదజల్లారు.  ఆ కార్యక్రమాలు జరిగినన్నాళ్లూ ఎవరిని అడిగినా చెరువులోనే ఉన్నారని అనేవారు.  మినిష్టరు గారు ఎక్కడ అంటే చెరువులో ఉన్నారని, కలెక్టరు గారు , ఎమ్ఆర్ఓ గారు ఇలా ఎవరినడిగినా చెరువులోనే ఉన్నారని చెబుతూ జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఎవరికీ దొరకకుండా అందరూ చెరువుల్లోనే ఉండే వారు.  ఇలా ఎవరికి వారు విధులను పూర్తిగా మరచిపోవడం జరిగింది. ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు.  ఇంకుడు గుంతలు తవ్వారు. అది 60 రోజుల ప్రోగ్రాము.  అది దోమలకు, ఈగలకు పక్కా ఇళ్లు కట్టించడమే తప్ప జరిగిన మేలు శూన్యం . ఇంకుడు గుంతల వల్ల జలచరాలు పెరిగి కొందరికి మలేరియా జ్వరాలు ఆ మధ్య రావడం జరిగింది.  ఈ విధంగా కార్యక్రమాలు చేస్తూ  అందరి కార్లూ వారం రోజుల పాటు చెరువులోనే ఉండేవి.  కలెక్టరు కారు, ప్రతి కారూ చెరువులోనే ఉండేవి. మళ్లీ ఏడు రోజుల తర్వాత కలెక్టరు కార్యాలయానికి పోయేవి. ఎందుకంటే అక్కడ వీడియో కాన్ఫరెన్సులు.  పక్క జిల్లా వాళ్లు 10 వేల ఘనపుటడుగులు అంటే మన జిల్లా వాళ్లం ఏమి తీసిపోయాం, మనం 20 వేల ఘనపుటడుగులు చేద్దాం  అనుకుంటూ అప్పుడున్న ఏలిన వారికి సంతోషం కలిగించడానికి  అధికారులు కాకి లెక్కలు చెప్పేవారు. పోలీసులు కూడా లా అండ్ ఆర్డర్ మరచి పోయి చెరువుల్లోనే ఉండే వారు.  ఏ ఉద్యోగస్తుడూ కూడా తన బాధ్యతలను విస్మరించి కూడికలు పూడికలు అంటూ తిరిగే వాడు.

( తెలుగు దేశం పక్షం నుంచి అభ్యంతరాలు )

అధ్యక్షా, జరిగింది చెబితే వారికెందుకు ఇంత ఉలికిపాటు? వాళ్లు వినాలి.  ఇంతకూ చెరువులో వాళ్లు చేసిన పనులు ఏమిటంటే వందల ఎకరాల చెరువులలో ఊరి జనాన్ని పిలిచి మంత్రి గారిని పిలిచి అధికారులు  పలుగూ పారా తీసుకుని ఫొటోలు తీసుకుని ప్రతి రోజూ పేపర్లలో ఫొటోలు వచ్చాయా లేదా అని చూసుకోవడం,   ఒక చిన్న పిల్ల బావి అంత పూడిక  తీయడం. ఇంతకు తప్ప జరిగింది ఏమీ లేదు.

మ . 1 .00

దీనివలన డబ్బు నష్టం తప్ప ఎవరికీ ఒరిగింది ఏమీ లేదు . కాకుంటే జిల్లా కలక్టరు జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ మర్చిపోవడం, ఇరిగేషన్ ఇంజనీరు పిఎ లెక్కలు చూడడం, ఫారెస్ట్ అధికారులు త్రవ్వకాలు, కొలతలు వేయడం, రెవిన్యూ

వాళ్ల మొక్కలు నాటడం తప్ప ఎవరి నిధులు వాళ్ల మర్చిపోయారు. ఇరిగేషన్ ఇంజనీరు ఇరిగేషన్ మర్చిపోయారు . ఈ 9 సంవత్సరాలు తిరగడానికే సరిపోయింది . ఇక్కడ ఒక విషయం గమనించాలి . ప్రాజెక్టులు కడితే ఎక్కడ నుండి ఎక్కడికైనా నీళ్ల తీసుకుని పోవచ్చు . రాష్ట్రానికి అవసరమైన నీళ్లకు మించి పదింతలు సముద్రంలో కలిసిపోతుందనే విషయం అందరికీ తెలిసిందే . ఎలాంటి ప్రాజెక్టులు నెలకొల్పడానికి పూనుకోకపోతే, , గత ప్రభుత్వం ఆలోచనలకు నిదర్శనం, కొన్ని ప్రాజెక్టులు కడితే ఆ చట్టుప్రక్కల వోట్లు వేస్తారు . మిగతా ప్రాంతాలలో వోట్లు వేయరు అనే సంకుచిత స్వభావంతో ప్రతి ఒక్కరిని మెప్పించాలని నీరు మీరు, ఇంకుడుగుంతలు, జలయజ్ఞం అని పేర్లు పెట్టి ఎన్నో వేల కోట్లు ఖర్చుచేశారు . అది వారి కార్యకర్తల జేబుల్లోకి వెళ్లింది తప్ప దీనివలన ఎవరికీ ప్రయోజనం శూన్యం .

( అంతరాయం )

జరిగినవి చెబితే వాళ్లకు ఎందుకు ఉలికిపాటు ? గౌరవసభ్యులు కేశవ్‌గారు ఎన్నో చెప్పారు . 9 ఏండ్లలో చేయని పనులు 9 మాసాలలో చేయలేదు అని అడిగిన వాళ్ల ఎందువలన జరిగింది అనే దానికి నేను చెబుతున్నాను . ఆనాటి ప్రతిపక్ష నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి అయిన డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు 15 వందల మైళ్ల ఎర్రనిఎండలో పాదయాత్ర చేసి ప్రజల కష్టనష్టాలు తెలుసుకుని తాత్కాలికంగా ప్రయోజనం కలిగించే పనులు మానివేయండి, మంచి ప్రాజెక్టులు కట్టండి అని అసెంబ్లీలో ఎంత వేడుకున్నా మీ ప్రభుత్వం పట్టించుకుందా ? నేను రైతు బిడ్డను అని పదేపదే చెబుతూ రైతుల నడ్డి విరిచారు తప్ప మీ పాలనలో రైతులకు ఏమి ప్రయోజనం కలిగిందో మీద్వారా చెప్పమనండి . ఈ అస్థవ్యస్థ పరిపాలన వలన ఎప్పుడూ లేనంత కరువు ప్రజలు ఎదుర్కోవలసి వస్తుంది . శ్రీ వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత రు 46 వేల కోట్ల నిధులతో 31 ప్రాజెక్టులు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించ తలపెట్టి, ఎన్ని అవాంతరాలు ఎదురువచ్చినా అధిగమించి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి కంకణం కట్టుకున్నారు . పూర్తి అయిన తరువాత అపర భగీరథుడుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారనే కుళ్లుతో ఉక్రోషంతో ఆటంకాలు కలగించడానికి శత సహస్ర ప్రయత్నాలు చేస్తున్నారు . ప్రజలు చూస్తున్నారు, చూస్తున్నారు అని చెప్పే నేతకు ఇది కూడా ప్రజలు చూస్తున్నారు అని చెప్పవలసి రావడం దురదృష్టకరం . మహాశయులు బాబా అంబేద్కర్‌గారు అన్నారు . మనసు ఉంటే నేను చేసే ఉద్యమానికి చేయూత ఇచ్చి నాతో నడువు . నీకు ఇష్టం లేకపోతే వెనక్కువెళ్లు, అంతేగాని నా నడుము పట్టుకుని వెనక్కు లాగకు అన్నారు . ఈ ప్రతిపక్షం ఈ సంకల్పానికి చేయూత ఇచ్చి, సహకరించాలి గానీ వెనక్కు లాగవద్దని మనవిచేస్తున్నాను . కాటన్‌దొర ప్రకాశం బ్యారేజ్, గోదావరి నదిపై బ్యారేజ్ కట్టకముందు గోదావరి, కృష్ణా జిల్లా వాసులు రాయలసీమకు వలస వచ్చేవారు . మా జిల్లా తమిళనాడులో కలిసి ఉండేది కనుక నార్త్ ఆర్కాట్ జిల్లాలో ఉండేది . మా రాయలసీమలో ప్రాజెక్టులు ఎక్కువగా లేకపోయినా, నీరు పుష్కలంగా ఉండేది . ఆ జిల్లాల నుండి ఇక్కడికి వచ్చి సెటిల్ అయిన వారు రామినేని, చెన్నుపాటి అనే కుటుంబాలు . కాటన్ దొర ప్రకాశం బ్యారేజ్ కట్టిన తరువాత తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, ప్రకాశం బ్యారేజ్ వలన కృష్ణా జిల్లా వారు బాగుపడ్డారు . స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నాగార్జునసాగర్ కట్టారు . ఎడమకాలువ వలన నల్గొండ జిల్లా కుడి కాలువ వలన గుంటూరు, ప్రకాశం జిల్లాలు సస్యశ్యామలం అయినాయి . ఈ విధంగా నీటి ప్రాజెక్టులు ఎక్కడ కడితే అక్కడ ఆ ప్రాంత ం బాగుపడుతుంది, ఆ విధంగా కనీసం చిత్తురు జిల్లా నుండి గౌరవ ప్రతిపక్ష నాయకులు, శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత మేమంతా చాలా సంతోషపడ్డాము . ఎందుకంటే మా జిల్లావాసి, మన రైతుకుటుంబం నుండి వచ్చిన వ్యక్తి ముఖమంత్రి అవుతున్నారు . దానివలన మనకు ఏమన్నా ప్రయోజనం కలుగుతుంది అని మేమంతా, చాలా ఆశపెడ్డాము . ఈ 9 సంవత్సరాలలో చిన్న ప్రాజెక్టు గానీ అతని పేరు ఉండేట్లు ఏదిగానీ చేయలేకపోయారు . నిజంగా చిత్తూరు జిల్లాలో ఎంత కరువు వుందంటే జనం చాలా కష్టపడుతున్నారు . నీళ్ల లేకుండా ఉండడమే కరువుకు కారణం . రాయలసీమలో కరువు లేదంటే ఆశ్చర్యపడాలి గాని ఉందంటే అశ్చర్యపడనవసరం లేదు . ఒక సంవత్సరం వర్షంపడితే రెండు మూడు సంవత్సరాలు వర్షం రాకపోవడం జరుగుతున్నది . రాయలసీమకు కరువు శాశ్వతం అయింది . దీనికి ఒక పర్మినెంట్ సొల్యూషన్

తీసుకోవలసి ఉంది . ప్రసుతం కరువు 10 సంవత్సరాల నుండి ఉంది . ఈ సంవత్సరం చాలా దారుణంగా ఉంది . నిజంగా నా నియోజకవర్గంలో జనంలోకి వెళ్లాలంటే భయంగా ఉంది . పశువులకు నీళ్లు లేక, త్రాగునీరు లేక, సాగునీరు లేక చాలా అవస్థలు పడుతున్నారు . ఈ విధంగా జరగడానికి ప్రధానకారణం అక్కడ కనీసం ఏ ప్రాజెక్టులూ లేకపోవడం అని నేను చెబుతున్నాను . రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చిత్తూరు, అనంతపూర్, మహబూబ్ నగర్ జిల్లా తరువాత వెనుకబడిన జిల్లా . అక్కడ ఎటువంటి పెద్దతరహా నీటి ప్రాజెక్టులు లేవు . గతంలో ఎన్‌టి రామారావుగారు గాలేరు నగరి , హంద్రీ నీవా ఎంతో మంచి మనసుతో పునాది వేశారు . కానీ దీనిపై గత 9 సంవత్సరాల నుండి ఎటువంటి ఖర్చు చేయలేదు . ఇప్పుడు డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత వరుసగా వస్తున్న కరువు కాటకాల నుండి చిత్తూరు జిల్లాను విముక్తి చేయాలని హంద్రీ నీవా, సుజలస్రవంతికి పెద్దఎత్తున నిధులు తెచ్చి వచ్చే 4 సంవత్సరాలలో పూర్తిచేస్తూ, చిత్తూరు జిల్లాలో ఆయకట్టు సాగులోకి తేవాలని ప్రయత్నం చేస్తున్నారు . దానికి సంబంధించి టెండర్లు త్వరగా పిలవాలని ముఖ్యమంత్రిగారిని నేను కోరుతున్నాను . చిత్తూరు జిల్లాలో త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది . ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడానికి నీరు అందుబాటులో లేదు . నిజానికి లెక్కలు చూస్తే రాష్ట్రంలో 450 జనావాసాలకు 150 వనరుల ద్వారా రవాణా చేస్తుంటే, రాష్ట్రంలో 173 హ్యాబిటేషన్లు ఉంటే, చిత్తూరుకు మటుకు 217 హ్యాబిటేషన్లకు నీరు తరలించబడుతోంది . 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చిత్తూరు జిల్లా వాసి అయిన ఇప్పటి ప్రతిపక్ష నాయకుడు ఆ రోజు శ్రద్ధ తీసుకుని చిత్తూరుకు ఏమన్నా చేసి ఉంటే ఈ రోజు ఇంత కష్టం ఉండేది కాదు . జిల్లాలో 20 వేలు చేతి పంపులు ఉన్నాయి . 1 లక్ష 5 వేల పంపులు ఎండిపోయాయి . ఆర్ డబ్లు ఎస్ ఇటీవల రు 4 కోట్లు ఇచ్చారు . అందులో పాత బకాయిలు తీర్చడానికి రు . 3 కోట్లు సరిపోతుంది . మిగిలిన రు . 1 కోటి 15 రోజులకు మాత్రమే సరిపోతుందని మొన్న పేపర్లో రావడంతో ఆ లెక్కలు తెప్పించుకుని చూస్తే వాళ్లు కూడా చెప్పడం జరిగింది . మునిసిపాలిటీలలో నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది . జిల్లాలో వరుస కరువుతో పశువులకు మేత లేక అలమటిస్తున్నాయి . చిత్తూరు జిల్లాలో వున్న 10 లక్షల పశవులకు వచ్చే జూలై వరకు 8 లక్షల టన్నుల గడ్డి అవసరం . ఇప్పటికి 5 . 50 లక్షల టన్నుల పశగ్రాసం అందుబాటులో ఉంది . ముఖ్యమంత్రిగారిని కోరేది ఇంకా 3 లక్షల టన్నుల గడ్డి మా జిల్లాకు ఇవ్వాలని మీద్వారా వారిని కోరుతున్నాను . పశపోషణ శిబిరాలు ఏర్పాటుచేసి మూగజీవాలను ఆదుకోవాలి . జిల్లాలో పాడి పశువుల ఆధారంగా 70 శాతం మంది జీవిస్తున్నారు . జిల్లాకు కనీసం రు 8 కోట్ల నిధులు అందుకొరకు ఇవ్వాలని కోరుతున్నాను . ముఖ్యంగా డైరీ, పౌల్ట్రీ మహిళా పరిశ్రమలు . ఈ రోజు మా జిల్లా మహిళలు డైరీ, పౌల్ట్రీ గట్టిగా పట్టుకుని చేయకుంటే ఈ పాటికి చాలా గ్రామాలు వలసవెళ్లే పరిస్థితి ఉండేది . కొత్త డైరీ పెట్టాలని యోచిస్తున్నట్లుగా ఉన్నారు . తప్పకుండా కొత్త డైరీ చిత్తూరు జిల్లాకు ఏర్పాటుచేయాలి . పౌల్ట్రీకి కూడా పెద్దఎత్తున నిధులు కేటాయించి మహిళలను ఆదుకోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను .

మ.1.10

అదే విధంగా కరువు పెన్షన్స్. ఇంతకు ముందే ముఖ్యమంత్రిగారు చెప్పారు. జన్మభూమి కార్యక్రమాన్ని గత ప్రభుత్వంలో నిర్వహించారు. వృద్ధులు, వితంతువులు పెన్షన్స్ ఇస్తారని ఆఫీసర్లు వచ్చినా, ప్రజా ప్రతినిధులు వచ్చినా, వారి చుట్టూ తిరిగి అడుక్కోవడం జరిగింది. ఇప్పటికీ మేము వెళితే వందలాది మంది వృద్ధులు వచ్చి మాకు ఏమైనా ఇవ్వండని అడిగే పరిస్థితి వచ్చింది. మేము అక్కడ వున్న ఎం.డి.ఒ. గారిని వారికేమైనా ఇవ్వండని అడగడం జరుగుతోంది. ఎవరైనా చనిపోతే వారికి ఇచ్చే పెన్షన్లు కొత్త వారికిచ్చే పద్ధతి కాకుండా, చనిపోయే వారి గురించి ఎదురు చూడకుండా వృద్ధాప్య పెన్షన్లను వితంతు పెన్షన్లను పెంచాలని కోరుతున్నాను.

మా చిత్తూరు జిల్లాలో 66 మండలాలు వున్నాయి. చిత్తూరు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలో ఈ మండలం, ఆ మండలం అనే భేదం లేకుండా జిల్లా మొత్తం కరువు కోరల్లో చిక్కుకుని

వుంది. మంచినీటి ఎద్దడి, పశుగ్రాసం కొరత ఎక్కువగా వున్నాయి. ఇంతకు ముందు ఎప్పుడో నిర్ణయించిన బ్రిటిష్ కొలమానాల ప్రకారం, ఏ ప్రాంతం ఎక్కడుందో చూడకుండా కరువు ప్రాంతాలను నిర్ణయించడం జరిగింది. మా నియోజక వర్గంలో పాకాల మండలాన్ని కరువు మండలంగా గుర్తించలేకపోవడం అందుకు ఉదాహరణ. కాబట్టి తప్పనిసరిగా చిత్తూరు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

మా చంద్రగిరి నియోజక వర్గంలో త్రాగు నీటికి చాలా ఇబ్బందిగా వుంది. మా నియోజక వర్గంలో పులిచర్ల మండలం తంబళ్లపల్లిని మించిపోయింది. ట్యాంకర్లతో నీరు తీసుకువెళదామంటే బావులలో నీరు లేకుండా పోయింది. పులిచర్లలో వృద్ధులు తప్ప వయసులో వుండి పనిచేయగలిగిన వారంతా వలసలు పోతున్నారు. వారిని వలసలకు పోకుండా కాపాడాలంటే, పులిచర్ల మండలంలో పశుగ్రాసం ఇచ్చి, కరువు పెన్షన్లు ఇచ్చి, డబ్బులు వెచ్చించి నీటిని ఎద్దడి వున్న గ్రామాలకు రవాణా చేయడం చాలా అత్యవసరమని నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. తరువాత మా చంద్రగిరి నియోజక వర్గంలో కళ్యాణి డ్యామ్ వుంది. అక్కడ నీటిని తిరుపతికి తరలిస్తున్నారు. నీటిని తిరుపతికి పంపించడానికి నేను వ్యతిరేకం కాదు.

కళ్యాణి డ్యామ్ వస్తే రైతులకు చాలా ఉపయోగం వుంటుందని డ్యామ్ కట్టారు . అయితే సీపేజ్ వాటర్ అంతా పెర్కొలేట్ అవడంతో సాగునీరే కాదు, త్రాగునీరు కూడా లేకుండా పోయింది. అట్లాగే తిరుపతి రూరల్ మండలంలో పేరూరు చెరువు వుంది. దానిని పెర్కొలేషన్ ట్యాంక్‌గా మారిస్తే నీటి ఎద్దడి కొంత తీరుతుంది. గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మా నియోజక వర్గంలోని పాకాలకు వచ్చినపుడు వారిని కూడా నేను అడగడం జరిగింది. వారు తప్పకుండా పేరూరు చెరువును చెరువుగానే వుంచుతామని చెప్పడం జరిగింది. తరువాత డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, రాజీవ్ పల్లెబాట సందర్భంగా వారు అక్కడకు వచ్చినపుడు పేరూరు చెరువు, కళ్యాణి డ్యామ్ గురించి చెప్పడం జరిగింది. రైతులు ఆ విషయమై ఎప్పుడూ తిరుగుతూనే వున్నారు. ముఖ్యమంత్రి గారు దానిని దృష్టిలో వుంచుకుని పేరూరు చెరువును చెరువుగానే వుంచాలని, కళ్యాణి డ్యామ్ నీటిని చంద్రగిరి నియోజక వర్గానికి వచ్చేలా చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ఐరాల మండలంలో చాలా చెరువులు వున్నాయి. ఇరిగేషన్‌కు పనికొచ్చే చెరువులు 14 వున్నాయి. వాటితోపాటుగా పంచాయతీరాజ్ చెరువులు, కుంటలు కలిపితే మొత్తం 250కి పైగానే వున్నాయి. ఐరాల మండలంలో వున్న 14 చెరువులూ లింక్ చెరువులు. వాటిని బాగు చేసుకుంటే ఐరాల మండలమంతా సస్యశ్యామలమవుతుంది. చాలా చోట్ల వేలాది కోట్ల రూపాయలను ఇరిగేషన్ ప్రాజక్టులకు వెచ్చిస్తున్నారు. కాని నా నియోజక వర్గంలో కేవలం రు.10 కోట్లను ఖర్చు పెట్టగలిగితే ఐరాల మండలంలోని పేరూరు చెరువు బాగుపడి నీటికి ఇబ్బంది వుండదు.

అదే విధంగా పనికి ఆహారం పథకం. పనికి ఆహారం పథకం గురించి గౌరవ సభ్యులు కేశవ్ గారు కూడా చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పనికి ఆహారం పథకం ప్రవేశ పెట్టారు. మేమందరమూ కూడా పార్టిసిపేట్ చేసాము. కరువు కాలంలో ఎంతో కొంత ప్రజలకు ఉపాధి కలుగుతుందని ఆశించాము. ఎంతోమంది గృహిణులు, రైతు గృహిణులు అట్లానే ఆశించారు. గృహిణులు, రైతు గృహిణులు బాధపడడమే కాని, అడగనేర్చిన వారు కాదు. వారు అడుక్కోలేక, వున్న ఊరు వదిలిపెట్టి వెళ్లలేక, పలుగూ పారా పట్టుకుని వారు కూలి పనులు చేసారు. నేను ఒక గ్రామానికి వెళితే ఒక ముసలామె అక్కడ మట్టి మోస్తోంది. నేను అడిగాను, నువ్వు ఎందుకు ఈ వయస్సులో కష్టపడుతున్నావని. నా కొడుకూ కూతురూ ఇద్దరూ చనిపోయారు, నా మనవరాలు మాత్రమే వుంది, ఆమె స్కూలుకు వెళుతుంది, స్కూలు నుంచి రాగానే పట్టెడన్నం పెట్టడానికి బియ్యం లేవు, ఇక్కడ నలుగురితో పనిచేస్తే, కొంచం బియ్యం గింజలు దొరుగుతాయి, నా మనవరాలికి అన్నం పెట్టుకోవచ్చునని చాలా హృదయ విదారకంగా చెప్పింది.

మమ్మల్ని చూసినపుడు గృహిణులు సిగ్గుతో తలలు వంచుకుని ప్రక్కకు వెళ్లేవారు. ఇంత బ్రతుకూ బ్రతికి కూలి పని చేసుకోవడం చాలా దారుణమనే భావన అక్కడ అందరిలోనూ వుండేది. అయితే కరువు పనులకు రావలసిన బియ్యం రాలేదు. వారికి బియ్యం కోసం తిరగడంతోనే అయిపోయింది. అదే సమయంలో మా జిల్లాలో ముగ్గురు కలెక్టర్లు మారారు. మేము ఒకరిని అడిగితే మాకు సంబంధం లేదని చెప్పారు. ఇట్లా ఎవరిని అడిగినా వారు తప్పించుకునే వారు. ఎవరిని అడగాలో తెలియదు. కలెక్టర్లు మారవచ్చును కాని, పరిపాలన, నిర్ణయాలు మాత్రం ఎప్పుడూ ఒకే విధంగా వుండాలి కదా. కాని ఆ విధానం ఆ ప్రభుత్వంలో లేకుండా పోయింది. బావులను త్రవ్వించి మా ఇంజనీరు రాలేదు, లేకపోతే ఇంకెవరో రాలేదు, కొలతలు తీసుకోవడానికి రావలసిన ఆఫీసర్ రాలేదని చెప్పి లబ్దిదారులకు బియ్యం ఇచ్చే వారు కాదు. కలెక్టర్‌ను అడిగితే అన్ని పనులకూ ఇవ్వాలంటే 30 వేల టన్నుల బియ్యం కావాలి, మా దగ్గర అంత లేదని చెప్పడం జరిగింది. ఈ విధంగా వారి 9 సంవత్సరాల పరిపాలనా సాగింది.

ప్రజలను ఇన్ని అష్టకష్టాల పాలు చేసి, ఏ ప్రాజక్టూ కట్టకుండా మొత్తం జిల్లాని కరువు బారిన పడేసి, ఇప్పుడు మాత్రం 9 నెలలలోనే మీరు అది చేయలేదు, ఇది చేయలేదని చెప్పడం చూస్తుంటే, అది వారి ఇమ్మెట్యూరిటీ అని నాకనిపిస్తోంది. నేను కోరేది ఒక్కటే. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మీదనే ఆధారపడి బ్రతకడమనేది నీటి లేమి వల్ల చాలా దుర్భరంగా వుంది. మీకు తెలుసు అధ్యక్షా, నిరుద్యోగం బాగా పెరిగిపోయి ప్రజానీకం చాలా అవస్థలు పడుతున్నారు. గ్రామాలలో వుండే చిన్న చిన్న రైతులు, నీటి సదుపాయం లేక, పంటలు పండించుకోలేక వారే వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. అటువంటి గ్రామీణ రైతాంగం తమ ఉపాధి కోసం వేలాది మంది, లక్షలాది మంది పట్టణాల మీద పడితే తట్టుకోవడం కష్టం.

నీరు లేని కారణంగా వ్యవసాయం మీదనే ఆధారపడి బ్రతకడం చాలా కష్టం కాబట్టి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలను కాని, మీడియం స్కేల్ ఇండస్ట్రీలను కాని గ్రామీణ ప్రాంతాలలో నెలకొల్పడం చాలా అత్యవసరం. ప్రతి జిల్లాలో ఒక మేజర్ ఇండస్ట్రీ పెడితే బాగుంటుంది. అటువంటి వాటికి తగినంత ప్రోత్సాహకాలు కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం ఒక్కటే జీవనాధారంగా గాక పరిశ్రమలను కూడా ఏర్పాటు చేస్తే గ్రామీణ పేద ప్రజలు బ్రతకడానికి వెసులుబాటు వుంటుందని నేను అనుకుంటున్నాను. అదే విధంగా కాటేజ్ ఇండస్ట్రీస్‌ను కూడా ఎంకరేజ్ చేస్తే బాగుంటుంది. నా నియోజక వర్గంలో ముస్లింలు చాలా ఎక్కువ మంది వున్నారు. పనికి ఆహారం పథకం ప్రవేశ పెట్టినా కాని, వారి ఇళ్లలోని మహిళలు బయటకు వచ్చి పనిచేసే పరిస్థితులలో లేరు కాబట్టి వారికి కాటేజ్ ఇండస్ట్రీస్‌ను ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. అట్లాగే పెద్దగా నీటితో పనిలేని తోటల పెంపకాన్ని కూడా ప్రోత్సహిస్తే చాలా బాగుంటుందని నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.1.20

తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, మా చిత్తూరు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. క్రితంసారి చిత్తూరు జిల్లాలో డి.డి.ఆర్.సి సమావేశం జరిగినప్పుడు మా జిల్లా మంత్రిగారిగా ఉన్న గోపాలకృష్ణారెడ్డిగారికి చెబితే, తప్పకుండా కరువు జిల్లాగా ప్రకటిస్తామని చెప్పి మధ్యాహ్నం రమ్మనమని చెప్పి వారే రాకుండా వెళ్లారు. చిత్తూరు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఆ ఘనతను కాంగ్రెస్‌పార్టీకి దక్కేటట్లుగ చేయాలని కోరుతూ, మా జిల్లా కరువు జిల్లాగా ప్రకటించాలని మరొకసారి కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

•శ్రీ యం.సత్యనారాయణరెడ్డి (హన్మకొండ): కరువు గురించి ఈ రోజు మనం శాసనసభలో ఏమి చర్చిస్తున్నామని, కరువు బాధలలో ఉన్న కోట్లాది మంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రతిపక్షంకానీ, అధికార పక్షంకానీ, అత్యంత బాధ్యతాయుతంగా ఒక నిర్మాణాత్మకమైన విమర్శకానీ, సూచన కానీ చేసి కరువు బాధల నుండి ప్రజలను బయట పడేటట్లు ఉపశమన మార్గాలను అన్వేషించడానికి చర్చేకానీ, ఇది డిబేట్ కొరకు డిబేట్ కాదు. దురదృష్టవశాత్తు, మన శాసనసభలో ఏ అంశమయినా రాజకీయంగా బ్యాటింగ్, బౌలింగ్‌గా వాడుకుంటున్నారు. ఇది తప్పు. చాలా దురదృష్టకరం. నేను ఏ ఒక్కరిని ఉద్దేశించి అనలేదు. రోశయ్యగారి కోడలయినా, పరిటాలపై తూటాలైనా, కాదేది కయ్యానికి, అనర్హం అన్నట్లు, ఏ సమస్య అయినా రాజకీయ పంచాయితీగా వాడుకుంటున్నాముతప్ప నిజంగా ఏమి కావాలో దాని మీద మాట్లాడకుండా, విమర్శించుకోడం జరుగుతోంది. సభలో విజ్ఞులు గౌరవనీయులైన సభ్యులు అటువైపు – ఇటువైపు ఉన్నారు. నేను ఈ మాటలు అన్నందుకు నన్ను అందరూ మన్నించాలని బాధతో అంటున్నాను. అధ్యక్షా! తమ ద్వారా మిత్రులందరిని కోరేదేమంటే, కరువు మీద చర్చ జరిగేటప్పుడు కరువు నుండి ఎలా బయట పడాలి, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు సరిపోవడం లేదు, ఇది తక్కువ ఉంది, ఇలా ఉండాలి, ఇలా చేయాలని చెబుతాము. ఒకవేళ ప్రభుత్వం మంచి చేస్తే, మెచ్చుకుందాము, ప్రభుత్వం చేయకపోతే, సద్విమర్శ చేద్దాము, అలా ఉండాలితప్ప ఏదో పెద్ద జిద్ద్ చేసి కొట్లాడుకునేటట్లు, తన్నుకోనేటట్లు చేయడం బాగా లేదు. దానిని ప్రజలు తప్పు పడతారు. నేనొక ఉదాహరణ చెబుతాను. ఉదా. రోశయ్యగారి ఇంటికి పయ్యావుల కేశవ్, నాగం జనార్ధనరెడ్డిగార్లు చుట్టం చూపుగా వెళితే, వారి ధర్మపత్ని మర్యాద తెలిసిన మనిషి, పెద్ద మనిషులు ప్రతిపక్ష నాయకులు వచ్చారని లడ్డూలు పెడితే లడ్డూలు తింటూ, జ నార్ధనరెడ్డిగారంటారు, జీడిపప్పు, ఆ పప్పు, ద్రాక్షపున్నప్పటికి ఏమి లడ్డు, ముదనష్టం లడ్డూలు, మంచిగా లేవంటారు,ఇక పయ్యావుల కేశవ్‌గారు ఏమంటారంటే, లడ్డూలు బాగా ఉన్నాయమ్మా, నెయ్యితో చేస్తే ఇంకా బాగా ఉండేవి, నెయ్యితో చేయాలమ్మా! ఏదో నూనెతో చేశారని దెప్పిపొడవకుండా. ఒక మంచి సలహాగా ఇవ్వాలి. బడ్జట్ మీద కానీ, కరువు మీద కానీ చర్చలలో నిర్మాణాత్మకమైన సూచనలు చేసి గాయపరచకుండా ఉండాలితప్ప మనమేదోశత్రువులం అన్నట్లు, తెలుగుదేశం, కాంగ్రెస్ ఈ పార్టీలేమిటి? నాకు తెలిసి ఏదో కొద్ది మంది మినహా అక్కడున్నవారు ఇటు – ఇక్కడున్న వారు అటు మారుతూ ఉంటారు. అంతా మనమే. దయచేసి కరువు మీద బాధ్యతాయుతంగా మాట్లాడదామని తమ ద్వారా అందరిని కోరుతున్నాను. కరువుకు పరిష్కారం, తాత్కాలికంగా, దీర్ఘకాలికంగా ఈ రెండు వైపులా మనం ఆలోచించాలి. ఈ కరువు ఈ రోజు రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి పీఠం అలంకరించగానే భూగర్భ జలాలు పాతాళంలోనికి వెళ్లలేదు. దీనికి చాలా పెద్ద నేపథ్యం ఉంది. అనేక సంవత్సరాలుగా వర్షాలు పడుతున్నాయి, వరదలు వస్తూన్నాయి. అప్పుడప్పుడు పెన్నా నదిలో వరదలు వచ్చినట్లు కూడా పేపర్లో వచ్చింది. వరంగల్, మహబూబ్‌నగర్‌లోనూ వరదలు వస్తున్నాయి. వచ్చినప్పుడు నీరును గత 50 సంవత్సరాల నుండి నిలువ చేసుకోలేదు. మన చేతకాని తనం వల్ల మనం దద్దమ్మలమయి ప్రకృతి ఇచ్చిన వరప్రసాదాన్ని కాపాడుకోలేకపోయాము. అందువల్ల కరువును అనుభవిస్తున్నాము. ఆ విషయం ఆలోచించాలి. ఇల్లు కాలుతోందంటే, నీరు చల్లి ఆర్పాలి తప్ప నువ్వు పొగ పెట్టావు, బీడీ అంటించావు, అగ్గిపుల్ల పెట్టావులని ఈ పంచాయితీ ఎందుకు? తక్షణం కావలసింది, ఈ రోజు ప్రజలకు అన్నింటికన్నా అత్యవసరమయింది మంచినీరు. మంచి నీరు దొరకని అనేక వేల మంది, గ్రామాలలో పట్టణాలలో ఉన్నారు. కోట్లాది మందికి మంచినీరు అందుబాటులో లేదు. మనం హాయిగా గవర్నమెంట్ క్వార్టర్స్‌లో ఉంటూ, ఉదయమే పుష్కలంగా నీటితో స్నానం చేస్తున్నాము. కానీ ప్రజల సంగతి, హైదరాబాదు నగరంలో, మా వరంగల్‌లో, మా సొంత ఊర్లో, పల్లెటూర్లలో, బస్తీలలో నీళ్లున్నాయా? లేవు. ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను ఒక ఎత్తు చేస్తే, త్రాగునీటికి టాప్ ప్రియారిటి ఇవ్వాలి. మనకు ఎన్నో వనరులు ఉన్నాయి. అన్ని రకాల వనరులను వినియోగించుకోవాలి. కొద్దో గొప్పో ప్రాజెక్టులలో స్టాండింగ్ క్రాప్స్‌పూర్తి కాగానే, తక్షణం వరి పంటలకో, నీరు ఇవ్వడం బంద్ చేసి మంచి నీరు కొరకు అన్ని వనరులను వినియోగించుకోవాలి. వనరులు సరిపోకపోతే అవసరమైన చోట్ల ప్రైవేట్‌గాబోరుబావులను వారికి రాయితీ డబ్బు ఇచ్చి వాటిని దీర్ఘకాలికంగా తీసుకొని నీటి సప్లైకి వాడుకోవాలి. ముఖ్యమంత్రిగారికి, ప్రతిపక్ష నాయకులకు చేతులెత్తి నమస్కారం చేస్తున్నాను. ఎంత సేపూ తుఫాను

---

• An asterisk before the name indicates confirmation by the Member.

మాత్రమే ప్రకృతి వైపరీత్యం అనుకుంటున్నారు. కరువు కూడా ప్రకృతి వైపరీత్యంఅని అనుకోవడం లేదు. ఆ కారణం వల్ల తెలంగాణాలో, రాయలసీమలో, సర్కారు జిల్లాలో, మెట్ట ప్రాంతాలలో ఈదుస్థితి రావడానికి అదే కారణం. కరువును కూడా మనం ప్రకృతి వైపరీత్యం అనుకుంటే ఈ దుస్థితి ఉండేది కాదు. అందువల్ల పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా, నీటి అవసరం కొరకు అన్వేషణకు పూనుకోవాలి యుద్ధప్రాతిపదికన నీటి లభ్యత ఉండే గ్రామాలలో ఓపెన్ వెల్స్, బోర్ వెల్స్ త్రవ్వి పాత వాటిని మరమ్మత్తు చేయడం, వెంటనే జరగాలి. అదే విధంగా, నీరు అందుబాటులో లేని గ్రామాలకు పట్టణాలలోని బస్తీలకి సరిపోయే టాంకర్స్ ఎంగేజ్ చేసి అన్ని గ్రామాలకు మంచి నీరు సరఫరా చేయాలి. ఇంతకుముందు కేశవ్‌గారు చెప్పారు. వరంగల్ జిల్లాలో రెండు గ్రామాల ప్రజల నీరు కోసం పోట్లాడుకున్న దుస్థితి వచ్చింది కాబట్టి ఏ ఊళ్లో నీరు లేదో వెంటనే సమాచారం సేకరించి ఆ గ్రామాలకు మంచినీటి సౌకర్యం కోసం టాంకర్స్ అందుబాటులో చేయాలి. మంచి నీటి పైప్‌లైన్స్ ఎక్కడయినా ఉంటే వాటిని పరిశీలించాలి. కాలువ నీరు ఎల్.ఎం.డి నుండి వరంగల్‌కి వస్తుంది. ఎస్ఆర్ఎస్‌పి నుండి ఎల్ఎండి., వరకూ కాలువ వస్తుంది. మంచినీటి కొరకు మాత్రమే వాడాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొన్న తరువాత త్రాగు నీటి కావలకు – పైపులైన్లకు గండ్లు పెట్టి తమ రాజకీయ ఉనికిని – ప్రాబల్యాన్ని చాటుకోవాలని ఈ పార్టీ ఆపార్టీ అని కాకుండా మాపార్టీవారు కూడా చూడటం బావ్యం కాదు, న్యాయంకాదు. వరంగల్‌కి వచ్చే నీటికి మాటి మాటికి గండ్లు కొడుతున్నారు. ప్రభుత్వపరంగా,త్రాగునీటి పైప్ లైన్స్‌కి, కాలువలకు గండ్లు కొట్టేవారిని కఠినంగా శిక్షించవలసిన అవసరం ఉంది. అవసరమైన చోట్ల పోలీసు కాపలా పెట్టాలని కోరుతున్నాను. వాటితోబాటు మంచి నీటి బావులు, బోరు బావులు, లిఫ్ట్ పంపుసెట్లు మంచి నీరు కోసం ఎక్కడెక్కడ ఉన్నాయో, మొత్తం రాష్ట్రంలో వాటికి రౌండ్‌ది క్లాక్ 24 గంటలూ కరెంటు సప్లై ఉండేటట్లు తక్షణం ఏర్పాట్లు ప్రారంభించి కరెంటు సప్లై ఇవ్వాలని వాటిని పొదుపుగా వాడేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నాను.
మ.1.30

చాలా ఊళ్లలో మునిసిపాలిటీ వారు నీటిని నల్లాల ద్వారా సరఫరా చేస్తున్నారు. అలాగే మేజర్ పంచాయతీల్లో కూడా నీరు నల్లాల ద్వారా వదులుతున్నారు. ఈ ట్యాప్స్ దగ్గర ఉన్న వాళ్లు మోటార్లను వినియోగించి ట్యాప్ నుండి డైరెక్టుగా నీటిని డ్రమ్ముల్లో నింపుకొంటున్నారు. ప్రక్క ఉన్న బస్తీలకు నీరు వెళ్లకుండా చేస్తున్నారు. ఇలా చేయడం తప్పని ప్రజల్లో అవగాహన కల్పించాలి.

పశుగ్రాసం విషయానికి వస్తే, నా చిన్న తనంలో అమెరికా నుండి గోధుమలు, కెనడా నుండి మొక్క జొన్నలను దిగుమతి చేసుకొనే వారు. మన దేశం నేడు ఆ స్థితి నుండి బయట పడింది. కరువు వచ్చిన ఈ పరిస్థితుల్లో కూడా సరిపడేంత ఆహార నిల్వలను మనం ఉంచుకొంటున్నాము. కానీ పశు గ్రాసం ఉండడం లేదు. పశు గ్రాసాన్ని విదేశాలనుండి తెప్పించడానికి కుడా వీలు కాదు. అది సాధ్యమయ్యేది కాదు. ప్రాజెక్టుల క్రింద, ఎక్కడైతే ఎండు గడ్డి అందుబాటులో ఉంటుందో అక్కడ నుండి తెప్పించి కరువు పీడిత ప్రాంతాలకు ఉచితముగా సరఫరా చేయాలని కోరుతున్నాను. స్వల్ప కాలంలో పశు గ్రాసం చేతికి వచ్చే విధంగా పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయాలని కోరుతున్నాను. పశుగ్రాసాన్ని పెంచుమని రైతులను ప్రోత్సహించాలి.

పశు సంపద విషయానికి వస్తే, పశు సంపద నాశనమౌతోంది. పశువులను కబేళాలకు తరలిస్తున్నారు. భావి తరాల వారి కోసం, కోడె గిత్తలు, పాడి ఆవులు, గేదెలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం, పశు సంపదను కబేళాలకు తరలించే ఈ దళారులను బేరగాళ్లను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది. పశు సంపదను కాపాడాలని తెలియజేస్తున్నాను.

ఛైర్మన్ :- సత్యనారాయణ గారు, మీరు ఐదు, పది నిమిషాల్లో మీ ప్రసంగాన్ని ముగిస్తారా?

శ్రీ ఎమ్. సత్యనారాయణరెడ్డి :- అధ్యక్షా, నేను ఏం పాపం చేశాను. మీరు కూడా అక్కడ కూర్చొని ఇలా అంటే ఎట్లా? నేను పది, పదిహేను నిమిషాల్లో ముగిస్తాను.

ఛైర్మన్ :- రేపు మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణరెడ్డి :- అయితే సరే. ఒక విషయం చెప్పి ముగిస్తాను. ఇంత భయంకరమైన కరువు పరిస్థితుల్లో మనం ఉంటే, తెలంగాణాలో ఒక సామెత ఉంది. చెపితే మీరు తప్పు పడతారు. ఇంగ్లీష్ లో అంటారు, fishing in troubled waters. తెలుగులో ఏమంటారో మీకు తెలుసు. ఇక్కడ కూడా రాజకీయాలు చేస్తున్నారు. మా వరంగల్ జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలోని వడ్డె కొత్తపల్లి గ్రామంలో, మాజీ మంత్రి దివంగత యతి రాజారావు గారు సర్కారు సొమ్ముతో బోర్ వేయించారు. బ్రహ్మాండంగా నీరు పడ్డది. ఆ మాజీ మంత్రి గారి కొడుకు, తెలుగుదేశం ఎమ్.ఎల్.ఏ. తండ్రి, కొడుకుల వైరం కారణంగా ఆ ఊరి జనానికి నీరు ఇవ్వకుండా రెండు సంవత్సరాల పాటు ఆపారు. ఎంత దుర్మార్గమో ఆలోచించండి. త్రాగు నీటి దగ్గర ఈ రాజకీయాలు ముడిపెట్టవద్దని చెపుతున్నాను. మిగతా విషయాలు రేపు మాట్లాడతాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 4.30 PM today.

**(The House then adjourned at 1.35 PM to meet again at 4.30 PM on Tuesday, the 15th of March 2005)**

( సభ తిరిగి సాయంత్రం గం.4.30కి సమావేశమైనది.)

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XXX** | **(30)** | – | సహకారం |
| అభ్యర్థన నెం. **XXVII** | **(27)** | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. **XXVIII** | **(28)** | – | పశుసంవర్ధక మరియు మత్స్య పరిశ్రమ |
| అభ్యర్థన నెం. **XXXVIII** | **(38)** | – | పౌరసరఫరాల నిర్వహణ |

(కొనసాగింపు)

MR. SPEAKER: Now, I will take up discussion on demands for grants related to Cooperation, Agriculture, Animal Husbandry & Fisheries, Civil Supplies Administration. We will have a time limit. You can take about half-an-hour.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, మా గౌ.సభ్యుడు ఇంకా రావలసి ఉంది. ఈ లోగా తమరు వేరే సభ్యునికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : మీకు వచ్చిన అవకాశాన్ని మీరు వారికి ఇచ్చారు.

శ్రీ బి. వేదవ్యాస్ (మల్లేశ్వరం): అధ్యక్షా, వారికి వ్యవసాయం మీద ఎంత శ్రద్ధ ఉందో దీనిని బట్టి తెలుస్తోంది.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఇది మా తప్పు కాదు. ట్రాఫిక్ జాంలో మా మెంబరు ఇరుక్కుపోయాడు. వేరే మెంబరు రాజేశ్వర రావు గారు రెడీగా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : ట్రాఫిక్ జాం వంటిది ఏదైనప్పటికీ, the reason has made a very good environment. You have given your opportunity to the ruling party. Tomorrow, they will give their opportunity to you. It is a very good understanding.

శ్రీ వై. రామకృష్ణుడు : ట్రాఫిక్ జామ్‌కి కారణాలేమిటో తెలుసుకోవాలి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అందరం వచ్చాం అధ్యక్షా. ఎవరికీ ట్రాఫిక్ ఇబ్బంది లేదు. రామకృష్ణుడు గారికీ ట్రాఫిక్ ఇబ్బంది లేదు. వాళ్ల సభ్యులు మొద్దు నిద్రలో ఉంటారు.

శ్రీ వై. రామకృష్ణుడు : పొద్దున్న చాలా ఇంపార్టెంట్ అగ్రికల్చర్ రిలేటెడ్ సబ్జెక్టు వచ్చింది. మరి రఘువీరా రెడ్డి గారు ట్రాఫిక్ జాంలో ఉండిపోయారా అప్పుడు?

MR. SPEAKER: He was attending a meeting. Any how, we will end it here.

శ్రీ బి. వేదవ్యాస్ : అధ్యక్షా, ఈ యొక్క కోఆపరేటివ్, అగ్రికల్చర్, డిమాండ్సు మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెబుతూ అధ్యక్షా, వ్యవసాయ రంగం చాలా పురాతనమైనది. మన దేశంలో వేద కాలం నుంచి ఈ జన జీవనం అంతా వ్యవసాయం మీద ఆధారపడి వ్యవసాయానికి చాలా ప్రాముఖ్యత నిచ్చిన దేశం. ఈ దేశంలో నూటికి 70 నుంచి 80 మంది వరకూ ప్రజలు వ్యవసాయం మీద, వ్యవసాయ ఉత్పత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న దేశం మనది. మన ఆర్థిక వ్యవస్థ కూడా వ్యవసాయం మీద ఆధారపడి, దానితో ముడిపడి ఉంది. వ్యవసాయ రంగానికి ముందు నుంచే ప్రాముఖ్యత నిచ్చుకుంటూ మన రాష్ట్రం అన్నపూర్ణగా దేశంలోనే పేరు తెచ్చుకుని, ఇతర రాష్ట్రాలకు వ్యవసాయ ఉత్పత్తులను పెద్ద ఎత్తున ఎక్స్‌పోర్టు చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ రోజు ప్రధాన ప్రతిపక్షం మాట్లాడేక నాకు అవకాశం వస్తుందని అనుకున్నాను. మరి వ్యవసాయ రంగం పై కాంగ్రెసు పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో, తెలుగుదేశం పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో చూడాలంటే వ్యవసాయ రంగం గురించి వారు మాట్లాడకపోవడాన్ని బట్టే అర్థం చేసుకోవచ్చును. గతంలో ఈ రాష్ట్రంలో నీటిపారుదలకు, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత నిచ్చి అనేక లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చి, వ్యవసాయ ఉత్పత్తులను పెద్ద ఎత్తున పెంచిన రాష్ట్రం మనది. గత కొంత కాలం నుంచి గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఈ రాష్ట్రం మన దేశంలో ఎంతో ముందుండేది గత కొద్ది సంవత్సరాలలో వెనుకబడిపోయింది. మన ఉత్పత్తులు కూడా చాలా కుంటుబడిపోయాయి. ప్రధానంగా గత ప్రభుత్వంలో బడ్జెటు కేటాయింపులు వ్యవసాయ రంగానికి చేసినవి చూస్తే, నీటి పారుదల రంగానికి చేసినవి చూస్తే, చాలా తక్కువగా అరకొర నిధులు కేటాయించి నిర్వీర్యం చేశారు. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులు వ్యాపారం బాగుంటాయి. ఇది ఒక సైకిల్. ఈ ఉత్పత్తుల వల్ల వ్యాపారం, ఇతర వృత్తుల వారు కూడా బాగుపడే అవకాశం ఉంది. కాని ఈ రాష్ట్రం ఈ రోజు ఏ పరిస్థితులలో ఉందంటే, ఈ వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం మూలంగా మన జాతీయ ఉత్పత్తిలో మన వ్యవసాయం రేటు కూడా దారుణంగా పడిపోయింది. 1986 నుంచి అంతకు ముందున్న వ్యవసాయోత్పత్తుల గురించి తీసుకుంటే వాటిని రాష్ట్రం గణనీయంగా పెంచుకుంటూ వచ్చింది. మచ్చుకి రెండు చెబుతాను. 1994-95 వరకు 117 లక్షల టన్నులున్న ఆహార ఉత్పత్తులు క్రమేణా పెరగవలసింది పోయి 1997-98 వచ్చేసరికి 108 లక్షల టన్నులకు పడిపోయింది. 2002-03లో ఒక లక్షా 6 వేల టన్నులకు పడిపోవడం చూస్తూ వుంటే మన వ్యవసాయోత్పత్తులు ఏ విధంగా పడిపోయాయో మనకు అర్థం అవుతుంది. మన రాష్ట్రం ఈ రోజున గత 3 సంవత్సరాల నుంచి తీవ్రమైన దుర్భిక్షంలో ఉండటంతో సరైన అవగాహన వ్యవసాయ రంగం మీద కేంద్రీకరించకపోవడంతో వ్యవసాయం పరిస్థితి చాలా దారుణంగా ఉంది. వ్యవసాయ రంగం దెబ్బ తినడానికి ఒక్కసంవత్సరంలో వచ్చిన మార్పులు కారణం కాదు. గత కొన్ని సంవత్సరాలలో గత ప్రభుత్వాలు సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేకంగా నీటిపారుదల రంగానికి కేటాయింపుల విషయంలో గత ప్రభుత్వంలో ప్రాధాన్యత నివ్వకపోవడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వంలో వారు తీసుకున్న నిర్ణయాలు అప్పటి ముఖ్యమంత్రి వ్యవసాయ రంగాన్ని వదలి, ఇతర రంగాలకు ప్రాధాన్యత నిచ్చారు. ఒక దశలో ఆనాటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి వ్యవసాయం దండగ అన్నారు. నూటికి 70 మంది బ్రతుకుతున్న రంగం ఇది. ఇది దండగ అనే అభిప్రాయంలో ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వం ఈ రంగాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తుందో వారికే తెలియాలి.

సా.4.40

అదే పంథాలో వ్యవసాయ రంగాన్ని వదిలిపెట్టి హైటక్, కంప్యూటర్, సింగపూర్ అంటూ ఏదో కొద్దిమందికి మాత్రం ఉపయోగపడేటటువంటి కొన్ని రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం మూలంగా ఈ రోజు ఈ పరిస్థితి ఏర్పడింది. అనేక వేలమంది వ్యవసాయ కూలీలు, రైతులు, గతంలో ఊళ్లకు ఊళ్లు వదిలి వెళ్లిపోయిన సంఘటనలు కూడా మనకు తెలుసు. నిజంగా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలవల్ల దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆకలి చావులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇంకా పెరుగుతున్నాయి. గత ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలవల్ల ఆత్మహత్య చేసుకోవాలనేది ఏదో ఒక్క రోజులో వచ్చేది కాదు. బాధలు అనుభవించి, అనుభవించి గతంలో అనేక సంవత్సరాలుగా అప్పులలో పడిపోయి పండించుకోడానికి పంట లేక, పండినా అమ్ముకొనే గతిలేక తీసుకున్న నిర్ణయాలవల్ల చాలా ప్రాంతాలలో 2 సంవత్సరాల నుంచి అసలు పంటే లేదు. 2 సంవత్సరాలకు పూర్వం పంట పండితే అమ్ముకోడానికి దిక్కులేదు. ఈ రాష్ట్రంలో ధాన్యం కొనే నాథుడే లేడు. 200 బస్తాలు పండిన రైతు మా దగ్గరకు వచ్చి అయ్యా ఒక 50 బస్తాల ధాన్యాన్ని అమ్మించండి మిల్లులో కాని సివిల్ సప్లయిసేలో కాని కనీసం ఈ 50 బస్తాలు అమ్ముకుంటే మా జీవనం గడుస్తుంది అని 10 ఎకరాల ఉన్న రైతు కూడా దీనాతిదీనంగా అడిగిన సందర్భాలు ఉన్నాయి. అంటే పంట లేని రోజుల్లో కూడా కొద్ది పంట పండినా ఆ పంట అమ్ముకొనేటటువంటి పరిస్థితి లేదు. అంటే గత ప్రభుత్వం ఏ విధంగా పరిపాలన చేసిందో, రాష్ట్ర రైతాంగాన్ని ఏ విధంగా మోసం చేసిందో, రైతులను ఏ విధంగా ఇబ్బంది పాలు చేసిందో ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వంలో రైతులకు ఇచ్చినటువంటి విత్తనాలు కల్తీ విత్తనాలు, పురుగు మందులు కూడా కల్తీ పురుగు మందుల రైతులు అంతా బాధ పడ్డారు. దాని మీద ఎన్ని ఆందోళనలు జరిగాయి మీకు తెలియంది కాదు. గత ప్రభుత్వంలో పరిక్షా ప్రశ్నా పత్రాల నుంచి రైతులు పండించుకొనే విత్తానాలు, పురుగుల మందులు అన్ని కల్తీల మయంగా అయినాయి. భారత దేశంలో రైతుల పరిస్థితి దీనాతిదీనంగా ఉన్నది. ఎందుకంటే కొన్ని ప్రాంతాలలో వరదలు, కొన్ని ప్రాంతాలలో తుఫానులు, కొన్ని ప్రాంతాలలో కరువుకాటకాలు, యావరేజిన 5 సంవత్సరాలు తీసుకుంటే రైతులు అందులో 2 1/2 సంవత్సరాలలో మించి సరైనటువంటి పంట దక్కనటువంటి పరిస్థితి ఉంది. మిగిలిన కాలంలో కూడా ప్రకృతి వైపరీత్యాలవల్ల ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలవల్ల రైతు సకాలంలో నీరు అందని పరిస్థితి ఉంది. పంటలు వేసుకున్నా నష్టపోయిన రైతాంగం కూడా వున్నది. ఈ రాష్ట్రంలో నీటి కొరతలేదు. కృష్ణా, గోదావరి నదులు ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రాన్ని రైతులను దృష్టిలో పెట్టుకొని, రైతులకు నీరు కావాలి, నీరు కావాలంటే సక్రమంగా ప్రాజెక్టులు కట్టి నీటిని నిల్వ చేసుకొంటే ఆ నీటి ద్వారా రాష్ట్రంలో రైతాంగం, ముందుకు వెళుతుంది. తద్వారా పంట పండడం మూలంగా రైతులు తదితరులు ముందుకు వెళ్తారు అనే ఉద్దేశ్యంతో అనేక ప్రాజెక్టులు కట్టడం మీకు తెలుసు. నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కట్టినా గోదావరి బ్యారేజి రీబిల్టు చేసినా ప్రకాశం బ్యారేజి కట్టినా ఇవి అన్నీ రైతులను దృష్టిలోపెట్టుకొని చేసినవే. ఆ నాడు ప్రపంచ బ్యాంక్ అప్పులు కాని, డబ్బు ఉన్న వ్యక్తులు కాని లేని రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్న డబ్బుతో ఇంత భారీ ప్రాజెక్టులు కట్టడం జరిగింది. గత ప్రభుత్వం 16 సంవత్సరాల పరిపాలనలో రైతాంగానికి సంబంధించి ఒక్క ప్రాజెక్టు కూడా కట్టకుండా రైతులను మభ్యపెట్టి అనేక వేల కోట్ల రూపాయలు తెచ్చి రైతులకు ఉపయోగపడకుండా చేసింది. వేల కోట్ల రూపాయలు ఏమి అయిపోయినాయి తెలియదు. ఈరోజు కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు శ్రేయస్సే ఈ రాష్ట్ర శ్రేయస్సే అని ఆలోచించి చేశారు. ఈ రోజు రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా అయిన తరువాత మళ్లీ రైతులు బ్రతకాలి, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రైతు బాగుండాలనే ఉద్దేశ్యంతో అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేయాలని, వృధాపోయే నీటిని నిల్వ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడానికి పూనుకున్నారు. నిజంగా మనకు గోదావరి జలాలు రాజమండ్రి దగ్గర అనేక వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రం పాలవుతున్న నీటిని సద్వినియోగం చేసుకుంటూ, అటు కృష్ణా డెల్టా కాని ఇతర డెల్టాలకు కానీ నీరు మళ్లించాలని దాని వల్ల మన రైతాంగానికి పెద్ద ఎత్తున ఉపయోగంగా ఉంటుంది అని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు. మీకు తెలుసు గత ప్రభుత్వం చేసిన విపరీతమైన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ కట్టలేకపోయినా

రైతు క్షేమం కావాలి, రైతే రాజు, రైతు బాగుండాలి, రైతు కూలీలు బాగా ఉండాలని ఉద్దేశ్యంతో ఇవాళ అనేక వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రాజెక్టులు నిర్మాణం చేయడానికి పూనుకోవడం జరిగింది. ఈరోజు ప్రారిశ్రామిక రంగం కూడా ఈ రాష్ట్రంలో అదోగతిపాలు అయిపోయింది . గత ప్రభుత్వం తీసుకొన్న కొన్ని తప్పుడు నిర్ణయాల వల్ల అటు వ్యవసాయ రంగం నుంచి కొంతమంది, పరిశ్రమల నుంచి తరలి వెళ్లారు. ఇవాళ వాళ్లు రోడ్డున పడ్డారు. మళ్లీ వ్యవసాయ రంగం పూనుకుంటే నే రైతు ముందుకు వస్తేనే కాని బాగుపడదు అనే ఉద్దేశ్యంతో రైతు క్షేమం ఆలోచించి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజశేఖరరెడ్డిగారు ఉచిత విద్యుత్ విధానం పెట్టారు. అనేక మెట్ట ప్రాంతాలలో ఉన్న రైతులు కరెంటు ద్వారా పంట పండించుకుంటూ కరెంటు బిల్లులు కట్టలేక పంట సరిగా పండక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారికి ఉపశమనం కావాలనే ఉద్దేశ్యంతో రైతులకు ఉచిత విద్యుత్ ప్రకటించిన రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రికాగానే ప్రమాణం చేయిగానే అంతకు ముందు ఉన్న 1200 కోట్ల రూపాయల రైతు బకాయిలను రద్దు చేయడం జరిగింది. ఈరోజు ఉచిత విద్యుత్ పేరుతో రైతులకు ఉపశమనం కల్గాలనే ఉద్దేశ్యంతో సంవత్సరానికి 450 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతోంది.
సా. 4.50

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రైవేట్ రుణాల మీద మారిటోరియం కూడా విధించడం జరిగింది. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు గత ప్రభుత్వంలో చెప్పడమే గాని చేసిందేమీ లేదు. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రు. 1 లక్షా 50 వేల చొప్పున యివ్వడం జరిగింది. వారికి డిఆర్డిఏ లోన్స్ యివ్వడమే గాక పక్కా, ఇళ్లు కట్టించి యిస్తామని అన్నారు. 3 సంవత్సరాల్లో 8 ప్రాజెక్టులు, 5 సంవత్సరాల్లో 18 ప్రాజెక్టులు, మొత్తం 26 ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఈ ప్రభుత్వం దృఢ సంకల్పంతో వుంది. ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తేనే రాబోయే కాలంలో రైతు నిశ్చింతగా వుంటాడు. తాను వేసుకున్న పంటకు నీరు తప్పకుండా లభిస్తుందని, పంట చేతికి వస్తుందనే ఆశ రైతుకు కలుగుతుంది. వేసిన పంట మధ్యలో ఎండిపోకుండా వుండాలంటే నీరు కావాలనే వుద్దేశంతో 26 ప్రాజెక్టులను ఈ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో ఎంపిక చేసుకొని నిర్మాణం చేయడానికి ముందుకు వచ్చింది ప్రభుత్వం . డ్రిప్ యిరిగేషన్ విషయంలో 90 శాతం సబ్సిడీతో అమలుచేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. వేరుశనగ మొదలైన మెట్ట పంటలకు పెద్ద ఎత్తున సబ్సిడీ మీద విత్తనాలను సరఫరా చేయడం జరిగింది. బయోడీజిల్ ప్లాంట్స్‌ను కూడా ఎంకరేజ్ చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత ముఖ్యమంత్రిగారు మేఘ మధనం గురించి చెప్పడమే గాని చేసింది లేదు. ఈ ప్రభుత్వంలో రైతుకు ఉపయోగపడే విధంగా మేఘమధనం కూడా చేయడం జరిగింది.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

వారు చెప్పారే కాని చేయలేదు. కానీ మేము చేశాము. చేసిన వెంటనే ఫలితాలు రాకపోవచ్చు. కానీ కొంతవరకు ఫలితాలు వచ్చాయి. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ....

( శ్రీమతి పి. అరుణ నుండి యింటరప్షన్స్ )
అమ్మా, మీకు అవకాశం వస్తుంది, మాట్లాడవచ్చు. అధ్యక్షా, అరుణగారికి అవకాశం యివ్వండి.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం): అధ్యక్షా,

శ్రీ బి. వేదవ్యాస్: అధ్యక్షా, వారు గతంలో విద్యుత్ శాఖ మంత్రే కాని వ్యవసాయ శాఖ మంత్రి కాదు. విద్యుత్ శాఖ కూడా ఆయనకు తెలియదు.

శ్రీ కె. సుబ్బారాయుడు: వారు మేఘ మధనం గురించి చెబుతూ వుంటే మా సభ్యులు ఏమీ అనలేదు. అసెంబ్లీలోకి నీళ్లు వస్తున్నాయి. కంట్రోల్ చేస్తే బాగుంటుందని మాత్రమే చెప్పడం జరిగింది.

శ్రీ బి. వేదవ్యాస్ : వారి హయాంలో రైతుల కన్నీళ్లు ఎక్కడివరకు వచ్చాయో నాకైతే తెలియదు. రైతులు మాత్రం ' ఈ ప్రభుత్వం వుంటే లాభం లేదు. ఈ ప్రభుత్వం మారితే గాని రైతులకు రక్షణ లేదు' అనుకొని రైతులంతా కళ్లనీరు పెట్టుకొని ఆ ప్రభుత్వాన్ని సాగనంపారు అధ్యక్షా. ప్రజలు వారిని ఏ స్థాయికి తీసుకువెళ్లారంటే 47 సంఖ్యకు తీసుకువెళ్లారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడూ రైతుల విషయంలో ముందే వుంది. ఈనాడు కేంద్రప్రభుత్వం కూడా వ్యవసాయానికి సంబంధించి అనేక వేల కోట్ల రూపాయల సహకార సబ్సిడీ, ఎరువుల సబ్సిడీ రు. 12,600 కోట్లు యివ్వడం జరిగింది. ఎక్సయిజ్ సుంకం విషయంలో రిఫార్మ్స్ తెచ్చారు. సేద్యపు భూమికి సంబంధించిన పథకాలు తెచ్చారు. అంతేకాకుండా వ్యవసాయ పరిశోధనలకు రు. 1000 కోట్లు కేటాయించడం జరిగింది. అధ్యక్షా, గత ప్రభుత్వంలో టెక్నికల్ క్వాలిఫికేషన్స్ లేకుండా , వ్యవసాయం అంటే ఏమిటో తెలియకుండా , వ్యవసాయ పరిజ్ఞానం లేకుండా వున్న వారిని మండల్ ఆఫీసర్స్‌గా అపాయింట్ చేశారు. పదవ తరగతి, యింటర్మీడియేట్ చదివిన వారిని కనీసం విత్తనం అంటే ఏమిటో తెలియని వారిని అగ్రికల్చరల్ ఆఫీసర్స్‌గా నియమించారు. వారిని ఎవరు నియమించారో ఏవరికీ తెలియదు. అగ్రికల్చర్ బియస్‌సి, ఇతరత్రా చదివిన వారిని అందరినీ మా ప్రభుత్వంలో తీసుకోవడం జరిగింది. పదవ తరగతి , ఇంటర్మీడియేట్ చదివి వ్యవసాయానికి సంబంధించిన అవగాహన లేని వారిని మాత్రమే మేము తీయడం జరిగింది. వ్యవసాయానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతో పని చేస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగంలో ఎన్నో రకాలుగా నష్టపోవడం జరిగింది. అంతకుముందు వ్యవ సాయరంగంలో ముందున్న మన రాష్ట్రం ఏ స్థానానికి దిగజారి పోయిందనేది చూద్దాము. 1980లో సంవత్సరానికి ఆరు శాతం చొప్పున వ్యవసాయోత్పత్తులు పెరిగాయి. కానీ తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో వ్యవసాయోత్పత్తులు 1.5 శాతానికి పడిపోయాయి. 6 శాతం ఎక్కడో 1.5 శాతం ఎక్కడో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. వారి హయాంలో వ్యవసాయ రంగాన్ని నెగ్లెక్ట్ చేశారు. వ్యవసాయానికి ఉపయోగపడే నీటిపారుదల శాఖను, వ్యవసాయదారునికి ఉపయోగపడే సహకార రంగాన్ని వారు ఎంత నిర్వీర్యం చేశారంటే గత పది సంవత్సరాలుగా సహకార రంగంలో ఎన్నికలు లేకుండా చేశారు. దాన్ని నిర్వీర్యం చేసి ఈనాడు సహకార శాఖ వుంటుందా లేదా అనే పరిస్థితికి తెచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దేశంలో మరెక్కడా లేని విధంగా రైతులకు ఐదు శాతం వడ్డీకి రుణాలు యివ్వాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

గతంలో రైతులు అనుభవించిన బాధలను దృష్టిలో పెట్టుకొని దేశంలో మొట్టమొదటిగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత ప్రభుత్వంలో రిబేట్ రూపంలో 1998 నుండి 2003 వరకు రు. 378 కోట్లు అదీ ఎగ్రికల్చరల్ మార్కెటింగ్ సెస్ నుండి యిచ్చారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 96 నెలల్లో సుమారు రు.500 కోట్లు వడ్డీ రాయితీ యివ్వడం జరిగింది. వ్యవసాయానికి సంబంధించి డిసిసిబిలకు మేము వచ్చిన తరువాత రు. 545 కోట్లు యివ్వడం జరిగింది. వారు తొమ్మిది సంవత్సరాల్లో చేయలేని పనిని మేము తొమ్మిది మాసాల కాలంలో రైతులకు చేశాము అధ్యక్షా. కొత్తగా తొమ్మిది జిల్లాలలో ఐసిడియస్ ప్రాజెక్టులను కూడా పెట్టడం జరిగింది. గత ప్రభుత్వంలో కోఆపరేటివ్ బ్యాంక్స్ ఎన్ని మూతపడిపోయాయో చూడండి. కృషి బ్యాంక్, వాసవిబ్యాంక్ , ప్రూడెన్షియల్ బ్యాంక్, చార్మినార్ బ్యాంక్ ఈ రకంగా చాలా కోఆపరేటివ్ బ్యాంక్స్ మూతపడ్డాయి. ఆ ఖాతాదారులంతా ఏమయ్యారో , ఎన్ని యిబ్బందులు పడుతున్నారో గమనించవలసిందిగా కోరుతున్నాను. ఈనాటికి దానికి సంబంధించిన వ్యక్తులు ఎక్కడ వున్నారో తెలియని పరిస్థితులు వున్నాయి. ఈనాడు మొత్తం కోఆపరేటివ్ వ్యవస్థను రివైవ్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వంలో సొసైటీస్ అన్నీ అవినీతిమయం అయినాయి. రైతులు తమ షేర్ క్యాపిటల్ పెట్టి, తీసుకున్న లోన్స్‌కు

వడ్డీలు కట్టి డెవలప్ చేసిన సొసైటీస్ వారి కాలంలో అవినీతిమయం అయినాయి. వాటన్నింటిని రివైవ్ చేయడం మా ప్రభుత్వానికి తలకు మించిన భారంగా మారింది.

సా.5.00

అధ్యక్షా, నేనొకటి చెబుతున్నాను. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల చేసిన నిర్వాకం వల్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని సహకార సంస్థల అభివృద్ధి పదవ స్థానానికి దిగజారిపోయింది. గతంలో ఇది రెండవ స్థానంలో వుండగా పదవ స్థానానికి దిగజారిపోయింది. అధ్యక్షా, ఇది నేను చెప్పే మాట కాదు. లెటర్ No.FNQ.16015-1-99.Agrl. Govt. of India, Planning Commission Division వారు చెప్పిన మాట అధ్యక్షా. ఈ రాష్ట్రం సహకార రంగం అభివృద్ధి విషయంలో పదవ స్థానానికి దిగజారడమే కాకుండా developed stage నుండి under developed స్టేజ్‌కు దిగజారిపోయిందనే మాట కూడా వారు చెప్పడం జరిగింది. ఇక పశు సంవర్ధక శాఖను ఏవిధంగా నిర్వహించారంటే చాలా ఘోరంగా ఆ శాఖ తయారయ్యింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు పశు సంవర్ధక శాఖలో నియమించినడాక్టర్ పోస్టులు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ పోస్టులన్నీ రద్దయ్యాయి. బడ్జెట్ కేటాయింపులే లేవు. అధ్యక్షా, ఒక ఉదాహరణ చెబుతాను. నా నియోజకవర్గంలో చిన్న గొల్లపాలెం అనే ఒక ఐల్యాండ్ వుంది. ఆ ఐ ల్యాండ్‌కు లాంచీల మీదే వెళ్లి రావాల్సి వుంటుంది. అక్కడ 18 వేల జనాభాతో పాటు అనేక వేల పశువులు కూడా వున్నాయి. మనుషులకు జబ్బు చేస్తే లాంచీలమీద వెళ్లి రావచ్చు. కాని పశువులకు జబ్బు చేస్తే లాంచీల మీద తీసుకెళ్లి తీసుకురావడం కష్టమౌతుందనే ఉద్దేశంతో 1992-93లో అధికారంలో వున్న ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ ఒక లైవ్ స్టాక్ సెంటర్‌ను ఏర్పాటు చేసి లైవ్‌స్టాక్ అసిస్టెంటును కూడానియమించగా తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ఆ సెంటర్‌ను ఎత్తివేసి తాళాలు వేశేశారు. ప్రస్తుతం పశువులకు జబ్బు చేస్తే గంటో రెండు గంటలో ప్రయాణం చేసి భీమవరం వెళ్లాల్సివస్తున్నది. వాళ్లు ప్రజలవద్దకే పాలన అన్నారు. ప్రజల కోసమే మేమున్నారు. కాని నోరు లేని పశువులను కూడా కనీసం పట్టించుకోలేని పరిస్థితి ఆ ప్రభుత్వంలో వుందని తెలియజేస్తున్నాను. ఈ రోజున కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పోస్టులను భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకోవడమే కాకుండా బడ్జెట్ కేటాయింపులు కూడా ఎక్కువ చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో ఈ శాఖలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిన వారు గొప్పగా చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటైన విషయం. గత తొమ్మిది సంవత్సరాల్లో జరిగిన తప్పులను సరిదిద్దడానికి చాలా సమయం పడుతుంది. ఇక ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ విషయానికి వస్తే మన రాష్ట్రంలో ఈ మధ్య త్సునామీ వచ్చిన తరువాత మత్స్యకారుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 40 వేల రూపాయల చొప్పున వాళ్లకు ఇళ్లు కట్టించడానికి నిర్ణయం తీసుకోవడమే కాకుండా వారి జీవనోపాధి కోసం బోట్లను, వలలను కూడా ఇవ్వడం జరుగుతున్నది. అధ్యక్షా, ఈ ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి గత ప్రభుత్వం చాలా చక్కటి కార్యక్రమం చేశారు. బహుశాఇది ఎక్కడా విని వుండరు. దీనిపై చాలా పెద్దయెత్తున పబ్లిసిటీ కూడా ఇచ్చారు. అదేమంటే వీరు సముద్రంలో రొయ్య పిల్లల్ని వదిలారు. సముద్రంలో రొయ్య పిల్లల్ని వదలడమేమిటో మాకు అర్థం కాలేదు. సముద్రమే రొయ్యల మయం, చేపల మయం. అలాంటప్పుడు వాళ్లు ప్రత్యేకించి సముద్రంలో రొయ్య పిల్లల్ని వదులుతున్నట్లు పెద్దయెత్తున పబ్లిసిటీ కూడా చేశారు. ఆ రొయ్య పిల్లల్ని నిజంగా వదిలారో లేదో తెలియదు కాని సముద్రంలో వేటకు వెళ్లిన వాళ్లకు ఆ రొయ్య పిల్లలు దొరకలేదు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే వాళ్లు చేసింది ఇంతా అంతా కాదు. ఇక బడ్జెట్ కేటాయింపులు చూస్తే వాళ్లు చెప్పింది ఒకటి చేసింది ఒకటి. ఈ మధ్య కాలంలో నేను కొన్ని జిల్లాలలో చూశాను. గత మూడు సంవత్సరాల బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే కేటాయింపులు ఎట్లా వున్నాయంటే కేటాయింపులు మాత్రం చాలా పెద్దయెత్తున జరిగాయి. కాని రిలీజెస్ మాత్రం అరకొరగా చేశారు. అదేవిధంగా పనులు కూడా అరకొరగానే చేశారు. ఆ పనులు కూడా ఎట్లా వున్నాయంటే...... సముద్రంలో రొయ్య పిల్లల్ని వదిలిపెట్టటం లాంటి కార్యక్రమాలు చేశారు తప్పితే ఉత్పాదకతకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయలేదు.

మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకున్న కార్యక్రమాల వల్ల కాని, చేసిన నిర్ణయాల వల్ల కాని ఇవ్వాల్టికివ్వాళ సత్ఫలితాలు కనపడకపోవచ్చు కాని మున్ముందు వాటి యొక్క ఫలితాలు కనబడతాయి. గత తొమ్మిది సంవత్సరాల్లో

వెనుకబడిపోయిన రంగాలకు ఆర్థిక మంత్రి రోశయ్య గారు దయతో ఎక్కువ కేటాయింపులు ఇస్తేనే కాని ఈ అభివృద్ధి ఫలాలు సత్వరమే అందుతాయి. కాని గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయంతో ఇరిగేషన్ రంగానికి ఎక్కువ కేటాయింపులు చేయడం జరిగింది కాబట్టి తీర ప్రాంతాలలోని కాలువల విషయంలో కూడా శ్రద్ధ తీసుకోవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. సాధారణంగా క్రిష్ణా బేసిన్‌లోని తీర ప్రాంతాలలో వున్న కెనాల్స్ బాగా వుంటాయని అందరూ అనుకుంటారు. కాని మా ప్రాంతంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్లఒక్క కాలువ కూడా సరిగా లేదు. చివరి భూములకు నీరందని పరిస్థితి వుంది. వరదలు వచ్చినప్పుడు గట్లు తెగిపోయి నీరు సముద్రంలో వదిలేసే పరిస్థితుల్లో కూడా కాలువలకు పూర్తి స్థాయిలో నీరు వచ్చే పరిస్థితి లేనందువల్ల చివరి భూములకు నీరు అందని పరిస్థితి వుంది. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇరిగేషన్ నుండి నీటి సంఘాల పేరుతో ఎంతో డబ్బు వృథా చేయడయడం జరిగింది. ఇరిగేషన్‌కు సంబంధించిన కాలువల పనులు కాని, నీటి పారుదలకు సంబంధించి ఆయకట్టు వివరాలు లాంటి విషయాలు కాని టెక్నికల్ సబ్జెక్ట్‌కు సంబంధించిన అంశాలు. అందులో ఆయకట్టు లెవెల్ ఎంతుండాలి, తూముల లెవెల్ ఎంతుండాలి అనే విషయాలకు ఖచ్చితమైన లెక్కలుంటాయి. కాని తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ నీటి సంఘాల పేరు మీద సమర్థతలేని వారికి అధికారాలిచ్చి నిజంగా అధికారులను నపుంసకులుగా చేశారు. ఈ నీటి సంఘాల వాళ్లు ఇలాంటి విషయాల్లో సరియైన కొలతలు లేకుండా వాళ్లిష్ట మొచ్చిన విధంగా పనులు చేసి మొత్తం వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల శ్రేయస్సును దృ ష్టిలో పెట్టుకొని గతంలో అస్తవ్యస్తమైన వ్యవస్థకు అవసరమైన మరమ్మతులు పూర్తి స్థాయిలో చేపట్టి చివరి భూములకు నీరు అందే విధంగా మరియు మంచి నీరు కూడా అందని ప్రాంతాలకు మంచినీటిని విడుదల చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నది. వ్యవసాయ రంగానికి సంబంధించి గత ప్రభుత్వం తీసుకున్న అవకతవక నిర్ణయాల వల్ల అగ్రికల్చరల్ స్టాఫ్ ఫీల్డ్‌కు వెళ్లి రైతులు వేయవలసిన పంటల గురించి , లేదా ఉప్పునీటి (selinity) ప్రాంతాలలో అవసరాన్ని బట్టి ప్రత్యామ్నాయ పంటలు వేయటం గురించి రైతులలో నమ్మకం, సరియైన అవగాహన కల్పించే పరిస్థితి లేకుండా పోయింది. ఈ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి విషయాలన్నిటిపై దృష్టి సారించి వాటిని సరిదిద్దే చర్యలుచేపడుతున్నది. ఇంకా కొన్ని రంగాలకు అధిక కేటాయింపులు చేసి వాటిని అభివృద్ధి చేయవలసిన అవసరముందని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి.నరేందర్ రెడ్డి (మహబూబాబాద్)ః అధ్యక్షా, నేను కొత్త సభ్యుణ్ని కాబట్టి నాకు కొంత టైం ఎక్కువివ్వాలి. ఎందుకంటే గవర్నమెంటు వైపు నుండి ఇంతకు ముందు మాట్లాడిన మిత్రులు పోయిన సంవత్సరం బడ్జెట్ డిమాండ్ల గురించి మాట్లాడుతూ మమ్మల్ని విమర్శించినప్పుడు మా తప్పుల గురించిచెప్పారనుకున్నాము. ఈ సంవత్సరంబడ్జెట్ డిమాండ్లపై జరిగిన చర్చలో వారి ప్రభుత్వం వచ్చాక వారు చేసింది చెప్తారనుకుంటే మళ్లీ మా తెలుగుదేశం పార్టీని విమర్శించడంతో సరిపోయింది ఇప్పుడు వారు చేస్తున్న పనుల గురించి చెప్పే పరిస్థితి కనపడలేదు. అందుకే దయచేసి నాకు కొంత టైం ఎక్కువ ఇవ్వండి.అధ్యక్షా, రాష్ట్రంలో నూటికి 65 శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారనేది వాస్తవం. ఇది అందరికీ తెలిసినవిషయమే. వరుసగా నాలుగు సంవత్సరాలు కరువు బారిన పడిన రాష్ట్ర రైతాంగం దిక్కు తోచని స్థితిలో వున్న ఈ సమయంలో ఈ శాసన సభ ద్వారా మాకు ఏమైనా న్యాయం జరుగకపోతుందా అని రైతాంగం ఎదురుచూస్తున్నది. వాస్తవంగా ఈనాడున్న పరిస్థితుల్లో లాస్టియర్ పడిన వర్షాల కన్నా ఈ సంవత్సరం పడిన వర్షాలను పోలిస్తే అంతో ఇంతో మంచిగానే కురిశాయి. అయినప్పటికీ మనం ఒకసారి చూసినట్లయితే 2003-04 వ సంవత్సరంలో 43.03 లక్షల హెక్టార్ల సాగు విస్తీర్ణం వుంది. ఈ సంవత్సరం కాస్తో కూస్తో సఫిసియంట్‌గా వర్షాలు కురిసినప్పటికీ 2004-05 సంవత్సరంలో సాగు విస్తీర్ణం 39.91 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది.
సా.5.10

గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఎలోకేషన్స్ పెంచామని అంటున్నారు. కాని వాస్తవంగా లాస్ట్ ఇయర్ టోటల్ బడ్జెట్ ఏ రేషియోలో పెట్టారో ఈనాడు ఆ రేషియో కన్నా తగ్గింది. లాస్ట్ ఇయర్ బడ్జెటు ఎలోకేషన్స్ 3.1పర్సంటేజీ వుంటే ఈ

సంవత్సరం 2.8 శాతానికి తగ్గించారు. కృష్ణా బేసిన్‌లో శ్రీశైలం రిజర్వాయర్ దగ్గర లాస్ట్ ఇయర్ కన్నా ఈసారి వాటర్ ఎక్కువగా వచ్చింది. లాస్ట్ ఇయర్ 156 టిఎంసి లుండగా, ప్రొడక్టివిటీ 86.49 లక్షల మెట్రిక్ టన్నులున్నది. కాని ఈనాడు 515 టిఎంసి ల నీరు వస్తే ప్రొడక్టివిటీ మాత్రం 77.8 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గిపోయింది , ఈవిధంగా తగ్గడానికి కారణమేమిటి? 156 టిఎంసి ల వాటర్ వచ్చినపుడు మేము చక్కగా వాటర్ మేనేజ్‌మెంటు చేసుకుని సాగర్ ఆయకట్టు క్రింద 22 లక్షల ఎకరాలకు ఒక పంటకు మంచిగా నీరు ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ఈనాడు 515 టిఎంసి ల నీరు వచ్చినా ఒక్క పంటకు కూడా నీరు సరిగా ఇవ్వలేదు. జోన్-1, 2, 3 క్రింద దాదాపు ఐదారు లక్షల ఎకరాలలో పంటలు ఎండిపోయిన పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించింది. ఎన్నికల సమయంలో రెండు పంటలకు నీరు ఇస్తామని చెప్పారు. 156 టిఎంసి ల నీరున్నపుడే మేము కష్టపడి వాటర్ మేనేజ్‌మెంటు చేసుకుని , ప్రాపర్‌గా యుటిలైజ్ చేసుకుని పంటలు పండించడానికి ప్రయత్నం చేస్తే, వీళ్లు ఎన్నికల ముందు ఊరూరు తిరిగి రెండు ఓట్లు వేయండి, రెండు పంటలకు నీరు ఇస్తామని చెప్పి, ఆ తర్వాత రైతాంగాన్ని మోసం చేసి కనీసం ఒక్క పంటకు కూడా సరిగా నీరు ఇవ్వని పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించింది. రెండు ఓట్లు వేయండి, రెండు పంటలు అని స్లోగన్స్ ఇచ్చారు వీళ్లు ఎన్నికల ముందు.

2003-04 కు 2004-05 కు గ్రోత్ రేట్ చూస్తే, 2003-04లో 17 శాతం గ్రోత్ రేటుంటే, 2004-05లో 5.6శాతం నెగెటివ్ గ్రోత్ రేటు రికార్డు అయింది. ఎకనామిక్ సర్వే లోనే అది వాస్తవంగా కొట్టొచ్చినట్లు మీరే చూపిస్తున్నారు. మేము పెంచామని అంటున్నారు, మరి దేంట్లో పెంచారనే విషయం మీకే తెలియాలి. లాస్ట్ ఇయర్‌కు ఈ సంవత్సరానికి చూస్తే, లాస్ట్ ఇయర్ మూడవ వంతు నీరుండేది. పోయిన సారి 156 టిఎంసి లతో ఆ ప్రొడక్టివిటీని తీసుకొస్తే, ఈనాడు 515 టిఎంసి లు పెట్టుకుని కూడా పంటలు పండియ్యలేని పరిస్థితి ఈనాడుంది.

అధ్యక్షా, రైతాంగానికి ఉచిత విద్యుత్‌ను ఇస్తామని చెప్పి, ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసినట్లుగా ప్రవర్తించారు వీళ్లు . మెట్ట ప్రాంతాలలో వాటర్ లెవెల్స్ పూర్తిగా తగ్గిపోయాయి . నీరు లోతుకు పోయింది కాబట్టి నాలుగైదు ఎకరాలకు కూడా మూడు నాలుగు బోర్లు వేసి పంటలు వేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఈనాడు మూడు బోర్ల కంటె ఎక్కువ వుంటే వారికి ఉచిత విద్యుత్ వర్తించదని ఈ ప్రభుత్వం చెబుతోంది. రైతులకు ఎంతో చేస్తామని చెప్పారు. అధికారంలోకి రాగానే విత్తనాలపై సబ్సిడీ ఎత్తేశారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో కొన్ని విత్తనాలకు యాభై శాతం వుంటే, కొన్ని విత్తనాలకు ఇన్‌పుట్ సబ్సిడీ కలుపుకుని దాదాపు 90 శాతం సబ్సిడీ ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది.

అధ్యక్షా, ఈనాడు రైతులు వర్షాలు లేక ఇబ్బందులు పడుతుంటే, నకిలీ విత్తనాలు ఒక శాపంగా మారాయి. ఈరోజు రాష్ట్రంలో ఎక్కడ చూసినా నకిలీ విత్తనాలే కనబడుతున్నాయి. ఈ నకిలీ విత్తనాల వల్ల ఒక్క వరంగల్ జిల్లాలోనే పత్తి పంట విషయంలో రైతులు రూ. 60 కోట్లు నష్టపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నకిలీ విత్తనాల మూలంగా, బిటి కాటన్ విత్తనాల వల్ల దాదాపు రూ. 300 కోట్ల మేరకు రైతాంగం నష్టపోయింది. ఒక్క వరంగల్ జిల్లానే ఉదాహరణకు తీసుకుంటే, మైకో కంపెనీకి చెందిన బోల్‌గార్డ్ విత్తనాలు వేస్తే, దాదాపు 30 వేల ఎకరాలలో పంట లేకుండా పోయింది. ఆ పరిస్థితుల్లో ప్రభుత్వం ఎంక్వైరీ చేస్తామన్నది. దాని మీద ఏదైతే ఎంఓయు కమిటి వుందో, అది మొత్తం చేశామని చెప్పి 23 వేల ఎకరాలలో నష్టం జరిగిందని చెప్పడం జరిగింది. టోటల్ రిపోర్టు పత్రికలలో వచ్చివుండవచ్చు, వ్యవసాయ శాఖా మంత్రిగారికి కూడా ఆ రిపోర్టు వచ్చివుంటుంది. రికార్డులను ట్యాంపర్ చేసి, జరిగిన నష్టాన్ని తగ్గించి చూపించారు. రూ. 60 కోట్ల మేరకు రైతాంగం నష్టపోతే రూ. 3.30 కోట్లకు మేము రికమెండ్ చేశామని చెబుతున్నారు. బిటి కాటన్ విత్తనాలను ఇచ్చిన మైకో కంపెనీతో అక్కడ వున్న అగ్రికల్చర్ ఆఫీసర్స్ కొల్యూడ్ అయ్యారు. అప్పుడు పత్రికలలో, మొత్తం జిల్లా రైతాంగమంతటా ఇదే మాట . ఇలాంటి పరిస్థితుల్లో ఈ మంత్రివర్యులు కనీసం దాన్ని పర్‌స్యూ చేయకపోతే ఎలా? నేను చెప్పింది కేవలం వరంగల్ జిల్లాకు సంబంధించిన విషయమే . 45 శాతం పంట రాలేదు, 45 శాతం పంట రాని పరిస్థితుల్లో దాంట్లోంచి యాభై శాతం నష్టాన్ని మాత్రమే తీసుకుని రూ. 1495 లు మీకు

నష్టపరిహారం నిర్ధారణ చేస్తామని చెప్పారు. ఎకరాకు 3.5 క్వింటాళ్లను యావరేజ్‌గా తీసు కున్నారు. అధ్యక్షా, ఇక్కడ వున్న వాళ్లలో చాలా మంది వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లే . ఎకరాకు కేవలం 3.5 క్వింటాళ్ల పత్తి పండితే రైతులు బతుకగలరా, వ్యవసాయం చేయగలుగుతారా? అలాగైతే అసలు వ్యవసాయం చేయడ మెందుకు? యావరేజ్‌గా ఎకరాకు 3.5 క్వింటాళ్లను తీసుకుని లెక్క గట్టి రూ.3కోట్ల నష్టం జరిగిందని చెప్పారు, ఆ మూడు కోట్లు కూడా ఇస్తారో లేదో , మేము పంపి స్తామంటున్నారు. ఈరోజు రైతులను ఏమాత్రం పట్టించుకోనటువంటి పరిస్థితులున్నాయో ఒకసారి ఆలోచించాలి. ఒక్క వరం గల్ జిల్లాలోనే రైతులు ఈ బిటి కాటన్ వల్ల రూ. 60 కోట్లు నష్టపోయారు, రాష్ట్ర వ్యాప్తంగా రూ. 300 కోట్ల మేరకు రైతాంగం నష్ట పోయింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా , గత ఐదు సంవత్సరాల కాలంలో వ్యవసాయానికి రూ. 4369 కోట్లు ఖర్చు పెట్టింది. గత తొమ్మిది సంవత్సరాలలో రాష్ట్ర విద్యుత్ రంగానికి రూ. 19482 కోట్లను సబ్సిడీ క్రింద ఖర్చు చేయడం జరిగింది. రైతాంగానికి మొత్తం నాణ్యమైన కరెంటును ఇవ్వడం జరిగింది. తొమ్మిది సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనపుడు రైతాంగం రోడ్లెక్కి, ఎక్కడా కూడా క్వాలిటీ కరెంటు రాక నానా ఇబ్బందులు పడితే, మా తొమ్మిది సంవత్స రాల పరిపాలనలో నాణ్యమైన కరెంటును ఇచ్చే విధంగా దాదాపు రూ. 19484 కోట్లు ఖర్చు పెట్టి, జనరేషన్ సైడ్ గాని, ట్రాన్స్‌మి షన్ సైడ్ గాని రెండు ప్రక్కలా స్ట్రీమ్‌లైన్ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ఆరోజు తొమ్మిది గంటల పాటు కరెంటు ఇచ్చాం, ఒక్కొక్కసారి సీజన్‌లో రైతులకు కష్టాలుంటే పన్నెండు గంటలు కూడా ఇచ్చిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభు త్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నిన్న అన్ని పక్షాల వాళ్లు చర్చ చేశారు, రాష్ట్రంలో ఈనాడున్న పరిస్థితులపై మాట్లాడుతూ వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈనాడు రాష్ట్రంలో నాలుగైదు గంటలు కూడా కరెంటు లేని పరిస్థితి వుంది. మేము గతంలో రాష్ట్ర వ్యాప్తంగా సబ్‌స్టేషన్ల పరంగా గాని, ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో గాని ఎంత సిస్టమేటిక్‌గా చేశామో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఆనాడు రాష్ట్ర రైతాంగాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో, వారికి ఒక సహకార స్ఫూర్తి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రైతు మిత్ర ను ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల గ్రూపులను ఏర్పాటు చేసి, రాష్ట్ర రైతాంగం వాళ్లకు వాళ్లే పెట్టుబ డుతు సంపాదించుకోవడానికి , బ్యాంకుల్లో గాని, కోఆపరేటివ్ విధానంలో గాని పెట్టుబడులు సంపాదించుకునే విధంగా , వారిని స్ట్రెంగ్తెన్ చేయడానికి ఆనాడు మా ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ప్రతి వెయ్యి హెక్టార్లకు ఒక ఎంపిఇఓ వుండాలనే ఉద్దేశ్యంతో, ఒక వ్యవసాయ విస్తరణాధికారిని పెట్టి రైతాంగానికి అవసరమైన సలహాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఎంపిఇఓ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. 7500 మంది ఎంపిఇఓ లను నియమించి ప్రతి వెయ్యి హెక్టార్లకు ఒక ఎంపిఇఓ ను ఏర్పాటు చేస్తే, వీళ్లు ఎన్నికల ముందు ఏమి చెప్పారంటే, మేము అధికారంలో కి వస్తే మిమ్మల్నందిరినీ పర్మనెంట్ చేస్తాం, వీళ్లేదో మిమ్ములను కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకున్నారు, అలాగాకుండా మేము పర్మనెంటు ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. కాని ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏమి చేశారు? ఉన్న వాళ్లందరినీ టెర్మినేట్ చేసి రోడ్డు మీద వేశారు. ఈరోజు రైతాంగానికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడానికి గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి వ్యవస్థ లే కుండా చేశారు. వాస్తవంగా పోయిన సారి ఇక్కడ చర్చించాం . గ్రామీణ ప్రాంతాలలో మనం కమర్షియల్ బ్యాంక్స్ నుంచి, కోఆపరేటివ్ సెక్టారు నుంచి రైతాంగానికి ఇస్తున్న లోన్ ఎంత అన్నది మనం ఆలోచించుకున్నాం . ఈనాడు కమర్షియల్ బ్యాంకుల నుంచి రైతాంగానికి మేము రూ. 9వేల కోట్ల లోన్లు ఇచ్చామని వాళ్లు చెబుతున్నారు. వాస్తవంగా ఈ రూ. 9వేల కోట్లు ఎంతవరకు రైతాంగాన్ని ఆదుకున్నాయో మనం ఒకసారి ఆలోచించాలి.

(అధ్యక్ష స్థానంలో ఛైర్మన్ శ్రీ ఎ . గోవింద నాయక్ వున్నారు. )

ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయానికి సంబంధించి రైతులకు మొత్తం రూ. 35 వేల కోట్లు అవసరం వుందని అందరు వక్తలు మాట్లాడింది వాస్తవం కాదా? వీళ్లు ఇచ్చిన రూ. 9వేల కోట్లలో స్ట్రెయిటవే ఈ సంవత్సరం రైతులకు ఎంత ముట్టాయో ఒకసారి ఆలోచించాలి. మీరు కోఆపరేటివ్ సెక్టారు నుంచి ఇచ్చిన రూ. 2వేల కోట్లు గాని, కమర్షియల్ బ్యాంక్స్ నుంచి ఇచ్చిన రూ. 7వేల కోట్లు గాని ఇందులో 20 శాతం కూడా రైతాంగానికి డైరెక్ట్‌గా ముట్టలేదు.

సా.5.20

డబ్బు ఉన్న వ్యక్తులు బ్యాంకుల వద్ద కూర్చుని బుక్ అడ్జస్ట్‌మెంట్ చేసుకొని వడ్డీ మందం పెంచుకొని ఊళ్లు పంపిన విషయం మీకు తెలియదా. మీరందరూ రైతాంగం నుండి వచ్చిన వారే. ఈ పరిస్థితులలో గ్రామీణ ప్రాంతాలలో ఏమి జరుగుతుందో మీకు తెలుసు. వాస్తవాలను కప్పి పెట్టే పరిస్థితులలో మనం ఉండకూడదు. రు.9 వేల కోట్లలో రు.1 వెయ్యి కోట్లు రైతాంగానికి పోని పరిస్థితి ఉంది. వాస్తవంగా రు.35వేల కోట్లు అవసరం ఉంటే రు.9వేల కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటే మిగతా రు.25 వేల కోట్లు ఎక్కడి నుండి వస్తాయని అడుగుతున్నాను. మీరు ఆరు నెలల క్రితం మారటోరియం పెట్టారు. అందువల్ల గ్రామాలలో ప్రక్కింటి నుండి ఒక్క రూపాయి అప్పు పుట్టని పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం చేసే వారికి ఎరువుల దుకాణం, పురుగు మందుల దుకాణాలలో, పెద్ద రైతుల నుండి అప్పు తీసుకొని వ్యవసాయం చేసి పంటలు పండించిన తరువాత ఏమవుతుందో మీకు తెలియదా? మీరు గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు. ఈ రోజు ఆత్మహత్యలు జరగడానికి ఈ డెసెషన్ ఒక కారణం . మారటోరియం వల్ల రోజుకు పది మంది చొప్పున 2600 మంది చనిపోయారు. రైతులకు అప్పు దొరకని గడ్డు పరిస్థితి వచ్చింది. ఏ ఊరికి వెళ్లినా, కనీసం అప్పు దొరికే పరిస్థితి లేదు రాజశేఖరా అంటే మారటోరియం మన మంచికే రైతన్నా అంటున్నాడు సి.ఎమ్. అనే స్లోగన్ను చూశాము. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం చూస్తే ప్రాక్టికల్‌గా కొన్ని ఇబ్బందులు వచ్చే పరిస్థితి ఉంది. వరుసగా నాలుగైదు సంవత్సరాలుగా కరువు వచ్చింది. చరిత్రలో ఈ రకమైన కరువు ఎప్పుడూ చూడలేదు. గ్రామీణ ప్రాంతాలలో రైతాంగం పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ధరలు ఎందుకు ఫ్లక్చుయేట్ అవుతున్నాయి? ధరలు ఒకసారి పెరుగుతున్నాయి, ఒకసారి తగ్గుతున్నాయి. ఆ విధంగా ఎందుకు జరుగుతుందో అర్థం కావడం లేదు. ఇంతకుముందు జొన్న వేసే వారు. ఇప్పుడు డబ్బులు ఎక్కువగా పెట్టి కమర్షియల్ క్రాప్స్‌కు అట్రాక్ట్ అయ్యారు. కమర్షియల్ పంటలు వేసి, పంటలు పండిన తరువాత మార్కెట్‌కు తీసుకు వస్తే ఎంతో అధ్వాన్నంగా ఉంది. ఎకరానికి మూడున్నర క్వింటాల్సు పత్తి స్టేట్ యావరేజ్ అని అన్నారు. సైంటిఫిక్‌గా కాకుండా ప్రాక్టికల్‌గా ఆలోచించండి. ఆ విధంగా మూడున్నర క్వింటాల్సు పత్తి పండితే రైతు పండించడం ఎందుకు? వాళ్లు , జరిగిన నష్టాన్ని చూపించడానికి తప్ప ఇంకొకటి కాదు. స్టేట్ యావరేజ్ మిర్చి, కాటన్ చాలా తక్కువ చూపించారు. నష్టం జరిగిందని ఈ విధంగా చూపిస్తున్నారు. మార్కెట్లలో కమర్షియల్ క్రాప్స్ అమ్ముకునే పరిస్థితి లేదు. సిసిఐ లాంటి సంస్థలు, కాటన్ కార్పోరేషన్ గురించి సభలో చాలా చర్చ జరిగింది. అసెంబ్లీ జరుగుతుంటే సిసిఐని లైన్‌లో పెడతామని అన్నారు. కొనిపిస్తామని, 25 ఎమ్ఎమ్ ఆర్డర్సు ఇష్యూ చేయించామని అన్నారు. సిసిఐకి ఒకసారి వెళ్లండి. మార్కెట్‌లో పరిస్థితి ఎలా ఉందో తెలుస్తుంది. అసెంబ్లీలో అనే దానికి, ప్రాక్టికల్‌గా జరిగే దానికి ఎంత తేడా ఉందో తెలుస్తుంది. అసెంబ్లీ జరుగుతున్నప్పుడే మాకు న్యాయం జరగక పోతే మామూలు సమయంలో మాకు న్యాయం జరుగుతుందా? అని అంటున్నారు. ప్రతిపక్షం నుండి కాని పాలకపక్షం నుండి కాని ఏమవుతుందోనని అందరూ మాట్లాడుతున్నారు. దాని రిజల్టు లేదు. వారానికి శని, ఆది వారాలు సెలవు దినాలలో మేము గ్రామీణ ప్రాంతాలకు వెళ్లినప్పుడు మార్కెట్సుకు వెళుతున్నాము. అక్కడికి వెళితే మమ్ములను తిట్టే పరిస్థితి ఉంది. ఎందుకంటే ఒకటవ సారి, రెండవ సారి, మూడవసారి వచ్చి చెప్పారు. అయినా ఇప్పటికీ రేటు పెరగడం లేదని నిలదీస్తున్నారు. కనీసం రెస్పాన్స్ లేని పరిస్థితి ఉంది. కాటన్ గిట్టుబాటు ధరల విషయంలో ఎందుకు ఇన్ని ఆత్మహత్యలు జరుగుతున్నాయో ఆలోచిస్తే మేజర్ కారణం గిట్టుబాటు ధర . లాస్ట్ ఇయర్ కాటన్ ఏరేటు ఉంది? ఎంత ప్రొడక్షన్ వచ్చింది? ఈ రోజు ఉన్న ప్రొడక్షన్ ఎంత? ఇప్పుడున్న పరిస్థితులేమిటి? ఈ రోజు 11లక్షల 20వేల హెక్టార్లలో కాటన్ వేశారు. దీని ప్రొడక్టివిటీ దాదాపు 189 .80 లక్షల క్వింటాల్సు వస్తుంది. సిసిఐ ఆరు లక్షల మెట్రిక్ టన్సు మాత్రమే కొన్నది. వారికి సపోర్టు ప్రైస్ రు.2010లో రు.150లు తగ్గి, రు.1800 లేక రు.1900 రేటు పడింది. పదిలక్షల మెట్రిక్ టన్సు ప్రయివేటు ట్రేడర్సు కొన్నారు. వారు రు.1500 రేటుకు మించలేదు. ఇంకా నాలుగు లక్షల మెట్రిక్ టన్సు రైతాంగం దగ్గర ఉందని వ్యవసాయ శాఖ ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఉంది. వాస్తవంగా రైతాంగానికి ఏ రేటు పడిందని ఆలోచించాలి. రు.1800 కోట్లు రైతాంగానికి లాస్ట్ ఇయర్ రేటు కంటే నష్టం జరుగుతుంది. రాజకీయాలు మాట్లాడితే కాదు. రేటు డిఫరెన్సు చూసినా ఈ ఫిగర్ అర్థం అవుతుంది. రైతాంగం ఎకరానికి

మూడున్నర క్వింటాల్సు పత్తి పండిస్తే రు.1500ల చొప్పున రు.4500లు వస్తే , రైతు వ్యవసాయం చేయడం ఎందుకు? రు.4500లతో పెట్టుబడి పెట్టగలడా? కాటన్ పెట్టుబడికి రు.10 వేల నుండి రు.12వేల వరకు ఖర్చు అవుతుంది. ఈ విషయాలు రైతు కుటుంబం నుండి వచ్చే వారికి తెలుసు. ఇటువంటి పరిస్థితుల్లో వ్యవసాయ శాఖ ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం? అధికారుల విచ్చలవిడితనానికి ఒక ఉదాహరణ చెబుతాను. వరంగల్‌లో జెడి/ఎ/ మైకో కంపెనీతో కొల్యూడ్ అయి విత్తనాలతో టాంపరింగ్ చేసి ,రు.25 లక్షలు మైకో కంపెనీ నుండి తీసుకొని నష్టాన్ని రు.3 కోట్లకు చూపించారు. రు.60 కోట్ల నుండి రు.3 కోట్లకు తీసుకువచ్చిన ఘనత వరంగల్ జెడి/ఎ/కి ఉంది. అక్కడున్న మంత్రి గారికి తెలుసు. దాని మీద చర్చ జరిగింది. ఇమ్మీడియట్‌గా అతనిని సరండర్ చేయాలని అన్ని పార్టీల పరంగా చెప్పడం జరిగింది. ఇంత జరుగుతుంటే ఇంకా రెవ్యూ చేస్తున్నారా? ఈ పది నెలల నుండి వ్యవసాయ శాఖ మీద జిల్లాల వారీగా తెలంగాణా, కోస్తా, ఆంధ్ర రాయల సీమ జోనల్‌వైజ్ రెవ్యూ చేస్తున్నారా? ఆ విధానాలలో ఏమి తప్పు జరుగుతుంది? మంత్రులను తప్పు పట్టడం కాదు. ఏమి జరుగుతుందో మంత్రిగారు తెలుసుకోవాలి. పోయినసారి మేము ఒక మాట చెప్పాము. మీరు అధికారంలోకి రాకముందు ప్రతి ఒక మార్కెటుకు తిరిగి చెప్పారు. హయ్యెస్టు రేట్సున్నాయి. మా ప్రభుత్వంలో హయ్యెస్టు రేట్సున్నాయో, ఇప్పుడున్నాయో అడగండి. ఈ రోజు మార్కెట్లను సందర్శిస్తే రైతుకు ఎందుకు నష్టం జరుగుతుందో తెలుస్తుంది. వారికి ఎందుకు ఇబ్బంది కలుగుతుందో విచారణ చేశారా? ఇప్పటికైనా సిద్ధం కండి. ఆఖరి వీకెండ్ లోపల శని, ఆది వారాలలో అన్ని పార్టీల వారు కలిసి పది మంది చొప్పున టీమ్‌లుగా ఏర్పడి పది మార్కెట్లకు వెళ్లి అడుగుదాము. వారి ఇబ్బందులేమిటో తెలుసుకుందాము. ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉంటే ఎలా? అధికార పక్షం అని కాదు, ప్రతిపక్షాన్ని కూడా నిలదీస్తున్నారు. మీరేమి చేస్తున్నారని గ్రామాలలో రైతులు మమ్ములను అడుగుతున్నారు. కాటన్ పరిస్థితి తొంబై శాతం అయిపోయింది. మిర్చి ఇప్పుడిప్పుడే మార్కెట్‌కు వచ్చింది. 55 లక్షల మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు రాబోతుంది. గత సంవత్సరం రు.4వేల పైన రేటు పడింది. టమాట మిర్చికి రు.5 వేల పైన రేటు పడింది. ఈ రోజు చూస్తే రు.1500 నుండి రు.2000లు యావరేజ్ రేటు నడుస్తుంది. క్వింటాల్‌కు రు.1500 నష్టపోతున్నారు. రైతాంగానికి మిగిలే డబ్బు ఎంత? వ్యవసాయం చేస్తే వంద శాతం మార్జిన్ ఉంటుందా? ఒక్క రూపాయి పెట్టుబడి పెడితే రెండు రూపాయలు వచ్చే పరిస్థితి ఉందా? ఒక్క రూపాయి పెడితే 25 పైసలు, 50 పైసలు పెరుగుతుందనే ఉద్దేశ్యంతో చేస్తే పెట్టుబడి కూడా రాకపోతే ఎలా?

సా.5.30

ఈ రెండు పంటలు తీసుకుంటే దాదాపు రు.2,500 కోట్లు ఈ కాటన్, మిర్చి మీద నష్టపోయే పరిస్థితి ఉంది. ఇది వాస్తవం. టొబాకో, షుగర్‌కేన్, టర్మరిక్, ఆయిల్ సీడ్స్ అన్నింటి రేట్లు కూడా పడిపోయాయి. ఒక్కసారి వాస్తవంగా అన్నీ దృష్టిలో పెట్టుకొని అందర్నీ కూర్చోబెట్టి మాట్లాడమనండి. రైతాంగం చూస్తోంది. అసెంబ్లీ ఇక్కడ 45 రోజులు జరుగుతుంది. అసెంబ్లీ నడుస్తున్నప్పుడు, మనకు న్యాయం జరగకపోతే ఇక ముందు దీని గురించి అడిగే దిక్కు ఎవరుఅని రైతాంగం ఎదురు చూస్తుంది. వారేమో, మార్క్‌ఫెడ్, నాఫెడ్‌తో చేస్తామంటున్నారు. 25 రోజులవుతుంది. ఈ రోజు వరకూ చర్యలు తీసుకోకపోతే ముందు ఇక ఎప్పుడు తీసుకుంటారు. మంత్రిగారు ఢిల్లీ వెళ్లి వచ్చారు. అయిపోయింది, నాలుగు రోజుల్లో మార్కెట్ ప్రారంభమవుతుందని అన్నారు. ఇప్పటివరకూ ఏ సమాచారం లేదు. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో రు.500 కోట్లు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పెడతామన్నారు. రైతాంగాన్ని ఆదుకుంటామని అన్నారు. అప్పుడు మేము రు.100 కోట్లు పెట్టి మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌లో పార్టిసిపేట్ అయ్యాము. మార్క్‌ఫెడ్‌ని ఎంటర్ చేయించాము. ఎప్పుడయితే, రేటు పడిపోయిందో, అప్పుడు మేము రు.2,800లకు రేటు చేసి రు.80 కోట్లు పెట్టి మిర్చి కొన్నాము. అటువంటి ప్రయత్నం ఎక్కడయినా జరుగుతుందా? ఇంకో 15 రోజుల తరువాత మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఎంటర్ అయితే తప్ప న్యాయం జరగదు. కాటన్, మిర్చికి రేటు రాకపోతే ఇంక రైతాంగం ఆత్మహత్యలు ఎక్కువయ్యే పరిస్థితి ఉంది. మార్క్‌ఫెడ్ లాస్ట్ ఇయర్ రు.2,700లకు పర్చేజ్ చేస్తే, రైతాంగం అంతా ఇబ్బందిపడింది.ఇంకా ఎక్కువ పెట్టి కొంటామన్నారు. అవకాశం ఉంటే, మార్క్‌ఫెడ్ మిర్చి రేటు కనీసం రు.3,000 ఉండే విధంగా ఫిక్స్ చేసి కొనాలి. నేను ఏమీ ,

పొలిటికలైజ్ చేయడం లేదు. వాస్తవాలు చెబుతున్నాను. మంత్రిగారు అర్థం చేసుకుంటున్నారు. మేము చెప్పేదానిలో వాస్తవాలు ఉంటే వాటిని తీసుకోమనండి వేగ్‌గా మాట్లాడితే అవి తీసుకోవద్దని చెప్పండి. ప్రాక్టికల్‌గా మాట్లాడుతున్నాము. రైతాంగం కుటుంబం నుండి గ్రామీణ ప్రాంతం నుండి వచ్చాము. ఎక్కడయినా తప్పు మాట్లాడితే పక్కన పెట్టమనండి. వారు ఏదైనా తప్పు మాట్లాడితే అది కూడా ప్రక్కన పెట్టమనండి. వారికి అక్కడ, ఇక్కడ రాజకీయాలలో వ్యత్యాసాలు తెలుసు. ఇక్కడి వారు అక్కడకు వెళ్లారు. అక్కడి వారు ఇక్కడికి వచ్చారు. ఒకనాడు 26 సీట్లున్న వారు ఇప్పుడక్కడ 180 సీట్లలో ఉన్నారు. రేపు ఏమి జరగబోతుందోచెబితే అది బాగుండదు. కనీసం 4 సంవత్సరాల తరువాత కొంత నెగెటివ్ వస్తుందని అనుకున్నాము. ఈ రోజు 9 నెలలు కాకుండానే రైతులు గ్రామీణ ప్రాంతాలలో ఏమనుకుంటున్నారో ఒక్కసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈనాడు రైతుల ఆత్మహత్యల విషయం చూసినట్లయితే, ఒక్కసారి ఆలోచించాలి. ఈ నాడు ఉదయం అడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా ఇచ్చాము. 2,599 ఈ రోజు ఉదయం ఉంటే, అది గంట గంటకూ ఆ స్కోర్ పెరుగుతోంది. ఉదయం 7 గంటల స్కోర్ 2,599 అయితే, సాయంత్రం వరకూ ఆ సంఖ్య ఏడెనిమిది వరకూ పెరిగే అవకాశం ఉంది. ఇది 9 నెలల స్కోర్. ఆ రోజుల్లో 3,000 మంది చనిపోయారని చెప్పారు. వాస్తవంగా ఆ 3,000 మంది మా ప్రభుత్వం ఉన్నప్పుడు చనిపోతే ఎంత మందికి వీరు ఎక్స్‌గ్రేషియా ఇచ్చారో చెప్పమనండి. రామకృష్ణారెడ్డిగారి కమీషన్ లెక్కలు చెప్పిందో ఒక్కసారి ఆలోచించమనండి. మాయమాటలు చెప్పి 3,000 మంది చనిపోయారని ఊరూరా తిరిగి చెప్పి, వారికి ఎక్స్‌గ్రేషియా వీరు ఇచ్చారా? ఉదయమే మిత్రులు కేశవ్‌గారు మాట్లాడుతూ, అనంతపురంలో సోనియాగాంధిగారు వచ్చినప్పుడు ఎంత మందికి ఇప్పించారు? రు.1.50 లక్షలు ఇవ్వవలసిన అవసరం లేదా? ఏ ఫిగర్ అయితే పెద్దలు సోనియాగాంధిగారితో ఇప్పించారో అవి వాస్తవాలు కాదా? ఇలా అయితే ఎక్కడ నమ్మకం కలుగుతుంది? వరంగల్ జిల్లాలో సోనియాగాంధి వచ్చారు. ఇచ్చారు. అది వాస్తవాలు కాదా, అక్కడ 200 మంది ఆత్మహత్యలు చేసుకుంటే ఎందుకు రారు. హైదరాబాదువరకే పరిమితమవుతే ఎలా? రేపు వారు వచ్చేటప్పుడు గ్రామీణ ప్రాంతాలకు నాలుగైదు సెంటర్లలోకి తీసుకువెళ్లి చూపించమనండి. అప్పుడు, ఇప్పుడు ఏమి జరిగిందో చెప్పమనండి. ఆ రోజుల్లో అనంతపూర్, వరంగల్లులో జరిగిన వాస్తవాలు చెప్పాను. మేము తమ ద్వారా అడిగేదేమంటే, రైతు ప్రభుత్వం అనే వారు ఎవరున్నా, వారు, మేము ఎవరు మాట్లాడినా, వాస్తవాలు వినమంటున్నాను. రైతాంగానికి న్యాయం చేయమని అడుగుతున్నాము. 2,500 ఫిగర్‌లో, ఈ రోజు పేపర్లో వచ్చింది 1,100. కానీ, 500, 600 ఒప్పుకున్నాము. మిగతావి వేగ్‌గా ఉందని వారన్నారు. రఘువీరారెడ్డిగారు, పెద్దలు రాజశేఖరరెడ్డిగారు మా వారు మాట్లాడితే ఏమి అంటారంటే, ఎక్కడ జరిగినా అది మామూలే, జరిగిఉండవచ్చుఅని మావారంటే , అయ్యయ్యో రైతులను ఏమంటున్నారు. రైతులు చనిపోతే అలా అంటారాఅనిఅనే వారు. ఆదే రఘువీరారెడ్డిగారంటారు రైతులు పెళ్లి చేసుకొని చనిపోతున్నారు, కట్నాలు ఇవ్వలేక ఆడంబరాలకుపోయి చనిపోతున్నారని అంటారు. వారు మాట్లాడితే ఒక మాట, మేము మాట్లాడితే ఒక మాటనా? ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. నేను, బడ్జెట్ చర్చ రోజున విన్నాను. వారు మాట్లాడుతూ, నేను పొలంబాటలో పోయి రైతుల మధ్య భోజనం చేస్తానని చెప్పారు . అలా ఒక్కసారి తప్ప మరెప్పుడయినా చేశారా? ఆరోజు వారి ఫోటో పేపర్లో చూసాము. పొలాల్లో వారు రావాలని అందరూ ఎదురు చూస్తున్నారు.తిండి పెట్టడానికి కూడా వారందరికి కష్టమే. అయినా పాపం వీరి కొరకు వారంతా ఎదురుచూస్తున్నారు. ఒక్కసారే వెళ్లినట్లు స్టేట్‌మెంట్ ఇచ్చారుతప్ప మళ్లీ వెళ్లారా? ఏ జిల్లాలో అయిన రైతుల మధ్య వెళ్లి భోజనం చేశారా? ఇక మేఘ మథనం విషయానికివస్తే, వర్షాలు పడే ప్రయత్నం చేసాము. రెండు రాడార్ సెంటర్స్ పెట్టాము. దాదాపు 500 కిలోల ఫ్లయింగ్ అవర్స్ వచ్చాయి. ఏదో చేసామని చెప్పారు. బడ్జెట్‌లో దానికి రు.19 కోట్లు పెట్టామన్నారు. ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వర్షాలు పడ్డాయి అంతో, ఇంతో మా వంతు 5 శాతం, 10 శాతం ఉంటే ఉంటుందని అన్నారు. దానికి శాస్త్రీయంగా ఏమీ కారణం లేదని, ఈ మధ్య వచ్చిన సైంటిఫిక్ టీమ్ మేఘ మథనం ఆంధ్రప్రదేశ్‌లో సక్సెస్ కాలేదని చెప్పారు. వాస్తవాలు చెప్పారు. రు.19 కోట్లు జిల్లాలో ఖర్చు పెట్టామని చెప్పారు. రు.3 కోట్లు పై స్థాయిలో అవినీతి జరిగిందని అన్నారు. ఇంక క్రింది స్థాయిలో ఎంత జరిగిందో చెప్పమనండి. ఈ కోట్లంతా నష్టమయ్యాయి. ఒక ప్రాపర్ ప్లానింగ్ లేకుండా పోయింది. ఎక్కడ వీరి విమానాలు పోతాయంటే, అక్కడ మేఘాలు పారిపోతున్నాయి. అటువంటి పరిస్థితి ఉంటే, వారు మాట్లాడితే ఎలా? రాబోయే రోజులలో రు.70 కోట్లు పెడతామంటున్నారు. రు.70 కోట్ల వర్షాలు పడడానికి పెడతారా, ఇంకా దేనికయినా పెడతారా? ఎంత ఖర్చు పెట్టినాకూడా, రూపాయి ఖర్చు పెడితే 75

శాతం ప్రజలకు పోయేటట్లు చూడాలి. 75 శాతం ప్రజలకు పోకుండా ఉంటే, రైతాంగం నమ్మకం కోల్పోతున్నారు. డ్రిప్ ఇరిగేషన్ విషయానికివస్తే, మేజర్‌గా టేకప్ చేస్తామన్నారు. పోయిన బడ్జెట్ సెషన్‌లో మేము అదీ, ఇదీ చేస్తామన్నారు. 90 శాతం చేస్తామని అనుకున్నామని అన్నారు. కానీ ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. మేము అడిగాము. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో క్లియర్‌గా చెప్పారు. 90 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. వాస్తవంగా ఈ ప్రాజెక్ట్‌ని ఆ రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం నాబార్డ్ నుండి తీసుకువచ్చింది. రు.1,178 కోట్లతో ఇది ఏర్పాటు చేయడం జరిగింది. దేశం మొత్తంలో మైక్రో ఇరిగేషన్ పూర్తిగా తెలియని పరిస్థితిలో ఒక టాస్క్‌ఫోర్స్‌ను వేసి ఆనాడు అందరికి అప్పటి ప్రధాన మంత్రి వాజ్‌పేయిగారు, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో దేశ వ్యాప్తంగా దాని మీద సర్వే చేయించి రిపోర్ట్ ఇచ్చారు. దేశంలో ఎక్కడా చేయని విధంగా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ టేకప్ చేయడానికి ప్రయత్నించారు. వాస్తవంగా, ఫార్మర్స్ నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ రోజులలో రాజశేఖరరెడ్డిగారు, ఇతర ఇప్పటి మంత్రులు వెళ్లి మా ప్రభుత్వం వస్తుందని గ్రామా గ్రామాలలో తిరుగుతూ చెప్పారు.మా ప్రభుత్వం వస్తే 90 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. మీరు పెట్టుకోవద్దని వారికి చెప్పడం జరిగింది.

(అంతరాయం)

సా.5.40

అధ్యక్షా, ఆ రోజులలో ఉన్న ప్రభుత్వం మొదలుపెట్టింది ఈ ప్రాజెక్టులు. దాదాపు 43 వేల హెక్టార్లలో జరిగింది. సెకెండ్ ఫేజ్ స్టార్ట్ చేసారు, లక్ష హెక్టార్లని చెప్పారు. వాస్తవంగా ఇందులో 43 వేల హెక్టార్లలో జరపడానికి కూడా ఒక పాయింట్ ఉంది. లేకపోతే వీళ్లు ఊరూరు తిరుక్కుంటూ 90 శాతం ఇస్తామని చెప్పకపోయింటే ఆ రోజులలో ప్రోగ్రెస్ ఎక్కువగా ఉండేది. 90 పర్సెంట్ వస్తాది, 90 పర్సెంట్ కనుక వస్తే , ఎకరానికి అయిదొందలో, వెయ్యే వేసుకుంటే డ్రిప్ అవుతుందని అనుకున్నారు. ఇవ్వాళ ఉన్న పరిస్థితులలో 50 పర్సెంట్‌కి రెడ్యూస్ చేశారు. ఇంకొకటి కూడా జరిగింది. పరికరాల రేట్లు కూడా ఈనాడు 20 పర్సెంట్ పెరిగింది. ఇందులో అవినీతి ఉందని పత్రికలలో వస్తుంది. 20 శాతం రేటు పెరిగింది, యాభై పర్సెంట్‌కే సబ్సిడీ పరిమితం అయ్యింది. ఆ రోజులలో రైతాంగం ఒక్క రూపాయి సబ్సిడీ లేకుండా వేసుకుంటే ఎంత ధర అవుతుందో ఈనాడు ఆ పరిస్థితి వచ్చింది. రైతాంగానికి మీ సబ్సిడీతో కాదు, డైరెక్ట్‌గా మీరిచ్చే 50 పర్సెంట్ సబ్సిడీ కన్నా తక్కువలో దొరుకుతున్నాయి. దయచేసి మీరు ఒకసారి ఆలోచించండి. మేము పోయిన సారి చర్చ చేసినప్పుడు కూడా చెప్పాము. ఏదైతే సబ్సిడీ ఇవ్వాలనుకుంటున్నారో అది స్ట్రెయిట్ ఎవే రైతుకు ఇవ్వండి. మీరు స్ట్రెయిట్ ఎవే సబ్సిడీ ఇస్తే, వాళ్లకిచ్చే డబ్బులో నుండి మార్కెట్‌లో నాణ్యమైనవి, తక్కువైనవి కొనుక్కుని రైతలు వేసుకుంటారు. దీని మీద ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి. ఈనాడు రైతాంగం విషయంలో ఒకసారి ఆలోచించుకుందాము. 9 వేల కోట్ల రూపాయలు రైతాంగానికి మేము ఇచ్చామని చెప్పారు. ఏదైతే మీరు పావలా వడ్డీకి ఇస్తామన్నారో రైతాంగానికి పావలా వడ్డీకి ఇస్తామని చెప్పారు. రైతాంగానికి 9 వేల కోట్ల రూపాయలు ఇవాళ బ్యాంకులు నుండి ఇస్తే, రైతాంగానికి మనం ఇచ్చే సబ్సిడీ ఏమవుతుందో ఒకసారి ఆలోచించాలి. ఇవ్వాళ ఉన్న పరిస్థితులలో మనం ఇచ్చిన 9 వేల కోట్ల రూపాయలలో 650 కోట్ల రూపాయలు సబ్సిడీ ఇవ్వవలసిన అవసరం ఉంది. పావలా వడ్డీ కానివ్వండి, ఏదైనా కానివ్వండి రైతాంగానికి కనీసం 9 వేల కోట్ల రూపాయలకు ఆరు వేల కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చి రైతాంగానికి వడ్డీలో రాయితీ ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాము. ఇది కూడా మీ మ్యానిఫెస్టోలో మీరు చెప్పిన మాటే! కోపరేటీవ్ సెక్టార్‌ని ఒకసారి చూడండి. స్వాతంత్ర్యం రాక ముందు నుండీ కోపరేటీవ్ సెక్టార్‌కి ఒక చరిత్ర ఉంది. ఏదైతే గుంపుల వారిగా గ్రామీణ ప్రాంతంలో రైతాంగం కానివ్వండి, వివిధ సంఘాలు కానివ్వండి గ్రూపులు ఎర్పాటు చేసుకొని ... స్వాతంత్ర్యం రాకముందు నుండి కోపరేటీవ్ సెక్టార్ ఉంది. ఇవ్వాళున్న పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నన్ని రోజులు కూడా నూరు నుండి నూట యాభై రూపాయల టర్నోవర్ ఉంది. వివిధ రకాలుగా ఉన్న వాటినన్నింటినీ కూడా ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొత్తం అన్ని బ్యాంకులకు సంబంధించి, సొసైటీలన్నింటికి ఏక గవాక్ష పద్ధతి పెట్టాలని సింగిల్ విండో సిస్టమ్ పెట్టి 4500 సొసైటీలను ఏర్పాటు చేశారు. ఇవ్వాళ పరిస్థితులలో దాని టర్నోవర్‌ను తెలుగుదేశం ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయల వరకు పెంచాము. కోపరేటీవ్ సెక్టార్‌లో రీ షెడ్యూల్ ఆగిపోయింది. 250 కోట్ల రూపాయలు మీరు రీ షెడ్యూల్

చెయ్యలేకపోయారు. దానితో మీరిచ్చే 250 కోట్ల రూపాయలలో ఒక్క రూపాయి కూడా వారికి ముట్ట లేదు. కేవలం పేపర్ అసెస్‌మెంట్ తప్ప మీరు ఎక్కడా కూడా ఇవ్వలేదు. ఈనాడు మేము ఒక్కటే అడుగుతున్నాను. కోపరేటీవ్ ఎలక్షన్స్‌కి మీరు ఎందుకు ఇండైరెక్ట్ సిస్టమ్‌ను ఎన్నుకుంటున్నారు. ఎందుకు ఇండైరెక్ట్ సిస్టమ్ పెట్టి దాంట్లో నామినేటెడ్ మెంబర్స్‌ని పెట్టి ఏదో ఒక పద్ధతి పెట్టి దానిని చేజిక్కించుకోవాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు? వాస్తవంగా డైరెక్ట్ ఎలక్షన్స్ లోపల ఏదైతే ఇంతకు ముందు సింగిల్ విండోస్ ఉన్నాయో, దానిలో రైతులు లేని పరిస్థితి ఉంటే దానిని డిలీట్ చెయ్యండి. కాని సొసైటీలను తగ్గించకండి. ఇండైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టి మళ్ళీ మజిల్ పవర్‌ను మనీ పవర్ పెరిగేలా మీరు చెయ్యొద్దని కోరుకుంటున్నాను. సహకార రంగం లో ఒకటి చెబుతున్నాను. మీరు ఏదైతే కమర్షియల్ బ్యాంకులకిచ్చారో, వన్ టైం సెటిల్‌మెంట్ ఏదైతే ఇచ్చారో, కేంద్రప్రభుత్వం ఏ రకంగా ఇచ్చిందో, కోపరేటీవ్ సెక్టార్ లో కూడా వన్ టైం సెటిల్‌మెంట్ ఇవ్వండి. ఎందుకంటే దానిని స్ట్రీమ్‌లైన్ చెయ్యాలంటే ఒకసారి వన్‌టైం సెటిల్‌మెంట్ ఇచ్చి రైతాంగం ఏదైతే కట్టవలసిన డబ్బుందో దానిని తగ్గించి కట్టిస్తే కోపరేటీవ్ సెక్టార్ నిలబడే అవకాశం ఉంది. దానిని నిలబెట్టాలని చిత్తశుద్ధి మీకుంటే డైరెక్ట్ ఎలక్షన్స్‌కి పోండి. సొసైటీలను తగ్గించకండి, వన్ టైం సెటిల్‌మెంట్ తెండి. అలాంటి పరిస్థితి వచ్చినప్పుడే దానికి జవ జీవాలు వస్తాయి.

అధ్యక్షా, వ్యవసాయ రంగానికి సంబంధించి జయతి ఘోష్ కమీషన్ వేశారు. దాని మీద ఇవ్వాళ చర్చ జరిగింది. సబ్ కమిటీ అన్నారు. ఏదైతే ఈ కమీషన్‌లో సిఫార్సులు చేశారో ఆ సిఫార్సులను వెంటనే అమలు చేయవలసిన అవసరం ఉంది. ఇవ్వాళ ఉన్న లైవ్ స్టాక్‌లో కూడా మీరు చెప్పారు. ఒకప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఇవ్వాళ ఉన్న పరిస్థితికి దాదాపు మూడు వందల లైవ్ స్టాక్‌ని పెంచడం జరిగింది. రైతాంగానికి సంబంధించి ఎక్కడ చూసినా ఇలాంటి పరిస్థితి ఉంది. దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖా మంత్రి గారు ఆలోచించాలి. ఈ డిమాండ్‌లో మిగతా సభ్యులు ఏదైతే మాట్లాడారో, వాటిలో పాజిటీవ్ పాయింట్స్ తీసుకోవాలి. ఏమైనా తప్పు మాట్లాడితే తీసెయ్యండి. పాజిటీవ్ పాయింట్స్ తీసుకొని మీరు ఒక చర్య తీసుకోకపోతే రైతాంగం నష్టపోవడం కాదు. ఇవ్వాళ ఏదైతే సంఖ్య ఉందో ఆ సంఖ్య రాబోయే కొద్ది రోజులకు డబుల్ అయ్యే పరిస్థితి లేదు. పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేదు, పండిన పంట అమ్ముకోని పరిస్థితి ఉంది. ఇవన్నీ ఒకసారి ఆలోచించాలని మనవి చేస్తూ, ఇంత టైం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

• శ్రీ యం. సత్యనారాయణ రెడ్డి: అధ్యక్షా, రాళ్ల వాన పడ్డట్లు, జడి వాన పడ్డట్లు మా మిత్రుడు నరేందర్ రెడ్డి గారు సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చారు. వారు, నేను ఒకటే జిల్లా నుండి వచ్చాము. వయసులో నేను ఆయనకంటే పెద్ద వాడిని. నేను కొత్త వాడిని, ఆయన కూడా కొత్త వాడే. నేను ఎక్కువ టైం అడగను. ఆయనకు 45 నిమిషాలు ఇచ్చారు. నాకు కనీసం 42 నిమిషాలు ఇవ్వాలని కోరుతున్నాను. నరేందర్ రెడ్డి గారు కొన్ని అంశాలను లేవనెత్తారు. వారు ఏమన్నారంటే రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల పరంపర ఇంకా కొనసాగుతుంది, ఇది మా ప్రభుత్వ హయాంలో కాదు, ఇంకా ఎక్కువ అయ్యిందని అన్నారు. అది నేను అంగీకరించను గాని, కొనసాగుతున్న మాట అందరూ అంగీకరించవలసిన సత్యం. దానికి వారు ఏమి చెప్పినా, వీరు ఏమి చెప్పినా, అటు వైపు ఏమి చెప్పినా .. అసలు ఈ రాష్ట్రంలో రైతాంగ దుస్థితికి రైతుల దయనీయ పరిస్థితికి కారణాలను, కారకాలను వెతుకులాడి దానికి పరిష్కార మార్గాన్ని సూచించమని ప్రొఫెసర్ జయతి ఘోష్ గారి యొక్క కమీషన్ సార్. రైతు సంక్షేమ కమీషన్‌ను ఒకటి వేశారు. ఆ కమీషన్ రిపోర్ట్ ఇచ్చి మూడు మాసాలు అయ్యింది. ఆ కమీషన్ రిపోర్ట్‌ను మనం వెలుగుచూపిస్తే, ఈ సభకు చూపిస్తే, మొత్తం ప్రజానీకానికి తెలిస్తే అసలు ఈ రైతుల ఆత్మహత్యలకు మూలం ఏమిటి? ఎందుకు ఈ విధంగా జరుగుతుంది అనేది తెలుస్తుంది. నేను జయతి ఘోష్ గారి మాటలలోనే చెబుతున్నాను. నూతన ఆర్థిక సరళీకరణ విధానాలకు ఆంధ్రప్రదేశ్ ఒక ప్రయోగశాలగా మారిందనే విషయంలో ఏ మాత్రం సందేహం లేదు. ఏమేమి చెయ్యొచ్చో ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రకాలుగా ప్రయోగం చెయ్యడం జరిగింది. అందువల్లనే ఆంధ్రప్రదెశ్‌లోని వ్యవసాయ రంగంలో ఇన్ని

---

• An asterisk before the name indicates confirmation by the Member.

సమస్యలు తలెత్తుత్తున్నాయి. వాస్తవానికి, ఏ ప్రభుత్వం కూడా కావాలని కోరుకోదు. అయితే, అప్పటి కేంద్రరాష్ట్రప్రభుత్వాలు అనుసరించిన విధానాలే నేరుగా ఈనాడు ఈ రైతుల దుస్థితికి కారణం అయ్యాయి.

అధ్యక్షా, నేను అబద్ధం ఆడడం లేదు. తరువాత వారిని అడిగారు. ఈ దేశం మొత్తంలో ఆంధ్రప్రదేశ్‌లోనే రైతుల ఆత్మహత్యలకు కారణం ఏమిటని ప్రశ్నిస్తే ఆ ప్రొఫెసర్ గారు ఏమన్నారంటే రాష్ట్రంలోని ప్రస్తుత ప్రభుత్వం అంటే రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయో కనీసం గ్రహించగలిగింది. కర్నాటక, మహారాష్ట్ర, రాజస్థాన్‌లోని రైతులు అప్పులు మూలంగా ఆత్మహత్యల చేసుకున్నప్పటికీ ఆ విషయాన్ని ఆయా రాష్ట్రప్రభుత్వాలు గుర్తించేందుకు నిరాకరించాయి.

సా. 5.50

ఇది జయతీఘోష్ గారి రిపోర్టులో ఉన్న విషయం. దయచేసి మీరు వెంటనే దానిని ప్రకటిస్తే అందరి అనుమానాలు తీరుతాయి. అందరి సంగతి ప్రజలకు తెలుస్తుంది. పోయిన సారి రోశయ్య గారు బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత ఆ బడ్జెట్ మీద మాట్లాడే సందర్భంలో బహుశా మాజీ స్పీకర్ గౌరవ రామకృష్ణుడు గారు అనుకుంటా ఒక మాట అన్నారు. సెల్‌ఫోన్ల ప్రభుత్వం నడుస్తున్నది ఇప్పుడు ఇక్కడ అన్నారు. బెంగుళూరు నుండి ఒక సెల్‌ఫోన్, ఢిల్లీ నుండి ఫోన్, అటు నుంచీ ఇటునుంచీ ఇంకా ఎక్కడెక్కడి నుంచో సెల్ ఫోన్ల ప్రభుత్వం నడుస్తోంది అన్నారు. ఇది సెల్‌ఫోన్ల ప్రభుత్వం అంటే ఎవరూ నమ్మరు కానీ ఇంతకు ముందు ఇక్కడ బిల్‌ఫోన్ల ప్రభుత్వం నడిచింది. బిల్ ఫోన్ అంటే ప్రజలకు తెలుసు. పత్రికలకు తెలుసు. ప్రపంచానికి తెలుసు. బిల్‌ఫోన్ అంటే బిల్‌క్లింటన్, బిల్‌గేట్స్ ఫోన్. అలాంటి ప్రభుత్వం ఇక్కడ ఉండేది. వారి చెప్పుచేతలలో నడచిన కారణంగానే ఆంధ్రప్రదేశ్‌ను ఆ ప్రభుత్వం ఒక ప్రయోగశాలగా మార్చేసింది. నేను ఏమంటున్నానంటే this Government is neither a cellphone Government nor a Bill Phone Government. It is a will-power Government. ఈ సంకల్ప బలంతో రైతాంగానికి, జనానికి మేలు చేయాలనే సంకల్పంతో బయలుదేరిన ప్రభుత్వం. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం మీద ప్రజలు కొండంత ఆశ పెట్టుకున్నారు. వారి ఆశలకు అనుగుణంగా ఈపరిస్థితుల నుంచి రైతులను గట్టుకు వేసే విధంగా మన బడ్జెట్ నిధులలో మీరు ఇప్పుడు కేటాయించినవి సరిపోవు అని సవినయంగా మనవి చేస్తూ ఈ నిధులు ఎక్కువ పెంచాలని కోరుతున్నాను. ''ఏటి మీదోనికి – కూటి మీది లోకం ''

(అంతరాయం)

నాకు కనుక అటువంటి ఆలోచన ఉంటే – నా వయసు 71 సంవత్సరాలు. రాజకీయాలలో 46 సంవత్సరాలుగా పని చేస్తున్నాను. అవకాశాల కొరకు పరుగులుపెట్టే అవకాశవాదిని కాను. అది మీరు గుర్తిస్తే మంచిది.

చాలా విషయాలు మనవాళ్లు మాట్లాడారు. నేను ఒక్కటే అంటున్నాను. వ్యవసాయం చాలా ప్రధానమైనది. నేను ఒక రైతును. నాకు నేను ఒక మంచి రైతును అని ఎందుకు చెబుతున్నానంటే తక్కువ భూమిలో ఎక్కువ పంటలు పండించి అందరి మెప్పు పొందిన చాలా చిన్న రైతును. వ్యవసాయానికి భూమి, నీరు, పశువులు, ఎరువులు, పరపతి, పరపతి అంటే పెట్టుబడి, శశ్యరక్షణ, ధాన్యం నిలువచేసుకునే సౌకర్యం, గిట్టుబాటు ధరలు, మార్కెట్ సౌకర్యాలు, సమగ్ర బీమా పథకం, శాస్త్ర పరిశోధన, గ్రామాలలో రైతు శిక్షణా , అవగాహన, కరెంటు అనుకూలమైన ప్రకృతి సహకారం, గ్రామాలలో సామరస్య వాతావరణం, శాంతిభద్రతలు ఈ 15 అంశాలు సమకూరినప్పుడే వ్యవసాయం నడుస్తుంది. మీరు ఎరువుల బస్తాలు ఇస్తేనో, సబ్సిడీ ఇస్తేనో, కోఆపరేటివ్ అప్పులు ఇస్తేనో కేవలం కొన్ని మాత్రం ఉంటేనే వ్యవసాయం నడవదు. ఈ 15 అంశాలు సమకూరినప్పుడే వ్యవసాయం నడుస్తుంది. ఈ సభలో కొంతమందే ఇతరులు ఉన్నారు. మన శాసన సభ్యులలో చాలా మంది రైతులు ఉన్నారు. తెలంగాణాలో మంచి వంటకం పేరు పచ్చిపులుసు. దానికి వందల వేల సంవత్సరాల చరిత్ర ఉంది. చాలా మంది ఆంధ్రులకు

పచ్చిపులుసు అంటే తెలియదు. వారికి సాంబారు, చారు మాత్రమే తెలుస్తుంది. పచ్చి పులుసు చేయడానికి ఎన్ని అంశాలు కూడితే తయారవుతుందో మన తెలుగు సాహిత్యంలో వర్ణించారు. వ్యవసాయానికి కూడా ఈ 15 అంశాలు అవసరం ఎలానో అలాగే పచ్చిపులుసు చేయడానికి 15 అంశాలు అవసరం. పచ్చి పులుసు గురించి ఈ విధంగా రాస్తారు. "చింతపండు తెచ్చి రాచిప్పలో వేసి నీళ్లు పోసి పిసికి ఉప్పు వేసి ఉల్లి, ఎల్లిపాయ, పచ్చిమిర్చి, పసుపు, ఆవాలు, జీలకర్ర, నూనె పోపు కోతిమిర, అల్లం, కొబ్బరి, బెల్లం ఈ 15 కూడితే పచ్చిపులుసు ". ఈ దేశంలో 100 కి 80 మంది ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడానికి ఇన్ని అంశాల మేళవింపు కావాలి. అలాంటి వాతావరణం ప్రభుత్వం కలిగిస్తేనే వ్యవసాయం తిరిగి పురోగతికి వస్తుంది. ఇప్పుడున్న పరిస్థితులలో వ్యవసాయం చేసేవాడికి ఎవరూ పిల్లనివ్వడానికి ముందుకు రావడం లేదు.

(సభలో నవ్వులు)

ఇది నవ్వులాట కాదు. మనం బాధతోను, అవమానంతోను రైతు బిడ్డలు తలవంచుకునే దుస్థితి ఉంది. నవ్వులాట కాదు. నేను ప్రభుత్వానికి మొదలే చెప్పాను. మీ పైన ప్రజలు కొండంత ఆశ పెట్టుకున్నారు. గత 50 సంవత్సరాల నుంచీ కాంగ్రెస్ ఉంది. తెలుగు దేశం ప్రభుత్వం ఉంది. కానీ రైతుల సమస్యలను ఎవరూ ప్రాపర్‌గా పట్టించుకోలేదు. నేను ఈ విషయం అయితే పరిపూర్ణంగా నమ్ముతున్నాను. ఎవరికైనా బాధ అయితే నన్ను క్షమించాలి. కమ్యూనిస్టు సోదరులు, వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ వారు, తెలుగు దేశం పార్టీ, బి.జె.పి, ఈ పార్టీ ఆ పార్టీ అనకుండా ఏ పార్టీ అయినా, మేము కూడా నేను అంటే టి.ఆర్.ఎస్ పార్టీనే అన్ని పార్టీలు, అన్ని సంస్థలు రాజకీయేతరులు, రైతు సంఘాలు రైతుల సమస్యల మీద ధర్నాలు, ఊరేగింపులు చేశారు. విజ్ఞప్తులు చేశారు. ఎన్.టి. రామారావు గారు ఉన్నప్పుడు కూడా విజ్ఞప్తులు ఇచ్చారు. కానీ ఏ ప్రభుత్వం కూడా స్పందించ లేదు. ఎన్ని విజ్ఞప్తులు చేసినా కేవలం దున్నపోతు మీద వాన పడినట్లు అయ్యింది. ఎవరూ రైతులను పట్టించుకోలేదు. మనలో మెజారిటీ సభ్యులు రైతు బిడ్డలే. మీ అందరికీ వ్యవసాయం లేదా? ఈ సభలో, ఈవెన్ పార్లమెంట్‌లో, దేశంలోని అన్ని చట్టసభలలో 100 కి 80 మంది అగ్రేరియన్ ఫ్యామిలీ నుంచి వచ్చిన రైతు బిడ్డలే ఉన్నారు. దురదృష్టవశాత్తు రైతుల గురించి సరైన దశ దిశ లేదు.

రైల్వేస్‌కు స్పెషల్ బడ్జెట్ ఉంటుంది. కానీ 100 కి 80 మంది ఆధారపడి జీవించే వ్యవసాయం గురించి ప్రత్యేక బడ్జెట్ మన దేశంలో లేకపోవడం దురదృష్టం. ఈ ప్రభుత్వాన్ని తప్పు పట్టడం లేదు. అలాంటి ఆలోచన లేదు. ఇప్పటికైనా వస్తే మంచిదే. అయితే నేను అనేది ఏమంటే బడ్జెట్‌లో కొన్ని కేటాయింపులు వచ్చాయి. ఈ 15 అంశాలను దృష్టిలో ఉంచుకుని చూసుకున్నప్పుడు ఈ కేటాయింపులు సరిపోవు. మొదట నీరు కావాలి. నీరు ఎంత ఉన్నా ఆ నీరును వినియోగించుకోలేకపోతున్నాము. ప్రతి చేనుకి నీరు ఇస్తే ప్రతి చేతికి పని దొరుకుతుంది. ఈ దేశంలో 100 కోట్ల జనాభా ఉన్నారు. ప్రతివాడికి రెండు చేతులు ఉన్నాయి. ఇంత మందికి ఉపాధి కలిగించే పరిశ్రమ వ్యవసాయం. చంద్రబాబు నాయుడు గారు ఐ.టి రంగం పెడితే ఎంతమందికి ఉద్యోగాలు దొరికాయి? ఇంకో పరిశ్రమ పెడితే ఎంతమందికి ఉద్యోగాలు వస్తాయి? పరిశ్రమలు వద్దు అనడం లేదు. శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం అక్కర లేదు అనేంత మూర్ఖుడిని కాను. ఇంతమందికి జీవనం కల్పించే ఉపాధి కలిగించే వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించడానికి సిద్ధంగా లేము. ఈ దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు. ఈ దేశానికి పల్లెలు ప్రాణం. పల్లెల్లో వ్యవసాయం ప్రధానమైనది. కానీ నీరు లేక బీడు అయిపోయింది. ఇదీ మన దుస్థితి. ఇవ్వాళ ఇరిగేషన్ మంత్రి గారు ఉంటే మంచిగా ఉండేది. వ్యవసాయానికీ ఇరిగేషన్‌కు లింక్ పెట్టవలసి ఉండె. ఎందుకో బడ్జెట్‌లో విడగొట్టారు. టాప్ ప్రయారిటీ నీళ్లకు ఇవ్వవలసి వచ్చింది. ఎందుకు ఇలాంటి దుస్థితి వచ్చింది. ఉదయం కూడా కరవు గురించి మాట్లాడాము. ఎందుకు ఇలా అవుతోంది? మావరద కాలువను కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తే 20, 30 సంవత్సరాలు పడుతోంది. ఎన్.టి. రామారావు గారు బతికి ఉన్నప్పుడు మా ప్రాంతంలో కరవు ఉంది అంటే ఆనాడు ఆ మహాతల్లి దేశ ప్రధాని ఇందిరాగాంధీని పిలిస్తే జనగాం వచ్చారు. వరద కాలువ మీకు ఇచ్చేస్తాము అన్నారు. ఇది జరిగింది 1983 లో. ఇప్పటికి 22 సంవత్సరాలు అయింది.
సా.6.00

22 ఏళ్లనుండి కాలువలు త్రవ్వుతున్నారు, నేను ముసలివాడను అవుతున్నాను. పోచంపాడు కాలువ పూర్తికాలేదు. కాకతీయ కాలువకు 40 ఏళ్లుపడుతుందా? ఇంజనీర్లు చెప్పినదానినిబట్టి ఒక ప్రాజెక్ట్ లైఫ్ వంద సంవత్సరాలు. వంద సంవత్సరాల్లో ఎస్.ఆర్.ఎస్.పి. లైఫ్ 40 సంవత్సరాలు అయిపోయింది. కాలువ పూర్తికాలేదు. విదేశీయులు నవ్వుకుంటున్నారు, ముక్కుమీద వేలు వేసుకుంటున్నారు. ఒక్క ప్రాజెక్ట్‌కు ఇన్ని ఏళ్లుపడుతుందా, వీరెంత సోమరిపోతులని అనుకుంటున్నారు. అదే తెలుగుగంగను చూస్తే ఆఘమేఘాలమీద అక్కడకు పోతుంది. ఎందుకు ఉరుకుతుందో మీకు తెలుసు, నాకు తెలుసు. కాకతీయ కాలువ ఎందుకు ఇట్లా అవుతుంది? భారతదేశం చూచి రావాలని ఒకసారి ఒక విదేశీయుడు మనవద్దకు వచ్చాడట. బొంబాయిలో విమానందిగి టాక్సీ మాట్లాడుకున్నాడట. అటు, ఇటు తిరిగి మన వరంగల్ వచ్చాడట. కాకతీయ కాలువనుచూచి అక్కడ పోయేది ఏమిటంటే కాకతీయ కాలువ అని టాక్సీవాడు చెప్పాడట. ఎక్కడనుండి వస్తుందంటే ఫలానాచోటునుండి వస్తుందని చెప్పాడట. ఎప్పుడు ప్రారంభించారంటే 1964లో ప్రారంభించారని చెప్పాడట. అరె, ఇప్పుడు 2004లో ఉన్నాము, 40 ఏళ్లు అయినది, మీరేమి మనుష్యులు, ఇంత మబ్బోళ్లా, ఇంత సోమరిపోతులా, దీనికి 40 ఏళ్లు పడుతుందా అని అంటే టాక్సీవాడికి కోపం వచ్చిందంట. వీడెవడో అమెరికానుండి మన దేశానికి వచ్చి మనల్ని అంటాడా అని కోపం వచ్చిందట. తిరిగితిరిగి ఆ విదేశీయుడు ఢిల్లీకి పోయాడు. పరాయిదేశంనుండి వచ్చి మనల్ని ఇన్‌సల్ట్ చేస్తున్నాడనేది టాక్సీవాడి మదిలో మసలుతోంది. ఢిల్లీలో తిరుగుతున్నప్పుడు వాడికి పాఠంచెప్పాలని టాక్సీవాడు అనుకున్నాడు. కుతుబ్‌మినార్‌వద్దనుండి తీసుకుపోతుంటే ఆ విదేశీయుడు టాక్సీలో కూర్చుని అది ఏమిటని అడిగాడు. నేను మొన్న ఈ బాటపట్టి వచ్చినప్పుడు లేదు, ఇదేదో నిన్న కట్టినట్లు ఉన్నది, నేను కనుక్కుని వస్తానని చెప్పాడట టాక్సీవాడు. అరె, వారెవ్వా, మొన్న లేదు, నిన్న కట్టారు, భారతీయులు చాలా గొప్పవారురా అన్నాడట. మా గొప్ప విషయం నీకు అప్పుడే ఏమి తెలుస్తుంది, నిన్ను పాలెం విమానాశ్రయంలో దించినప్పుడు తెలుస్తుందిలే అన్నాడట టాక్సీవాడు. అక్కడకు పోయారు. అది డొక్కు కారు. భారతదేశంలో నెల రోజుల్లో తిరగగలిగే ప్రాంతాల్ని రెండు నెలలు తిప్పావంటూ ఒకసారి బిల్లు ఇవ్వమన్నాడట. ఇరవై, ముప్పైవేల బిల్లు వచ్చిందంట. మీటర్ చూసి ఇదేమి మీటరయ్యా, ఈ తీరుగా తిరుగుతుందంటే "Made in India" అని అన్నాడట.

మనం ఎందుకు ఇంత వెనుకపడ్డాము? చిత్తశుద్ధిలేకనా? డబ్బులు లేకపోతే ప్రపంచబ్యాంక్‌నుండి తీసుకువస్తున్నారు. మేనమామ ఇంటివద్ద గడ్డివాము గుంజుకు వచ్చినట్లు ప్రపంచబ్యాంక్‌నుండి గుంజుకువస్తూనే ఉన్నాము. ఎందుకు ఇట్లా అవుతోంది? నీరు లేనిదే మనం ముందుకుపోలేమని నేను ప్రభుత్వానికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఏ ప్రాంతాలైతే నిరంతరం కరువుకాటకాలకు గురవుతున్నాయో, తెలంగాణా, రాయలసీమ, సర్కారు జిల్లాల్లోని మెట్టప్రాంతాలకుగాని ప్రయారిటీ ఇవ్వండి. ఇది తప్పా? ఇది నేరమా? ఇది పాపమా? ఆలోచించండి. నిరంతర కరువుకు నిదర్శనాలు, గీటురాళ్లు ఏమిటంటే రైతుల ఆత్మహత్యలే. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలు ఎక్కడ అవుతున్నాయో మీకు తెలుసు. తెలంగాణాలో ఎక్కువగా అవుతున్నాయి. ఒకే ఒక్క మహబూబ్‌నగర్ జిల్లానుండి ప్రతి సంవత్సరం పన్నెండు, పదమూడు లక్షలమంది వలసలుపోతున్నారు. రైతుల వలసలు, ఆత్మహత్యలతోపాటు ఏ రోడ్లు చూసినా పశువులు ఆల్‌కబీర్‌కు, కబేళాలకు తరలిస్తున్నారు.

ఇంగ్లీష్‌లో ఒక సామెత ఉన్నది, "All roads leads to Rome" అంటారు. "నదీనాం సాగరో గతిః" పశువులన్నింటినీ గుంపులుగుంపులుగా ఆల్‌కబీర్‌కు తీసుకుపోతున్నారు. పశుసంపద నాశనం అవుతున్నది. ఈవిధంగా చూస్తే మొదటగా తెలంగాణా శాశ్వత కరువుకు గురౌతున్నది. దాని తరువాత రాయలసీమ, అదేవిధంగా సర్కారు ఆంధ్రలో కూడా కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. అసలు అన్నం లేనివారికి మొదట పెట్టండి. అసలు తినటానికే లేనివారికి మొదట అన్నం పెట్టండి. రెండుపూటల తినేవారిగురించి వెనుకతీరుబడిగా ఆలోచించవచ్చు. కరువు ప్రాంతాల్లో ఉండే పెండింగ్ ప్రాజెక్ట్‌లకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలి, టాప్ ప్రయారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

అదేవిధంగా ప్రభుత్వ భూపంపిణీకి పూనుకున్నారు. ఇది ఒక మంచి కార్యక్రమం. సుమారు లక్ష ఎకరాలను జనవరి, 26వ తేదీన పంచారు, ఇంకా పంచుతామని అంటున్నారు. భూమి పంచారు, ఇంకా పంచాలి. గతంలో ఉన్న ల్యాండ్ సీలింగ్ చట్టంలోని లొసుగులను పసిగట్టి అవసరమైతే చట్టంలో సరైన మార్పులు తీసుకువచ్చి పంచవలసిన భూమిని పంచాలి. అయితే ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. గవర్నమెంట్ పెట్టిన మంత్రివర్గ ఉపసంఘం ముందుకూడా చెప్పాను. భూమి పంచేప్పుడు ఒక రైతుకు రెండున్నర ఎకరాలకంటే తక్కువ ఇవ్వకుండా పంచాలి. ఇంతమందికి ఇచ్చామనే పేరు కొరకు కాదు. పావు ఎకరం, అర్ధ ఎకరం, ఎకరం ఇవ్వటంవలన వారు వ్యవసాయం చేయలేరు. "చెంబుకు చేతాడే, బక్కెట్‌కు చేతాడే" అనే ఒక సామెత ఉన్నది. కనీసం రెండున్నర ఎకరాలు ఉండాలి. అప్పుడే జీవనం చేయగలడు.

భూసారాన్ని పరీక్షించాలి. భూసారం వర్షానికి కొట్టుకుపోతోంది. దీనిని పరిరక్షించాలి. ఈ సారవంతమైన భూమిని మన తాతలు మనకు ఇచ్చారు. భావి సంతతికి కూడా దీని సారాన్ని కాపాడి ఇవ్వవలసిన అవసరం ఉన్నది. రానున్న తరాలకు ఆవిధంగా మనం అప్పచెప్పాలి. కాబట్టి ఈ భూమియొక్క సారాన్ని కాపాడటానికి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నాను.

బడ్జెట్‌లో మచ్చుకు ఒక్కటి చెబుతాను. నిర్వహణ బడ్జెట్ పుస్తకంలో 10వ పేజీలో భూమి వినియోగ మండలం, ఎస్.ఎల్.యు.బి. అనే పద్దుక్రింద 2004-05లో ఆ సంవత్సరానికి రూ.28.50 లక్షలు కేటాయించారు. కేటాయించిన దాంట్లో రూ.13.27 లక్షలు విడుదలచేశారు. అందులో ఖర్చుచేసింది ఎంత? రూ.7.50 లక్షలు ఖర్చుచేశారు. అంటే కేటాయించటమే తక్కువ కేటాయించి, అందులో సగం విడుదల చేసి, అందులో పావలా మాత్రమే ఖర్చుచేస్తే ఆ పద్దుక్రింద ఏ సత్కార్యాన్ని అయితే మనం ఆశించామో అది నెరవేర్చినట్లు అవుతుందా? అయ్యా మంత్రిగారూ, మీరు కోపానికి రాకండి. మీరు కోపంగా చూసినట్లు అనిపిస్తోంది. దయచేసి మీరు ఆలోచించండి. ఎక్కడైతే ప్రాజెక్టులు లేవో, ఎక్కడైతే కాలువలు లేవో, ఎక్కడైతే రైతాంగం కోట్ల రూపాయలుపెట్టి బావులు త్రవ్వుకున్నారో, బోర్లు వేసుకున్నారో వారికి టాప్ ప్రయారిటీమీద కరెంట్ అందివ్వాలి. వ్యవసాయం నడవాలంటే అది అవసరం.

మేఘమథనం అనేది ఒక ప్రయోగం. అనవసరంగా దీనిమీద ఆరోపణలు చేయటం మంచిది కాదు. మనం ప్రయోగదశలోనే ఉన్నాము. ప్రయోగదశలో కొన్ని అవకతవకలు జరగవచ్చు, జరగనీయండి. తల్లి కడుపునుండి పుట్టగానే వాడు కబడ్డీ ఆడలేడు, నడవంగ నడవంగా వాడికి నడక వస్తుంది. మేఘమథనం అనే ఒక ప్రయోగం మన రాష్ట్రంలో జరుగుతోంది. దానిని మరింత సక్సెస్‌ఫుల్‌గా నడిపి గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోవాలని కోరుతున్నాను.

పశుసంపద, కోళ్ల పరిశ్రమలగురించి మా మిత్రులు రాజేందర్‌గారు మాట్లాడారు. కాబట్టి నేను దానిని వదిలిపెడుతున్నాను. కోఆపరేషన్‌గురించి, పరపతి సౌకర్యంగురించి మాట్లాడాలి. రైతులకు ఋణాలు అవసరం, పెట్టుబడి అవసరం. గతంలో రైతులు పెట్టుబడి మీద ఆధారపడి వ్యవసాయంచేయలేదు. ఈరోజు రైతు మార్కెట్ అవసరాల దృష్ట్యా వ్యవసాయం చేస్తున్నాడు. మానవుల అవసరానికి వ్యవసాయంచేసిన రోజుల్లో పెట్టుబడితో మనకు అవసరం పడలేదు. కాని ఇప్పుడు మార్కెట్‌లో దేనికి పైసలు వస్తాయంటే అది పండిస్తున్నారు. ఈరోజు గోదావరి డెల్టాలోని భూములు సుక్షేత్రమైన భూములు. బంగారం పండే ఆ నేలల్లో వడ్లు వేస్తే బాగా పైసలురావు, చేపలు పెంచితే వస్తాయంటే మొత్తం ఎకరాలకు ఎకరాల్లో చేపలు పండిస్తున్నారు. ఎల్లుండి ఎవరైనా వచ్చి ఇది కాదు, కప్పలు పెంచితే డాలర్స్ వస్తాయంటే కప్పలు కూడా పెంచవచ్చు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే రైతు తాను అమ్ముకునేవిధంగా, తన అవసరాలకు అనుగుణంగా పంటలు పండించుకునే పరిస్థితి లేదు. మార్కెట్ శక్తులు ఈరోజు రైతులను శాసిస్తున్నాయి. కాబట్టి ఈ మార్కెట్‌శక్తులు శాసించే క్రమంలో పెట్టుబడి కూడా బాగా అవసరం అవుతుంది.

ఇంతకాలం మనం వడ్డీ వ్యాపారస్తులను నిందించాము. ఎక్కువ వడ్డీ తీసుకుంటున్నారని మనం నిందించాము. రైతాంగానికి వడ్డీ వ్యాపారస్తులనుండి విముక్తి కలిగించటానికే సహకారసంఘాలు పెట్టాము. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో సహకారసంఘాల నడుములు విరిగి అవి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి. సహకారశాఖా మంత్రిగారు, తిరిగి వాటికి జీవం పోస్తారా? వాటిని బ్రతికించకపోతే అవి మొత్తం బుట్టదాఖలయ్యే ప్రమాదం ఉన్నది కాబట్టి ఆ దుస్థితినుండి సహకార రంగాన్ని కాపాడాలి. సహకార రంగంగురించి కూడా గత 2002నుండి నావద్ద లెక్కలు ఉన్నాయి. ప్రభుత్వ తీరుతెన్నులు, 2002-03లో సహకారసంఘాలద్వారా రైతులకు ఇచ్చే ఋణాల మొత్తం రూ.1658 కోట్లు అయితే అందులో తెలంగాణా రైతాంగానికి రూ.646 కోట్లు, ఆంధ్ర ప్రాంతానికి రూ.1195 కోట్లు కేటాయించారు. ఒక్కసారి ఆలోచించండి.
సా.6.10

ఆంధ్ర ప్రాంతానికి ఇచ్చింది 1100 కోట్ల రూ.లు. ఆలోచించండి. ఈవేళ సహకార రంగం ప్రశ్నార్థకంగా మారింది. కాబట్టి ఈ రంగాన్ని కాపాడుకోవాలి. సహకార రంగాన్ని కాపాడుకోలేకపోతే రైతాంగానికి ఎవరు దిక్కు, పరపతికి? ఎన్ని కమర్షియల్ బ్యాంకులు వచ్చినా, ప్రభుత్వం ఎన్ని సబ్సిడీలు మంజూరు చేసినా రైతులకు ప్రయోజనం చేకూరదు. బ్యాంకులోకి ఏ రైతు అయినా పోతే, వాడిని ఈగను చూసినట్లు చూస్తుండ్రు. లేదా మొక్కుబడిగా కొందరికి ఇస్తారు. అట్లా కాకుండా సహకార రంగాన్ని కనుక మనం కాపాడుకోకపోతే, భవిష్యత్తులో వ్యవసాయ పరంగా మనకు చాలా ఇబ్బందులు వస్తాయి. కాబట్టి దానిని మనం కాపాడుకోవాలని కోరుతున్నాను.

ఆ తరువాత విత్తనాల విషయానికి వస్తే అధ్యక్షా, పూర్వం మా పొలంలో పండిన పంటనే విత్తనాలుగా ఇంట్లో దాచుకుని, మళ్లీ విత్తనాలుగా వాడుకునే వాళ్లము. ఇప్పుడు ఆ రోజులు పోయాయి. ఇప్పుడు వ్యాపార పంటలకు విధిలేక మార్కెట్ల మీద, దళారుల మీద, వ్యాపారుల మీద ఆధారపడవలసి వస్తున్నది. దాని వల్ల నకిలీ విత్తనాలు చెలామణి అవుతున్నాయి. కోట్లాది రూపాయల నకిలీ విత్తనాలు చెలామణి అవుతున్నాయి మా వరంగల్ జిల్లాలో. నరేంద్రరెడ్డికి బాగా తెలుసు. మొన్న మా వరంగల్ జిల్లా పరిషత్ మీటింగ్‌లో కూడా చర్చకు వచ్చింది. మా వరంగల్ జిల్లాలో రైతాంగం నిండా మునిగింది నకిలీ బి.టి. విత్తనాల వల్ల. రైతుల ప్రయోజనాలను కాపాడవలసిన మా వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖాధికారులు వ్యాపారస్థులు, దళారీల కొమ్ము కాసే దౌర్భాగ్య పరిస్థితికి వచ్చారు. కాబట్టి ఈ విత్తనాల్లో కోట్లాది రూపాయలను కొల్లగొడుతున్నారు ప్రయివేట్ వ్యాపారస్తులు. అందుకే రఘువీరారెడ్డి గారికి నేను సవినయంగా మనవి చేస్తున్నాను--విత్తన గ్రామాలను ఎంపిక చేయండి. ఎక్కడికక్కడే విత్తనాలు పండియండి. ప్రతి మండలంలో రెండు లేదా మూడు గ్రామాల్లో మంచి సాగునీటి వసతి పొందుతున్న రైతులన్ని ఎన్నుకొని మీరు విత్తన ఉత్పత్తికి ప్రోత్సహించండి. అక్కడికక్కడే విత్తన ఉత్పత్తి జరుగుతుంది, ఒక్క హైబ్రిడ్ రకం తప్ప. ఏ ఊరికి ఆ ఊరు ఏ విత్తనం అంటే ఆ విత్తనాన్ని మనం తయారు చేసుకోవచ్చు. వాస్తవానికి వ్యవసాయ శాఖ దగ్గర విత్తన గ్రామ ప్రోగ్రామ్ ఉంది. కాని అది మొక్కుబడిగా ఉంది. అట్లా కాకుండా అవసరానికి తగినట్లుగా దానిని ఉంచాలని కోరుతున్నాను.

రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందుల విషయానికి వస్తే, ఇందులో జరిగే కల్తీ గురించి నేను చెప్పనక్కర్లేదు. దీనిని అరికట్టవలసిన అవసరం ఉంది. దీనిని కనుక అరికట్టకపోతే రైతాంగం బతకదు. ఆ కల్తీ విషం తాగి రైతులు చస్తారు. ఈరోజు క్రిమిసంహారక మందులు కల్తీ అయినందు వల్ల కోట్లాది రూపాయల నష్టాన్ని రైతాంగం భరిస్తున్నది. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. క్రిమిసంహారక మందుల్లోని కల్తీని నిరోధించడానికి సరైన వ్యవస్థ లేదు. మీరు నిఘా సంస్థలను ఏర్పాటు చేసి ఉండొచ్చు, విజిలెన్స్ ఉండొచ్చు, వ్యవసాయ శాఖ ఉండొచ్చు. కాని వారందరూ కూడా వ్యాపారస్తులతో, దొంగ వ్యాపారస్థులతో కుమ్మక్కు అయిన దాఖలాలే కనపడుతున్నాయి. సార్ అప్పుడు తెలుగుదేశం హయాం కావచ్చు, ఇప్పుడు ఈ ప్రభుత్వ హయాం కావచ్చు, నకిలీ విత్తనాలు, నకిలీ మందులు చెలామణి అవుతున్నప్పుడు వాటిని అరికట్టవలసిన అధికారులు, అలా చేయకుండా ఉన్నప్పుడు ఎంత మంది అధికారులను అరెస్టు చేశారు? ఎంత మంది వ్యాపారస్థులకు ఉరిశిక్ష వేశారు, ఎంత మందిని జైలుకు

పంపారో లెక్క తీస్తే, అది కేవలం రైతుల కన్నీళ్లను తుడవడానికి అప్పటికప్పుడు అరెస్టు చేసినట్లు, కేసులు పెట్టినట్లు చూపిస్తున్నారు, తెల్లారి వాడు మరచిపోతాడు, వీడు మరచిపోతాడు. అందువల్ల వాళ్లు బాగా అలుసు తీసుకుని రైతుల్ని ముంచేస్తున్నారు.

అదే విధంగా రైతులకు అవగాహన లేకపోవడం వల్ల ఏమి జరుగుతున్నది అంటే ఎవరు ఏది చెప్పితే ఆ మందు కొడుతుంన్రు. దుకాణాపోడు చెప్పితే ఆ మందు కొడతాడు, పక్కోడు చెప్పితే, ఆ మందు కొడుతుంన్రు. అసలు రోగం ఒకటైతే మందు మరొకటి కొడుతుంన్రు. కాబట్టి రైతులకు అవగాహన కల్గించాలి. దాని కొరకు విస్తృతంగా రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించాలని నేను కోరుతున్నాను. ముఖ్యంగా ఈ క్రిమిసంహారక మందులు కంటే బయో కెమికల్స్‌కు సాంప్రదాయ మెళకువలు నేర్పి, జీవరసాయానాల పట్ల రైతులు ఆకర్షితులయ్యేటట్లు చేయాలి. ఇప్పుడు జీవరసాయానాల విధానం ఇప్పుడు ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం కొంత ప్రగతి సాధించిన మాట వాస్తవమే. కాని ఇప్పుడు అది సరిపోదు మన అవసరాలకు. దీనిని మరింత అభివృద్ధి పరచి, ఈ క్రిమిసంహారక మందులు, రసాయనికి మందుల దగ్గరకు రైతులు పోకుండా రైతుల్ని కాపాడాలని కోరుతున్నాను.

ఇక పంట నూర్పిళ్లు, ధాన్య నిల్వ సౌకర్యాల విషయానికి వస్తే, సరైన గిడ్డంగులు లేవు మార్కెట్లో. మీరేమంటున్నారు, రైతు బంధు కార్డ్సు ఉన్నాయంటున్నారు. అయ్యా మంత్రిగారు వినాలి. రైతు బంధు కార్డు మీద పెట్టే రైతులు నూటికి పది మంది కూడా లేరు. నూటికి తొంభై శాతం సరుకు వ్యాపారస్తుల సరుకే ఉంటున్నది. మా మార్కెట్‌లో నాతోపాటు నలుగురైదుగురు స్టేషన్ ఘన్‌పూర్ మార్కెట్‌లో పెడుతున్నారు. మిగతా 90 శాతం గోదాములన్నీ వరంగల్‌లో కాని, ఎక్కడైనా కాని, వ్యాపారస్థులకే ఉపయోగపడుతున్నాయి తప్ప రైతులకు ఉపయోగపడటం లేదు. కాబట్టి ఎక్కడినో మార్కెట్లో కాకుండా, గ్రామాల్లోనే మార్కెట్ గిడ్డంగులాంటి వాటిని ధాన్యం నిల్వకు ఏవైనా కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ దిశగా మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

ఇకపోతే అధ్యక్షా, ధరల విషయమ్మై మొన్ననే చర్చ అయింది. వ్యాపారస్థులందరూ కూడబల్కొని మార్కెట్లో ధరలు తగ్గించినపుడు, ప్రభుత్వ సంస్థలు తక్షణమే రావాలి. తక్షణమే ఎందుకు? ఎప్పటికీ అక్కడనే ఉంటే తప్పేమిటి? ఎవడో రావాలి, ఎవడో వచ్చి బొట్టు పెట్టి పిలవాలా? ఎందుకు ఇది? ఆఫీసర్లు ఎప్పుడు వస్తారు, ప్రభుత్వ దృష్టికి పోవాలి, ప్రభుత్వం అప్పుడు ఆర్డర్ వేయాలి, వాడి నుండి వీడికి, వీడి నుండి వాడి దగ్గరకు పోయి వచ్చిన తరువాతే మార్కెట్లోకి వస్తారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా వస్తున్నారు. సరుకు అంతా అయిపోయిన తరువాత రంగంలోకి దిగుతున్నారు ఆఫీసర్లు. అట్లా కాకుండా పర్మినెంట్‌గా ప్రభుత్వ సంస్థలు మార్కెట్లోనే ఉండి రైతన్న దోపిడికి గురి కాకుండా కాపాడాలని నేను కోరుతున్నాను. దానికి అవసరమ్మైన నిధులు ఈ బడ్జెట్‌లో పెంచాలని కోరుతున్నాను.

అదే విధంగా సమగ్ర పంటల బీమా పథకం విషయానికి వస్తే, ఇది మన దేశంలో లేదు. ఇప్పుడు ఉన్నా అది అప్పుల బీమా పథకం మాదిరిగా ఉంది. బ్యాంకులు ఇచ్చే రుణాలకు బీమాగా ఉంది. మొత్తం పంట నష్టం జరిగితే, దానికి బీమా పథకం లేదు. కాబట్టి మండలాన్ని యూనిట్‌గా కాకుండా, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని మొతం పంట నష్టానికి అది కవర్ అయ్యేటట్లుగా పాలసీ నియమాలను రూపొందించాలి. అదే విధంగా ప్రభుత్వమే ప్రీమియం చెల్లించే విధంగా నియమం పెట్టాలని కోరుతున్నాను. దీనిని ప్రభుత్వం విధిగా స్వీకరించాలి. మీకు ఒక ఉదాహరణ చెపుతాను మా వరంగల్ జిల్లా రైతులు ఏ విధంగా ధోకాకు గురవుతున్నారో ఈ సంవత్సరం ...

(బెల్ )

అయిపోతున్నది సార్. మీరూ ఎట్లాగూ బెల్ కొట్టిన తరువాత కొంతసేపు మాట్లాడనిస్తారు కదా ! అధ్యక్షా, మా దగ్గర వర్ష బీమా కంపెనీ రైతుల్ని ముంచింది. నేను అగ్రికల్చర్ కమీషనరును కూడా కలిసి వ్రాతపూర్వకంగా మెమోరాండం ఇచ్చాను. వరంగల్ జిల్లాలో 40 మండలాలను కరవు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. నా లెక్క ప్రకారం ఒక్క మండలం తప్ప అన్ని మండలాలు కరవుకు గురయ్యాయి. అందులో భాగంగానే హన్మకొండ మండలాన్ని కూడా ప్రభుత్వం కరవు మండలంగా ప్రకటించింది. అయితే ఇంత శాతం వర్షం పడకపోతే, ఎకరానికి ఇన్ని పైసలు, మిరపకు అయితే ఇంత, వరికి అయితే ఇంత ఇస్తామని చెప్పి, లక్షలాది రూపాయలను పేద రైతుల దగ్గర నుండి, అమాయక రైతుల దగ్గర నుండి ప్రీమియం కింద వసూలు చేశారు. పడవలసిన వర్షం కంటే 35 శాతం తక్కువ పడినట్లుగా మా హన్మకొండ మండలం నడిబొడ్డున ఉన్న ములుగు రోడ్డులో ఉన్న అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ రికార్డు చేసింది. ఇప్పుడు వర్ష బీమా కంపెనీ వాడు ఏమంటుండు--మా మెటలార్జికల్ డిపార్టుమెంట్ లెక్కల ప్రకారం 45 శాతం వర్షం పడింది. కాబట్టి మీరు బీమా కింద కవర్ కారు అని. నవ్వుతారు సార్. నా జన్మలో చూడలేదు ఇటువంటి భయంకరమైన కరవుని. ఇక ఇది కూడా కరవు కాదని అంటే ఈ బీమా కంపెనీ వాడు ఎప్పుడు ఇస్తాడు? మేము చచ్చినాక ఇస్తాడా? మా భార్యలు ముండబోసిన తరువాత తెచ్చి ఇస్తాడా? నేను వ్యవసాయ కమీషనర్‌కు పిటీషన్ ఇచ్చాను రైతుల తరఫున. అగ్రికల్చర్ మినిస్టర్‌గారు దీని మీద శ్రద్ధ తీసుకుని మా రైతులను కాపాడలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శాస్త్రీయ పరిశోధనకు మనం ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం లేదు. చేస్తున్నాం పరిశోధనలు నూతన వంగడాల కొరకు, కొత్త కొత్త విత్తనాల కొరకు మనం ప్రయోగాలు చేస్తున్నాం. కాని అవి సరిపోవడం లేదు. దాని కొరకు నిధుల్ని భారీగా కేటాయించి, వ్యవసాయా సంబంధిత శాస్త్రీయ రంగం బాగా అభివృద్ధి జరగాలి. నూతన వంగడాలు కావాలి. అదే విధంగా అగ్రికల్చర్ రీసెర్చ్ ఫార్మ్‌ల్లో జరిగే పరిణామాలు, ఫలితాలు రైతు పంట పొలాల దాకా తీసుకుని పోయేటట్లు అగ్రికల్చర్ డిపార్టుమెంట్ రైతులకు శిక్షణ ఇవ్వడానికి అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను తీసుకోవాలి. ఇప్పుడు తక్కువుగా ఉన్నారు. గతంలో టెంపరరీ బేసిస్‌లో బిఎస్‌సి చదివిన పోరగాళ్లను పెడితే, ఇవ్వాళ ఉంటేమో, రేపు ఉంటేమో తెలియక, గాలిలో దీపం మాదిరిగా ఉండటంతో వారు సరిగా పనులు చేయడంలేదు. వారందరినీ రెగ్యులరైజ్ చేయండి. పోయిన ప్రభుత్వం అట్లాగే టెంపరరీగా నడిపింది. వాళ్లంతా గాలిలో దీపం అయింద్రు. కాబట్టి టెంపరరీ ఉద్యోగస్తులందరినీ రెగ్యులరైజ్ చేసి, తగినంత సిబ్బందిని పెంచాలి. వ్యవసాయానికి పెట్టే పెట్టుబడి దండగ మారి ఖర్చు కాదు సార్. దానిని మీరు తప్పకుండా గుర్తించాలి.

లాస్ట్‌కు వస్తున్నాను సార్. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు నెలకొనేందుకు జానారెడ్డిగారు కూడా సహకరించాలి.

సా. 6.20

వ్యవసాయం నడవాలంటే నీరు, భూమి, కరెంటు, ఎరువులు , మందులు, విత్తనాలతోబాటు శాంతిభద్రతలు కూడా ఉండాలి. పైన చెప్పినవన్నీ ఉన్నా శాంతి భద్రతలు లేకపోతే వ్యవసాయం నడవదు. వ్యవసాయం నడవడానికి 15 అంశాలు ఉన్నాయని నేను ముందే చెప్పాను. దయచేసి గ్రామీణ ప్రాంతాలలో, పల్లె ప్రాంతాలలో ఘర్షణాత్మకమైన వైఖరి, పరిస్థితులను తొలగించి పరస్పర సహకార ధోరణిని, సమరస భావాన్ని , మంచి వాతావరణాన్ని ఈ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణంచేయాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి, రెండవ సారి బెల్లు కొట్టకుండా ప్రశాంతంగా విన్నందుకు మీ అందరికీ కృతజ్ఞతలు చెబుతూ నేను ముగిస్తున్నాను.

•శ్రీ సిహెచ్. వెంకట్రావు (పాయకరావుపేట) : అధ్యక్షా, వ్యవసాయంలో గత పది సంవత్సరాలుగా రైతులు చాలా దెబ్బతిన్నారు. రైతులకు పరిజ్ఞానం లేకపోవడం మూలంగా, ఇరిగేషన్ విషయంలో, ఎలక్ట్రిసిటీ విషయంలో మిగిలిన విషయాలలో తగు శ్రద్ధ తీసుకోకపోవడం మూలంగా రైతాంగంలో చాలా దుర్భర పరిస్థితి ఏర్పడింది. రైతులకు పరపతి సకాలంలో దొరకక పోవడంతో, సహకార వ్యవస్థ సరిగా లేక చిన్నాభిన్నం అవుతున్నది. దానితో రైతులకు పరపతి దొరకక , సరైన సమయంలో వారికి సహకారం దొరకక క్రిమినల్ ఎఫెక్ట్స్ ఏర్పడి ఆత్మహత్యలు జరగడం జరిగింది. వీటిని నివారించడానికి సమగ్రమైన వ్యవసాయ పథకాలు రూపకల్పన చేసి పరపతిని అన్నిటినీ కలిపి, అన్ని రకాలుగా ఒక కాంక్రీట్‌గా ఆలోచించి కన్‌స్ట్రక్టివ్‌గా రైతులకు ఏ విధంగా సహాయం చేయాలన్న దాని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. పెద్దలు సత్యనారాయణ రెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు. దురదృష్టవశాత్తూ దేశంలో రాజకీయనాయకులంతా కూడా అటు పార్లమెంట్‌లోనూ, ఇక్కడ అసెంబ్లీలో కూడా వ్యవసాయ కుటుంబానికి చెందిన వారే ఉన్నారు. చాలా మంది అధికారులు కూడా వ్యవసాయ కుటుంబానికి చెందిన వారే ఉన్నారు.

రైతు పండించిన పంటకు ఈ రోజు ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వం సరైన సహకారం అందించకపోవడం అనేటువంటి చాలా అడ్డంకులు ఉన్నాయి. వాటన్నిటినీ దృష్టిలో పెట్టుకున్న రాజశేఖర రెడ్డి గారు ఆయన తన సుదీర్ఘ పాదయాత్రలో వారి పరిస్థితులను గమనించిన తర్వాత రైతుకు సమగ్రంగా కావలసింది నీరు అని గుర్తించారు. అదే విషయాన్ని సత్యనారాయణ రెడ్డి గారు కూడా చెప్పారు. వ్యవసాయానికి కావలసిన ప్రధానాంశం నీరు. చాలా సంవత్సరాలుగా రైతులకు నీరు అందక పోవడం మూలంగా పంటలు లేక వారు చాలా నష్టపడ్డారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు లేకపోవడమే ఇందుకు కారణం . దాని మూలంగానే రైతులు నష్టపోయారనే సత్యాన్ని మనం గుర్తుకు తెచ్చుకోవాలి. ఆ విధంగా ప్రాజెక్టులను తీసుకు రావడం మూలంగా వారికి సహాయం అందించాలి అన్న సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేయడానికి ముఖ్యమంత్రి గారు ముందుకు వచ్చారు. కాబట్టి అందరూ కూడా ఈ కార్యక్రమానికి సహకరించాలని మనవి చేస్తున్నాను. చిన్న చిన్న లోపాలు అందులో ఉంటే ఉండవచ్చు. వాటిని సరిచేసుకోవాల్సి ఉంది. వ్యవసాయ రంగం అన్నది పెద్ద వ్యవస్థ. ఇందులో తప్పులు జరగడం సహజం . వాటిని సవరించుకొని చేయడంలోనే విజ్ఞత ఉంటుంది.

ఈ ప్రభుత్వం జల యజ్ఞం అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇది చాలా మంచి కార్యక్రమం రైతాంగానికి అది తప్ప మోక్షం లేదని చెబుతున్నాను. లోగడ ముఖ్యమంత్రులందరూ కూడా ఈ విధమైన కార్యక్రమాలు చేయడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి వంటి పలువురు ఈ కార్యక్రమాలు చేయడం మూలంగా ఇరిగేషన్‌కు సోర్సెస్ పెట్టడం వల్ల శ్రీశైలం, పోచంపాడు, వంశధార వంటి ప్రాజెక్టులు వచ్చాయి. అవి రావడం మూలంగా వ్యవసాయరంగం బాగా పైకి వచ్చిందని, పంటలు బాగా పండాయని నేను మనవి చేస్తున్నాను. ఈ మధ్య కాలంలో ఇరిగేషన్‌కు నీరు సరిగా లేకపోవడం మూలంగా పంటలు సరిగా లేవు.

వ్యవసాయానికి సీడ్స్ చాలా ముఖ్యం . అలాగే సాయిల్ టెస్టింగ్ కూడా అవసరం . గత ప్రభుత్వం ఈ విషయంలో చాలా పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టింది. సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ సెంటర్స్‌ను తయారు చేస్తున్నామని , ప్రతి మండల స్థాయికి దానిని తీసుకు వస్తున్నామని చెప్పారు. కానీ చాలా చోట్ల అది జరగలేదు. ఇప్పటికి కూడా బేసిక్‌గా గ్రామాలలో సాయిల్ టెస్టింగ్ సెంటర్స్ లేవు. నేను ముఖ్యంగా మంత్రి గారికి, గవర్నమెంటుకు మనవి చేసేదేమంటే, ఈ రోజు రాష్ట్రంలో చాలా మంది నిరుద్యోగ యువత ఉన్నారు. వారికి ఈ విషయంలో బేసిక్ ట్రైనింగ్ ఇచ్చి, అవసరమైన ఎక్విప్‌మెంట్ కొరకు రూ. లక్ష లోనుగా ఇచ్చి, ఒక స్కూటర్ ఇచ్చి , వారికి ఒక మొబైల్ కిట్ ఇచ్చి గ్రామాలకు వెళ్లి రైతు వద్ద సాయిల్ టెస్టింగ్ చేసే విధంగా ఏర్పాటు

• An asterisk before the name indicates confirmation by the Member.

చేయండి. ఈ కార్యక్రమం చేపడితే బాగుంటుందని , దీనిని ఎక్స్‌పరిమెంటల్‌గా ఈ కార్యక్రమం చేస్తే బాగుంటుందని, అలా చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

అలాగే క్వాలిటీ సీడ్స్‌ను టైమ్‌లీ రైతులకు అందే ఏర్పాటు జరగాలి. రాష్ట్ర వ్యవసాయ మంత్రి గారు యువకులు, ఉత్సాహ వంతులు వారు వ్యవసాయంలో బాగా ఇన్‌ట్రెస్ట్ తీసుకుని రైతాంగానికి సహాయం చేయాలనే పట్టుదలతో ఉన్నారు. వారు చేస్తున్న కార్యక్రమానికి మేము చాలా సంతోషిస్తున్నాను. క్వాలిటీ సీడ్ లేక పోవడం మూలంగా , సీడ్స్‌లో అడల్ట్రేషన్ మూలంగా పెట్టుబడి పెట్టిన రైతులు సరైన పంట రాక ఎంత నష్టపోతున్నారన్నది అందరికీ తెలుసు. అయితే, బేసికల్లీ సీడ్ వేసి పంట సరిగా రాకపోతే రైతులు చాలా నష్టపోతారు. కాబట్టి ల్యాండ్‌కు సంబంధించి సాయిల్ టెస్టింగ్ ల్యాబొరేటరీస్‌ను ఏర్పరచి, సాయిల్ టెస్టింగ్ చేయించడం, క్వాలిటీ సీడ్‌ను అన్ని మండలాలలో రైతులకు అందేలా చూడవలసిన అవసరం ఉందని మనకు ఉంది. కాబట్టి అటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉందనీ, కాబట్టి ఆ విషయంలో క్వాలిఫైడ్ ట్రైనీస్‌ను రిక్రూట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ విధంగా వారి ద్వారా రైతుల అవసరాలను తీర్చే విధంగా, సలహాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయవలసి ఉందని మనవి చేస్తున్నాను.

తర్వాత, మార్కెటింగ్ అన్నది కూడా చాలా ముఖ్యమైన అంశం. సకాలంలో రైతులు పండించిన పంటలకు కావలసిన అవసరాన్ని ముందుగానే ఊహించిన ముఖ్యమంత్రి గారు , వచ్చేటువంటి పంటకు తగినట్లుగా మార్కెటింగ్ సదుపాయాలు చేయకపోతే లాభం లేదని, గ్రహించారు. ఆ విషయమై కేంద్ర మంత్రి గారితో సంప్రదించి అవసరానికి అనుగుణంగా సిసిఆర్‌ని పర్చేజ్ చేయాలని చెప్పి, రైతుల ఉత్పత్తులను మార్కెట్‌లో కొనుగోలు చేయడం జరిగింది. మార్కెట్‌లో కాటన్, మిర్చి పంట చాలా వస్తుంది. వాటికి మినిమం రేటు రూ. 2100 నుంచి రూ. 1910 వరకూ ఉంటే, దానిని చాలా వరకు మార్కెట్‌లో వారు కొనిపించడం జరిగింది. చివరికి వచ్చే సరికి చిల్లీస్ క్వాలిటీ తగ్గిందని రేట్ తగ్గిస్తే సేల్స్ జరపమని రైతులు అమ్మకాలు తగ్గిస్తే, మంత్రి గారు వెళ్లి వారితో మాట్లాడి , చిల్లీస్, కాటన్ మార్కెటింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ విధంగా చేయడం చాలా బాగుంది. నే ఫెడ్, మార్క్ ఫెడ్ వంటివి దీనిలో ఇన్‌టర్‌విన్ అయి , వాళ్లే మార్కెటింగ్ ఎక్స్‌పర్‌మెంట్ చేసుకుని పర్చేజెస్ మొదలు పెట్టడంతో, చిల్లీస్ తక్కువ ధరకు అమ్ముకుండా ఎక్కువకు అమ్మగలగడంతో, రైతులలో ఫ్రస్ట్రేషన్‌లోకి పోకుండా ఉన్నారని చెప్పి మనవి చేస్తున్నాను.

క్రాప్ విషయంలో మినిమం ప్రైసెస్ కూడా సీడ్ విషయంలోలాగా సీడ్ వేసే ముందే కేంద్ర ప్రభుత్వంతో కమిటీ నిర్ణయం చేసి దానికి అనుగుణంగా చేసినట్లయితే రైతులకు మంచి అవకాశం ఉంటుంది. అలాగే రైతులు ఈల్డును బట్టి , ఉత్పత్తిని బట్టి , వచ్చే దిగుబడిని బట్టి ఏ మేరకు మార్కెటింగ్ చేయాలో సకాలంలో ఆ విధంగా చేయాలని , అప్పుడే వారికి వెసులు బాటు ఉంటుందని కూడా మనవి చేస్తున్నాను. గౌరవ శరద్ పవార్ గారు కేంద్ర మంత్రిగా ఉండగా ఇక్కడకు వచ్చినప్పుడు విలేజ్‌ను యూనిట్‌గా తీసుకోవాలని చెప్పారు. ఆ విధంగా విలేజ్ యూనిట్‌గా తీసుకుని కాంప్రెహెన్సివ్‌గా ఇన్స్యూరెన్స్ అన్ని పంటలకు ఇస్తే రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. ప్రత్యేకించి మన ప్రాంతాల్లో సోర్సెస్ చాలా ఉన్నాయి కాబట్టి రైతులకు నష్టం లేకుండా ఉండే విధంగా చేయాలని మనవి చేస్తున్నాను.

అగ్రికల్చర్ టెక్నాలిజీ ద్వారా చేసే కార్యక్రమం చాలా మంచిది. టెక్నాలిజీ ద్వారా చాలా మంచి కార్యక్రమం చేస్తున్నారు. దాని ద్వారా కాంప్రెహెన్సివ్‌గా అగ్రికల్చర్ ప్లాంట్స్, సాయిల్ కండిషన్‌ను బట్టి , రెయిన్ ఫాల్‌ను బట్టి ఏ పంట వేస్తే బాగుంటుందో , ఏ ప్రాంతానికి ఏ పంట వేస్తే అనువుగా ఉంటుందో ఏ మేరకు దిగుబడి చేసుకోవాలి అనే ఒక ప్లాన్ ముందుగా తయారు

చేసుకోవాల్సి ఉందని, ఆ విధంగా చేయాలని మనవి చేస్తున్నాను. ఇన్ డిస్క్రిమినేటివ్‌గా ఉండటం మూలంగా రైతులు ఈ నాడు నష్టపోతున్నారు . క్రాప్ ప్లానింగ్ లేకపోవడం మూలంగా రైతులకు నష్టం ఎక్కువగా ఉంటోందని మనవి చేస్తున్నాను.

హార్టీకల్చర్ కొరకు మన రాష్ట్రంలో చాలా అవకాశాలున్నాయి. అగ్రికల్చర్‌ను హార్టీకల్చర్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. హార్టీ కల్చర్‌కు రీసెర్చిసెంర్లు మూడున్నాయి. సంగారెడ్డి, కడప, కోడూరు అలాగే వెస్ట్ గోదావరికి చెందిన విజయరాయి . ఆనాడు వ్యవసాయ మంత్రి గారు వాటిని కట్టించారు. దీనికి యూనివర్శిటీల నుంచి నిధులు సరిగా రావాలి. హార్టీకల్చర్ పై రీసర్చ్ బాగా జరగాలి. అగ్రికల్చర్ పంటలతోబాటు, దీనిని కూడా ముందుకు తీసుకు రావాలి. ఎక్సెటెన్షన్ ఆఫీసర్సు కూడా ఈ నాడు చాలా తక్కువగా ఉన్నారు. అది బాగుంటే హార్టీకల్చర్ కూడా బాగా డెవలెప్ అవుతుందని తెలియజేస్తున్నాను.

మహారాష్ట్రలో శరద్ పవార్ ముఖ్యమంత్రిగా ఉండగా దాదాపు రూ. 100 కోట్లు ఎన్‌సిటి ఫండ్సు తీసుకు వచ్చి హార్టీకల్చరును అభివృద్ధి పరచడం జరిగింది. అంతర్జాతీయంగా వారు చాలా ఖ్యాతి సంపాదించారు. అదే విధంగా మనకు కూడా అవకాశాలు ఉన్నాయి. దానిని ఉపయోగించుకోవాలని , అందుకు ప్రభుత్వం తప్పనిసరిగా సహకరిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను.

డ్రిప్ ఇరిగేషన్ కూడా ఈ రోజు చాలా అవసరం . ప్రస్తుత పరిస్థితులలో పవర్ తక్కువ ఉంది. వాటర్ టేబుల్ తగ్గిపోయింది. డ్రిప్ ఇరిగేషన్ చాలా అవసరం అయినది.
సా .6 .30

గతప్రభుత్వం రు 12 వందల కోట్లు పెట్టి పెద్ద అట్టహాసంగా చేస్తే అది పబ్లిసిటీకి సరిపోయింది . వచ్చేది తక్కువ . కంపెనీలు కూడా చాలా కంపెనీలకు ఇచ్చి చేస్తున్నారు . ఇది న్యాయం కాదు . రైతులకు నమ్మకం ఉండాలి . రైతుకు కావలసిన మెటీరియల్ ఎక్కడ కన్వీనియంట్‌గా, వీలుగా దొరుకుతుందో వారి దగ్గర తీసుకోవచ్చు అనే విధంగా ఉంటే మంచిది తప్ప సెలక్టెడ్ పర్సన్స్ దగ్గర తీసుకోవాలంటే, వాళ్లు వచ్చి మన మీద సూపర్‌విజన్ చేస్తారంటే ఇది జరిగే పనికాదు . నేను కూడా డ్రిప్ ఇరిగేషన్ పెట్టాను . నా స్వానుభవంతో చెబుతున్నాను . పట్టక ముందు వుంటారు, పెట్టిన తరువాత వచ్చి కనిపించేవారు ఎవరూ ఉండరు . రైతుల మీద నమ్మకం ఉండి, గవర్నమెంట్ ఇవ్వాల్సిన సబ్సిడీ రైతుకు ఇచ్చి మీరే పెట్టుకోవాలంటే, దానికి కావలసిన మంచి మెటీరియల్ తీసుకుని, ఎక్కడయితే వారికి అనుకూలంగా ఉంటుందో, రకరకాల ఐటమ్స్, జెక్స్, టిప్పర్స్ వంటి రకరకాల మెటీరియల్ ఉంది . ఏ పంటకు ఏది అవసరం అయితే అది తీసుకుని వేసుకునే దానికి అవకాశం ఉంటుంది . మనం ఇచ్చే సబ్సిడీ మ్యాగ్జిమం ఇంత అని ఇచ్చి ఏ విధంగా ఉపయోగించుకుంటారో ఆ విధంగా చేసుకోవాలని అంటే, రైతు తనకు ప్రయోజనం ఉండేవిధంగా చేసుకోడానికి, రైతలకు లాభం కలుగుతుంది . 90 శాతం సబ్సిడీ ఉంటే ఆఫీసర్ కూడా ఒకాయన అన్నారు . అడిగితే, మాకు సగమే వస్తున్నది, సరిగా రావడంలేదు అంటే, ఉచితంగా ఇస్తున్నాము, ఎందుకు బాధపడాలి, వచ్చినమేరకు తీసుకోకుడదా అంటారు . ఇది న్యాయం కాదు . రైతులను చులకన భావంతో చూడకూడదు . మనం ఇచ్చే సబ్సిడీ సక్రమంగా ఇవ్వాలి . వ్యవసాయ శాఖ నుండి, చాలా అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్ సబ్సిడీకి ఇస్తున్నాము, ఈ మార్కెటింగ్ శాఖ రైతులు కొనుక్కునే విధంగా ఉంటే సబ్సిడీ ఇస్తే పోతుంది గాని ఏజెన్సీ సప్లయి చేయడం కాకుండా , ఇది న్యాయం కాదేమో ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను .

ఇక ఫామ్ మెషినరీకి సంబంధించి ట్రాక్టర్లు ఉన్నాయి . వీటికి రేట్లు తగ్గించాము . ఇంకా తగ్గించినా కాస్ట్ ఎక్కువగా కనిపిస్తున్నది . ఇది ఒకసారి కేంద్రప్రభుత్వంతో రాష్ట్రప్రభుత్వం ఆలోచించి తగ్గించడానికి వీలుంటే ఈ ఫాం

మెషినరీ తగ్గించాలని మనవిచేస్తున్నాను . కోపరేటివ్ విషయం గురించి మనవిచేశాను . గత 10 సంవత్సరాల నుండి ఎలక్షన్లు లేకపోవడం వలన చాలా నిర్వీర్యం కాబడ్డాయి . ప్రతి సొసైటీ కూడా ఎకౌంటబిలిటీ లేకుండా పోయింది . లోన్స్ సక్రమంగా కలక్షన్ కావడంలేదు . ఇచ్చిన లోన్లు సక్రమంగా వినియోగించుకోవడంలేదు . ఇంటరెస్ట్ కలక్ట్ చేసుకోవడం జరిగింది తప్ప మరేది లేదు . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సబ్సిడీ ఇచ్చి 5 శాతం వడ్డీకి లోన్లు ఇవ్వడం జరుగుతున్నది . ఇది సంతోషదాయకం . రాబోయే సంవత్సరాలలో కోపరేటివ్ సెక్టారును రీ స్ట్రక్చర్ చేసి , దానికి ఎకౌంటబిలిటీ పెట్టి సక్రమంగా ఎలక్షన్లు జరిపి, ఫంక్షనింగ్ జరిగేవిధంగా చేసి, రైతులకు కావలసిన పరపతి, సకాలంలో, సక్రమంగా ఇచ్చేట్లు ఉంటే తప్ప మోక్షం లేదు . లేకుంటే ఇది పనికిరాకుండా పోతుంది . దీనిని నిర్దిష్టమైన మార్గంలోకి తీసుకుని రావలసిన అవసరం ఉంది . గతంలో అర్బన్‌బ్యాంకులు ఉన్నపుడు, కోట్ల రూపాయలు పెద్దపెద్ద వాళ్లు లోన్లు తీసుకుని ఇవ్వకుంటే దివాళా తీశాయి . కృషి బ్యాంకు మేనేజరు ఏ దేశంలో ఉన్నారో, ఎక్కడ వున్నారో తెలియని పరిస్థితి ఉంది . చాలామంది పారిపోయి, బోర్డు తిప్పిన పరిస్థితి వలన వీటికి ఎకౌంటబిలిటీ లేకుండా యాక్షన్ తీసుకోడానికి మన దేశంలో సరైన చట్టాలు లేకపోవడం వంటివి కూడా మనం దృష్టిలో పెట్టుకుని , వీటిపై పరిశీలన చేసి మన రాష్ట్రంలో కూడా చట్టం చేయాలి . ఇటువంటి తప్పులు చేసినవారికి పనిష్‌మెంట్ సివియర్‌గా ఉంటే, రెండవవాడు చేయకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది . వ్యవసాయానికి కావలసిన పరపతి , నీరు, మిగిలిన సౌకర్యాలు సక్రమంగా ఇచ్చేదానికి ఈ ప్రభుత్వం పూనుకుని చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, గత సంవత్సరం కంటే బడ్జెటు పెంచినా చాలదనీ, వచ్చే సంవత్సరం, బడ్జెటు పెంచి రైతులకు న్యాయం చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను .

•శ్రీ కె. వెంకట నరసయ్య (మధిర) : అధ్యక్షా, వ్యవసాయ పద్దుమీద మాట్లాడే అవకాశం వచ్చినందుకు ధన్యవాదాలు . మాకంటే ముందు పాలకవర్గం వారు, ప్రతిపక్షం వారు, టిఆర్ఎస్ వారు కూడా వ్యవసాయం రంగం మీద మాట్లాడినపుడు, ఈనాడు వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్న కారణాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుని, దానిని కాపాడాలనే ఉద్దేశ్యంతో పెట్టిన ఈ బడ్జెటుకు సంబంధించిన అంశంతో పరస్పరం చర్చల నుండి ఎటువంటి ఫలితాలు వస్తాయో అని ఆశించడం సహజం . కానీ ఇద్దరూ మాట్లాడింది పరిశీలించితే పాలకవర్గంవారు ప్రతిపక్షం వైఫల్యాలను ఎత్తిచూపడం, ప్రతిపక్షం వారు ప్రస్తుత వైఫల్యాలకు కారణం అని చెప్పడంతో ఈ చర్చకు నాందిగా జరిగిందనే విషయం మీదృష్టికి తెస్తున్నాను . వ్యవసాయ రంగం ప్రధానంగా తీవ్రమైన సంక్షోభంలో ఉన్నపుడు, ఆ దశను అర్థం చేసుకుని అధ్యయనం చేసి పరిష్కరించాల్సిన అవసరం ఉంది . వ్యవసాయ రంగాన్ని పరిశీలించితే నా చిన్నతనంలో ఏడవగలిగిన వాడే వ్యవసాయం చేయాలనే నానుడి ఇక్కడ వున్న పరిస్థితి ఉంది . ఈ దేశంలో వ్యవసాయం రంగం అనేక ఆటుపోట్లను, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపడుతున్న చారిత్రక పరిణామాలలో, సమాజంలో పూతం ఇచ్చి వ్యవసాయంలో జరిగే అనేక నష్టాలకు లోనైన పరిణాము పరిస్థితి నుండి ఒక దశలో విత్తనాలలో వచ్చిన మార్పు గానీ, వ్యవసాయ రంగంలో వచ్చిన నూతన పరిస్థితులు గానీ, ఆశాజనకంగా ఒకడుగు ముందుకు వేసినా, గత 15 సంవత్సరాలలో సంస్కరణ విధానాలు ప్రవేశపెట్టిన తరువాత ఆ ప్రభావం భారతదేశ వ్యవసాయ రంగంతో పాటు ఆంధ్రదేశ వ్యవసాయం మీద తీవ్ర పరిణామాలు తెచ్చింది అనే విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది . ఇంత తీవ్రమైన పరిణామాలు ఆంధ్రదేశంలో, అన్నపూర్ణ అయిన రాష్ట్రంలో ఆకలిచావులు , ఆత్మహత్యలు పరిణమించిన ఈ విపరీత దుర్భర పరిస్థితులలోనయినా వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవలసిన ప్రధానమైన అంశం మన ముందు ఉంది . ఇంత తీవ్ర పరిణామాలు వచ్చాయి కాబట్టే అన్నిపార్టీలు వ్యవసాయ రంగం గురించి మాట్లాడుతున్నారు . అన్ని సంఘాలు మాట్లాడుతున్న పరిస్థితి ఉంది . అందుకని అందరితో చర్చించబడే ఈ వ్యవసాయ రంగానికి కారణాలు వదిలి పరిష్కారం చూడాల్సిన పథకాలు మనం మనం రూపొందించుకోవలసిన అవసరం ఉందని నేను మీ ముందు మనవిచేస్తున్నాను . వ్యవసాయం అంటే మొట్టమొదట ఈ

---

• An asterisk before the name indicates confirmation by the Member.

రంగంలో వచ్చిన పరిస్థితులను, ఈ నాడు ప్రభుత్వం మారిన తరువాత డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు నీటి వనరుల సమస్య ప్రాధాన్యతతో పాటు వ్యవసాయాన్ని నిలబెట్టడానికి నీటి వనరులు ప్రధానమైనది అనే విషయం గుర్తించి తీసుకున్న నిర్ణయాలు అభినందనీయం అయిన విషయం , ఇంకా తీసుకున కొన్ని నిర్ణయాలు, కరంటుచార్జీల రద్దు చేయడం, నీటి వనరులకు పెద్దఎత్తున నిధులు సమీకరించడానికి తీసుకున్న నిర్ణయాలు సహేతుకం అనే విషయాన్ని మీముందు మనవిచేస్తూ, ఇదే సందర్భంలో వ్యవసాయరంగంలో ఆత్మహత్యల పరిస్థితిని ఆర్థిక పరిస్థితిని, వ్యవసాయ రంగం సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకుని మన దేశంలో పరిశీలించడంతో పాటు చైనా పర్యటించారు . చైనాలో వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ఏ విధంగా తోడ్పడుతున్నారు అనే అంశాలు అక్కడి వ్యవసాయ రంగంలో రైతాంగం నిర్వహిస్తున్న పాత్ర, అనేక అనుభవాలు తీసుకుని మన దగ్గరకు వచ్చిన పరిస్థితి కూడా వారు చెప్పిన దాంట్లో ఉంది .
సా.6.40

ఈ సందర్భంలో చైనాలో ప్రాజక్టులు కట్టడం, ఆ ప్రాజక్టులను కూడా వేగవంతంగా కట్టడం, ఆ ప్రాజక్టులు కూడా లక్ష్యాలకు అనుగుణంగా కట్టడం, ఆ ప్రాజక్టులు లక్షోపలక్షల ఎకరాలకు అనుగుణమైన విధంగా కట్టడం, నీటి పారుదల విషయంలో ప్రభుత్వం అభివృద్ధికరమైన మార్గంలో పని చేసినటువంటి పరిస్థితి వుంది. లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసిన అనుభవాలను వారు తీసుకుని మన రాష్ట్రంలో ఆ విషయాలను చెప్పిన పరిస్థితి వుంది. ఈ రకమైన అనుభవాలతో, వ్యవసాయ రంగంలో నీటి వనరులను కాని, వాటిని వేగవంతంగా అభివృద్ధి చేసే విషయాన్ని కాని, లక్ష్యానికి అనుగుణంగా నిర్మించడం అనే అంశం కాని, ఈనాడు వ్యవసాయ రంగం సంక్షోభానికి కారణమైన అనేక అంశాలు – ఆత్మహత్యలకు దారి తీసిన పరిస్థితులు కాని, వ్యవసాయ రంగం అల్లతల్లిడుతున్న పరిణామాలన్నిటికీ గల కారణాలను శోధించడానికి దీనిని వేదికగా చేసుకుని చర్చించడానికి మనం ఎ.కె.ఘోష్‌తో ఒక కమిటీని వేసాము. ఆ కమిటీ తగిన నిర్ణయాలు చేసే రిపోర్టును ప్రవేశ పెట్టే అంశం కోసం, ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టే సమయంలో మన ప్రభుత్వం మన ముఖ్యమంత్రి గారు, అనేక కారణాలను అధ్యయనం చేసి మనకు ఇచ్చిన రిపోర్ట్‌ను ప్రక్కన పెట్టి, బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం హేతుబద్ధం కాదని నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

ఏ కారణాలైతే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఆ రిపోర్ట్‌లో వచ్చాయో, వాటిని శాసన సభలో చర్చించి, వాటిని ఏ రకమైన పద్ధతులలో పరిష్కరించాలో, వాటికి తగిన కేటాయింపులు ఏ విధంగా చేయాలో, వాటికి తగిన పని విధానం నిర్ణయించుకోవాలో ఆ పద్ధతులలో ఈ శాసన సభలో వ్యవసాయ రంగానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు చేస్తే బాగుండేదనే విషయాన్ని మీముందు నేను మనవి చేస్తున్నాను. ఈ సమస్య పరిష్కారానికి మొత్తంగా మనం చూస్తే, వ్యవసాయ రంగం అనే అంశానికి భూమి అనేటటువంటిది ప్రధానమైన సమస్యని పెద్దలు సత్యనారాయణ రెడ్డిగారు చెప్పారు. భారతదేశ వ్యవసాయ రంగంలో భూమి పంపకం అనేది ప్రధానమైన సమస్య. అది భూ సంస్కరణల చట్టం తీసుకొచ్చినది. మనకు అనుభవంలో వున్న పరిస్థితి వుంది. కాని ఆచరణలో భూముల విషయాన్ని సంస్కరించకుండా, భూ సంస్కరణల చట్టాన్ని సక్రమంగా అమలు జరపకుండా, ఆ భూములు వ్యవసాయదారుల చేతికి రాకుండా, వ్యవసాయ దారులు వేల, లక్షల ఎకరాలు నిలుపుకునే అవకాశాలు కల్పించి చట్టం ద్వారా కూడా అటువంటి పరిస్థితులు రాలేదనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటే, వ్యవసాయ రంగం అభివృద్ధికి భూసంస్కరణలు ఒక అడ్డుగా వున్న పరిస్థితులకు పరిష్కారమే భూ సంస్కరణల చట్టం. అది తీసుకు రాలేదు.

పెద్దలు సత్యనారాయణ రెడ్డిగారు చెప్పారు, పేదల చేతిలో వున్న భూమికి పట్టాలు ఇచ్చే అంశం . ఒక రకంగా అది బాధ్యత కలిగిన అంశమైనప్పటికీ భూమి పేదల చేతికి, రైతుల చేతికి, కష్ట జీవుల చేతికి, దున్నేవాడి చేతికి రాకపోతే వ్యవసాయ రంగం అభివృద్ధి, దాని మీద కీలకంగా ఆధారపడిన విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. అందుకనే, ఆనాడు కూడా కొన్ని సందర్భాలలో తీసుకున్న నిర్ణయాలలో భూమిని యాజమాన్యంగా గుర్తించే సందర్భాలలో వచ్చిన పరిస్థితులలో ప్రభుత్వం చట్టాలు

చేసినప్పటికీ, ఆచరణలో భూమి విషయంలో పరిష్కారాలు సక్రమంగా రావడం లేదనే విషయాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. భూమి హక్కులు కలిగిన రైతులకు మొట్టమొదటగా హక్కుల రికార్డులో వున్న వివరాలు, సొంతదారులలో వారిని గుర్తించబడే విషయాలలో అనేక వైఫల్యాలు ఇన్ని దశాబ్దాలు గడిచినప్పటికీ భూమి సొంతదారులు, పట్టాదారులు, భూమి తాకట్టుదారులు, భూమి ఆక్రమణదారులు లేక కౌలుదారులు అయినట్టి వ్యక్తులందరి పేర్లూ రికార్డులలో నమోదు చేయవలసిన అవసరం వుంది.

అది ఇప్పటికీ కూడా మనకు కావలసిన రికార్డులలో కౌలుదారులను కాని, హక్కుదారులను కాని, తాకట్టుదారులను కాని, వ్యవసాయ రంగంలో వచ్చిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా, రికార్డులలో వారు సేద్యం చేసే ఖానాలలో వారిని నమోదు చేయకపోవడం చాలా దురదృష్టకరమైన పరిస్థితి. మనం వ్యవసాయదారులకు ఊతమిచ్చే విషయాలలో వుండవలసిన అంశం ఆ రకంగా నిర్వీర్యం చేయబడింది. గతంలో పట్వారీల వైఫల్యాల పేరుతో చెప్పినటువంటిది ఆచరణలో ఇంకా సక్రమంగా రాలేదు అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది.

ఈ సందర్భంలో గత ప్రభుత్వం కాని, ఈ ప్రభుత్వం కాని, పాస్‌బుక్స్ పేరుతో చేస్తున్న తతంగం ఇప్పటికీ నడుస్తూనే వుంది. '' మండల రెవిన్యూ అధికారి తనంతట తాను లేక, అట్టి దరఖాస్తు చేసిన మీదట, లేక అట్టి ఫీజు చెల్లించిన మీదట, లేకపోతే అట్టి పరిశీలన చేసిన మీదట, వివరాలతో కూడిన హక్కుల రికార్డులను అనుసరించి తన మండలంలోనే వున్న భూమి యొక్క ప్రతి సొంతదారుకు, ఆక్రమణదారుకు, కౌలుదారుకు, తాకట్టుదారుకు పాస్‌బుక్స్‌ను జారీ చేయవలెను '' అని చట్టంలో క్లియర్‌గా వున్నప్పటికీ అది ఆచరణలో విఫలమైన పరిస్థితి ఇప్పటికీ కూడా వుంది.

భూమి సేద్యంలో వున్న సొంతదారులు హక్కుదారులుగా లేరనేటటువంటి పరిస్థితులలో అనేక సందర్భాలలో ఉద్యమాలు, ఆందోళనలూ చేసినప్పటికీ, ఆ రకమైన పరిస్థితి ఇప్పటికీ రాలేదనే విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. అందుకనే భూ సమస్య విషయంలో కూడా ఉన్నటువంటి వైఫల్యాలను, లోపాలను మనం అనుసరించే విధానాలలో సవరించవలసిన అవసరం వుంది. భూమి తరువాత నీటి సమస్య పరిష్కారాలను మనం చూసాము. నీరు లేనందువల్ల మనకు అనుకూలమైన నీటి వనరులను కల్పించుకోవడానికి అవకాశాలు వున్నప్పటికీ మనం వాటిని సమకూర్చుకోనందువల్ల అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్న పరిస్థితి వుంది.

అందుకని ప్రాజక్ట్‌లను నిర్మించి నీరు సాధించి, వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేసే పద్ధతులలో తీసుకోవలసిన నీటి సమస్యను కూడా సత్వరమే పరిష్కరించవలసిన అవసరం వుంది. వ్యవసాయ రంగంలో నీటి పాత్ర ప్రధానమైనదని మనకు తెలుసు.

ఇక మూడవ అంశం విత్తనాల సమస్య. విత్తనాల సమస్య గురించి నా ముందు మాట్లాడిన సత్యనారాయణ రెడ్డి గారు, వెంకట్రావు గారూ చెప్పారు. విత్తనాల సమస్య ఈ మధ్య వచ్చింది కాదు, అనేక సంవత్సరాలుగా వస్తున్నది. గత 10 సంవత్సరాలుగా కల్తీ విత్తనాల సమస్య వస్తున్న పరిస్థితి వుంది. లక్షోపలక్షలుగా నష్టపరుస్తున్న పరిస్థితి వుంది. ఎంతో ఆందోళన చేస్తే, ఉద్యమాలు నడిపితే కొన్ని కంపెనీలను ఎం.ఒ.యు.ల క్రింద తీసుకొచ్చి చట్టాలు చేసిన పరిస్థితి వుంది. ఎం.ఒ.యు.ల క్రిందకు తీసుకొచ్చిన కంపెనీలు కూడా పేద రైతాంగాన్ని నష్టపరచిన సందర్భాలలో, అటువంటి కంపెనీలపై చర్య తీసుకునే హక్కు కూడా ఈ ప్రభుత్వానికి లేకుండా పోయింది.

వరంగల్, ప్రకాశం జిల్లాలలో మాన్సెంట్ కంపెనీ రు.40 లక్షల మేరకు పేద రైతాంగాన్ని నష్టపరిస్తే, ఆ నష్టాన్ని ఆ కంపెనీ తిరిగి ఇవ్వకుండా ఎగ్గొడుతూ వుంటే ఆ కంపెనీపై ఈ ప్రభుత్వం ఏ మాత్రమూ చర్య తీసుకోకుండా పోయిన పరిస్థితి వుందని మన వ్యవసాయ శాఖా మంత్రి గారు చాలా సందర్భాలలో చెప్పారు.

ఇక విత్తనాల విషయానికి సంబంధించి కొత్త చట్టం తెస్తామని చెప్పిన పరిస్థితి వుంది. కొత్త చట్టం చేసిన తరువాత ఈ పరిస్థితి గురించి ఆలోచిస్తే, కొత్త చట్టం ప్రయోగాత్మకంగా వ్యవసాయ రంగానికి ఉపయోగపడడం అనే అంశం ప్రశ్నార్ధకంగా మారిన పరిస్థితి వుంది. అసలు విత్తనాలు తయారు చేసే ప్రక్రియకు సంబంధించిన అంశం కాని, విత్తన చట్టం కాని, రాష్ట్ర పరిధిలో వుండవలసిన అంశం. కేంద్రానికి పంపించి అనుమతి కోరుతున్నామని చెప్పిన పరిస్థితి వుంది. మనకున్న విత్తన చట్టాల ప్రకారం రైతాంగాన్ని నష్టపరిచిన కంపెనీలను దోషులుగా తేల్చి, వారిచేత నష్టపరిహారాన్ని ఇప్పించే అవకాశం లేని పరిస్థితి వుంది.

వ్యవసాయ శాఖా మంత్రిగారు ఒక చట్టం చేసామని చెబుతున్నారు. ఒక్క విషయం చెప్పాల్సి వస్తే, ఈ ప్రభుత్వం పంటల తరుణం రాక ముందే, రాష్ట్రంలో వర్షాలు రాకముందే అధికారంలోకి వచ్చింది. కాని పాత ప్రభుత్వం వున్నపుడు తయారైన విత్తనాలన్నీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాలలో విస్తరించబడిన పరిస్థితి వుంది. ఆ సంవత్సరం నష్టపోయాము. నా నియోజక వర్గంలో వెయ్యి ఎకరాలలో ప్రత్తిని నష్టపోయిన పరిస్థితి వుంది. మిర్చి విత్తనాలు కల్తీవి వచ్చాయి. వ్యవసాయదారులను, శాస్త్రవేత్తలను ఎం.ఒ.యు కమిటీలను తీసుకొచ్చి అవి కల్తీ విత్తనాలే అని నిర్ధారణ చేసాము. దానికి నష్టపరిహారంగా ఒక రైతుకు రు.70000 ఇవ్వాలని చెబితే, ఒక్క పైసా కూడా ఇవ్వకపోతే వారిని ఏమీ చేయలేని పరిస్థితి వుంది. అందుకనే వ్యవసాయానికి ఆధారమైన విత్తనాల పరిస్థితి ఈ విధంగా వుంది.

మా ఖమ్మం జిల్లాలో వేలాది బస్తాల కల్తీ విత్తనాలను కొన్న పరిస్థితి వుంది. చట్టం ఎప్పుడొస్తుంది ? ఈ కల్తీ విత్తనాలలో ప్రభుత్వ ఆమోదం పొందినవి, శాస్త్రజ్ఞుల ఆమోదం పొందినవి కూడా వున్నాయి. ఏవి మంచివి, ఏవి కావు అనేది నిర్ధారించడానికి వీలు లేకుండా వందల, వేల బస్తాలు మా ఖమ్మం జిల్లాలో దిగిపోయిన పరిస్థితి వుంది.
సా.6.50

అంటే రాబోయే పంటకు కూడా గ్యారంటీ ఇవ్వలేని చట్టాలు వ్యవసాయ రంగాన్ని ఏ రకంగా కాపాడతాయనే దాని గురించి వ్యవసాయ శాఖ మంత్రి గారు చెప్పవలసిన అవసరం వుంది. విత్తనాలకు సంబంధించి సత్యనారాయణ రెడ్డి గారు చెప్పినట్లు మన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థకు ఊతమిచ్చి, దానిని నిలబెట్టవలసిన అవసరం వుంది. గత ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థను నిర్వీర్యపరచినటువంటి మాట వాస్తవం. మీరు వచ్చిన తరువాత విత్తనాభివృద్ధి సంస్థను స్థిరీకరించి, దానిని పటిష్టపరచి విత్తనాలను దాని ద్వారా తయారు చేయడం జరగాలి. గ్రామీణ విత్తన రూపాన్ని మీరు తీసుకువచ్చి దానిలో హైబ్రీడ్ విత్తనాలను అక్కడే గ్రామాలలో తయారుచేసేటటువంటి విధానాన్ని రూపొందించి, దానికి ప్రోత్సాహన్ని ఇవ్వాలని మంత్రిగారిని నేను కోరుతున్నాను. వ్యవసాయం యొక్క పరిస్థితి తీవ్రంగా వున్నందున దానిని సరిచేయడానికి మీరు ప్రయత్నం చేయాలి. ఎరువులు, క్రిమి సంహారక మందులు అవసరం మేరకు దొరకవు. అవసరమైన సరుకులు దొరకవు. ఈ సంవత్సరము ఒక దశలో యూరియా దొరకడం లేదు కనుక మన రాష్ట్రములో ఎరువులు, క్రిమిసంహారక మందులు, నాణ్యత కలిగిన మందులు, కల్తీ లేని ఎరువులు వీటి మీద సరైన నిఘా ఏర్పాటు చేసి సక్రమమైన పద్ధతులలో కంపెనీలు వాటిని అవసరాలకు అనుగుణంగా అందజేసే పద్ధతులలో తగినటువంటి చర్యలు వ్యవసాయ రంగములో తీసుకొనవలసిన అవసరం వుంది. వ్యవసాయ శాఖ పని విధానం కూడా ఈ రోజున ఇంతకు ముందే చెప్పారు. మీరు ఎవరెవరు మాట్లాడినా వ్యవసాయ శాఖ పని విధానానికి సంబంధించి యంపిఈఓ.,లను రద్దు చేసినటువంటి పద్ధతి గాని, దీని తరువాత వ్యవసాయ అధికారులను, మండల విస్తరణ అధికారులను తీసుకున్నటువంటి

విషయంలో తగిన పద్ధతులలో శాస్త్రీయంగా వ్యవసాయాన్ని నిలబెట్టడానికి రాబోయే కాలంలో ఇన్‌టైంలో వారిని తీసుకొని, ఉద్యోగులను తీసుకుంటామని చెప్పడం జరిగింది కాని ఆచరణలో మాత్రం ఏ రకమైన పద్ధతి వస్తుంది. తీసుకున్నటువంటి వ్యవసాయ విస్తరణాధికారులు మన రాష్ట్ర వ్యవసాయానికి అనుగుణంగా, ఎన్ని ఎకరాలకు వ్యవసాయ విస్తరణాధికారులు అవసరమో, ఎన్ని మండల కేంద్రాలలో ఏయే అధికారులు అవసరమో ఆ రకమైన పద్ధతులలో తీసుకోవలసిన అవసరం వుంది. అందుకనే సంఖ్యాపరమైన విషయం కాకుండా సమస్య పరిష్కారానికి అనుగుణంగా ఎంతమంది కావాలో నిర్ధారించి చేయవలసిన అవసరమున్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మార్కెట్ పరిస్థితుల గురించి అందరికీ తెలుసు.

ఛైర్మన్ : గౌరవసభ్యులు ముగించాలి, మీ సమయం అయిపోయింది.

శ్రీ కె. వెంకట నర్సయ్య : అలాగే అధ్యక్షా. మార్కెట్‌కి సంబంధించి మధ్యదళారీల చేత మార్కెట్ దోపిడీ అనేది అనాదిగా వస్తున్న పరిస్థితి. ఏ ప్రభుత్వాలు వున్నప్పటికీ కూడా మార్కెట్‌లో పది రూపాయలు ఎక్కువగా వున్నా, తక్కువగా వున్నా దానిని ప్రభుత్వం కంట్రోల్ చేసిన పద్ధతి గాని, ధరలను నిర్ణయించినటువంటి నిర్ణాయకమైనటువంటి పద్ధతిగాని కాదు. అది అవకాశాన్ని బట్టి వచ్చినటువంటి పరిస్థితి. అందుకని మార్కెట్‌లో మార్కెట్ దోపిడీని అరికట్టడానికి గాను ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్కెఫెడ్‌నో, మరొకదానినో పెట్టి కొనడానికి సిద్ధమైనటువంటి పరిస్థితి వుంటే తప్ప ఈ సంవత్సరము వచ్చినటువంటి పరిస్థితి రాకుండా ఉండదు. మిర్చి ధర దారుణంగా పడిపోయిన పరిస్థితి వుంది. పత్తి గత సంవత్సరములో 2800 రూపాయలు వుంటే, ఈ సంవత్సరము 1800,1900 రూపాయలకు కొనవలసిన పరిస్థితి వచ్చింది. అందువలన వ్యవసాయదారునికి గిట్టుబాటు ధర కాకపోయినా, మద్దతు ధర ఎంత ఇవ్వాలో అనేదానిని నిర్ధారించడములో ప్రభుత్వం అనుభవజ్ఞులైన రైతుల ద్వారా ఆలోచించి మద్దతు ధరను నిర్ణయించాలని కోరుతున్నాను. అంతే తప్ప మద్దతు ధర పేరుతో ఎంతో కొంత ఇవ్వడం, మార్కెట్‌లో నిర్ణయించినది కూడా రైతుకు అందకపోవడం జరుగుతున్న పరిస్థితి వుంది. ప్రత్తి విషయంలో నేను ఇంతకు ముందే చెప్పాను. 2,010 రూపాయలకు ప్రత్తిని కొనలేదు. 1950 రూపాయలకు వ్యాపారస్తుల దగ్గర కొన్నారు. రైతుల దగ్గర మాత్రం 1600,1700,1800 రూపాయలకు కొన్న పరిస్థితి వుంది. కాని ఆచరణలో మాత్రం సక్రమంగా అమలు జరగడం లేదని నేను మనవి చేస్తున్నాను.

రుణ విధానం విషయంలో పెద్దలు చెప్పారు. కోఆపరేటివ్ విధానంలో వ్యవసాయ రంగానికి సంబంధించి విధానపరమైన మార్పులు, సక్రమమైన పద్దతులు రావడం లేదు. కోఆపరేటివ్ సిస్టంను కుదించేటటువంటి పద్ధతులలో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం కలసి కొన్ని విషయాలలో ఏకగ్రీవ నిర్ణయాలుగా నడుస్తున్నటువంటి పరిస్థితి వుంది. అసలు ఈ కోఆపరేటివ్ సిస్టంను ప్రవేశపెట్టింది, వ్యవసాయ రంగానికి విస్తరించినది, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించినది, వ్యవసాయరంగ అభివృద్ధికి ఊతం ఇస్తున్న మాటలలో రాను, రాను, క్రమక్రమంగా ఏవో కారణాలు పెట్టి ఈ సొసైటీలను 22,500 సొసైటీలను పైగా కుదిస్తున్న పరిస్థితి వుంది. ఏ కారణాల వలన నష్టమో, ఎవరు బాధ్యులో చెప్పాలి. డబ్బులు ఎగగొట్టిన వారు ఎవరు? ఎక్కువ తీసుకుంది ఎవరు? పెద్దగా తీసుకున్న వారందరూ అంటే లక్షలు తీసుకున్న వారు. వ్యవసాయేతర రుణాలు, వ్యవసాయ రుణాలు మొదలైన వాటిని నష్టదాయకంగా వసూలు చేసే విషయంలో ప్రభుత్వాలు సక్రమంగా పని చేయనటువంటి కారణమే తప్ప కరువు వచ్చిన నాడు, రైతులు కట్టలేని కాలం నుండి కొంతమేరకే వున్న ఈ రుణాలను అడ్డం పెట్టి, వ్యవసాయానికి ఊతం ఇచ్చేటటువంటి వాటిని రద్దు చేయడం న్యాయం కాదు. ఈ విషయాన్ని పునఃపరిశీలించాలి. దీనికి సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చింది. దీనికి చట్టం చేసేటటువంటిది ఈ ప్రభుత్వం చేసింది. వ్యవసాయ విధానంలో ఈ ప్రభుత్వం యొక్క వైఖరి, పద్ధతులు అర్థం కావడం లేదు. అందుకని తక్షణమే వ్యవసాయానికి సంబంధించిన పద్ధతులు సక్రమంగా వున్నప్పుడే రైతులందరికీ రుణాలు దొరుకుతాయి. వ్యవసాయదారులందరికీ రుణాలు దొరుకుతాయి. మొత్తం ఒక కోటీ పదిహేను లక్షల కుటుంబాలు వుంటే ఐదు ఎకరాల లోపు వున్న రైతులు 95 శాతం మంది వున్నారు. ఆ రైతులకు న్యాయమైన రుణ సహాయం దొరకలేదు. అందువలన

కోఆపరేటివ్ సిస్టంను కుదించడం నష్టదాయకం. దానిని తప్పనిసరిగా, తిరిగి పునఃపరిశీలన జరపాలని మేము డిమాండ్ చేస్తున్నాము. వాస్తవ సాగుదారులను అందులో చేర్చాల్సిన అవసరం వుంది. దీనిని తిరిగి పునఃపరిశీలన జరిపి, రక్షించవలసిన అవసరం వుంది అనే విషయాన్ని మీముందు మనవి చేస్తున్నాను. కోఆపరేటివ్ విషయంలో నష్టదాయకమైన వాటికి కారకులు ఎవరో, వారందరి నుండీ వసూలు చేసి ఈనాడు కోఆపరేటివ్‌ను కాపాడాలని మేము కోరుతున్నాము. ఎవరైతే డబ్బులను ఎగవేయాలని చూస్తున్నారో, వారి నుండి వసూలు చేయవలసిన అవసరమున్నది. రైతుల ఆత్మహత్యలకు గల కారణాల గురించి సత్యనారాయణ రెడ్డి గారు చెప్పారు. ఆత్మహత్యలకు కారణం అప్పుల పాలు కావడం కూడా కారణంగా చెప్పవచ్చు. వ్యవసాయ రంగములో రైతులు అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకున్నటువంటి మాట జయతీ ఘోష్ రిపోర్టులో వచ్చింది. అప్పుల ద్వారా ఆత్మహత్యలు కొనసాగడమే తప్ప నివారించే అవకాశం ఎట్లా వస్తుంది? దానిని నివారించాలంటే రైతులు అప్పుల నుండి బయట పడితే తప్ప సాధ్యము కాదు. ఏ బ్యాంకుల వారు ఎన్ని వందల కోట్ల రూపాయలను ఎగవేశారో, ఆ విషయాలను గురించి చట్ట సభలలో వున్న వారు మాట్లాడుతున్నారు. బ్యాంకుల నుండి డబ్బులు తీసుకున్న వారందరి దగ్గర నుండి తిరిగి వసూలు చేయాలి. బ్యాంకులకు డబ్బులు ఎగగొట్టిన వారి దగ్గర డబ్బులు లేవా? వారి దగ్గర నుండి వసూలు చేసి, రుణాలలో వున్న రైతులను రుణ విముక్తులను చేసి, ఆత్మహత్యల పరిస్థితిని అడ్డుకోవాలని, ఆపుచేయాలని నేను కోరుతున్నాను. పశు సంరక్షణ విధానానికి సంబంధించి కావలసిన ఆసుపత్రులు, పశువులకు కావలసిన మందులు, డాక్టర్లు, కావలసిన సిబ్బంది గాని, వీటన్నింటినీ సరైన పద్ధతులలో చూడడం లేదనే విషయాన్ని మీదృష్టికి తీసుకువస్తున్నాను. చాలా ప్రాంతాలలో ఆసుపత్రులు కావాలని అడుగుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో పశు పోషణ అభివృద్ధిని ప్రోత్సహించి, నూతనంగా దీనిని అభివృద్ధి చేయడానికి కావలసిన నిర్ణయాలను ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం వుంది. పశు పోషణకు ఆసుపత్రులను ఏర్పాటు చేసి, కావలసిన సహకారం ఇవ్వవలసిన అవసరమున్నది. పౌర సరఫరాలలో అందరికీ కార్డులు ఇవ్వలేదు. అనేక లక్షల కుటుంబాలు ఈ రోజున కార్డులు లేకుండా వున్నాయి. వారందరికీ కూడా కార్డులు ఇవ్వాలని కోరుతున్నాను.

రా.7.00

వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి. సత్యనారాయణరెడ్డి గారు అనేక విషయాలు చెప్పారు. గత 40 సంవత్సరాల నుండి ప్రాజెక్టులు కట్టడం సాధ్యం కాలేదు, ప్రాజెక్టులు కట్టడానికి 40 సంవత్సరాలు కావాలా ఏమిటని అడిగారు. ప్రాజెక్టులు కట్టడంలో విఫలమయ్యారని అన్నారు. నేను వ్యవసాయ శాఖ మంత్రి గార్ని కోరేదేమంటే, అవసరమైన విధానాన్ని ఆచరణలో పెట్టాలి. వరి పంట ఎండిపోతే మేము శాసనసభ వెల్ లోకి తెచ్చి చూపించాము. ఆ రోజు శ్రీశైలం నుండి, నాగార్జున సాగర్ నుండి నీరు మా ప్రాంతానికి లెఫ్ట్ కెనాల్ ద్వారా ఇస్తామని చెప్పారు. ఈనాటికి, ఆ చెప్పిన మాట ఆచరణలో అమలు కాలేదు. వందలాది ఎకరాలు ఎండిపోయాయి. ఇటువంటివి జరగకుండా ఆచరణలో చెప్పినవి చేయాలని కోరుతున్నాను. విధానపరమైన మార్పులు రావాలని కోరుతున్నాను. వ్యవసాయ రంగంలో ఉన్న లోపాలను సరిదిద్ది, వ్యవసాయ రంగాన్ని బాగుచేయాలన్న తపనతో మంత్రి గారు నిర్ణయాలు తీసుకొడానికి ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇంకా వ్యవసాయ రంగాన్ని ఆదుకొనే లక్ష్యానికనుగుణంగా నిలబడే పద్ధతిలోఈ ప్రభుత్వ పరిపాలన ఉండాలని, వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరుతున్నాను. ఈ చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకొని, వైఫల్యాలను సరిదిద్ది, ప్రస్తుత పరిస్థితిని మరింత బాగుచేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.వెంకటేశ్వర్లు :- అధ్యక్షా, వ్యవసాయ డిమాండ్స్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వ్యవసాయ డిమాండ్‌పైన నా కంటే ముందు గౌరవ సభ్యులు మాట్లాడారు. ఈ సంవత్సరం బడ్జెటులో వ్యవసాయ రంగానికి రూ. 726 కోట్ల 39లక్షల 36వేల నిధులు వెచ్చించడం జరిగింది. బడ్జెటులో వచ్చినప్పుడు ఇంకా ఎక్కువ చేస్తే బాగుంటుంది. దేశంలో, రాష్ట్రంలో వ్యవసాయరంగం చాలా ముఖ్యమైనది. రాష్ట్రంలో దాదాపు 70 శాతం ప్రజలు ఈ రంగంపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. మన దేశంలో, వ్యవసాయ సాగు విస్తీర్ణంలో మన రాష్ట్రం ఐదవ స్థానంలో ఉంది. ప్రభుత్వం కూడా వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. వ్యవసాయ రంగంలో ఉన్నన్ని

సమస్యలు, నేడు ఏ రంగంలోనూ లేవు. గత నాలుగైదు సంవత్సరాలుగా కరువు పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయి. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రకృతి వైపరీత్యాలవల్లనూ, గత ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు పరచడం వల్లనూ, రైతు వ్యతిరేక విధానాలు అనుసరించడం వల్లనూ, రాష్ట్రంలో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. దీని ఫలితంగా, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆత్మహత్యలు మన రాష్ట్రంలో ఎక్కువగా జరిగిన పరిస్థితి మనందరికి తెలుసు. గత నాలుగైదు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితుల వల్ల, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతాంగం వ్యవసాయ కూలీలుగా మారి, పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారు. పట్టణాల్లో పనులు లభ్యంకాక, తినడానికి తిండి లేక ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి రాష్ట్రంలో ఉంది. ప్రస్తుత ప్రభుత్వం, డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ఆధ్వర్యంలో, ఒక లక్ష్యంతో, ధృడ సంకల్పంతో ముందుకు వెళుతోంది. రైతుల కోసం, రైతు సంక్షేమం కోసం, రైతు రాజ్యం ఏర్పాటు చేయాలని, హరిత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంగా ముందుకు వెళుతోంది. దీనికి గాను మా సి.పి.ఐ. పార్టీ తరఫున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈనాడు, ఈ ప్రభుత్వ ఆలోచనలు నెరవేరాలంటే, వ్యవసాయ రంగాన్ని తప్పక అభివృద్ధి చేయాలి. చాలా మంది అనేక సూచనలు కూడా చేశారు. భూమికి సాగునీరు ఎంత అవసరమో, రైతాంగానికి గిట్టుబాటు ధర కూడా అంతే అవసరం. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే, వ్యవసాయరంగానికి సంబంధించి ఉన్న ఇబ్బందులను అధిగమించాలి. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలకు గురౌతున్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం, గతంలో వచ్చిన నకిలీ విత్తనాలు, పురుగు మందులను అరికట్టడం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు సాగునీరు కల్పించడం, ఉచిత విద్యుత్ వంటి సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వ సహకరించాలి. సబ్సిడీతో మేలైన విత్తనాలను, వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం ఇవ్వాలి. అన్ని స్థాయిల్లో ఉన్న ప్రభుత్వ అధికారులను సమన్వయం చేయడం ద్వారా ప్రభుత్వ పథకాలు ఆచరణలో అమలయ్యేట్లు మంచి ఫలితాలు రావడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

క్రిమి సంహారక మందులపై ప్రభుత్వం ట్యాక్స్ వేయాలని ఆలోచన చేస్తోంది. దీనిని విరమించుకోవాలని కోరుతున్నాను. రాష్ట్రంలో 1127 మండలాలకు గాను 795 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించడం జరిగింది. కరువు మండలాలను ప్రకటించడంలో శాస్త్రీయ పద్ధతి అవలంభించక పోవడం వల్ల, కరువు బారిన పడిన ప్రాంతాలను సక్రమంగా గుర్తించకపోవడం వల్ల, కరువుకు గురైన ప్రాంతాల ప్రజలు ఆందోళనను చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం దెబ్బతినకుండా, ప్రజల్లో వ్యతిరేకత రాకుండా, ప్రభుత్వం ఆలోచించి ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. ఈనాడు, రాష్ట్రంలో మిర్చి పంట మార్కెటు యార్డులో వచ్చిన తరువాతనే మిర్చి కొనుగోలు ప్రారంభించే పరిస్థితి ఉంది. ఫిబ్రవరి మొదట్లో, మిర్చీ ధర రూ. 3400 లు ఉంటే, నేడు రూ. 2000లు ఉంది. ఈ పరిస్థితుల్లో , రైతులు మార్కెటు యార్డుకు తీసుకు వచ్చిన మిర్చీకి గిట్టుబాటు ధర రాక ఇబ్బందులకు గురౌతున్నారు. మధ్య దళారులు, ధర తగ్గించి చేస్తున్న పనులకు రైతు నిరాశ, నిస్పృహలకు లోనై, ధర్నాలు, రాస్తా రోకోలు, ప్రదర్శనలు చేస్తున్నారు. సమస్య మరింత జటిలం కాకుండా చూడాలి. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ శరద్‌పవార్ గారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు మిర్చీ రైతులను ఆదుకొంటామని హామీ ఇచ్చారు. ఆయన హామీ ఇచ్చి చాలా రోజులైనా ఏవిధమైన చర్యలు తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకోవాలి. మిర్చీని ప్రభుత్వ సంస్థలచే కొనుగోలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ప్రత్తికి సంబంధించి, ప్రత్తి కొనుగోలు సాగిస్తున్నా, ప్రత్తి దిగుబడి చివరి దశకు వచ్చింది. ప్రత్తి కొనుగోలు ఆపారు. అనేక మార్కెటు యార్డుల్లో ప్రత్తి మిగులు ఉంది. వెంటనే కొనుగోలుకి సంబంధించి, పేద రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం చొరవ చూపించాలి. పొగాకుకి సంబంధించి, పొగాకు మార్కెటు యార్డులో ధరల తగ్గింపువల్ల రైతులు ఆందోళన చేస్తున్నారు. ప్రకాశం జిల్లాలో, వేలం పాట కేంద్రాల వద్ద రైతులు ఆందోళన చేస్తూ, వేలం పాటను అడ్డుకోవడం జరుగుతోంది. దీన్నిబట్టి చూస్తే పొగాకు సమస్య రాష్ట్రంలో ఎంత తీవ్రంగా ఉందో అర్థమౌతోంది.

రా. 7.10

మన ప్రక్కన ఉన్నటువంటి కర్ణాటక రాష్ట్రంలో మద్దతు ధర ఉంది కానీ మన రాష్ట్రంలో లేదు. తక్షణమే పొగాకు కొనుగోలు విషయంలో మద్దతు ధర కల్పించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ స్పందించి పొగాకుకు మద్దతు ధరను కల్పించి కొనుగోలు చేయడం ద్వారా రైతాంగాన్ని కష్టకాలంలో ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా ఇతర పంటలు చూసినప్పుడు ఉల్లి, టమోటా, కొబ్బరి, వేరుశెనగ , ధాన్యం దాదాపు అన్ని రకాల ధరలూ కూడా ఈ రోజు అన్యాయంగా దిగజారి పోయాయి. కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం ఒక ఆలోచన చేసి చొరవ తీసుకుని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా చేసి రైతులను ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. దీనితోబాటు ఈ నాడు ప్రభుత్వం వ్యవసాయ టెక్నాలజీ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. అందుకు గాను బడ్జెటులో రూ. 1 కోటి మాత్రమే ప్రకటించారు. ఈ నాడు రైతు సంక్షేమ కమిషన్ ప్రొఫెసర్ జైతీ ఘోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తర్వాత , దానిని అన్ని జిల్లాలలో అధ్యయనం చేయడం జరిగింది. ఆ రిపోర్టు కూడా వారు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పాలకులు రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంభించడం వల్ల రైతాంగం ఈ రోజు ఛిన్నాభిన్నం అవుతున్నది అని ఆ నివేదికలో చెప్పడం జరిగింది. దానికి సంబంధించి ఇచ్చిన రిపోర్టులో వ్యవసాయ రంగాన్ని ఏ విధంగా పరిరక్షించాలి, రైతాంగాన్ని ఏ విధంగా ఆదుకోవాలనే విషయాలు ఆ నివేదికలో ఉంది. ఆ నివేదికలోని సూచనలను కాలయాపన లేకుండా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి , తక్షణమే ఆ నివేదికను అమలు చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

ఇప్పుడు ఇక్కడ ఉన్నటువంటి పారిశ్రామిక వేత్తల నుండి , బడా వ్యాపారుల నుండి ప్రభుత్వానికి రావలసిన బకాయిల మొత్తం రూ. 1 లక్షా, 82 వేల కోట్లు ఉంది. మరి ప్రభుత్వం వారి నుండి దానిని ఎందుకు వసూలు చేయడం లేదు? అసలు వారి నుండి దానిని వసూలు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఎందుకు కలగడం లేదని నేను అడుగుతున్నాను. కాబట్టి వారి నుండి ఈ రూ. ఒక లక్షా 82 వేల కోట్ల బకాయిలను వసూలు చేయాలి. అలాగే రైతుల నుండి రాబట్టుకోవలసి ఉన్న రూ. 20 కోట్ల బకాయిలను రద్దు చేయాలి. ఆ విధంగా రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్రంలో రైతులకు రూ. 27 వేల కోట్ల అప్పులు ఇవ్వవలసిన అవసరం ఉన్నప్పటికీ గత సంవత్సరం ఈ రాష్ట్రంలో రైతాంగానికి రూ. 8,930 కోట్లు మాత్రమే ఇచ్చారు. అంటే రీ షెడ్యూలు మాత్రమే చేశారు. పూర్తిగా కొత్త అప్పులు ఇవ్వలేదు. పాత అప్పులనే కొత్త అప్పులుగా ఇందులో లెక్కలు చూపుతున్నారు. కొత్త అప్పులు అసలు ఇవ్వలేదు. అంటే ఒకటి బై మూడవ వంతు రైతులకు మాత్రమే అప్పులు ఇచ్చారు. మిగతా రెండూ బై మూడవ వంతు రైతాంగం ప్రైయివేటు వడ్డీ వ్యాపారుల నుండి అప్పులను తీసుకోవడం జరుగుతున్నది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఒకసారి ఈ విషయాన్ని పునఃపరిశీలన చేయాలని , మిగతా రైతులందరికీ కూడా అప్పులు ఇచ్చే విధంగా చేసి, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

పంటలకు సంబంధించి చూసినట్లయితే కరువు, తుఫానులు వచ్చినప్పుడు పంటలపై వచ్చే వ్యాధుల మూలంగా రైతు పంటను నష్టపోయిన సందర్భంలో రైతులను ఆదుకునేందుకు పంటల బీమా పథకం అన్నది ప్రవేశపెట్టడం జరిగింది. కొద్దోగొప్పో పంటలు రైతు చేతికి వచ్చినపుడు , ఆ పంటలు మార్కెటుకు వచ్చినపుడు మధ్యదళారులు ధరలు తగ్గించి రైతులను దోచి వేస్తున్నారు. అటువంటి సందర్భంలో రైతులకు రక్షణ ఉండాలి. పంటల బీమా పథకాలు ఉన్నప్పుడే రైతులను ఆదుకునే పరిస్థితి ఉంటుంది. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి , రైతులను రక్షించడానికి మనం ఏర్పాటు చేసిన పథకమే పంటల బీమా పథకం . అందులో ఉన్న లొసుగులను సవరించి సమగ్రమైన మార్పులు చేయడం ద్వారా, ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం చొరవ చూపాలని నేను కోరుతున్నాను. రైతాంగాన్ని కాపాడటం కోసం , పంటలు వేసే ముందే వ్యవసాయా రంగాన్ని కాపాడే విధంగా అవసరమైన విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉందని కూడా మనవి చేస్తున్నాను. ఫలానా పంట వేస్తే దానికి ఇంత రేటు పెట్టుకోవాలని ముందుగానే

నిర్ణయించడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించవచ్చనీ, దాని ద్వారా , రైతులలో ఆత్మ విశ్వాసాన్ని పాదుకొల్పే విధంగా ప్రయత్నం చేయాలని కూడా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా సహకార రంగాన్ని చూసినపుడు, రైతాంగాన్ని రక్షించడం కోసం ఈ సహకార రంగం ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాడు రైతాంగాన్ని ఆదుకోవడానికి అవి ఉపయోగంలోకి రాకుండా ఉన్నాయి. ఈ రోజు రైతులను నష్టాల పేరుతో కష్టాలకు గురి చేయడం చాలా బాధాకరంగా ఉంది. నష్టాల పేరుతో ఈ రాష్ట్రంలో రూ. 2,573 సహకార సంఘాలు ఉన్నాయి. వాటిని రద్దు చేయకుండా ఉండాలంటే, లాభాల బాటలో నడుస్తున్న 933 సహకార సంఘాలను ఆదర్శంగా తీసుకోవాలని , అవి ఎందుకు లాభాలతో నడుస్తున్నాయి, ఇవి ఎందుకు నష్టాలతో నడుస్తున్నాయో గమనించేలా వాటికి అవకాశం కల్పించాలని, ఆ విధంగా అవి ఆత్మపరిశీలన చేసుకునేలా వాటికి అవకాశం కల్పించాలని కూడా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఛైర్మన్ : ఇంకా మాట్లాడవలసిన కొత్త సభ్యులు చాలా మంది ఉన్నారు. వారందరూ కూడా ఎదురు చూస్తున్నారు. కాబట్టి వెంకటేశ్వర్ గారూ త్వరగా పూర్తి చేయండి.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) : అధ్యక్షా, 933 లాభాల బాటలో నడుస్తున్న సహకార సంఘాలను ఆదర్శంగా తీసుకుని , నష్టాలలో నడుస్తున్న సంఘాలను సంస్కరించే విధంగా , వాటిని సక్రమంగా నిర్వహించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ నాడు సెక్షన్ 11 ప్రకారం జిల్లాలలో ఉన్నటువంటి, జిల్లా సహకార బ్యాంకుల యొక్క లావాదేవీలు అన్నీ నష్టపోయే వాటిని చూసి మూసి వేసే పరిస్థితి ఉంది. అది ఏలా ఉందంటే, ఇంట్లో ఎలుకలు పడ్డాయని ఇంటికి నిప్పు పెట్టడంలా ఉంది. కాబట్టి అటువంటి పరిస్థితి రాకుండా ఈ సహకార సంఘాలను మూసివేయడం కాకుండా, సహకార సంఘాలతోబాటు , వాటితో సంబంధం ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు, రైతాంగానికి తీవ్రమైన ఇబ్బందులు కలుగడం, అన్యాయం జరగడం అనే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని సహకార సంఘాలను పటిష్టవంతం చేయడం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

పశు సంవర్థక శాఖ విషయంలో కొన్ని ప్రాంతాలలో పశు సంవర్థకవ శాఖ డిమాండులో కూడా పథకాల గురించి రాశారు. ఈ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో అవి అమలు అవుతున్నాయి. మా ఏజెన్సీ ప్రాంతంలో పశు సంవర్థక శాఖ అమలు చేస్తున్న పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మనవి చేస్తున్నాను. అనేక ప్రాంతాలలో ఏజెన్సీ ప్రాంతంలో 30 లేక 40 కి.మీలో ప్రాంతంలో పశు సంపద లేని పరిస్థితి ఉంది. ప్రతి సంవత్సరం వర్షాకాలం రాగానే పశువులకు రోగాలు వస్తే అవి పశు వైద్య శాలలు లేక వైద్యం అందక పశువులు చచ్చిపోయే పరిస్థితి ఏర్పడుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో ఏజెన్సీ ప్రాంతంలో పశు సంపద సంఖ్య రోజు రోజుకీ తగ్గిపోతున్నది. కాబట్టి పశు సంపదను కాపాడే విధంగా ప్రతి ప్రాంతంలో పశు వైద్య శాలను ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాలలో పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సబ్సిడీ ఇవ్వడంతోబాటు ఉచిత పశు సంపదను అభివృద్ధి చేయడం కొరకు పేద వర్గాల వారికి క్రెడిట్‌సౌకర్యాలు కల్పించవలసిందిగా కూడా నేను మనవి చేస్తున్నాను.

సహకార సంఘాలను కాకుండా ప్రయివేటు రంగంలో ఉన్నటువంటి సంస్థలలో కూడా ఈ నాడు సహకార సంస్థలలో పాల ఉత్పత్తుల సంఘాలు బలహీన పడుతున్న పరిస్థితి ఉంది. కాబట్టి వాటిని ప్రోత్సహించవలసిన పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. పశు సంపద అభివృద్ధికి హరిజన, గిరిజనులకు బడ్జెటులో తగు మొత్తంలో నిధులు కేటాయించాలని , ప్రత్యేక నిధులు కేటాయించేలా చొరవ చూపాలని కూడా నేను మనవి చేస్తున్నాను. పశుగ్రాసం కొనుగోలు, పశువులను ఇవ్వడంలో పాల ఉత్పత్తులను మెరుగుపరచడంలో కూడా ఈ ప్రభుత్వం వాటి సంక్షేమానికి, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగు పరచేలా తగు విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

సివిల్ సరఫరాలకు సంబంధించి బియ్యం పథకం కొరకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 550 కోట్లు కేటాయించడం జరిగింది. సంతోష కరమైన విషయమే. అయినప్పటికీ చౌక ధరల దుకాణాల విషయం చూసినప్పుడు గ్రామీణ ప్రాంతాలలో నెలలో సెలవు రోజులలో తప్ప అన్ని రోజులలో తెరిచి ఉండేలా ఏర్పాటు జరగాలి. అయితే ఆ విధంగా జరగడం లేదు. 4 లేక 5 రోజులు మాత్రమే చౌక దుకాణాలు తెరుస్తున్నారు. అందువల్ల రైతుకూలీలు చౌక దుకాణాలకు బియ్యం కోసం వెళితే బియ్యం లేవని కూడా చెప్పిన పరిస్థితులుంటున్నాయి. కాబట్టి ఈ రోజు గ్రామీణ, మండల స్థాయిలో , డివిజన్ స్థాయిలో జిల్లా అధికారులను సమన్వయం చేసి ఇందులో ఉన్న లోపాలను సరిచేయడం ద్వారా ఏదైతే ప్రభుత్వం రైతులకు మంచి చేయాలని అనుకుంటున్నదో ఆ విధంగా పేద ప్రజలకు సబ్సిడీ బియ్యాన్ని అందించడానికి కృషి చేయాలని కోరుతున్నాను.

దీపం పథకం గురించి గతంలో డ్వాక్రా మహిళలకు గ్యాస్ ఇచ్చిన పద్ధతి ఉంది. ఈ నాడు చూస్తే 60 శాతం గ్యాస్ సిలిండర్స్ వాడకంలో లేని పరిస్థితి ఉంది. ఈనాడు కనీసం 40 శాతం గ్యాస్ సిలిండర్స్‌ను ఆ డ్వాక్రా మహిళలు వాడుకునే పరిస్థితి లేదు. కారణం గ్యాస్ ధరలు పెరగడమే. మనం స్టౌలు, గ్యాస్ సిలిండర్స్ వారికి సబ్సిడీ ద్వారా ఇచ్చాం . కానీ, ధరలు పెగడం మూలంగా పేద మహిళలు ఈ గ్యాస్‌ని వాడుకునే పరిస్థితి లేదు. ఇక కిరోసిన్ విషయంలో కూడా డిమాండు పెరిగింది. బడ్జెట్‌లో కిరోసిన్‌కు ఎక్కువ నిధులు కేటాయించి, కిరోసిన్ కోటాను పెంచాలని ఈ సందర్భంలో డిమాండు చేస్తున్నాను.

మత్స్యకారులకు సంబంధించి చూసినట్లయితే వారు ఆర్థికంగా చాలా వెనుకబడిన పరిస్థితి ఉంది. మౌలిక సదుపాయాలకు నోచుకోలేక, నిరక్షరాస్యతతో వారు అనేక ఇబ్బందులతో సతమతం అవుతున్న పరిస్థితి ఉంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి కూడా ఉంది. శాశ్వత అంగవైకల్యంతోబాటు పాక్షిక అంగవైకల్యం పొందుతున్న పరిస్థితి ఉంది. వారికి ఇస్తున్న ఎక్స్‌గ్రేషియాను పెంచవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మత్స్యశాఖ షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు , మహిళా మత్స్య కారులకు కూడా నిధులు కేటాయించడం జరిగింది. అయితే చాలా తక్కువ నిధులు కేటాయించారు. వాటిని పెంచడం ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తోడ్పడాలని, దోహద పడాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

రా.7.20

ఈ మత్స్య సంపదకు సంబంధించి మద్దతు ధర ప్రకటించి మార్కెటుకు కూడా అవసరమైన మౌలిక సదుపాయలు కల్పించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈసముద్ర తీరంలో ఉన్న భూములను మత్స్యకారులకు పంపిణీ చేయడం ద్వారా సముద్ర తీరాన్ని అభివృద్ధి చేయాలనేది ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గత ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభించినందువల్ల ఆగ్రహించిన రైతాంగం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం రైతురాజ్యం సంక్షేమం కోసం ముందుకు పోతుంది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్ బకాయిలను రద్దు చేసి రైతులకు ఊరట కల్గించింది. ఈ మధ్య కాలంలో హెల్ప్ లైన్సు, ప్యాకేజిలు ప్రకటించిన విషయాన్ని తాత్కాలికంగా కొంత ఉపశమనం ఇచ్చినా రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలను నివారించబడలేదు. ఆత్మహత్యలు ఈ రోజు వచ్చినవి కావు గత 4,5 సంవత్సరాలుగా ఈ ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఈ పరంపరంగానే ఈ ప్రభుత్వం ఆత్మహత్యలు జరగకుండా శాశ్వత పరిష్కార దిశగా రైతుల రక్షణకు వ్యవసాయ రంగాన్ని పరిరక్షించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పి ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ వ్యవసాయ పద్దు పైన మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, రాష్ట్రంలో ప్రధానంగా రాజశేఖరరెడ్డిగారు, ''నేను ఈ రాష్ట్రంలో రైతు రాజ్యాన్ని ఏర్పాటు చేస్తాను, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తాను'' అని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగానికి సంబంధించి న పరిస్థితి ప్రభుత్వం అంచనా వేయవలసిందిగా నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జయతీఘోష్ కమీషన్ నివేదిక విషయంలో ఈ ప్రభుత్వం ఎందుకు దాస్తుందో నాకు అయితే అర్ధం కావడం లేదు. ఆ యొక్క నివేదిక పత్రికల వాళ్లకి చేరింది, ప్రయివేటుగా సర్క్యులేట్ అవుతుంది. ఈ యొక్క నివేదికను అసెంబ్లీకి సమర్పించకుండా డార్కులో పెడుతున్న విషయం ప్రభుత్వమే ఈ అసెంబ్లీకి సంజాయిషీ చెప్పవలసిన అవసరం వున్నది. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమ కమీషన్ ఏర్పాటు చేసింది. ఈ యొక్క 10 నెలల కాలంలో 2,500 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినటువంటి వైనం ఏమిటో దాని మీద సమగ్రమైన పరిశీలన చేసినట్టుగా కనిపించడం లేదు. వీరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రకటించిన మారిటోరియం ఏమైనది. హెల్ప్‌లైన్సు ఎక్కడికి పోయింది . రైతులకు ప్రకటించిన సహాయం ఎక్కడ కూడా అందలేదు. సకాలంలో సాగునీరు అందకపోవడం, నకిలీ విత్తనాలు, పురుగు మందుల నివారణ వైఫల్యం గిట్టుబాటు ధర లభించకపోవడం ఇలాంటి విషయాలు కమీషన్ నివేదికలో పొందుపర్చారా, పొందుపరిస్తే ఈ విషయాలన్నిటికి, కమీషన్ ఇచ్చిన నివేదిక ప్రభుత్వం డైజస్టు చేసుకోలేకపోతుందా? ఎందుకు ఈ నివేదికను అసెంబ్లీకి సమర్పించలేదు అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వ్యవసాయ రంగం భారతదేశానికి జీవనోపాధికి మన జీవన విధానానికి అద్దం పడుతోంది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ దేశంలో నిరుద్యోగసమస్యను పరిష్కారం చేయడానికి అవకాశం వుంటుంది. మనం అనేక రకాలుగా పట్టణ ప్రాంతాలలో పరిశ్రమలు ప్రోత్సహించినప్పటికి కూడా వ్యవసాయ రంగాన్ని కాదనడంలేదు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించినట్ల యితే అన్ని రకాలుగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దేశ ంలో ఇప్పటికే అపారమైనటువంటి సహజసంపద మానవవనరులను మనం సక్రమంగా ఉపయోగించుకోడానికి అవకాశం వుంటుంది. వ్యవసాయ రంగం విషయంలో అనేక రకాలుగా మనకు నిరుత్సాహం కల్గుతుంది. వాజ్‌పాయ్‌గారు అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్‌డిఏ ప్రభుత్వం ఢిల్లీలో ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా ఈ దేశంలో అనేక రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు కోరిన ఈ పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత వాజ్‌పాయిగారికి ఎన్‌డిఏ ప్రభుత్వానికి దక్కింది. ఈ రోజు కార్లు కొనాలన్నా బిల్డింగ్‌లు క ట్టాలన్నా లేకపోతే ఇతరత్రా అప్పులు కావాలన్నా బ్యాంకుల నుంచి తీసుకుంటే 6 నుంచి 9 శాతం వరకు అప్పు చేసిన పరిస్థితులు వుంటే వ్యవసాయ రంగానికి సంబంధించి 14 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్న పరిస్థితులలో వాజ్‌పాయిగారి ప్రభుత్వం 14 శాతం నుంచి 9 శాతానికి తగ్గించింది. ఈ దేశంలో వ్యవసాయాన్ని ఆదుకోవాలని, రైతులను ఆదుకోవాలని చెప్పి ఆ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని మీ ద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా మొట్టమొదటి సారిగా నేషనల్ అగ్రికల్చర్ కమీషన్ ఏర్పాటు చేసినటువంటి ఘనత వాజ్‌పాయిగారికి దక్కిందని మీకు మనవిచేస్తున్నాను. వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడంలో మొదటిసారిగా అత్యంత ప్రోత్సాహం కల్పించిన ఘనత వాజ్‌పాయ్ ప్రభుత్వానికే దక్కిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ధాన్యం రవాణా మీద కృష్ణా జిల్లాలో పండించిన పంటను గుంటూరు జిల్లాలో అమ్ముకోకుండా ఆంధ్రప్రదేశ్‌లో పండించిన పంటను తమిళనాడులో అమ్ముకోకుండా ధాన్యం రవాణా మీద విధించిన ఆంక్షలను కూడా తొలగించిన ఘనత వాజ్‌పాయ్‌గారి ప్రభుత్వానికే దక్కిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. బడ్జెట్‌లో 60 శాతం నిధులను గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రంగానికి కేటాయించిన ఘనత మొట్టమొదటిసారిగా దేశంలో వాజ్‌పాయ్‌గారి ప్రభుత్వానికే దక్కిందని మీకు మనవిచేస్తున్నాను. ఈ దేశంలో హైవేస్ స్వర్ణచతుర్భుజి ద్వారా కాని నేషనల్ హైవేస్‌ను ప్రోత్సహించి వ్యవసాయ ఉత్పత్తులకు ఎక్కడ ధర పలుకుతుందో అక్కడకు రవాణ చేయడం కోసం కల్పించిన ఘనత వాజ్‌పాయ్‌గారికే దక్కుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దేశ ఆర్థిక సామాజిక రాజకీయ వ్యవస్థకు, వ్యవసాయ రంగం ఎంత ప్రాముఖ్యత కల్గుతుంది అనే విషయాన్ని నేను మనవిచేస్తున్నాను. నేటికి 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న విషయం మీకు అందరికి తెలుసు. ఈ రోజు పంటల భీమా పథకం, నకిలీ విత్తనాలు మన వ్యవసాయారంగాన్ని పట్టి పీడుస్తున్నవంటి సమస్యలు ఉన్నాయి. రైతాంగానికి అందవలసిన రుణాల్లో 25 శాతం మాత్రమే అందుతున్నాయి. శిశోడియా కమిటి నివేదిక ఆధారంగా రాష్ట్ర రైతులకు రుణ సౌకర్యం కల్పించడంలో దేశ వ్యాప్తంగా

చూసినట్లయితే 23వ స్థానంలో ఉన్నాము. రైతులకు రాయితీలు ఇవ్వడంలో ప్రపంచదేశాలతో పోల్చి చూసినట్లయితే మన దేశంలోఇంకా రాయతీలు తక్కువగా ఉన్నాయి, దానిని పెంచవలసిన అవసరం వుందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వ్యవసాయ ఉత్పత్తులు మన రాష్ట్రంలో అధికంగా ఉన్నప్పటికి కూడా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఇంకా మన దేశంలో ప్రధానంగా మన రాష్ట్రంలో చాలా వెనుకబడి ఉన్నాయి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు లభించాలంటే ఉత్పత్తులను కూడా ప్రోత్స హించాల్సిన అవసరం వున్నది. వ్యవసాయ ఆధారమైన ఆగ్రో ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహించవలసిన అవసరం వున్నది. దాని కోసం ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మన సాగు నీటి ప్రాజెక్టుల మీద నీరు సరఫరా చేసినప్పటికి రైతుల పండించిన ఉత్పత్తులకు ఏ రకమైన పరిస్థితి వున్నదో మనం నిన్న, మొన్న చర్చించడం జరిగింది. మళ్లీ ఆ విషయాలలోకి నేను పోదల్చుకోలేదు. కాబట్టి వ్యవసాయ ఆధారితమైన పరిశ్రమలు, ఉత్పత్తులు ఆధారంగా ఈ రాష్ట్రంలో ఆ రకమైన పరిశ్రమలు రావలసిన అవసరం వున్నది. ఉదాహరణకు రాష్ట్రంలో స్పినింగ్ మిల్లు లేనందువల్ల రాష్ట్రంలో ఉత్పత్తి అయినటువంటి దూది తమిళనాడు రాష్ట్రానికి ఎగుమతి చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా ప్రత్తి గింజలకు సంబందించి నూనె కర్మాగారం లేనందువల్ల ప్రత్తి గింజలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు మనం ఎగుమతి చేస్తున్నాము.
రా.7.30

అదేవిధంగా మిర్చిపంటకు సంబంధించి ఇండస్ట్రీస్‌లేని కారణంగా మిర్చి నిల్వచేయటానికి, రంగులు తీయటానికి కర్మాగారాలు ఉన్నటువంటి గోవా, కర్ణాటక, పశ్చిమతీర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నాం. మన రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటుచేసి రాష్ట్రంలో నిర్వీర్యమైన ఈ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను పునర్వ్యవస్థీకరిస్తారా? ఐ.టి. పరిశ్రమలవలే ప్రత్యేక శ్రద్ధతో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహిస్తారా? బిందు, తుంపర సేద్యానికి సంబంధించిన 90% సబ్సిడి ఇవ్వాలి. విత్తనాలపైన కేంద్రప్రభుత్వ అధికారం ఉన్నదని చెప్పటం జరిగింది. గతంలో అసెంబ్లీనుండి కేంద్రప్రభుత్వానికి రికమెండ్‌చేశాము. అది ఏమైనదో ఇంతవరకు తెలియదు. రాష్ట్రప్రభుత్వాలకు విత్తనాలు సరఫరాచేస్తున్న కంపెనీలపైన అధికారాలు లేవని మనం అనేకసార్లు చర్చించుకున్నాము. దానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వానికి అధికారాలు రావలసిన అవసరం ఉన్నది. విత్తనాల కంపెనీల మెడలువంచి, రైతులను ఎవరైతే అన్యాయంచేస్తున్నారో, ఎవరైతే నకిలీ విత్తనాలను సరఫరాచేస్తున్నారో అటువంటివారి మెడలువంచి రైతులకు నష్టపరిహారం చెల్లించేవిధంగా ఈ కంపెనీలపైన చర్యలు తీసుకోవాలి. దీనికి సంబంధించిన అవసరమైన చర్యలు తీసుకోవాలి.

వ్యవసాయరంగంపైన సూచనలు ఇవ్వదలచాను. వ్యవసాయరంగాన్ని చిన్నచూపు చూస్తున్నాము. కరువుకాటకాలు, వరదలు, ఉప్పెనలు, వడగండ్లవాన మొదలైన అనేక కారణాలవలన వ్యవసాయరంగం ఇబ్బందులకు గురికాబడుతున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. ఏ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ సబ్సిడీలు తగ్గుతూనే ఉన్నాయి. వ్యవసాయానికి సంబంధించి ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పనిముట్ల మీద ధరలు పెరుగుతున్నాయి, సబ్సిడి తగ్గుతోంది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. పొలంలో బోరు వేసిన రైతు నష్టపడి ఆత్మహత్య చేసుకుంటున్నాడు. భూగర్భ జలాలను ఏరకంగా పంచుతామనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి.

మార్కెటింగ్ యార్డ్‌లలో రాజకీయ నాయకులకు ఎంప్లాయ్‌మెంట్ కల్పిస్తున్నారు. నిజమైన రైతులకు ఇందులో ప్రాధాన్యం కల్పించి రైతాంగాన్ని ఆదుకునే దిశలో ఈ మార్కెటింగ్ యార్డ్‌లను ప్రోత్సహించాలి. పంటల నిల్వలకు సరైన అవకాశాలు కల్పించాలి. కోల్డ్‌స్టోరేజ్, ఇతర గోడౌన్ల సదుపాయాలను పెద్దయెత్తున ప్రోత్సహించాలి.

నానాటికి పశుసంపద క్షీణిస్తోంది. ఇది చాలా విచారకరం. రాష్ట్రంలో పశువులకు ఏరకంగా ఇబ్బందవుతుందో ఆలోచించాలి. ఆల్‌కబీర్, అల్లానాలకు పశువులు తరలించబడుతున్నాయి. పశువధశాలలను మూసివేయాలి. ప్రతిరోజు

వందలాది పశువులు ఆల్‌కబీర్‌కు, అల్లానాకు లారీలలో రవాణా అవుతున్నాయి. వందలాది పశువులను లారీలలో తీసుకువెళుతున్నారు. పశువులను దొంగతనంచేసి అక్కడ అమ్ముకునే పరిస్థితి ఉన్నది. గంటసేపట్లో ఆ పశువు అడ్రస్ ఉండదు. ఆ పశువులను ఏరకంగా రక్షించాలో ఆలోచించాలి. ఈరోజు జూలో మనం జంతువులను చూస్తున్నాము. ఈవిధంగా పశువులను చంపి ఆ మాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేసినట్లయితే రానున్న తరాలకు పశువులను కూడా జూలోపెట్టి చూపించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనిని ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉన్నది.

ఋణాల వసూళ్లకు సంబంధించి ఉన్న రెవెన్యూ రికవరి చట్టం, 1964లో మార్పులు తీసుకురావాలి. ప్రభుత్వానికి నీటితీరువా చెల్లించక పోయినా, సహకారఋణాలు వసూలుచేసుకోవటానికి రైతు స్థిరచరాస్తులు, భూమి, ఇళ్లు, ఇంటిలోని వస్తువులు, వాహనాలు, కరెంట్ మోటార్లు, నీటి పంపులు, తిండిగింజలు, ఇంటిలో ఏవి ఉంటే అవి వేలం వేయటానికి ఈ రెవెన్యూ రికవరి చట్టం, 1964 అవకాశం కల్పిస్తుంది. కాబట్టి ప్రభుత్వం ఆలోచనచేసి ఆ చట్టంలో మార్పులు తీసుకువచ్చి రైతులయొక్క ఆత్మగౌరవాన్ని కాపాడాలని నిర్మాణాత్మకంగా సూచిస్తున్నాను.

వెటర్నరీ డాక్టర్ పోస్ట్‌లు చాలావరకు ఖాళీగా ఉన్నాయి. వ్యవసాయశాఖామంత్రిగారు రఘువీరారెడ్డిగారికి తెలుసు. మా గ్రామానికి వారు వచ్చినప్పుడు ఒక వెటర్నరీ హాస్పటల్‌కు ప్రారంభోత్సవం చేశారు. మా గ్రామ ప్రజలది చాలా దురదృష్టం. గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. ఈరోజుకూ బోర్డు మాత్రమే ఉందిగాని హాస్పటల్ ప్రారంభం కాలేదు. చాలా ఆప్యాయతతో, ప్రేమతో రఘువీరారెడ్డిగారు మా గ్రామ ప్రజలమీద దయచూపించి హాస్పటల్ ప్రారంభించారు. అనేక హాస్పటల్స్ అదే పరిస్థితిలో ఉన్నాయి. డాక్టర్ పోస్ట్‌లను భర్తీచేయటమేకాకుండా నూతన పశువైద్యశాలలను ఏర్పాటుచేయవలసిన అవసరం ఉన్నది. మొన్న జీరో అవర్‌లో కూడా నేను చెప్పాను.

ఈనాడు డెయిరీ డెవలప్‌మెంట్‌ను కూడా మనం ప్రోత్సహించవలసిన అవసరం ఉన్నది. విజయబ్రాండ్ మనదేశంలోనే చాలా పేరుగాంచిన బ్రాండ్. దానిని మదర్ డెయిరీకి తాకట్టుపెట్టటం జరిగింది. ఒకవైపు చంద్రబాబునాయుడుగారు హెరిటేజ్ డెయిరీకోసం అది చేశారు, ఇది చేశారు అని మాట్లాడుతున్నాము. కాని మన రాష్ట్రంలోని విజయ డెయిరీని ఈ జనవరి 23వ తేదీనాడు మదర్ డెయిరీకి తాకట్టుపెట్టటం జరిగింది. ఈ ప్రభుత్వం దీని విషయంలో ఆలోచనచేయాలి.

మత్స్య పరిశ్రమ విషయానికొస్తే మత్స్యకారులు అనేకరకాలైన ఇబ్బందులుపడుతున్నారు. మన ప్రభుత్వానికి సుమారు రూ.400 కోట్లు మత్స్య పరిశ్రమద్వారా విదేశీ మారకద్రవ్యం వస్తోంది. అందులో కనీసం 50% మత్స్యకార్మికుల సంక్షేమం కోసం ఖర్చుపెట్టవలసిన అవసరం ఉన్నది. రైతులకు ఏవిధంగా అయితే క్రాప్‌లోన్ ఇస్తున్నామో మత్స్యకారుల సొసైటీలకు కూడా బ్యాంకులద్వారా ఋణాలు ఇప్పించాలి. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులను విపరీతంగా పూడుస్తున్నారు. దాని కారణంగా చేపల వేటపై ఆధారపడిన మత్స్యకారులు ఉపాధిని కోల్పోతున్నారు. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. సామాన్య ప్రజలకు పోషక ఆహారం అందిస్తోన్న చేపల ఉత్పత్తికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.

మత్స్య కార్మికులగురించి ఎవరూ మాట్లాడలేదు. నిర్మాణాత్మకంగా మాట్లాడుతున్నాను. ఈనాడు చేపలు అమ్ముకోవటానికి షాప్స్‌లేని కారణంగా మత్స్యకారులు పలు ఇబ్బందులుపడుతున్నారు. చేపలు అమ్ముకోవటం కోసం మునిసిపాలిటి, మేజర్ గ్రామపంచాయితీల్లో రైతుబజార్ల తరహాలో షాపింగ్ కాంప్లెక్స్‌లు, మత్స్యకారులు చేపలు అమ్ముకునేవిధంగా చేపల మార్కెట్లు ప్రత్యేకంగా పెట్టాలి. గ్రామీణ ప్రాంతాల్లో చేపల వృత్తులు చేపట్టే గంగపుత్రులు, ముదిరాజులు, తెలగవారికి సీడ్‌పెంచటానికి ప్రభుత్వం వడ్డీలేని ఋణాలను ఇవ్వాలి. వీరికి ఇన్సూరెన్స్ స్కీమ్ కూడా కల్పించాలి. క్రొత్తగా సంఘాలు ఏర్పరచుకోకుండా రిజిస్ట్రేషన్‌ను ప్రభుత్వం నిలిపివేసింది. రిజిస్ట్రేషన్స్ తిరిగి ప్రారంభించి క్రొత్తగా సంఘాలు ఏర్పాటుచేసుకునే అవకాశం కల్పించాలి. వర్షాభావం ఉన్న కరువుపీడిత ప్రాంతాల్లో గతంలో తీసుకున్న అప్పులను ప్రభుత్వం మాఫీచేయాలి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న మత్స్యకారులకు జీవనోపాధిని కల్పించటం కోసం అనేక రకాలుగా వారిని ప్రోత్సహించాలి.

కోఆపరేటివ్ వ్యవస్థ చాలా ముఖ్యమైనది. నేను మహారాష్ట్ర , గుజరాత్‌లలో పర్యటించాను. ముఖ్యమంత్రిగారు ఇప్పుడిప్పుడే గుజరాత్ వెళ్లి వచ్చారు. గుజరాత్‌లో ఉన్న కోఆపరేటివ్ సొసైటీస్ మన దేశానికే గర్వకారణం. మన రాష్ట్రం వ్యవసాయాధారిత రాష్ట్రం కాబట్టి కోఆపరేటివ్ సొసైటీస్ ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఈ కోఆపరేటివ్ సొసైటీస్ ఎందుకు నిర్వీర్యం అయిపోతున్నాయో ఆలోచించాలి. 9 నెలలు అయినది. సబ్‌కమిటి ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు కోఆపరేటివ్ సొసైటీస్‌పైన ఏరకమైన యాక్షన్ తీసుకోబోతున్నారో రాష్ట్ర ప్రజలకు తెలియచేయాలి. ఈరోజు ఏ కోఆపరేటివ్ సొసైటీస్ ఉంటాయో, ఏవి రద్దుకాబోతున్నాయో తెలియని అగమ్యగోచర పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉన్నది. ఈ కోఆపరేటివ్ సొసైటీస్‌పైన ప్రభుత్వం సమగ్రమైన నిర్ణయం తీసుకోవాలి. రైతాంగాన్ని ఆదుకోవటంలో సహకార రంగం ప్రముఖపాత్ర వహిస్తుంది. మహారాష్ట్ర , గుజరాత్‌లకు అవసరమైతే కొంతమంది ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకెళ్లి స్టడీచేయవచ్చు. యువకులలోగాని, మహిళల్లోగాని , వ్యాపారంచేసుకునే వారిలోగాని ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క విధమైన కాంపిటీషన్ ఉన్నది. మహారాష్ట్ర , గుజరాత్‌లలో ఒక్కొక్క గ్రామంలో 5, 6 కోఆపరేటివ్ సొసైటీస్ పనిచేస్తున్నాయి. మన రాష్ట్రంలో ఒక్కొక్క గ్రామంలో ఒక కోఆపరేటివ్ సొసైటీని కూడా నడపలేకపోతున్నాము. అన్ని రాజకీయపార్టీలు, ఎన్.జి.ఓ.లు కోఆపరేటివ్ సొసైటీలను రక్షించుకోవటానికి ప్రయత్నించాలి. కోఆపరేటివ్ సొసైటీస్ లేకుండా మొత్తం నేషనలైజ్డ్ బ్యాంకులద్వారా, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్‌ల ద్వారా జరుగుతుందని అనుకోవటం తప్పు. అవి లేనట్లయితే మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వం ఈ దిశలో చర్యలుతీసుకోవాలి.

రా.7.40

అధ్యక్షా, ఇక సివిల్ సప్లైస్ విషయానికి వస్తే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలైంది. ఇప్పటికి రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టారు. ఇంకా మూడు బడ్జెట్లు మాత్రమే ప్రవేశపెట్టవలసి వుంది. ఈ ప్రభుత్వ మొచ్చి పది నెలలైనప్పటికీ ఇంత వరకు ఒక్క రేషన్ కార్డ్ కూడా ఇవ్వలేదు. నిత్యావసరవస్తువుల ధరలు చూస్తుంటే ఆకాశాన్నంటుతున్నాయి. సివిల్ సప్లైస్‌కు సంబంధించి ఒక కేబినెట్ సబ్ కమిటీని వేశారు. ఆ కమిటీ నివేదిక ఈ అసెంబ్లీ ముందు ఇంతవరకు పెట్ట లేదు. ఈ రోజు చక్కెర ధరలు చూస్తే 22 రూపాయలకు కేజీ వుంది. అదేమిటో అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేషన్ కార్డులకు ప్రాముఖ్యత పెరుగుతుంది. ఎందుకంటే వాళ్లు అధికారంలోకి రాగానే ధరలు పెరుగుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోగానే రేషన్ కార్డుల అవసరముండదు. ఎందుకంటే అప్పుడు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతాయి. అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చి 10 నెలలైనా ధరలపై నియంత్రణ లేనందువల్ల విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఎందుకంటే ఈ నిత్యావసర వస్తువులకు సంబంధించి సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంటు ఇంతవరకు ఒక్కసారి కూడా సమీక్షా సమావేశం నిర్వహించనందువల్ల ఈ ప్రభుత్వానికి ధరలపై నియంత్రణ లేకుండా పోయింది. కనీసం ఇప్పుడైనా అలాంటి సమావేశాలు రెగ్యులర్‌గా నిర్వహించి ధరలను అదుపు చేయవలసిన అవసరముంది. ఇక పెట్రోల్ కిరోసిన్, ఎల్ పి జి ధరల పెంపుదల విషయంలో అవి అంతర్జాతీయ మార్కెట్ రేట్లకు అనుగుణంగా పెరుగుతాయని గతంలో ఎన్ డి ఎ ప్రభుత్వం చెప్పినప్పుడు గొడవలు చేశారు. ఇప్పుడు మీ ప్రభుత్వం వచ్చినా అవి పెరుగుతూనే వున్న విషయం మీరు గమనించి వుంటారని అనుకుంటున్నాను. అధ్యక్షా, ఇటీవల నేను మా పితాపురం శాసనసభ్యుని నియోజకవర్గానికి వెళ్లినప్పుడు అక్కడి రైతులను రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఎలా వుందని అడిగితే వాళ్లు మిగతా విషయాల గురించి మాట్లాడకుండా ముందుగా కిరోసిన్ గురించి మాట్లాడారు. అక్కడ రైతులు కాని, మహిళలు కాని చెప్పిందేమిటంటే ఎల్ పి జి సిలిండర్లు తీసుకున్న వారికి కిరోసిన్ ఇవ్వనందువల్ల వాళ్లు ఈ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడుతున్నారు. దయచేసి ముఖ్యమంత్రి గారు ఈ మాట వినాలని కోరుతున్నాను. ఎల్పి జి అనేది బీద, ధనిక అనే తారతమ్యం లేకుండా అందరికే ఒకే ధరకు దొరుకుతుంది. కాని కిరోసిన్ మాత్రం వైట్ కార్డ్ హోల్డర్స్‌కు సబ్సిడీ రేట్లపై తక్కువ ధరలకు లభిస్తుంది. ఎల్ పి జి వున్న వారికి కిరోసిన్ ఇవ్వకపోవడం వల్ల వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే ఎల్ పి జి అనేది గ్రామీణ ప్రాంతాలలోని కొంతమంది బీద ప్రజానీకం కొనలేకపోవడం వల్ల వాళ్లు కిరోసిన్ వాడుకోవడం జరుగుతుంది. అలాంటి వారికి ఇప్పుడు కిరోసిన్ ఇవ్వనందువల్ల వాళ్లు చాలా

ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి అవసరమైతే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి మన రాష్ట్రం యొక్క కిరోసిన్ కోటాను పెంచడానికి చర్యలు తీసుకొని ఎల్ పి జితో నిమిత్తం లేకుండా అందరికీ తెల్లకార్డులున్న వారందరికీ కిరోసిన్ అందజేయాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈ ప్రభుత్వం అన్ని రంగాలలోనూ ఏలాంటి దాపరికం లేకుండా అన్ని విషయాలలోనూపారదర్శకతతో వ్యవహరించాల్సిన అవసరముందని మనవి చేస్తూ మీరు కేటాయించిన బడ్జెట్ నిధులను ఇంకా పెంచాలని కోరుతూ రైతుల ఆత్మహత్యలపై పరిహారం అందజేసే విషయంలో జారీ చేసిన జీఓ 421ని సవరించి ఆత్మహత్యలు చేసుకున్న రైతులందరికీ నష్ట పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, ఇందాక మాట్లాడిన సభ్యులందరూ వ్యవసాయం మీద మాట్లాడారు. వ్యవసాయం తరువాత గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజానీకం ఎక్కువ మంది ఆధారపడి బ్రతుకుతున్న వృత్తి ఈ రోజు కోళ్ల పరిశ్రమ, అదేవిధంగా పశు గణాభివృద్ధిపై కూడా ఆధారపడి చాలా మంది బ్రతుకుతున్నారు. అందుకనే ఈ రోజు రాష్ట్రం ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందిందని చెప్పినప్పటికీ, it is the era of science and technology అని చెప్పినప్పటికీ, it is the era of genome అని చెప్పినప్పటికీ కూడా ఈ రోజు మౌలిక సమస్యలను తీర్చడంలోనే సతమతమవుతున్న పరిస్థితిని చూస్తున్నాము. అందుక నే సైన్స్ అండ్ టెక్నాలజీని, ఆ జీనోమ్ యుగాన్ని మనం ఫుల్‌ఫిల్ చేయాలంటే, దానిని రీచ్ కావాలంటే తప్పకుండా ఈ రోజు మనం పౌల్ట్రీ రంగంలో కాని హార్టికల్చర్ రంగంలో కాని పశుగణాభివృద్ధి రంగంలో కాని మనం తప్పకుండా మౌలిక సమస్యలను తీర్చవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఈజు మనం చూస్తున్నాము. బడ్జెట్ అంటే మొత్తం సమస్యలను తీర్చే పరిస్థితి లేనప్పటికీ ఈరోజు అనివార్యంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంతో కొంత పరిస్థితిని మెరుగు పరచుకోకపోతే మనం ముందుకు పోయే ఆస్కారం లేదు. కాబట్టి ఇప్పటికైనా డెవలప్‌మెంట్ అంటే రూరల్ ఎకానమీ డెవలప్‌మెంటే కాకుండా వారి కాళ్లమీద వారు నిలబడేలా చేస్తేనే తప్పడెవలప్‌మెంట్ వచ్చే ఆస్కారమే లేదు కాబట్టి అది కావాలంటే తప్పకుండా ఈ రోజు యానిమల్ హస్‌బెండ్రీ డిపార్ట్‌మెంటును, పౌల్ట్రీ రంగాన్ని కూడా పరిపుష్టం చేయవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈరోజు మనం పౌల్ట్రీ రంగాన్ని చూస్తున్నప్పుడు ఆంధ్ర రాష్ట్రం egg basket in India అని పేరుంది. ఈ రోజు నాలుగున్నర నుండి ఐదు కోట్ల గుడ్లను మనం ఉత్పత్తి చేస్తున్నాము. ఈ పౌల్ట్రీ రంగంలో దాదాపు పది లక్షల మందికి ఈ రోజు ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ వుంది. ఈ రోజు మనం మొక్క జొన్నలకు కాని, సిరీస్‌కు కాని లేక మిగతా ప్రాడక్ట్స్ కాని మినిమం సపోర్ట్ ప్రైస్ కావాలి అని చెప్పుకుంటున్నాము. కాని ఈ రోజు మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌కు సులభంగా అమ్ముకోగలుగుతు న్నని ఈ పౌల్ట్రీ కన్స్యూమ్స్ అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. మొక్క జొన్నలు కాని, తెల్ల జొన్నలు కాని లేక రైస్ మిల్లుకు సంబంధించిన బై ప్రాడక్ట్ అయిన తౌడు ఇవన్నీ ఉపయోగించుకోవడం వల్ల ఈ రోజు మన అగ్రికల్చరల్ ప్రాడక్ట్స్‌కు అంతో ఇంతో డిమాండ్ వుందన్న విషయాన్ని మనం గుర్తించాలి. అంతేకాకుండా వ్యవసాయానికి ఈ రోజు యూరియా లాంటి వాటికి షార్టేజ్ వున్నప్పటికీ కూడా కొన్ని లక్షల టన్నుల ఎరువులను వ్యవసాయ రంగానికి మనం అందిస్తున్నాము. అయినప్పటికీ 1980 నుండి ఇప్పటి వరకు ఈ పౌల్ట్రీ రంగానికి ప్రభుత్వాలు కేటాయించింది కాని, దీనిపైన దృష్టి పెట్టింది కాని శూన్యమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకనే ఈ రోజు పౌల్ట్రీ రంగాన్ని కూడా అగ్రికల్చర్‌గా గుర్తించాలన్న డిమాండ్ 1980 నుంచి వుంది. ఈ డిమాండ్‌ను తప్పకుండా గుర్తించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా పౌల్ట్రీ రంగానికి సంబంధించిన ఫీడ్ కొన్నింటికి ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇచ్చారు. కాని ఫీడ్ సప్లిమెంట్స్ ఏవైతే వున్నాయో వైటమిన్స్ లాంటివి, ఇతరత్రా వాటికి ఇవ్వలేదు. తప్పకుండా వాటికి ఎగ్జెంప్షన్ ఇచ్చే విషయంలో ఆలోచన చేసి పౌల్ట్రీ రంగానికి ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇవ్వాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ రోజు ఎక్స్‌పోర్ట్ చేయడానికి బోలెడు అవకాశాలున్నాయి. మనం దృష్టి పెట్టనప్పటికీ కూడా ఈ రోజు రాష్ట్రంలో ఈ పౌల్ట్రీ రంగం దాదాపు రు. 3600 కోట్లు జి డి పి కి అందిస్తున్నది. ఇంత పెద్ద రంగాన్ని మనం విస్మరించనవసరం లేదు. అందుకనే తప్పకుండా మంత్రి గారు దీనికి సంబంధించి గతంలో వున్న వాక్సీన్ ప్రాడక్షన్ సెంటర్స్

విషయమ్మై దృష్టి సారించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో 500 నుండి వెయ్యి వరకు కోళ్ల వరకు వున్న యూనిట్స్ ఏవైతే వుండేవో అవన్నీ నేడు కనుమరుగు కావడానికి కారణం ఈనాడు తగిన వాక్సీన్ ప్రొడక్షన్ సెంటర్స్ లేకపోవడమే. కేవలం ప్రైవేటు వ్యక్తులు వాళ్ల వాళ్ల సంఘాల ద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ప్రొవైడ్ చేస్తున్నారు. అది తప్ప ప్రభుత్వ పరంగా అటువంటి సౌకర్యం లేదని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా దాని తరువాత కేవలం తొమ్మిది వేల కోట్ల రూపాయలను కాంట్రిబ్యూట్ చేయడం ద్వారా పశుగణాభివృద్ధి విషయంలో కూడా తగిన శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది. ఈ రోజు పౌల్ట్రీ రంగం విషయంలో 1984 నుండి ఇప్పటి వరకు గుడ్ల ధరలు పెరగలేదు. ఎందుకంటే ఈ రోజు సైన్స్ అండ్ టెక్నాలజీని ఈ రంగానికి అన్వయించుకోవడం వల్ల అంత డెవలప్‌మెంట్ వచ్చింది. ఈ పశు గణాభివృద్ధి విషయంలో గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు వాక్సీన్ ఫెయిల్యూర్ వల్ల చనిపోలేదు. ఎందుకంటే వాక్సీన్స్ అన్నీ కూడా ప్రభుత్వ పరంగా ప్రొడ్యూస్ చేయకపోవడం వల్ల ఈ ప్రైవేట్ రంగంలోని వారు ప్రొడ్యూస్ చేస్తూ వాటిని కోల్డ్ చైన్ సిస్టంలో నిర్ణీత డిగ్రీల టెంపరేచర్ వద్ద స్టోర్ చేయకపోవడం వల్ల అవి ఫెయిల్యూర్ అవుతున్నాయి. ఇవన్నీ కాన్ఫిడెన్స్‌కు సంబంధించిన విషయాలు కాబట్టిదీనిలో నష్టాలు వచ్చినప్పటికీ కూడా ఈ వాక్సీన్స్ అన్నీ కూడా వాటి పొటెన్షియాలిటీ మెయిన్‌టైన్ కావాలంటే తప్పకుండా ప్రభుత్వ పరంగా ఉత్పత్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలి. అందుకోసం మన రాష్ట్రంలో హైదరాబాదులో ఒకటి సామర్ల కోటలో ఒకటి చొప్పునవున్న ఈ ప్రొడక్షన్ సెంటర్లను స్ట్రెంగ్తెన్ చేసివాటి ద్వారా ఈ వాక్సీన్ సప్లై చేసినట్లయితే గ్యారంటీ వుండే ఆస్కారం వుంటుందని మీ ద్వారా మంత్రి గారికి విన్నవిస్తున్నాను. ఇక పాల ఉత్పత్తి విషయానికి వస్తే మన స్టాటిస్టిక్స్ ఎలా వున్నప్పటికీ మనం ఎక్కడ వున్నామో మనకు తెలిసిందే. ఈ రోజుమనం గుజరాత్ హర్యానా, పంజాబ్ లాంటి రాష్ట్రాలతో పోలిస్తే దీనిపై గట్టిగా దృష్టి పెట్టవలసిన అవసరముందని మంత్రి గారికి విన్నవిస్తున్నాను.

రా.7.50

ఈరోజు గొప్పగా ఎఫర్ట్స్ పెట్టవలసిన అవసరం వుంది. ఈరోజు మనమంతా జినోమ్ యుగమని చెబుతున్నాం . ఈనాడు ఫ్యాట్ కాంటెంట్ పెరగడానికి లేకపోతే ఎక్కువ పాలు రావడానికి, ఈ టెంపరేచర్‌ను తట్టుకోవడానికి , తక్కువ తిని ఎ క్కువ ప్రొడక్షన్ ఇచ్చే టె క్నాలజీ డెవలప్ అయింది. ఆ టెక్నాలజీని పొందాలంటే కనీస సౌకర్యాలు లేని పరిస్థితిని మనం చూస్తున్నాం . ఏడు వందల డాక్టర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి, అదే విధంగా ఎల్ఎస్ఏ పోస్టులు ఖాళీగా వున్నాయి, అటెండర్స్ కూడా లేని పరిస్థితులున్నాయి. ఈరోజు మనం ముందుకు పోవాలంటే తప్పకుండా వీటన్నింటినీ ప్రొవైడ్ చేయవలసిన అవసరం ఎంతైనా వుందని మంత్రిగారికి విన్నవిస్తున్నాను. ఈరోజు మంత్రిగారు చాలా ఉత్సాహంగా వున్నట్లు చెబుతున్నారు. మీ ఉత్సాహం కేవలం ఉత్సాహంగా మిగిలిపోకుండా ప్రాక్టికల్‌గా ముందుకు పోవాలంటే తప్పకుండా ఎక్కువ నిధులు కేటాయించి దీన్ని ముందుకు తీసుకెళ్లాలి. ఈరోజు ఐదు పాలిటెక్నికల్ కాలేజీలను ప్రతిపాదించారు, తప్పకుండా అవి మెటీరియలైజ్ కావాలని కోరు కుంటున్నాను. అదే విధంగా ముందు ముందు ఒక వెటర్నరీ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని సంకల్పించడం నిజంగా అది గొప్ప ఆశయం . తప్పకుండా వెటర్నరీ సైన్స్ కోసం దీన్ని ఏర్పాటు చేయాలని మీద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంతకు ముందు గౌరవ సభ్యులు ఫిషరీస్ రంగం గురించి చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో 50 లక్షలకు పై బ డిన జనాభా ఈవృత్తి మీదే ఆధారపడి బతుకుతున్నారు. ఈ 50 లక్షల జనాభాకు మనం ఎలోకేట్ చేస్తున్న బడ్జెట్ ఎంతో మనం ఒకసారి మననం చేసుకోవలసిన అవసరం వుంది. ఈరోజు మంత్రిగారు తప్పకుండా వాళ్లు ఏర్పాటు చేసుకున్న సొసైటీలకు లోన్స్ ప్రొవైడ్ చేయవలసిన అవసరం వుంది. ఈరోజు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి బతుకుతున్నపుడు ఎంతో కొంత మనం ప్రభుత్వపరంగా కుషన్ ఇస్తే తప్ప అవి సస్టెయిన్ అయ్యే ఆస్కారం లేదు, కాబట్టి ఆ సొసైటీస్‌కు లోన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. అలాగే సీడ్ ప్రొడక్షన్ సెంటర్స్ వున్నాయి, వాటిని బలోపేతం చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నా

ను. వాళ్ల ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇచ్చే పరిస్థితి ఈనాడు లేదు, తప్పకుండా ఎక్స్‌గ్రేషియా ప్రొవైడ్ చేయాలి. ఏవిధంగానైతే పద్మశాలులకు రూ. 25 వేల వరకు కార్డ్స్ ఇస్తున్నారో, అదే విధంగా వీళ్లకు కూడా పరపతి సౌకర్యం కల్పించవలసిన అవసరం వుంది. అదే విధంగా గొర్రెల కాపర్ల సొసైటీలను బలోపేతం చేయాలి. ఈరోజు పాల ఉత్పత్తి పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాలలో పాల కేంద్రాలను,మిల్క్ చిల్లింగ్ సెంటర్లను, కోల్డ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. తప్పకుండా ప్రతి గ్రామంలో రైతు సొసైటీల పేరట పాల కేంద్రాలను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. గ్రామీణ ప్రాంతాలలో 37 నుంచి 40 శాతం మంది ఈ రంగం మీద బతుకుతున్నారు కాబట్టి ఈ రంగాన్ని మరచిపోకుండా, ఈ రంగం పట్ల శ్రద్ధ చూపించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, ఈనాడు మనకు హార్టికల్చర్ లో కూడా గొప్ప అవకాశాలున్నాయి. ఈరోజు దేశంలో మహరాష్ట్ర తర్వాత ఎక్స్‌పోర్ట్స్ ఎక్కువగా చేస్తున్న రెండవ రాష్ట్రం మన రాష్ట్రమే . యూరోపియన్ కంట్రీస్‌కు ఇక్కడి నుంచి గ్రేప్స్ ఎక్స్‌పోర్టు అవుతున్నాయి. మన రాష్ట్రంలో కిలోకు రూ. 12, 15 లు కూడా రావడం లేదు, ఎక్స్‌పోర్టు చేస్తే ఈరోజు రూ. 40 లు వస్తున్నాయి. కాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో, కోల్డ్ స్టోరేజీ సదుపాయం విషయంలో గాని, ట్రాన్స్‌పోర్టు విషయంలో గాని , మిగతా విషయాలలో గాని వాళ్లకు మనం సపోర్టు చేయకపోవడం వల్ల వెనకబడిపోతున్నారు. వాళ్లకు తప్పకుండా ఆ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేస్తే ఇంకా ఎక్కువ ఎక్స్‌పోర్ట్స్ చేయడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చివరగా, ఈరోజు మనం జినోమ్ యుగాన్ని అందుకోవాలంటే రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంటు లేకుండా ముందుకు పోయే ఆస్కారమే లేదు. కాబట్టి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంటు మీద ప్రభుత్వం ఎక్కువ ఎఫర్ట్స్ పెట్టాలని మీద్వారా కోరుతూ, ఈ అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ శిల్పా మోహన్ రెడ్డి (నంద్యాల): అధ్యక్షా, బడ్జెటు పద్దులపై మాట్లాడడానికి మొట్టమొదటిసారిగా అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మాట్లాడిన పెద్దలందరూ , గత ప్రభుత్వ నాయకులందరూ, మాట్లాడితే జై కిసాన్, రైతు లేనిదే రాజ్యం లేదని రకరకాలుగా మాట్లాడుతూ, ఇంతవరకు రైతాంగం పరిస్థితి గురించి చెప్పారు. ఈనాడు రైతు పరిస్థితి ఎంత అధ్వాన్నంగా వుందంటే, టిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ రెడ్డిగారు చెప్పినట్లు ఒక ఇరభై ఎకరాల ఆసామికి పిల్లను ఇవ్వడానికి ఇష్టపడడం లేదంటే పరిస్థితి ఎలా వుందో దయచేసి ఆలోచించమని కోరుతున్నాను. ఒక బీడీ బంక్ పెట్టుకున్న వాడికి రోజుకు రూ. 50 లు సంపాదించుకునే గ్యారంటీ వుంది గాని, ఒక టీ బంక్ వాడు రోజుకు రూ. 50 లు సంపాదించుకునే గ్యారంటీ వుంది గాని ఒక పది ఎకరాల ఆసామికి ఈరోజు ఖచ్చితంగా వ్యవసాయంలో లాభం వస్తుందని చెప్పడానికి ఆస్కారమే లేదని తెలియజేస్తున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో వున్న రైతన్నను ఆదుకోవడానికి దగ్గర దగ్గర 1450 కిలోమీటర్లు సుదీర్ఘ పాద యాత్ర చేసిన వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు గాని, రైతు కూలీలకు గాని మంచి అవకాశం వచ్చింది, వాళ్లకు మంచి గౌరవం దక్కింది . ఈరోజు చాలా మంది మాట్లాడుతూ రైతాంగానికి ఏమి చేశారు, ఏమి మేలు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దగ్గర దగ్గర 26 ప్రాజెక్టులను కట్టడానికి రూ. 46వేల కోట్లు కేటాయించిందంటే, అది రైతాంగం మీద ప్రేమ కాదా అని అడుగుతున్నాను. 23 సీడ్ ఫార్మ్‌లు అన్నీ క్లోజ్ అయ్యాయి, రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ 23 సీడ్ ఫార్మ్‌లను తెరిపించడానికి రూ. 2కోట్లు కేటాయించడం జరిగింది. అది రైతులకు మేలు జరిగినట్లు కాదా అని ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా ఈరోజు రైతులకు 50 శాతం సబ్సిడీ మీద విత్తనాలు ఇవ్వడం గాని, సేంద్రీయ ఎరువులు ఏవిధంగా వాడాలి, వెర్మి కంపోస్ట్ ఏవిధంగా వాడాలి, విత్తనాలు ఏ విధంగా డెవలప్ చేయాలనే విషయంపై ప్రతి తాలూకాలో ముగ్గురు సైంటిస్టులను పెట్టి ఎడిఏ స్థాయిలో పర్యవేక్షణ జరిపిస్తుండడం రైతులకు న్యాయం జరిగినట్లు కాదా? సీడ్ విలేజ్ డెవలప్‌మెంటు ప్రోగ్రాము పెట్టి , ఈ ప్రోగ్రాము క్రింద ఫౌండేషన్ సీడ్ ఇచ్చి ఆ మండలంలో, ఆ విలేజ్‌లో రైతులకు కావలసిన సీడ్‌ను డెవలప్ చేయమని చెప్పి, ఎడిఏ స్థాయిలో రాష్ట్రంలో 322 సీడ్ విలేజ్ ప్రోగ్రాము గ్రామాలను ఎన్నిక చేయడం వాస్తవం కాదా? అగ్రికల్చర్ యూనివర్శిటీని అన్ని రాష్ట్రాలలో రెండు, మూడు గా

విభజించారు.  కాని ఆంధ్రప్రదేశ్ మొత్తానికి అగ్రికల్చర్‌కు గాని, వెటర్నరీకి గాని, హార్టికల్చర్‌కు గాని ఒకే యూనివర్శిటీ వుంది. దీనికి వున్నటువంటి ఇబ్బందులను గ్రహించి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత  అగ్రికల్చర్ యూనివర్శిటీని రెండుగా విభజించారు. ఒకటి – అగ్రికల్చర్ యూనివర్శిటీ, రెండవది –వెటర్నరీ యూనివర్శిటీ గా ఏర్పాటు చేయడానికి  ఈ ప్రభుత్వం సంకల్పించింది, ఇది రైతులకు మేలు చేయడానికి కాదా?  అని అడుగుతున్నాను.

ఇంతవరకు క్రాప్ ఇన్సూరెన్స్ ను గత ప్రభుత్వం మండల స్థాయిలో ఇస్తూ వచ్చింది, అది కూడా కొన్ని జిల్లాలకే పరిమిత మైంది.  అయితే  రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, ఈ క్రాప్ ఇన్సూరెన్స్‌ను ఇవ్వాలని నిర్ణయించడం రైతులకు మేలు చేసినట్లు కాదా అని తెలుగుదేశం నాయకులను అడుగుతున్నాను.  ఇందిరా ప్రభ పథకం ద్వారా అసైన్‌మెంట్ ల్యాండ్స్‌ను డెవలప్ చేయడానికి డబ్బు ఇచ్చి, ఎరువులు ఏవిధంగా వాడాలో చెబుతూ,  ఎరువులకు కావలసిన డబ్బులు ఇస్తూ , సీడ్, పెస్టిసైడ్స్ వారికి అందుబాటులోకి తీసుకొచ్చి, బోర్లు వేసి మోటర్లు ఇచ్చి పేద రైతులను ప్రోత్స హించడం రైతులకు మేలు జరిగినట్లు కాదా? అని అడుగుతున్నాను.  అదే విధంగా ఇందిరాక్రాంతి పథకం ద్వారా రైతులకు మేలు చేయాలని ఆశించి, ఎప్పటి నుంచో పట్టాలు రాని అసైన్‌మెంట్ ల్యాండ్స్‌కు పట్టాలు ఇచ్చి, వాటితోబాటు టైటిల్ డీడ్స్ ఇచ్చి, లోన్ సౌకర్యం కల్పించేలా చేయడమంటే రైతులకు న్యాయం జరిగినట్లు కాదా?  అలాగే నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పెస్టిసైడ్స్‌ను నివారించడానికి క్రమ పద్ధతిలో కంటిన్యూగా కమిషనర్‌గారి ఆధ్వర్యంలో 24 స్పెషల్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేయ డం, 688 అంతర్గత బృందాలను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం రైతులకు మేలు జరిగినట్లు కాదా అని అడుగుతున్నాను.
రా.8.00

ఈ రోజు కరువు మండలాలలో రైతు కూలీలకు పనికి ఆహార పథకం ద్వారా పనులు చేయించి కరువు భత్యం ఇవ్వడం జరుగుతుంది.  కరువు గ్రామాలలో వృద్ధులకు, వితంతువులకు ఖచ్చితంగా పది కిలోల బియ్యం ఇవ్వడానికి నిర్ణయించడం న్యాయమా, కాదా?  సీడ్స్, పెస్టిసైడ్స్ లాబ్స్ డెవలప్ చేయడానికి స్టేట్‌లో మూడు ఏర్పాటు చేయడం ఫెర్టిలైజర్ టెస్టింగ్ ల్యాబ్స్ ఐదు ఏర్పాటు చేయడం, వాటికోసం రు.25 కోట్లు కేటాయించడం న్యాయమా, కాదా?  కరువులో గత ప్రభుత్వం రు.5105 కోట్లు లోన్లు ఇస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తొమ్మిది నెలల కాలంలో రు.7010 కోట్లు లోన్లు ఇవ్వడం రైతులకు మేలు జరిగినట్టుకాదా? అని అడుగుతున్నాను.  రైతు మిత్ర సంఘాలను పెట్టి ఒక్కసారి కూడా రివాల్వింగ్ ఫండ్ కాని ఇంకొక ఫండ్ కాని ఇచ్చిన పాపాన పోలేదు.  రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రైతు సంఘాలను బలోపేతం చేయడానికి చిన్న, సన్నకారు రైతులను ప్రోత్సహించడానికి లోన్సు ఏర్పాటు చేశారు.  ఈ సంఘాలను ప్రోత్సహించాలని నిర్ణయించడం రైతుకు మేలు జరిగినట్టు కాదా?  రైతుల ఆత్మహత్యలు నివారించలేదని అంటున్నారు.  సంఖ్యా పరంగా చెబుతున్నారు.  ఒక్కటే రోజు ఆగిపోవడానికి ఇక్కడ మంత్ర దండం ఉందా?  అని గత ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.  కొంత టైమ్ కావాలి అప్పుడే వారికి మేలు జరుగుతుంది.  డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రు.6350 కోట్లు ఇరిగేషన్ ప్రాజెక్ట్సుకు కేటాయించడం నిజమా, కాదా?  ఎస్ఆర్‌బిసి 1963లో మొదలు పెడితే 21, 22 సంవత్సరాలు అయినా పూర్తి చేయలేక , నీళ్లు ఇస్తామని ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు గత ప్రభుత్వం .  ఎస్ఆర్‌బిసి ద్వారా నీళ్లు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డిగారిదే.  తెలుగు గంగ 1983లో మొదలు పెట్టి రు.1800 కోట్లు ఖర్చు పెట్టి, గత మూడు సంవత్సరాల నుండి పదిహేను వేల నుండి ముప్పై వేల ఎకరాలకు నీళ్లు పారించగలిగారు.  రాజశేఖర్ రెడ్డిగారు వచ్చిన తరువాత లక్షా నలభై వేల ఎకరాలకు నీరు పారించగలుగుతున్నారు.  ఈ ఘనత రాజశేఖర్ రెడ్డిగారిదేనని ఘంటా పథంగా చెప్పగలుగుతున్నాను.  తొమ్మిది సంవత్సరాలు ఏకధాటిగా పరిపాలన చేసిన వారు, పశువులకు సంబంధించి ఏ మాత్రం శ్రద్ధ తీసుకోలేదు.  నీళ్లు లీటరుకు రు.12 ఉంది.  అదే పాలుపితికితే వచ్చేది రు.9లు మాత్రమే.  ఆ ప్రభుత్వం ఏమి చేసింది?  ఈ లోటును పరిశీలించడానికి ఈ ప్రభుత్వం ఉందని తెలియచేస్తున్నాను.  మార్కెటింగ్‌లో మన దేశంలోనే మన రాష్ట్రం గొర్రెల పెంపకంలో, పౌల్ట్రీలో మొదటి స్థానం, గేదెల పెంపకం, మాంసంలో రెండవ స్థానం తోటల ఉత్పత్తిలో నాలుగవ స్థానం 6959000

మెట్రిక్ టన్ను పాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ పాలను అభివృద్ధి చేయడానికి, మాంసం ఉత్పత్తి పెంచడానికి ఈ ప్రభుత్వం ఎంతో కృత నిశ్చయంతో ముందుకు సాగుతుంది. ఇంత వరకు సంచార పశువైద్య శాలలు లేవు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2004-05లో 26 పశు వైద్య శాలలు పెట్టారు. 2005-6లో పదహారు సంచార వైద్య శాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం కాంగ్రెసు పార్టీ ఘనత అని సభా పూర్వకంగా తెలియ చేస్తున్నాను. సిబ్బంది ఎంతో మంది ఖాళీలున్నారు. 529 అటెండర్లను తీసి వేయడం జరిగింది. వీటితోబాటు 440 పోస్టులు ఖాళీలు మొత్తం కలిపి 966 అటెండర్ పోస్టులను నిర్ణయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. నేను మొట్టమొదటి సారి మాట్లాడుతున్నాను. నాకు కొంచెం ఎక్కువ సేపు అవకాశం ఇవ్వండి.

/అంతరాయం/

ఈ రోజు నిజంగా వ్యవసాయంలో కూడా ఎవరు ఎన్ని ఘన కీర్తులు చెప్పినా, ఎవరు ఎంత పొగుడుకున్నా రైతులకు చేయవలసింది ఇంకా ఉందని ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను. ఈ రోజు సీడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఫెర్టిలైజర్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేశారు. పెస్టిసైడ్సును , ల్యాబ్ టెస్టింగ్ ఏర్పాటు చేయాలని , జిల్లాకు ఒకటి చొప్పున 22 ఏర్పాటు చేయాలని నా యొక్క సలహా. నకిలీ విత్తనాలను, నకిలీ ఎరువులను పెస్టిసైడ్సును నివారించడానికి వాటిని అమ్మే వారిని కఠినంగా శిక్షించాలి. అవి అమ్మే షాపులను స్టాప్ సేల్ నోటీసు ఇచ్చి, వాటిని బంద్ చేయాలని కోరుతున్నాను. రైతుల దగ్గర మిగిలి పోయిన సీడ్సును అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల ద్వారా నో ప్రాఫిట్, నోలాస్ విధంగా అమ్మించాలని ఈ ప్రభుత్వానికి ఉంది. రైతులకు సంబంధించి పరికరాలు పనిముట్లు ట్రాక్టర్లు, చిన్న చిన్న వస్తువులను సబ్సిడీపై అందించాలని కోరుతున్నాను. మార్కెట్‌లో నూతన వ్యవసాయ పద్ధతులు తీసుకురావాలి. సాంకేతిక పరిజ్ఞానం పెంచాలి. ఎరువులు, పెస్టిసైడ్సు పెంచాలి. రైతులకు శిక్షణ ఇవ్వాలి . గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని క్రాప్ ఇన్స్యూరెన్సు ఇవ్వడమే కాకుండా సర్వే నెంబర్‌ను యూనిట్‌గా చేసుకొని ఇన్స్యూరెన్సు ఇవ్వాలని కోరుతున్నాను. ఎగుమతులను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరుతున్నాను.

కం .

రా.8.10

ఏ ప్రభుత్వం మాట్లాడినా కనీస మద్దతుధర, గిట్టుబాటుధరలగురించే మాట్లాడుతున్నారు. ప్రభుత్వాన్ని ఒక ప్రశ్న అడగదలచాను. వ్యాపారంచేసే వ్యాపారస్తులకు 1%,5%, 10% లాభాలు కావాలిగాని ఆరుగాలం కష్టపడి పనిచేసే నూటికి 70% ఉన్న రైతులకు లాభం అనేది గ్యారంటీ లేదు. రైతాంగానికి లాభసాటి ధర కల్పించాలని ఈ సభద్వారా డిమాండ్ చేస్తున్నాను. స్టోరేజ్‌కొరకు ప్రతి డివిజన్ స్థాయిలో కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటుచేయాలి. మొబైల్ ప్రాసెసింగ్ ప్లాంట్స్ తప్పకుండా ఏర్పాటుచేయాలి. ప్రత్తి, మిరప, పొగాకు రైతులు అందరికంటే ఎక్కువ ఇబ్బందుల్లో ఉన్నారు. వారిని ఆదుకోవాలి. దయచేసి విమర్శించుకోవటంకాకుండా రైతులకు ఏమిచేస్తున్నాము, ఏమిచేశామనే దిశలో ఆలోచించాలి.

మార్కెటింగ్ విషయానికి వస్తే ఈనాడు అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీలు ఉన్నాయి. నాలుగు సంవత్సరాలుగా రూ.550 కోట్లు ఉన్న ఫండ్‌ను, రైతులకు మరియు రైతుకూలీలకు సంబంధించినవారికొరకు ఉపయోగించవలసిన ఫండ్‌ను ఏమిచేశారు? గత ప్రభుత్వం పాపాన్ని, నిర్వాకాన్ని ఒక్కసారి పరిశీలించాలి. నీరు-మీరుకు, రైతుల వడ్డీ మాఫీకి, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ సీడ్ సబ్సిడీకి, ఎమ్.పి.ఇ.ఓ.ల జీతాలకు, చివరకు గ్రామాలలో ఉండే ఆర్ అండ్ బి మరియు పంచాయితీరాజ్ లింకు రోడ్లకు కూడా ఈ ఫండ్‌ను ఖర్చుపెట్టారు. సర్‌ప్లస్ డిస్ట్రిక్ట్సునుండి ఎక్కడైతే లాభాలు లేవో ఆ డిస్ట్రిక్ట్సుకు తరలించిన ఘనత గత ప్రభుత్వానిదని తెలియచేస్తున్నాను. ఈ విధానాలవల్ల ఈరోజు తెలంగాణా, రాయలసీమలకు అన్యాయం జరిగింది. గత

ప్రభుత్వం ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌కు, హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్‌కు కూడా ఈ నిధులను మళ్లించారు. ఇప్పటికైనా అగ్రికల్చురల్ మార్కెట్ కమిటీలద్వారా వంద రూపాయలకు ఒక్క రూపాయి శిస్తు వస్తుంది. ఈ మొత్తం డబ్బును, ఆదాయాన్ని రైతాంగానికి డైరెక్ట్‌గా, రైతుకూలీలకు డైరెక్ట్‌గా సహాయంచేయవలసిన బాధ్యత అందరిపైనా ఉన్నది. ముఖ్యంగా ఈ ప్రభుత్వంమీద ఉన్నదని గుర్తుచేస్తున్నాను. ఈనాడు 299 మార్కెట్ కమిటీలు మన రాష్ట్రంలో ఉన్నాయి. చాలా మార్కెట్ కమిటీలు నామ్‌కేవాస్తే పనిచేస్తున్నాయి. కనీస వసతులు లేవు, సిబ్బంది లేరు. ఈ అవసరాలన్నీ తీర్చాలి.

ఉద్యానవనశాఖ తరపున మామిడి, ద్రాక్ష, దోసకాయలు, కూరగాయలు, మిర్చి పంటలకు 5 వ్యవసాయ ఎగుమతి జోన్‌లుగా గుర్తించిన ఘనత ఒక్క రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికే ఉన్నది. ఆన్‌లైన్ ఉద్యానవన సమాచార వ్యవస్థ అభివృద్ధిపరచటం, ఒక్కొక్క వ్యక్తిగత లబ్దిదారునికి గరిష్టపరిమితి రూ.50,000కు లోబడి రైతులకు50% సబ్సిడి ఇవ్వటం, వర్షాభావ ప్రాంతాల్లో బయోడీజిల్ ప్లాంటేషన్ కోసం 90% సబ్సిడి ఇచ్చిన ఘనత రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానిది. అదేవిధంగా ఔషధ మొక్కలు, సుగంధ మొక్కలు, పూల మొక్కలు మనం డెవలప్‌చేయాలి. దీనికి నిర్వహణ ఏవిధంగా ఉండాలి, రవాణా, ప్యాకింగ్, స్టోరేజ్, ప్రాసెసింగ్‌లలో ఎటువంటి నష్టంరాకుండా నివారించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. టిష్యూ కల్చర్ మొక్కలను ఉత్పత్తిచేయాలి. నర్సరీ మేళాలను కంటిన్యూగా జరుపుతుండాలి. ఎగుమతులను ప్రోత్సహించాలి. అదేవిధంగా ఈనాడు వ్యవసాయ మార్కెట్ కమిటి, సహకార రంగం ఉన్నది. ఈ సందర్భంగా ఒక్క విషయం చెప్పాలి. ముఖ్యమంత్రిగారి ప్రయత్నం మేరకుగాని, ప్రైమ్ మినిస్టర్‌గారి ఇన్‌స్ట్రక్షన్స్ మేరకుగాని ఆల్ కమర్షియల్ బ్యాంక్‌లోన్లు రీషెడ్యూల్ చేసి సుమారు 8 లక్షలమంది క్రొత్త రైతులకు లోన్లు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది. గత ప్రభుత్వం 1999 నుండి 2003 వరకు ఇంట్రెస్ట్ రిబేటు రూపంలోగాని, రిలీఫ్ రూపంలోగాని రూ.378 కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 9 మాసాల్లో రూ.545 కోట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.

అదేవిధంగా తొమ్మిది డి.సి.సి.బి.లు సెక్షన్ 11 క్రింద లాస్ అయ్యి నిరుపయోగంగా పడి ఉన్నాయి. అలాంటివాటికి షేర్ క్యాపిటల్ సపోర్ట్‌చేసి వారికి రీఫైనాన్స్ ఎలిజిబులిటి కల్పించేందుకు రూ.216 కోట్లు ఇచ్చిన ఘనత, ఆ తొమ్మిది డి.సి.సి.బి.లను ఈరోజు ఒక స్టేజ్‌కు తీసుకువచ్చిన ఘనత రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానిది. ఇన్ని విధాలుగా మాట్లాడుతున్నాము. 10 సంవత్సరాలనుండి వాటికి ఎలక్షన్లు జరగలే. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతే ఎలక్షన్లు జరుపుకోవాలని నిర్ణయించటం జరిగినది. వారు ఇంతవరకు ఎలక్షన్లు జరిపిన పాపాన పోలేదు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లగాని, సహకార రంగాన్ని పట్టించుకోకపోవటంవల్లగాని ఈనాడు పి.ఎ.సి.ఎస్.లలోగాని, ఆప్కోబ్‌లోగాని imbalance గణనీయంగా పెరిగిపోయింది. భారతదేశం మొత్తంలో ఆంధ్రదేశం మొదటగా నిలవటం నిజంగా సిగ్గుచేటు. 9 జిల్లాల్లో ఐ.సి.డి.బి. ప్రాజెక్ట్ శాంక్షన్ అయినది. శ్రీకాకుళం, విజయనగరం, వెస్ట్‌గోదావరి, కడప, రంగారెడ్డి, అనంతపురం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు ఐ.సి.డి.బి. ప్రాజెక్ట్ శాంక్షన్ అయినది.

గత ప్రభుత్వ టైమ్‌లో అర్బన్‌బ్యాంక్‌లు అవినీతికి గురయ్యాయి. కృషి , ప్రుడెన్షియల్, వాసవి, చార్మినార్ బ్యాంకులు దివాళా తీయటంవలన సహకార రంగంపై నమ్మకంపోయింది. ఈ అర్బన్ బ్యాంక్‌లను స్ట్రెంగ్థెన్‌చేయటానికి ముఖ్యమంత్రిగారు ఒక క్యాబినెట్ కమిటీని నియమించారు. ఈ ఘనత రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానిది. మార్క్‌ఫెడ్‌ద్వారా గత సంవత్సరం మిగిలిన మిర్చీకి సుమారు రూ.90 కోట్లు ఖర్చుచేసి కొనుగోలుచేశారు. ప్రభుత్వానికి రూ.50 కోట్లు నష్టం వచ్చింది. ఇవన్నీ చేస్తూ ముందుకుపోతున్న రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వాన్ని ప్రొద్దునలేస్తే ఇరుకునపెట్టాలని, ఏదో మాట్లాడాలని, అసత్యపు మాటలు నాలుగుసార్లు మాట్లాడితే సత్యంగా వినపడుతుందనుకుంటూ ఎన్నోవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మీకు ఒకటే చెబుతున్నాను. ఎవరెన్ని చేసినా, ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం నిరాటంకంగా 10, 15

సంవత్సరాలు కొనసాగుతుందని తెలియచేస్తూ ఈ అవకాశం కల్పించినందుకు మీకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సర్, రేపు రిప్లై ఇస్తాము. మరలా ఎవరూ మాట్లాడరు కదా?

శ్రీ పి. కేశవ్: టి.డి.పి.నుండి వైండింగ్ అప్ స్పీచ్ ఉంటుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఏమి వైండింగ్ అప్ స్పీచండీ? మీ బిగినింగే అంతమాత్రంగా ఉంది, వైండింగ్ అప్ ఎంత మాదిరిగా ఉంటుందో ! వైండింగ్ అప్ చేయమనండి సర్.

శ్రీ పి. కేశవ్: సర్, ఇది చాలా ఇంపార్టెంట్ డిబేట్. దీనిమీద ఇంకా మాట్లాడాలి. అందుల్లో గవర్నమెంట్‌కు ప్రయారిటి రైతులే అని చెబుతున్నారు. కాబట్టి రైతాంగ సమస్యలు చాలామంది సభ్యులు మాట్లాడారు. ఇంకా మాట్లాడవలసిన అంశాలు చాలా ఉన్నాయి. ఇప్పుడు 8.30 అయినది. మేము కావాలంటే 12 గంటలదాకా అయినా కూర్చుంటాము. ఇంత హర్రీబొర్రీగా చేయటం కరెక్ట్ కాదు. ఈ సబ్జెక్ట్ మీద ఇంట్రెస్ట్ ఉంది కాబట్టే ఇంతసేపు ఓపికగా కూర్చున్నాము. ఎల్లుండి పెట్టండి. Mood of the House కూడా అట్లానే ఉంది కాబట్టి ఎల్లుండి పెట్టమని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మిత్రులు కేశవ్‌గారికి ఒక విజ్ఞాపన ఏమంటే డిమాండ్స్‌మీద ఇప్పటివరకు చర్చ ప్రారంభం కాలేదు. ఈరోజు మంచి రోజని అనుకుంటాను. చర్చ ప్రారంభించుదామనే ఒక అంగీకారానికి వచ్చి చర్చించుకుంటున్నాము. ఈ చర్చకు ఒక ముగింపు ఉండాలి. అనేకమైన డిమాండ్స్ ఉన్నాయి. డిమాండ్స్ మీద చర్చలేకుండా ముగిసిపోయి గిలెటిన్ అయితే రూలింగ్‌పార్టీకి అంతకంటే మంచిపని ఏమీలేదు. కాని మేము అలా అనుకోవటంలేదు. డిపార్ట్‌మెంట్లలో కదలిక రావాలంటే, జడత్వం పోవాలంటే సభ్యులు మాట్లాడాలి. మీరు మాట్లాడిన మాటలువిని డిపార్ట్‌మెంట్‌లు రియాక్ట్ అయ్యే అవకాశం ఉన్నది. నా రిక్వెస్ట్ ఏమంటే మనం అనుకున్నట్లుగా ఈరోజుకు వైండింగ్ అప్ పూర్తిచేద్దాము. మీవైపునుండి వైండింగ్ అప్ స్పీచ్ వద్దని నేను అనటంలేదు. మేము కూర్చుంటాము. మాకు వేరే పనులు ఉన్నప్పటికీ హౌస్‌కు ఇచ్చే ప్రయారిటి మేము ఇస్తున్నాము. దయచేసి మీరు కూడా కోఆపరేట్‌చేస్తే ఈరోజుతో వైండింగ్ అప్ అయిపోతుంది. రేపుగాని, మరొక రోజుగాని మంత్రులు సమాధానం చెప్పటానికి వీలుంటుంది. కనుక కోఆపరేట్ చేయమని కోరుతున్నాను. దీనిపై టైమ్ వేస్ట్‌చేసే లోపు మాట్లాడితే బాగుంటుంది.

రా.8.20

అధ్యక్షా, దీని మీద టైం వేస్ట్ చేసే లోపు అయిపోతుంది.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, వైండింగ్ అప్ అనేటువంటి దాని కొక సిగ్నిఫికెన్స్ ఉంది. ఎందుకు పెట్టారంటే మెంబర్స్ అందరూ మాట్లాడిన తరువాత మిస్ అయినటువంటి అంశాలు రిపిటీషన్ కాకుండా చెప్పవలసిన బాధ్యత .... మాది కూడా బాధ్యతాయుతమైనటువంటి ప్రతిపక్షం సార్. ఈరోజు అన్ని పార్టీలు చెప్పిన సంధర్భంలో ఏ ఇష్యూస్ డిబేట్‌కి వచ్చాయి, ఏ ఏ ప్రధాన అంశాలు డిబేట్‌లోకి రాలేదనేటువంటివి దృష్టిలోకి తీసుకొని మేము మాట్లాడవలసిన బాధ్యత ఉంది. దయచేసి మీరు కన్సిడర్ చెయ్యండి. ఎల్లుండి పెట్టుకుంటే ప్రజలకు న్యాయం చేసిన వాళ్లమవుతాము. ప్రజలకు న్యాయం చెయ్యాలి. ఈ రైతాంగానికి మంచి జరగాలి. ఏదో హడావిడిగా చెప్పుకొని చేతులు దులుపేసుకొని ...

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, కేశవ్ గారు ఒకటి గుర్తుపెట్టుకోవాలి. ఇంకొక రోజుకి మనం వైండింగ్ అప్ పోస్ట్‌పోన్ చేసుకుంటే మళ్లీ కొత్తగా నలుగురు స్పీకర్స్ మాకు అవకాశం రాలేదు, మేము మాట్లాడుతామంటారు. మనం ఇవ్వాళ ఏమనుకున్నాము, ఈ డిమాండ్స్ మీద చర్చ ముగిద్దామని, రేపు జవాబు చెప్పేటట్లు, నెక్స్ట్ ఇంకొక డిమాండ్ తీసుకుందామని. వైండింగ్ అప్‌కి ఓపిక లేకుండా వెళ్లిపోతామంటే ఎలా? వారిని వైండింగ్ అప్‌కి సముచితమైన సమయాన్ని తీసుకోమనండి. ఏదైతే సభ్యులు మాట్లాడారో అది రిపీట్ చెయ్యకుండా కొత్తవి చెప్పమనండి. మేము వింటాము, జవాబు చెబుతాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కోపరేటివ్, అగ్రికల్చర్, ఎనిమల్ హస్బెండ్రీ , సివిల్ సప్లైస్ ఈ నాలుగు చాలా ప్రధానమైన అంశాలు. రోశయ్య గారు చెప్పిన సూచన బాగుంది. వైండింగ్ అప్ చెయ్యకపోతే "రెడ్డొచ్చె మొదలుపెట్టు " అన్నట్లు ఉంటుంది. తరువాత అయితే దానికి మళ్లీ చాలా మంది స్పీకర్స్ తయారవుతారు. ఇప్పుడు రాజయ్య గారు మాట్లాడుతానంటున్నారు. వైండింగ్ అప్ చేసుంటే ఈ నాలిగింటికి సంబంధించి ప్రధానమైనటువంటి క్లారిఫికేషన్స్‌కు నలుగురు మినిస్టర్స్ కూడా చాలా థరోగా ఉండాలి. ఎందుకంటే, ఇన్సూరెన్స్‌కి సంబంధించి తీసుకోవడమే తప్ప ఇచ్చుడు లేదు. మీరు కమిటీ వేసారు, కోపరేటివ్ సెక్టార్, ఫిషరీస్ సెక్టారు ... అందుకని వైండింగ్ చెయ్యడం మంచిదని నా సూచన. దీని తరువాత కూడా క్లారిఫికేషన్స్‌లో ... మంత్రులు ఎక్కడికి పోరు, ప్రభుత్వం ఎక్కడికి పోదు మనం ఖచ్చితంగా ఈ విషయాలను రాబడుదాము. రోశయ్య గారు మంచి మాట చెప్పారు. గిలిటన్ కానివ్వకుండా చూడమన్నారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షం వైండింగ్ అప్ చేయడం సముచితంగా ఉంటుంది. బాధ్యత కలిగిన ప్రతిపక్షం అని చెప్పారు. అయితే, మాకు బాధ్యత లేదా అని అనుమానం వస్తుంది. మాకు కూడా బాధ్యత ఉంది. వాస్తవంగా ఈరోజు ఒక్క డిమాండ్ మీదనే జరిగింది. ఇంకా కొన్నింటిని ప్రవేశపెట్టారు. 4 డిమాండ్స్ ఆల్‌రెడీ క్లబ్ చేసి పెట్టారు. ఇవి ఎప్పుడు చర్చించబడతాయి? ఈరోజు వైండింగ్ అప్ కాకపోతే అనవసరమైన కాలయాపన జరుగుతుంది. ఈరోజు వాళ్లు అవకాశం తీసుకోకపోతే ఆటోమ్యాటిక్‌గా మంత్రులు ఆన్సర్స్ ఇచ్చేస్తే దానిని బట్టి క్లారిఫికేషన్స్ అడిగితే అడుగుతాము. దానిపైన వైండింగ్ అప్ చెయ్యమని మేము కూడా కోరుతున్నాము. ఈరోజు క్లియర్ అయిపోతే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, Honestly, I am for the adjounrment. But, I will go by Mr. Rosaiah's words. వైండింగ్ అప్ కానివ్వండి. క్లారిఫికేషన్స్ విషయం వచ్చినప్పుడు... మేమైతే ఇప్పుడు మాట్లాడము, వైండింగ్ అప్ చేస్తామంటే we will give up. We will not speak. మేము కట్‌మోషన్స్ ఇచ్చాము. మెట్‌పల్లి విషయానికి వచ్చినప్పుడు మేము చెప్పాము. Practically I am telling. మొన్న పూనం మాల కొండయ్య గారితో నేను మాట్లాడుతుంటే సబ్సిడీస్ విషయం చెప్పారు. సబ్సిడి ఇస్తామన్నారు. సబ్సిడి ఇవ్వాలి. రోశయ్య గారు కన్విన్స్ చేస్తున్నారు. దయచేసి చెయ్యాలి. Thank You.

శ్రీ పి. కేశవ్: మళ్లీ తమరికి రిక్వెస్ట్ చేసేదేమిటంటే, ఇది ఇంపార్టెంట్. ఇంకా నలుగురు మాట్లాలంటే మాట్లాడనివ్వండి గవర్నమెంట్‌కి మంచి సూచనలు వస్తాయి. రోశయ్య గారు మాట్లాడుతూ, మీరు వైండింగ్ అప్ చెయ్యాలంటే ఇంకా నలుగురు మాట్లాడతారు అన్నారు. మంచిదే ! సభ్యులం మాట్లాడడానికే కూర్చున్నాము. ఇంకా రెండు రోజులైనా ఈ డిమాండ్ మీద చర్చ జరుపుదాము. ఇంకా 9 అవర్స్ అయినా కూర్చుందాము. ఈ డిమాండ్ పైన చర్చ జరపాలి. ఇది చాలా పెద్దది.

•శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: సార్, ఇప్పుడు టిడిపి వాళ్ల పరిస్థితి చూస్తుంటే ఇందాక కేశవ్ గారు అన్నారు మూడ్ అఫ్ ది హౌస్ అని. మూడ్ అఫ్ ది హౌస్ ఈజ్ వెరీ క్లియర్ సార్. ఈరోజు ఈ చర్చ అయిపోవాలి. రిప్లై మాత్రం రేపు కాని ఎల్లుండి కాని ఇవ్వాలని సభ అభిప్రాయం చాలా స్పష్టంగా ఉంది. అది తెలిసిన తరువాత కూడా మళ్లీ వెనక్కి పోవడం కరెక్ట్ కాదు. ఫస్ట్ ఇనిషియేట్ చెయ్యవలసింది వారు. ఇనీషియేట్ చెయ్యడానికి రెడీ కాలేదు. మేము చెయ్యవలసి వచ్చింది. వాళ్లు తయారుగుంటే మా వాళ్లు రెడీగా ఉన్నారు. వాళ్ల దగ్గర పాయింట్ లేదు, సబ్జెక్ట్ లేదు అసలైనది టిపీలు లేవు. అనవసరంగా టైం వేస్ట్ అవుతుంది. వాళ్లు తయారుగా లేకపోతే వైండింగ్ అప్ చెయ్యడానకి వేరొకరుంటారు. వాళ్లకు అవకాశం ఇవ్వండి, క్లోస్ చెయ్యండి. Agriculture is very important. చాలా సబ్జెక్ట్స్ వచ్చాయి. మాట్లాడుతున్నటువంటివి రిపిటీషన్స్ వస్తున్నాయి. కొత్తవి రావడం లేదు. నేనేమంటున్నానంటే, ఇవి కాకుండా సోషల్ వెల్ఫేర్ గాని, ఇరిగేషన్, పంచాయితీ రాజ్ సబ్జెక్ట్స్ చాలా ఉన్నాయి. అవి వద్దా? అవన్నీ చేసుకోవాలి కదా! పెద్దలు రోశయ్య గారు చెప్పినట్లు It will be very easy for us. అన్నీ కూడా చర్చిద్దాము. ఇంకొక పది రోజులు ఉన్నాయి. దానికి సహకరించాలి. లేకపోతే దానికి పలాయనం చిత్తగించిన వారవుతారు.

ఛైర్మన్: అగ్రికల్చర్ గ్రూప్ అఫ్ డిమాండ్స్ మీద తరువాత మంత్రులు రిప్లై ఇస్తారు.

The House is adjourned to meet again at 8.30 AM on wednesday the 16th March, 2005.
(The House then adjourned at 8.26 pm to meet again at 8.30 am on wednesday the 16 the March, 2005)

---

• An asterisk before the name indicates confirmation by the Member.